10-4Pg1exHMNWJQE.qxd:10-4Pg1exHMNWJQE.qxd 10/04/25 12:10 AM Page 1


ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విజయవాడ

: fb.com/vaartha Digital

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

10-4-2025 గురువారం సంపుటి: 31 సంచిక: 68 పేజీలు: 12 వెల: 6.50

**విక్టరీ పెరేడ్‌కు రావాలని మోడీకి పుతిన్ ఆహ్వానం**

**బెంగాల్‌లో వక్ఫ్‌చట్టం అమలు చేయబోం: సిఎం మమత**

9లో

## మోడీ ఏదో రోజు దేశాన్ని అమ్మేస్తారు



**మతతత్వ విధానంతో నాడు వలసపాలకులు నేడు సంఘ్ పాలకులకు లబ్ది**

**దేశసార్వభౌమాధికార సాధనకు రెండో స్వాతంత్ర్య ఉద్యమం చేపట్టాలి**

**బ్యాలెట్‌తో ఎన్నికలు జరపాలి, గోల్‌మాల్ ఇవిఎంలు ఇక మనకొద్దు**

**అఖిలభారత కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే**

**హైదరాబాద్, ఏప్రిల్ 9,ప్రభాతవార్త:** దేశంలో కార్పొరేట్ సంస్థల గుత్తాధిపత్యంతో సామాన్యుల సంపద ధనికుల జేబుల్లోకి వెళ్ళుతుందని ఇలాగే కొనసాగితే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశాన్ని ఏదో ఒకరోజు అమ్మేస్తారని అఖిలభారత కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆందోళన వ్యక్తం చేశారు. బుధవారం గుజరాత్‌లోని సర్దార్ వల్ల భాయ్ పటేల్ నేషనల్ మెమోరియల్ వద్ద నిర్వహించిన సిడబ్ల్యుసి సమావేశంలో ఆయన పాల్గొని ప్రధానమంత్రి నరేంద్రమోడి విధానాలపై కాంగ్రెస్ అధ్యక్షుడు మలికార్జున్ ఖర్గే తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. దేశంలోని సామాన్య ప్రజల సొమ్మును కొందరు సంపన్న స్నేహితులకు మోడీ ప్రభుత్వం దోచిపెడుతోందని ఆరోపించారు. ఏకఛత్రాధిపత్యంతో నడిచే వ్యాపార సామ్రాజ్యాలను నిర్మించి పేదలను మరింత పేదలుగా చేయిస్తున్నారని దుయ్యబట్టారు. దేశంలోని పలు ప్రభుత్వరంగ సంస్థలను నరేంద్రమోడీ ఇష్టారాజ్యంగా స్నేహితులకు కట్టబెట్టడాన్ని అందరూ కళ్లారా చూస్తున్నారని అన్నారు.

ఈ దేశాన్ని కుల్లగుత్తాగా అమ్మేసేరోజు మరెంతో దూరంలో లేదని ఆయన >>2

# పన్ను ఎగవేతకు ఎఐతో చెక్


## సొంత రాబడులు పెరిగితేనే రాష్ట్ర వృద్ధి

## ఆదాయశాఖల సమీక్షలో చంద్రబాబు

**విజయవాడ, ఏప్రిల్ 9,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేలా సొంతంగా ఆదాయం పెంచుకునేలా పూర్తి స్థాయి కార్యచరణ చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. పన్నుల వసూళ్లు పెరిగేలా ఆదాయార్జన శాఖలన్నీ పనిచేయాలన్నారు. మరిన్ని ఆదాయ మార్గాలను వెతకడంతో పాటు, ఎక్కడ ఆదాయం తక్కువగా నమోదవుతుందో దానికి గల కారణాలను వెతికి చర్యలు తీసుకోవాలని చెప్పారు. పన్నుల చెల్లింపుల దగ్గర నుంచి రశీదులు, నోటీసులు జారీ ప్రక్రియ అంతా ఆన్‌లైన్‌లో జరగాలని చెప్పారు. బుధవారం సచివాలయంలో ఆదాయార్జన శాఖల అధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం ఆర్థిక విధ్వంసం సృష్టించింది.ఫలితంగా మనం అధికారంలోకి వచ్చినప్పుడు తీవ్ర ఆర్థిక సంక్షోభాన్ని చూసాం,నిర్మాణాత్మకంగా అడుగులు వేస్తూ ఈ 10నెలల్లో ఆర్థిక పరిస్థితిని గాడిలో పెట్టామన్నారు. తల్లికి వందనం,రైతులకు పెట్టుబడిసాయం ఇతర సంక్షేమ పథకాల అమలుకు సిద్ధమవుతున్నామన్నారు. పాలన వ్యవస్థలో అనేక మార్పులు తీసుకుని వస్తున్నామన్నారు.ఈ క్రమంలో రాష్ట్రానికి ఆర్థిక అర్జన పెంచుకోవాలన్నారు.

**పన్నుఎగవేతలు ఉండకూడదు**

మున్సిపల్ శాఖ ఇచ్చిన ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ల ద్వారా రాష్ట్రంలో వెయ్యి మందికి పైగా బిల్డర్లు అసలు రిజిస్టర్ కాలేదని ఏఐ గుర్తించింది. అయితే, తప్పనిసరిగా జీఎస్టీ రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికే ప్రభుత్వం ఎటువంటి ఆమోదాలైనా తెలపాలని ముఖ్యమంత్రి అధికారులకు చెప్పారు. పన్ను ఎగవేతదారులను పసిగట్టేందుకు ఎఐని వినియోగించుకోవాలని చెప్పారు. అన్ని ఆదాయార్జన శాఖల్లోనూ ఇదే తరహా ప్రక్రియ అమలు చేసి



పకడ్బందీగా పన్ను వసూళ్లు చేయాలన్నారు. టెక్నాలజీని వినియోగించుకోవడం ద్వారా వ్యాపారులకు పన్ను చెల్లింపులు, అనుమతులు వంటివి సులభతరం అవుతున్నాయనే విషయాన్ని వారికి తెలియజేయాలన్నారు. గత ప్రభుత్వంలా వ్యాపారులను వేధించడం కూటమి ప్రభుత్వ విధానం కాదని... వారితో సమన్వయం చేసుకుంటూ నిబంధనల ప్రకారం రావాల్సిన పన్నులన్నీ చెల్లించేలాచూడాలని ముఖ్యమంత్రి అన్నారు. పన్నుచెల్లింపుదారులు, జిఎస్టీ పోర్టల్, ఏపీ రాష్ట్ర డేటా సెంటర్, ఎపిసిటిడి... ఇలా మొత్తం శాఖల సమాచారాన్ని ఎఐతో అనుసంధానించాలని ముఖ్యమంత్రి చెప్పారు. పన్ను చెల్లింపుదారులకు నోటీసుల జారీకి, గ్రీవెన్స్‌లు స్వీకరించడానికి ఎఐని వినియోగించి ప్రభుత్వ యంత్రాంగంలో మరింత వేగం పెంచవచ్చని సూచించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించుకున్న రాష్ట్ర సొంత ఆదాయ లక్ష్యం రూ.1,37,412 కోట్లను 100 శాతం ఆర్జించేలా అన్ని శాఖలు కృషి చేయాలని చెప్పారు.

**రాష్ట్ర సొంత ఆదాయంలో 2.2 శాతం వృద్ధి**

2023-24 ఆర్థిక సంవత్సరంతో పోల్చుకుంటే 2024-25కి గాను రాష్ట్రానికి సొంతంగా ఆదాయంలో 2.2శాతం వృద్ధి నమోదైంది. రాష్ట్ర ప్రభుత్వానికి పన్నుల రూపంలో వచ్చే ఆదాయంలో వృద్ధి 4.1 శాతం పెరగ్గా, పన్నేతర ఆదాయం మాత్రం ఆశించిన స్థాయిలో లేదు. జిఎస్టీలో 4.9 శాతం వృద్ధి, ప్రొఫెషనల్ ట్యాక్స్‌లో 15.2శాతం వృద్ధి, ఎక్సైజ్ ఆదాయంలో 24.3 శాతం వృద్ధి నమోదైంది. మనం సమర్ధవంతంగా అడుగులు వేస్తే మంచి ఆదాయం సాధించ వచ్చు నన్నారు. పన్నేతర ఆదాయ వర్గాల్లో మనం సరైన దృష్టిని పెట్టనందు వల్లనే అనుకున్న లక్ష్యాలను సాధించలేదన్నారు.ఈ విషయంలో మనం >>2




## ప్రజలవద్దకే పాస్‌పోర్టు సేవలు

**విజయవాడ ఏప్రిల్ 9 ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో మొబైల్ పాస్‌పోర్టు సేవలు అందుబాటులోకి రానున్నాయి. ఇందుకు అధికారులు నలుగురు సిబ్బందితో కూడిన పాస్‌పోర్టు సేవా మొబైల్ వ్యాన్ సిద్ధం చేశారు. కార్యాలయానికి వెళ్లలేని వారు మారుమూల ప్రాంత ప్రజలు ఊరిలోనే ఉండి ఈ వ్యాన్ సాయంతో పాస్‌పోర్టు పొందొచ్చు. వ్యాన్ ఎప్పుడు, ఎక్కడికి వస్తుందో అధికారులు సంబంధిత వెబ్‌సైట్‌లో ముందుగానే పేర్కొంటారు. పాస్‌పోర్టు తీసుకోవాల్సిన వారు ఆన్‌లైన్‌లో స్లాట్ బుక్ చేసుకొని, వ్యాన్ వద్దకు వెళ్తే సరి. అక్కడ సర్టిఫికెట్లు పరిశీలించి వేలిముద్రలు ఫోటోలు తీసుకుని ప్రక్రియ పూర్తి చేస్తారు. వెరిఫికేషన్ పూర్తయ్యాక పాస్‌పోర్టు పోస్టులో ఇంటికే పంపిస్తారు. ఈ వాహనాన్ని మంగళవారం విజయవాడ ప్రాంతీయ పాస్‌పోర్టు కార్యాలయం ప్రారంభం సందర్భంగా పరిచయం చేశారు. త్వరలో పూర్తిస్థాయి సేవలు అందుబాటులోకి తేనున్నట్లు అధికారులు తెలిపారు.

## 23 వరకు వంశీ రిమాండ్ పొడిగింపు

**విజయవాడ,ఏప్రిల్9,ప్రభాతవార్తప్రతినిధి:** వైకాంగ్రెస్ పార్టీ నేత, గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీకి దెబ్బ మీద దెబ్బ తగులుతోంది. గన్నవరం టిడిపి కేంద్ర కార్యాలయంపై దాడి కేసులో ఆయన రిమాండ్‌ను మరోసారి సిఐడి న్యాయస్థానం పొడిగించింది. ఏప్రిల్ 23 వరకు రిమాండ్ విధిస్తూ కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కేసులో వంశీతో పాటు రిమాండ్ ఖైదీలుగా ఉన్న మరో తొమ్మిది మందిని బుధవారం నాడు సిఐడి అధికారులు న్యాయస్థానంలో హాజరు పరిచారు. అటు, సత్యవర్ధన్ కిడ్నాప్ కేసులో ఆయనకు న్యాయస్థానం మంగళవారం నాడు రిమాండ్‌ను పొడిగించింది. ఈ నెల 22 వరకు రిమాండ్ పొడిగిస్తూ విజయవాడ ఎస్సీ, ఎస్టీ కోర్టు ఆదేశాలు జారీ చేసింది.

# మహిళలపై నేరాలను అరికట్టాలి

## గంజాయి నియంత్రణపై ఉక్కుపాదం

## హోం మంత్రి అనిత ఆదేశాలు

**శ్రీకాకుళం, ఏప్రిల్ 9 ప్రభాతవార్త:** మహిళలు, బాలికలు భద్రతకు మొదటి ప్రాధాన్యత ఇస్తూ, జరుగుతున్న అఘాయిత్యాలను పూర్తిస్థాయిలో అరికట్టాలని విశాఖపట్నం రేంజ్ పరిధిలో గల పోలీస్ అధికారులను రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత సూచించారు. రాష్ట్ర హోం శాఖామంత్రి వంగలపూడి అనిత శ్రీకాకుళం జిల్లాకు విచ్చేసిన సందర్భంగా బుధవారం ఉదయం జిల్లా పోలీస్ కార్యాలయాన్ని సందర్శించి ముందుగా పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించిన అనంతరం విశాఖపట్నం రేంజ్ డిఐజి గోపినాథ్ జట్టి, జిల్లా ఎస్పీ కెవి.మహేశ్వరరెడ్డి, విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, పార్వతీపురం మన్యం జిల్లా ఎఎస్పీ అంకిత సురాన రాష్ట్ర హోం శాఖమంత్రి వంగలపూడి అనిత పర్యటన నేపథ్యంలో జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన జానపద కళాకారుల చేసిన తప్పెటగుళ్లు నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అనంతరం జిల్లా పోలీస్ కార్యాలయం సమీక్ష సమావేశ మందిరంలో విశాఖపట్నం రేంజ్ పరిధిలో శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాల పోలీసు అధికారులతో నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కెవి.మహేశ్వరరెడ్డి శ్రీకాకుళం జిల్లాలో మహిళలు, బాలికలు సంబంధించిన నేరాలు, ఫోక్సో, గంజాయి వంటి మాదక ద్రవ్యాలు కేసులు, గ్రేవ్ ప్రాపర్టీ కేసులు నమోదు, నేర నియంత్రణ చర్యలు, కేసులు దర్యాప్తులో సాంకేతిక పరిజ్ఞానం వినియోగం, సిసి కెమెరాలు ఏర్పాటు, డ్రోన్ కెమెరాల నిఘా, పర్యవేక్షణ, శక్తి పెట్రోలింగ్ బృందాల పనితీరు, సిబ్బంది వారి సంక్షేమ కార్యక్రమాలు తదితర ముఖ్యమైన అంశాలపై హోమ్ మినిస్టర్‌కు జిల్లా ఎస్పీ శ్రీకాకుళం జిల్లా సంబంధించిన నేర గణంకాలు తెలియజేశారు.

విశాఖపట్నం రేంజ్ పరిధిలో నేర నియంత్రణ చర్యల్లో భాగంగా గడచిన 10 నెలల కాలంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత అంశాలలో మహిళలు, బాలికలు సంబంధించిన నేరాలు, గంజాయి నిర్మూలన, రోడ్డు ప్రమాదాలు నివారణ, సైబర్ కేసులు నమోదు, నేరగాళ్ల నేర ప్రవృత్తి గురించి



బుధవారం మీడియాతో మాట్లాడుతున్న హోంమంత్రి అనిత

క్షేత్రస్థాయిలో అవగాహన కల్పిస్తూ నేరాలు అరికట్టేందుకు జిల్లా ఎస్పీలతో పాటు, ఇతర పోలీసు అధికారులు సిబ్బంది కష్టపడి పని చేస్తున్నారని రేంజ్ డీఐజీ గోపీనాథ్ జట్టి తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర హోం శాఖామంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ పోలీసు ప్రతిష్ట పెంచేలా ప్రతి అధికారి సిబ్బంది సమన్వయంతో కలిసి విధులు నిర్వర్తించాలని స్పష్టం చేశారు. ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు అందించేందుకు దశల వారీగా పోలీసు శాఖకు మౌలిక వసతులు కల్పిస్తామని ఈ క్రమంలో పోలీసు వాహనాలు, ఫింగర్ ప్రింట్ పరికరాలు, సిసి కెమెరాలు, డ్రోన్ కెమెరాలను అందిస్తామని పేర్కొన్నారు. శిక్షలు శాతం పెంచేందుకు మరింత కేసులు దర్యాప్తు చేయాలని సూచించారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థులకు శక్తి బృందాలు ద్వారా సెల్ఫ్ డిఫెన్స్ శిక్షణ తరగతులు నిర్వహించాలని, ప్రత్యేక కార్యాచరణతో డ్రాప్ బాక్స్‌లను ఏర్పాటు చేయించాలని ఆమె అన్నారు.

పురుష విద్యార్థులకు చట్టాలపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ప్రతి జిల్లాకు ప్రత్యేక ఒక సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానంపై నైపుణ్యం కలిగి ఉన్న సిబ్బందిని నియమించి సైబర్‌కేసులు త్వరితగతిన చేధిం >>2

## సొంతింటి నిర్మాణానికి సిఎం చంద్రబాబు శంకుస్థాపన

**విజయవాడ, ఏప్రిల్9, ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి రాజధాని అమరావతిలో సొంతింటి నిర్మాణానికి సిఎం చంద్రబాబు శంకుస్థాపన చేశారు. చంద్రబాబు, భువనేశ్వరి, లోకేశ్, బ్రాహ్మణి, దేవాన్ష్‌లు పూజా కార్యక్రమం నిర్వహించారు. వెలగపూడి సచివాలయం వెనక నం.9 రహదారి పక్కనే ఇంటి నిర్మాణం చేపట్టారు.

స్థలంలో నైరుతి మూలన శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఎక్కువ భాగం పచ్చదనం, మొక్కల కోసం కేటాయించారు. నిర్మాణ బాధ్యతను ఎస్ఆర్ఆర్ కన్‌స్ట్రక్షన్ కంపెనీకి అప్పగించారు. తాత్కాలిక హైకోర్టు, సచివాలయం మధ్యన ఉన్న ఈ స్థలానికి నాలుగు వైపులా రోడ్లు ఉండడం విశేషం. తూర్పున ఎన్10 రోడ్డు, ఉత్తరం వైపు ఇ6 రహదారులు ఉన్నాయి. పశ్చిమం, దక్షిణాన లేఅవుట్‌లోని అంతర్గత రోడ్లు వెళ్తాయి. ఈ ప్లాట్‌కు అనుకుని రోడ్డు ఉంది. దీని పక్కనే ఉన్న వెయ్యి చదరపు గజాల ప్లాట్‌ను మల్కాపురం గ్రామానికి చెందిన రైతు నుంచి కొనుగోలు చేసినట్లు తెలిసింది.

గతేడాది డిసెంబరులో వెలగపూడి రెవెన్యూ పరిధిలో 5 ఎకరాల విస్తీర్ణంలోని నివాస ప్లాట్‌ను అదే గ్రామానికి చెందిన రైతు కుటుంబం నుంచి సిఎం చంద్రబాబు కుటుంబ >>2

# గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్‌వేకు గ్రీన్ సిగ్నల్

## రూ. 1332 కోట్లతో తిరుపతి కాట్పాడి డబ్లింగ్ పనులు

**విజయవాడ ఏప్రిల్ 9 ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలోని అంశాలు కొలిక్కి వస్తున్నాయి. విభజన చట్టంలోని అపరిష్కృత అంశాలపై కేంద్రం దృష్టి సారించింది. ఇందులో భాగంగా అమరావతి హైదరాబాద్ గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే పట్టాలెక్కనుంది. సమగ్ర ప్రాజెక్టు నివేదిక రూపకల్పనకు రోడ్లు, ఉపరితల రవాణా సత్వర చర్యలను ప్రారంభించాలని కేంద్ర హోం శాఖ ఆదేశించింది .దీంతో తొందర్లోనే అమరావతి రింగ్ రోడ్డు, హైదరాబాద్ రీజినల్ రింగ్ ఉత్తర భాగం అనుమతులురానుండగా ప్రక్రియ ప్రారంభం కానుంది. ప్రభుత్వ ఉన్నతాధికారులతో గత నెల 3న జరిగిన కేంద్ర హోంశాఖ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. చట్టంలోని లేని ఇరు రాష్ట్రాలకు చెందిన ముఖ్యమైన అంశాలపైనా పురోగతి లభించింది. ఫిబ్రవరి 3న కేంద్ర హోంశాఖ కార్యదర్శి నేతృత్వంలో జరిగిన సమావేశానికి వివిధ కేంద్ర మంత్రిత్వ శాఖల ఉన్నతాధికారులు ఆంధ్రప్రదేశ్ తెలంగాణా రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులు, వివిధ శాఖల ఉన్నతాధికారులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

**తిరుపతి - కాట్పాడి డబ్లింగ్ పనులకు కేంద్ర కేబినెట్ ఆమోదం**

తిరుపతి నుంచి కాట్పాడి వరకు రూ.1,332 కోట్లతో డబ్లింగ్ పనులకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇందుకు సంబంధించిన వివరాలను కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. ఈ ప్రాజెక్టు ద్వారా తిరుపతి, శ్రీకాళహస్తి, చంద్రగిరి కోట క్షేత్రాలకు లక్షల్లో భక్తులు తరలి వస్తారని చెప్పారు. తిరుపతి, వెల్లూరు ప్రాంతాలు వైద్య, విద్య హబ్‌లుగా ఉన్నాయని అన్నారు. దీనితో రాయలసీమ రీజియన్‌కు లబ్ధి చేకూరుతుందని పేర్కొన్నారు. ఎలక్ట్రానిక్స్, సిమెంట్, స్టీల్ తయారీ కంపెనీలకు కూడా లబ్ధి పొందుతాయని ఆయన వివరించారు ఈ ప్రాజెక్టు ద్వారా చిత్తూరు, తిరుపతి, వెల్లూరు జిల్లాకు లబ్ధి చేకూరుతుందని అశ్వినీ వైష్ణవ్ వివరించారు. ఇందులో భాగంగా 17 మేజర్, 327 మైనర్ వంతెనలువస్తున్నాయని చెప్పారు. అదేవిధంగా 7 పైవంతెనలు, 30 అండర్ >>2

## ఎపి భవన్ పౌరసరఫరాల శాఖ దుకాణంలో మంత్రి నాదెండ్ల తనిఖీలు



బుధవారం ఎపిభవన్‌లోని పౌరసరఫరాల శాఖ దుకాణంలో తనిఖీలు నిర్వహిస్తున్న మంత్రి నాదెండ్ల

**విజయవాడ,ఏప్రిల్9,ప్రభాతవార్తప్రతినిధి:** ఢిల్లీలో ఏపీ పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పర్యటిస్తున్నారు. ఈ క్రమంలో ప్రజా ఫిర్యాదు మేరకు ఎపి భవన్‌లోని పౌరసరఫరాల శాఖ దుకాణంలో బుధవారం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. షాపులో బియ్యం నాణ్యతను మంత్రి నాదెండ్ల, పౌరసరఫరాల శాఖ కార్యదర్శి సౌరబ్ గౌర్ , ఎపి భవన్ రెసిడెంట్ కమిషనర్ లవ్ అగర్వాల్ పరిశీలించారు. బియ్యంలో నూకల శాతం ఎక్కువగా ఉందని గమనించారు. అలాగే బియ్యం బస్తా తూకంలో తేడా రావడంతో సిబ్బందిపై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు.

పౌర సరఫరాల శాఖ పేరుతో ఇక్కడ బియ్యం షాపు నడిపిస్తున్నారని.. వెంటనే షాపును సీజ్ చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అమ్మే బియ్యంలో నాణ్యత లేదని.. 26 కేజీల బియ్యం బస్తా 25 కేజీలు మాత్రమే ఉందని తెలిపారు. వేయింగ్ మిషన్ కూడా సరిగా పనిచేయడం లేన్నారు. 26 కేజీల బియ్యం బస్తాను చెక్ చేయగా.. అందులో నూకల >>2

## బంగాళాఖాతంలో అల్పపీడనం

## కోస్తాంధ్ర జిల్లాల్లో విస్తారంగా వర్షాలు

## పలు చోట్ల పిడుగులు పడే అవకాశం

**విజయవాడ,ఏప్రిల్9,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో రానున్న 24 గంటల్లో ఉరుములతో కూడిన వర్షాలుకురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎండి) హెచ్చరించింది. నైరుతి, పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా ఉత్తర, దక్షిణ కోస్తాంధ్ర ప్రాంతాల్లో విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. విశాఖపట్నంలో భారీ వర్షం కురిసే అవకాశం ఉండటంతో కోస్తాంధ్రకు ఎల్లోఅలర్ట్ జారీచేశారు.రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ రోణంకి కూర్మనాథ్ బుధ, గురువారాల్లో పిడుగులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. ఉత్తరాంధ్ర జిల్లాల్లో ఏప్రిల్ 11న తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని వెల్లడించారు.

పిడుగులు పడే అవకాశం ఉన్నందున, ప్రజలు చెట్ల కింద నిలబడవద్దని సూచించారు. ప్రస్తుతం ఏపీలో పగటి ఉష్ణోగ్రతలు అధికంగానే ఉంటున్నాయి.అయితే గత మూడు రోజులుగా సాయంత్రం సమయంలో ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురుస్తున్నాయి.కొన్ని ప్రాంతాల్లో వడగళ్ళ వానలు పడుతున్నాయి.

# గంజాయి నిర్మూలనకు ఈగల్ టీంలు

## బెల్టుషాపుకు మద్యంసరఫరాచేస్తే కఠిన చర్యలు: మంత్రి కొల్లు రవీంద్ర

**తిరుపతి, ఏప్రిల్ 9ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌ను సారా రహిత రాష్ట్రంగా మార్చడమే లక్ష్యంగా నవోదయం-2ను అమలుచేసేందుకు చర్యలు తీసుకుంటు న్నామని రాష్ట్రగనులు, ఎక్సైజ్‌శాఖల మంత్రి కొల్లురవీంద్ర ప్రకటించారు. గంజాయి నిర్మూలనకు హోమ్‌శాఖతో సమన్వయం చేసుకుంటూ ప్రత్యేకంగా ఈగల్ టీంలను ఏర్పాటు చేసుకున్నామన్నారు. రాష్ట్రంలో ఎక్కడైనా బెల్టు షాపులు నడుస్తూ, వారికి మద్యం సరఫరా చేసేవారిపై చట్టప్రకారం కేసు నమోదు చేసి, కఠిన చర్యలుతీసుకుంటామని మంత్రి హెచ్చరించారు. రాష్ట్రంలోని ఎక్సైజ్ అధికారులకు ఆదేశాలిచ్చామన్నారు. బుధవారం ఉదయం తిరుపతిలోని సావేరీ అతిథిగృహంలో రాష్ట్ర ఎక్సైజ్ అధికారులతో సమీక్షాసమావేశం నిర్వహించారు. 2019-24 మద్యకాలంలో ఐదేళ్ళు ఎక్సైజ్ వ్యవస్థను అప్పటి వైసిపి ప్రభుత్వం నాశనం చేసిందన్నారు. మద్యనిషేధం హామీతో జగన్ అధికారంలోకి వచ్చి మద్యం వ్యాపారాన్ని చేతుల్లోకి తీసుకున్నారన్నారు. కొత్తపాలసీ పేరుతో వ్యవస్థను విచ్ఛిన్నం చేసిందన్నారు. రాష్ట్రంలోని డిస్టలరీలనుండి మద్యం షాపుల వరకు వైసిపి నేతలు తమ ఆధీనంలోకి తీసుకుని చలాయించా రన్నారు.2024లో టిడిపి కూటమి అధికారంలోకి రాగానే కొత్తమద్యం పాలసీని తీసుకువచ్చి అమలుచేశామన్నారు.గతంలో జె బ్రాండ్ మద్యం మాత్రమే విక్రయించారని ఇప్పుడు 6రాష్ట్రాల్లో అమలవుతున్న మద్యం పాలసీని శ్రీకారం చుట్టామన్నారు. అత్యంత పారదర్శకంగా డిప్ నిర్వహించి మద్యం షాపులను కేటాయించామన్నారు. పారదర్శక లైసెన్స్‌లు కేటాయింపుల్లో 1,800కోట్ల రూపాయలు ఆదాయం వచ్చిందన్నారు. టూరిజం పెంపుకు స్టార్ హోటళ్ళకు లైసెన్స్‌ఫీజు తగ్గించేలా నిర్ణయం



తీసుకున్నామన్నారు. అన్ని దుకాణాల్లో డిజిటల్ పేమెంట్ విధానం అమలుచేసి మరింత పారదర్శకత తీసుకువచ్చామని మంత్రి తెలిపారు.

10-4pg2exHMNWJQE.qxd:10-4pg2exHMNWJQE.qxd 10/04/25 12:08 AM Page 1





బుధవారం సొంతింటి నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న సిఎం చంద్రబాబు కుటుంబ సభ్యులు

# సొంతిటి నిర్మాణానికి సిఎం చంద్రబాబు శంకుస్థాపన

>> సభ్యులు కొనుగోలు చేశారు. ఇటీవలే ప్లాట్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ కూడా పూర్తైంది. జీ ప్లస్ వన్ మోడల్‌లో సొంతింటి నిర్మాణానికి సిఎం శ్రీకారం చుట్టారు. ఏడాదిలోపే నిర్మాణం పూర్తి చేసి గృహప్రవేశం చేసేలా ప్రణాళికలు సిద్ధం చేశారు. ఇంటి నిర్మాణ ప్లాన్‌ను లోకేశ్ కుటుంబసభ్యులకు వివరించారు. ఈశాన్యంలో ఉండడంతో వాస్తు కోసం తీసుకున్నట్లు సమాచారం. దీన్ని సెక్యూరిటీ పోస్టు, సందర్శకుల వాహనాలు నిలిపేందుకు వినియోగించనున్నారు. వేడుక తిలకించేందుకు పెద్దఎత్తున అక్కడికి వచ్చిన రాజధాని రైతులు కార్యక్రమం ముగిసిన వెంటనే జై చంద్రబాబు, జై అమరావతి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. చంద్రబాబు, లోకేశ్‌లు కాన్వాయ్ ఆపి రైతులందరినీ ఆప్యాయంగా పలకరించారు. చంద్రబాబు, లోకేశ్‌లకు రైతులు శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు కుటుంబానికి వెలగపూడి గ్రామస్థులు పట్టు వస్త్రాలు సమర్పించారు. సీఎం కుటుంబ సభ్యులు భూమి పూజ కార్యక్రమం పూర్తి చేసుకుని ఉండవల్లి వెళ్లారు.

# దేశాన్ని అమ్మేస్తారు

>> ఆవేదన చెందారు. పదకొండేళ్లుగా బిజెపి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఏదో ఒక రీతిలో భారత రాజ్యాంగంపై దాడి చేస్తోందని సమాఖ్య స్ఫూర్తికి తూట్లు పొడుస్తున్నదని విమర్శించారు. రాజ్యాంగ సంస్థలు, సూత్రాలపై దాడి చేస్తోంది. వాటిని రక్షి ంచడానికి మనం పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. భారత్‌పై అమెరికా విధిస్తున్న 26 శాతం సుంకాలపై పార్లమెంటులో చర్చించాలని తాము పట్టుబట్టినా, వారు పట్టించుకోలేదన్నారు. భారతదేశం తటస్థ విధానంకు పూర్తిగా తిలోదాకాలు వదిలారని అమెరికాకు మోకరిల్లుతున్నారని దుయ్యబట్టారు. నిరుద్యోగం కారణంగా విదేశాలకు వెళ్తున్న యువతను బంధించి వెనక్కి పంపించడంపై ఆయన ఆందోళన వ్యక్తంచేశారు. ఈ విషయంపై ప్రధాని మోదీ మౌనంగా ఉండటాన్ని తప్పుబట్టారు. మతతత్వ విధానాలతో వలస వచ్చిన విదేశీ పాలకులు స్వతంత్రానికి పూర్వం లబ్ధిపొందే వారని ఇప్పుడు మన దేశంలోని మతతత్వం పునాదులపై రాజకీయాలు చేస్తూ ప్రజలను విభజించి సంఘపరివార్ శక్తులు ఎన్నికల్లో గెలిచి మన పాలకులే ఆ పనిని చేస్తున్నారని ఖర్గే దుయ్యబట్టారు. బ్యాలెట్ పేపర్‌తో దేశంలో ఎన్నికలను నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు.మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో విపక్షాలను మోసపూరితంగా ఓడించారని ఖర్గే వాపోయారు.యావత్ ప్రపంచం ఇవిఎంల నుంచి బ్యాలెట్ పేపర్ వైపుగా మారుతుంటే, ఇంకా దేశంలో ఇవిఎంలను వినియోగిస్తుండటం విడ్డూరంగా ఉందని విమర్శించారు. ఇవిఎంలతో జరుగుతున్నదంతా మోసమేనని ఖర్గే ఆరోపించారు. యావత్ దేశంలోని యువతరం గళమెత్తి మాకు బ్యాలెట్ పేపర్‌తో ఎన్నికలు కావాలి అని తప్పకుండా అంటారని మల్లికార్జునఖర్గే జోస్యంచెప్పారు. ఇవిఎంల గురించి మేం ప్రశ్నిస్తే, వాళ్లు నిరూపించమని అడుగుతారని కానీ నానాటి నమ్మకం పోతున్నదని అన్నారు. అధికార పార్టీకి లబ్ధి చేకూరేలా, విపక్ష పార్టీలకు నష్టం జరిగేలా వాళ్లు ఇవిఎంలలో మార్పులు చేయించుకున్నారు. మహారాష్ట్ర లాగే హరియాణాలో జరిగింది ఇలాగే అని ఆయన కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపిపై విమర్శలు చేశారు. ఓటర్ల జాబితాలను తప్పులతడకగా ఇష్టానుసారంగా తయారు చేస్తున్నారు. మహారాష్ట్రలో బిజెపికి 90 శాతం అసెంబ్లీ సీట్లు రావడం వెనుక మతలబు ఇవిఎంలే అని ఆయన అన్నారు. గతంలో ఎన్నడూ ఆ పార్టీకి అన్ని సీట్లు రానే లేదని గుర్తుచేశారు. ఇదంతా మోసం వల్లే సాధ్యమైందని ఆరోపించారు వాళ్లు ప్రజాస్వామ్యాన్ని కాల రాస్తున్నారని కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు విమర్శించారు. మేం తప్పకుండా నిజాన్ని బయటపెడతాం,దొంగ తప్ప కుండా దొరుకుతాడు,మా న్యాయవాదులు, నాయకులు దానిపై పనిచేస్తున్నారనని, ప్రస్తుతం మనం రెండో స్వాతంత్ర్య ఉద్యమం చేస్తున్నామని మల్లికార్జున ఖర్గే అన్నారు.

# దేశానికి గుర్తింపుకోసం జైనమతం విశేష కృషి: ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ:** భారత దేశానికి గుర్తింపు తీసుకురావడంలో.. జైన మతం వెలకట్టలేని పాత్రను పోషించిందని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ప్రపంచానికి సవాళ్లుగా మారిన ఉగ్రవాదం, యుద్ధం, పర్యావరణ పరిరక్షణ లాంటి సమస్యలకు.. జైన మత విలువలు సమాధానం ఇవ్వగలవన్నారు. నవకర మహామంత్ర దివస్ సందర్భంగా ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు. ప్రాచీన మతానికి చెందిన సంప్రదాయాన్ని, వారసత్వాన్ని, ప్రబోధనలను రక్షించేందుకు కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని మోదీ తెలిపారు. పార్లమెంట్ బిల్డింగ్ లో జైన తీర్థంకరుల విగ్రహాలు ఉన్నట్లు చెప్పారు. జైన మతంలో ఉన్న అనేకాంతవాదం గురించి ఆయన ప్రస్తావించారు. నిజం అనేది అనేక రూపాల్లో వ్యక్తం అవుతుందన్నారు. జైన మతంలో ఒకరిపై ఒకరు ఆధారపడుతారన్న వాస్తవాన్ని గుర్తింపు ఉందని, అందుకే వాళ్లు స్వల్ప స్థాయిలో కూడా హింసను ఆమోదించరన్నారు. శాంతి, సామర్యం, పర్యావరణ పరిరక్షణలో ఇదే కీలకం అన్నారు. భారతీయ ఆధ్యాత్మిక వైభవానికి జైన సాహిత్యం వెన్నుముకగా నిలుస్తుందన్నారు.

# అమరావతి రాజధాని ప్రాంతంలో క్రడా కొత్త భవనం

**విజయవాడ,ఏప్రిల్9,ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ (సిఆర్డీఎ) నూతన కార్యాలయాన్ని అమరావతి ప్రాంతంలోకి మారుస్తున్నారు.ఇందుకోసం ప్రత్యేక భవన సముదాయాన్ని నిర్మిస్తున్నారు.. సిఆర్డీఎ (క్రడా)ప్రధాన కార్యాలయాన్ని విజయవాడ నుంచి అమరావతిలోని రాయపూడి ప్రాంతానికి మార్చనున్నారు. సీడ్ యాక్సెస్ రోడ్డు పక్కన సిఆర్డీఎ ప్రాజెక్టు కార్యాలయ నిర్మాణ పనులు శరవేగంగా సాగుతున్నాయి. నిర్మాణం మరో రెండు నెలల్లో పూర్తవుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ ప్రాంగణానికి మారితే రాజధాని పనుల పర్యవేక్షణ మరింత సులభతరంగా ఉంటుంది. ప్రాజెక్టు ఆఫీసుకు ఎదురుగా ఉన్న స్థలంలో ప్రీఫ్యాబ్రికేటెడ్ తరహాలో మూడు నిర్మాణాలు చేపడుతున్నారు. రాజధాని పనులు మొదలుకానున్న నేపథ్యంలో ఉద్యోగుల సంఖ్య కూడా భారీగా పెరగనుంది. పలువురిని డిప్యుటేషన్‌పై తీసుకుంటున్నారు. వీటిని వీలైనంత త్వరగా పూర్తి చేస్తే పురపాలక శాఖ అనుబంధ విభాగాలైన టిడ్కో, మెప్మా, తదితర వాటిని ఇందులోకి మార్చేందుకు సన్నాహాలు చేస్తున్నారు. అన్నీ ఒకేచోట ఉంటే మెరుగైన పర్యవేక్షణ ఉంటుందని యోచిస్తున్నారు. గత ఏడాది అమరావతి పునర్నిర్మాణ పనులకు సీఎం చంద్రబాబు ఇక్కడి నుంచే శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా భవన నిర్మాణాన్ని చూసి మార్పులు సూచించారు. ఈ మేరకు ఇటీవల సిఆర్డీఎ అధికారులు పలు నమూనాలు రూపొందించి ప్రజల ఓటింగ్ ద్వారా ఒకదానిని ఎంపిక చేసి, దాని ప్రకారం నిర్మిస్తున్నారు. గ్రౌండ్‌ఫ్లోర్‌లో ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయనున్నారు. ఇక్కడి నుంచి రాజధాని నగరంలో పారిశుద్ధం, వరదలు, ట్రాఫిక్, భద్రత, వాతావరణం, తదితర వాటిని పర్యవేక్షిస్తారు.భవిష్యత్తు అవసరాలకు సరిపోయేలా గత టిడిపి ప్రభుత్వ హయాంలో సీడ్ యాక్సెస్ రోడ్డు పక్కన రాయపూడి వద్ద రూ.69 కోట్లతో పనులు ప్రారంభించారు. మొత్తం 3.62 ఎకరాల్లో ఏడు అంతస్తులతో డిజైన్ చేశారు. కార్యాలయంలో మొత్తం బిల్టప్ ఏరియా 2.42 లక్షల చదరపు అడుగులు. 2.51 ఎకరాలలో ఉద్యానవనాన్ని అభివృద్ధి చేయాలన్నది ప్రణాళిక. రాజధాని ప్రాంతం సీఆర్డీఏకు కీలకం కావడంతో అమరావతిలోనే ఉండాలన్నది చంద్రబాబు ఆలోచన. దీనికి తగ్గట్లు స్మార్ట్‌సిటీ నిధులతో నిర్మాణాన్ని ప్రారంభించారు. అయితే 2019లో వైఎస్సార్సీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత నిలిచిపోయింది. 2,3,4 అంతస్తులు సిఆర్డీఎ వినియోగించుకోనుంది. 5, 6 అంతస్తులు ఏడీసీఎల్‌కు ఉద్దేశించారు. ఏడో అంతస్తులో పురపాలక మంత్రి పేషీ, ఆ శాఖ ముఖ్య కార్యదర్శి, డిటిసిపి కార్యాలయాలు ఉంటాయి. ప్రస్తుతం గ్లాస్ బిగింపు, ఎలివేషన్ పనులు సాగుతు న్నాయి. లోపల ఉద్యోగులు, అధికారుల ఛాంబర్లు సిద్ధమవుతున్నాయి. కార్యాలయం వెనక వైపు యుటిలిటీ బ్లాక్ పనులు కూడా వేగంగా సాగుతున్నాయి.

# పన్ను ఎగవేతకు ఎఐతో చెక్

>> గట్టిగా దృష్టి పెట్టాలన్నారు.ఎలా ఇవి రాబట్టాలో ఒక మంచి ఆలోచన చేయాలన్నారు.

**నూతన ఎక్సైజ్ పాలసీ సక్సెస్**

కొత్త ఎక్సైజ్ పాలసీ ప్రకటించిన దగ్గర నుంచి ఆదాయాన్ని పరిశీలిస్తే ప్రభుత్వానికి వచ్చే ఆదాయం గతం కన్నా మెరుగుపడింది. అక్టోబర్ 2024 నుంచి మార్చి 2025 వరకు రూ. 4,330 కోట్ల ఆదాయం రాగా, దాదాపు 33 శాతం ఎక్సైజ్ ఆదాయం పెరిగింది. అలాగే, మున్సిపల్ శాఖలో 202324 కంటే 2024 25లో రూ.500 కోట్లకు పైగా ఆదాయం అదనంగా వచ్చింది. పన్నులకు సంబంధించి ఇంకా సుమారు రూ.2,500 కోట్ల బకాయిలు ఉన్నాయి. వీటిలో అత్యధికంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆస్తులకు సంబంధించిన పన్నులు, అలాగే, ఖాళీ స్థలాల పన్నులు అధికంగా వసూలు కావాల్సి ఉన్నాయి. మార్చి నెలలో ప్రకటించిన 50 శాతం వడ్డీ రాయితీ ప్రకటించడంతో కేవలం 6 రోజుల్లోనే మొత్తం ఆస్తిపన్నులు రూ.240 కోట్లు వసూలయ్యాయని అధికారులు చెప్పారు. మనం నాణ్యమైన మద్యాన్ని వినియోగదారునికి అందస్తున్నామన్నారు.,ఎక్కడా బెల్టు దుకాణాలు లేకుండా చర్యలు చేపట్టామన్నారు.నిబంధనలను పక్కనపెట్టి మద్యం ధరలు పెంచి అమ్మినా,బెల్టు షాపులు నిర్వహించిన నిర్మోహ్మాటంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు.

# నేరాలను అరికట్టాలి

>> చాలని సూచించారు. సరిహద్దు ప్రాంతాల్లో చెక్‌పోస్టులు వద్ద నిరంతరం వాహన తనిఖీలు నిర్వహించి గంజాయి వంటి మాదక ద్రవ్యాలు అక్రమ రవాణా అరికట్టేందుకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యాలయాలు, గృహ సముదాయాలు, గ్రామీణ ప్రాంతాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేయించాలని తద్వారా నేరాలు నియంత్రణతో పాటు నేరాలు ఛేధించేందుకు అధికారులు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. పోలీస్ స్టేషన్‌లకు వచ్చే మహిళలు ఫిర్యాదుదారులు పట్ల పోలీస్ సిబ్బంది మర్యాదపూర్వకంగా వ్యవహరించి వారు సమస్యల పట్ల సానుకూలంగా స్పందించి త్వరితగతిన పరిష్కార చర్యలు చేపట్టాలని సూచించారు. నేర నియంత్రణలో సాంకేతికతను, సిసి కెమెరాలను, డ్రోన్స్ వినియోగించాలన్నారు. నేర నియంత్రణలో సిసి కెమెరాల ఏర్పాటుకు ఎక్కువ ప్రాధాన్యత కల్పించాలని, ముఖ్య కూడళ్లు, ప్రాంతాలు, రద్దీ ప్రదేశాల్లో సిసి కెమెరాలను ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీని ఆదేశించారు. హోంశాఖామంత్రి అనితకు శ్రీకాకుళం జిల్లా పోలీస్ శాఖ తరపున దుశ్శాలువతో సన్మానించి జ్ఞాపికలను రేంజ్ డిఐజి గోపీనాథ్ జట్టి, జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వరరెడ్డి, ఇతర పోలీసు అధికారులు అందజేశారు. ఈ సమీక్ష సమావేశంలో రేంజ్ డీఐజీ గోపీనాథ్ జట్టి, శ్రీకాకుళం జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వరరెడ్డి,విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ అంకిత సురాన, అదనపు ఎస్పీ పి.సౌమ్యలత, అదనపు ఎస్పీ పి.శ్రీనివాసరావు, డీఎస్పీలు సి.హెచ్.వివేకానంద, వివి అప్పారావు, శేషాద్రి, రాంబాబు, భవ్యరెడ్డి, రాఘవులు, శ్రీనివాసరావు, ఎస్బీ సీఐ ఇమ్మాన్యుయేల్ రాజు, పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# బంగ్లా యూనస్ సర్కారుకు భారత్ షాక్!

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 9:** భారత్‌కు సముద్ర ప్రాంతం లేదని అందువల్ల బంగాళాఖాతంపై సమగ్రపర్యవేక్షణఅధికారాలు బంగ్లాదేశ్‌కే ఉన్నాయంటూ ఆదేశ కేర్‌టేకర్‌చీఫ్ మహ్మద్ యూనస్‌చేసిన వ్యాఖ్యలపై భారత్ భారీ షాక్ ఇచ్చింది. బంగ్లా ఎగుమతులకోసం 2020లో ఇచ్చిన ట్రాన్షిప్‌మెంట్ సదుపాయం రద్దుచేస్తూ కేంద్ర పరోక్ష పన్నులబోర్డు కస్టమ్స్ శాఖ ఉత్తర్వులు జారీచేసింది. 2020 జూన్ 29న ఇచ్చిన సర్క్యులర్‌ను తక్షణమే రద్దుచేయాలనినిర్ణయించారు. అయితే భారత్‌లోకి ఇప్పటికే ప్రవేశించిన కార్గో రవాణాకు అనుమతి ఉంటుందని వెల్లడించింది. 2020 ఉత్తర్వులప్రకారం బంగ్లాదేశ్‌కు చెందినెగుమతులు భారత్‌మీదుగా భూ,జల,వాయుమార్గాల్లో నేపాల్‌భూటాన్, మైన్మార్ వెళ్లేందుకు అనుమతి ఉంది. ఇపుడు దీనిని రద్దుచేయడం వల్ల బంగ్లాకు గట్టిషాక్ ఇచ్చినట్లయిందని నిపుణులు చెపుతున్నారు. టెక్స్‌టైల్స్, పాదరక్షలు, రత్నాలు, ఆభరణాల ఎగుమతిదారులు ఈ రద్దు ఎంతో మేలుచేస్తుందని అంచనా వేస్తున్నారు. ఇక యూనస్ వ్యాఖ్యలపై విదేశాంగమంత్రి జైశంకర్ కౌంటర్ ఇచ్చారు. బంగాళాఖాతలో భారత్‌కు పొడవైన తీరరేఖ ఉందన్నారు. చైనాలో పర్యటించిన తాత్కాలిక సారధి యూనస్ మాట్లాడుతూ భారత్‌లోని ఈశాన్యరాష్ట్రాలు పూర్తిగా భూపరివేష్టితమై ఉన్నందున బంగాళా ఖాతానికి మేమే సంరక్షకులమని ఇదొక పెద్దప్రయోజనాలకు అవకాశం కల్పిస్తోందని, అందుకే మా దేశంలో పెట్టుబడులుప ఎట్టండని యూనస్‌చైనాను ఆహ్వానిస్తూవ్యాఖ్యలుచేసిన సంగతి తెలిసిందే. తదనంతరం బిమ్‌స్టెక్ సదస్సు సందర్భంగా థాయిలాండ్ వచ్చిన యూనస్‌ప్రధానిమోడీతో భేటీ కావడం అక్రమ వలసలు, మైనార్టీలపై దాడులు, హసీనా అప్పగింతవంటి అంశాలు చర్చకు వచ్చాయి.

## నాదెండ్ల తనిఖీలు

>> శాతం ఎక్కువగా ఉందని గమనించారు. కాకినాడకు చెందిన ఈశ్వర్ రెడ్డి అనే వ్యక్తికి 2021లో షాపు కేటాయించినట్లు తెలుస్తుంది. బియ్యంలో నాణ్యత లేదని వెంటనే షాప్ సీజ్ చేయాలనిమంత్రి నాదెండ్ల ఆదేశించారు. మరో నెల రోజుల్లోగా ఏపీ పౌర సరఫరాల శాఖ తరపున రేషన్ స్టోర్‌ను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. నాణ్యమైన బియ్యంతో పాటు ఇతర సరుకులను అందిస్తా మని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. మంత్రి నాదెండ్ల ఆదేశాల మేరకు ఎపి భవన్‌లోని పౌరసరఫరాల శాఖ దుకాణాన్ని అధికారులు సీజ్ చేసారు.దుకాణదారుపై కేసు నమోదు చేసారు.

## గ్రీన్ సిగ్నల్

>> పాస్ బ్రిడ్జ్‌లు రానున్నట్లు తెలిపారు. 104 కి.మీ మార్గం రోడ్డుకు బదులు రైలు మార్గానికి రద్దీ మళ్లుతుందన్నారు. తద్వారా 20 కోట్ల కిలోల కార్బన్‌డయాక్సైడ్ తగ్గ తుందని తెలిపారు. అదేవిధంగా 4 కోట్ల లీటర్ల డీజిల్ పొదుపు అవుతుందని వెల్లడించారు.

## తెలంగాణ సిఎ రేవంత్‌పై మంత్రి సత్యకుమార్ తీవ్ర ఆగ్రహం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్9:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ఆంధ్రప్రదేశ్ మంత్రి సత్యకుమార్ యాదవ్ తీవ్రంగా స్పందించారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీని రేవంత్ రెడ్డి గాడ్సేతో పోల్చుతూ చేసిన వ్యాఖ్యలను ఆయన ఖండించారు. రేవంత్‌రెడ్డి తన ఎన్నికల హామీలను నెరవేర్చలేని అసమర్థ ముఖ్యమంత్రి అని విమర్శించారు. తన చేతకానితనాన్ని కప్పిపుచ్చుకునేందుకే ఆయన మోడీని గాడ్సేతో పోల్చారని అన్నారు. తుమ్మితే ఊడిపోయే పదవిని కాపాడుకోవడం కోసం ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు.ఇలాంటి వ్యాఖ్యలతో ప్రజల దృష్టిని మరల్చడం రేవంత్‌కు అలవాటుగా మారిందన్నారు.సిఎంపదవిని కాపాడుకోవడం కోసం ఆయన స్థాయికి మించి అర్థంపర్థం లేని మాటలు మాట్లాడుతున్నారని విమర్శిం చారు. బిజెపిని అడ్డుకోవడం నెహ్రూ, ఇందిరా, రాజీవ్,సోనియా,రాహుల్ గాంధీ కుటుంబానికే సాధ్యం కాలేదని, ఇక గాంధీ కుటుంబం మోచేతి నీళ్లు తాగే రేవంత్ వల్ల ఏమవుతుందని ఎద్దేవా చేశారు.

## వారం - వర్జ్యం

తేది : 10-04-2025, గురువారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
చైత్రమాసం, ఉత్తరాయణం,
వసంత ఋతువు, శుక్లపక్షం,
శుక్ల త్రయోదశి రా1.02
పూర్వఫల్గుణి మ.12.26
వర్జ్యం రా.8.27 - రా.10.14
దు.ఉ.10.05-10.55, 2) మ.3.03-3.53
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం:** మిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు. విందు, వినోదాలు, శుభ కార్యాలలో చురుకుగా పాల్గొంటారు.

**వృషభం:** ముఖ్యుల నుండి కీలక సమాచారం అందుకుంటారు. సంఘంలో మీ మాటకు విలువ పెరుగుతుంది.

**మిథునం:** అనుకోని ఆహ్వానాలు ఆశ్చర్యపరుస్తాయి. వృత్తివ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. ధనలాభం

**కర్కాటకం :** బంధువులతో కలిసి సంతోషంగా గడుపుతారు. కీలక నిర్ణయాలలో సొంత ఆలోచనలు శ్రేయస్కరం.

**సింహం:** పనులు సకాలంలో పూర్తి చేస్తారు. దూరప్రాంతాల నుండి శుభ వార్తలు అందుకుంటారు. నూతన వస్తులాభాలు.

**కన్య :** ముఖ్యమైన వ్యవహారాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. ఆకస్మిక ప్రయాణాలు లాభిస్తాయి.

**తుల :** చిన్ననాటి మిత్రులను కలిసి కష్టసుఖాలను పంచుకుంటారు. విందు, వినోదాలలో పాల్గొంటారు. వస్తులాభం

**వృశ్చికం:** ఋణబాధలు ఎదురై చికాకులు పెడతాయి. వృత్తి, వ్యాపారాలలో స్వల్ప లాభాలు పొందుతారు.

**ధనుస్సు:** బంధువులతో ఏర్పడిన వివాదాలు పరిష్కారించుకుంటారు. శ్రమకు తగ్గిన ఫలితం కష్టమే.

**మకరం:** ఆర్థిక లావాదేవీలు ప్రోత్సాహ కరంగా ఉంటాయి. నూతన వ్యాపారాలు ప్రారంభిస్తారు. వాహనసౌఖ్యం.

**కుంభం:** అనుకోని అతిథులనుండి శుభవార్తలు అందుకుంటారు. ప్రయాణాలు లాభిస్తాయి. వస్తు సేకరణ.

**మీనం:** ఉద్యోగాలలో మార్పులు వుంటాయి. కీలక నిర్ణయాలలో జాప్యం జరిగినా నిదానంగా తీసుకుంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



పోర్చుగల్ రాజధాని లిస్బన్‌లోని రాధాకృష్ణ మందిరంలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న రాష్ట్రపతి ముర్ము

# ఢిల్లీలో ఆ వాహనాలపై ఇక నిషేధమే..!

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 9:** వాహనదారుల గుండె ఝల్లుమ భారీ షాకిచ్చింది ప్రభుత్వం. పెట్రోల్, డిజీల్‌తో నడిచే ద్విచక్ర వాహనాలు, సీఎన్‌జీతో నడిచే ఆటోలపై నిషేధం విధిస్తూ సంచలన నిర్ణయం తీసుకుంది. త్వరలోనే అనగా వచ్చే ఏడాది(2026) ఆగస్టు 15 నుంచి ఈ నిర్ణయం అమల్లోకి రానుంది. ఇంతకు ఈ నిషేధం ఎక్కడ అమలు కానుంది అంటే దేశ రాజధాని ఢిల్లీలో. వాయు కాలుష్యంతో తీవ్రంగా ఇబ్బందిపడుతున్న నగరాల్లో ఢిల్లీ ప్రథమ స్థానంలో ఉంది. చలికాలంలో అయితే ఈ సమస్య మరింత పెరుగుతుంది. వాయు కాలుష్య సమస్య పరిష్కారం కోసం ఢిల్లీ రాష్ట్ర ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టింది. దీనిలో భాగంగా ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని పెంచేందుకు అనేక చర్యలు తీసుకుంటుంది. త్వరలోనే ఎలక్ట్రిక్ వెహికల్ పాలసీ 2.0ని అమలు చేసేందుకు రెడీ అవుతోంది. దానిలో భాగంగా కీలక నిర్ణయం తీసుకుంది.

దీని ప్రకారం.. ఆగస్ట్ 15 , 2026 నుంచి ఢిల్లీలో కొత్త సీఎన్‌జీ ఆటోరిక్షాలను రిజిస్టర్ చేయవద్దని ఢిల్లీ ఇంటిగ్రేటెడ్ మల్టీ మోడల్ ట్రాన్సిస్ట్ సిస్టమ్(డీఐఎంటీఎస్), ఢిల్లీ ట్రాన్స్పోర్ట్ కార్పొరేషన్(డీటీసీ) ఆదేశాలు జారీ చేసింది. అలానే ఇప్పటికే ఉన్న సీఎన్‌జీ ఆటోరిక్షాల పర్మిట్లను రెన్యూవల్ చేయవద్దని ఆదేశించింది. అంతేకాక పదేళ్ల దాటిన సీఎన్‌జీ ఆటోరిక్షాలను బ్యాటరీతో నడిచే వాహనాలుగా మార్చాలని సూచించింది. ఆగస్టు 15 తర్వాత కేవలం ఎలక్ట్రిక్ ఆటోరిక్షాలకు మాత్రమే అనుమతి ఉందని ఢిల్లీ ప్రభుత్వం స్పష్టం చేసింది.

అలానే పెట్రోల్, డిజీల్, సీఎన్‌జీతో నడిచే టూవీలర్స్‌పై కూడా నిషేధం విధిస్తూ డీఐఎంటీఎస్, డీటీఎస్ నిర్ణయం తీసుకుంది. 2026, ఆగస్టు 15 నుంచి ఈ నిర్ణయం అమల్లోకి రానుంది. అంతేకాక 2026, ఆగస్టు 15 తర్వాత సరుకు రవాణా కోసం వినియోగించే పెట్రోల్, డిజీల్, సీఎన్‌జీతో నడిచే టూవీలర్స్‌కు సంబంధించి కొత్త రిజిస్ట్రేషన్‌లు చేయడానికి అవకాశం లేదని స్పష్టం చేసింది. ఢిల్లీలో వాయు కాలుష్య నివారణ చర్యల్లో భాగంగానే ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని అధికారులు తెలిపారు. కొత్తగా వాహనాలు కొనుగోలు చేద్దామని భావించే వారు ప్రభుత్వ నిర్ణయాల గురించి తెలుసుకుని.. నిర్ణయం తీసుకోవడం ఉత్తమం అంటున్నారు.

## వైద్యుల పర్యవేక్షణలోనే పవన్ చిన్న కుమారుడు



**విజయవాడ ఏప్రిల్ 9 ప్రభాతవార్తప్రతినిధి:** డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ చిన్న కుమారుడు మార్క్ శంకర్‌కి సింగపూర్‌లో చికిత్స కొనసాగుతోంది. మంగళవారం అక్కడ జరిగిన అగ్నిప్రమాదంలో బాలుడి కాళ్లు, చేతులకు గాయాలు కావడం ఊపిరితిత్తుల్లోకి పొగ వెళ్లిన విషయంతెలిసిందే. ఈ నేపథ్యంలో సింగపూర్ వెళ్లిన పవన్ ఆస్పత్రికి చేరుకున్నారు. మార్క్ శంకర్‌ను చూసిన అనంతరం వైద్యులతో ఆయన మాట్లాడారు. మార్క్ కోలుకుంటున్నాడని ఊపిరితిత్తుల్లో పొగ పట్టేయడం మూలంగా తలెత్తే ఆరోగ్య పరమైన ఇబ్బందులపై పరీక్షలు చేస్తున్నామని వైద్యులు పవన్‌కు తెలిపారు. మార్క్ శంకర్‌కు తొలుత అత్యవసర వార్డులో చికిత్స అందించిన వైద్యులు బుధవారం ఉదయం గదికి మార్చారు. మరో మూడు రోజులపాటు పర్యవేక్షణలో ఉంచి పలు పరీక్షలు చేయాల్సి ఉందని వైద్యులు తెలిపారు.

**పవన్ కుమారుడు త్వరగా కోలుకోవాలని జనసేన పూజలు....**

డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ చిన్న కుమారుడు మార్క్ శంకర్ త్వరగా కోలుకోవాలని విజయనగరం జిల్లా రాజాంలోని జనసేన నాయకులు ఆకాంక్షించారు. ఈ మేరకు శ్రీ పోలిపల్లి పైడితల్లి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. జనసేన రాష్ట్ర ప్రచార కార్యదర్శి పొగిరి సురేష్‌బాబు ఆధ్వర్యంలో ఈ పూజలు చేశారు. సింగపూర్‌లో మంగళవారం జరిగిన అగ్నిప్రమాదంలో పవన్ కుమారుడు మార్క్ శంకర్ గాయపడిన విషయం తెలిసిందే.

# సొంతమైదానంలో చెలరేగిన గుజరాత్ టైటాన్స్

## 58పరుగుల తేడాతో రాజస్థాన్ రాయల్స్‌ఓటమి



**అహ్మదాబాద్, ఏప్రిల్ 9:** ఐపిఎల్ 2025లో 23వ మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్ సునాయాసంగా విజయం సాధించింది. రాజస్థాన్ రాయల్స్‌పై 58 పరుగుల తేడాతో విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్‌చేసిన నిర్ణీత 20 ఓవర్లలో 217 పరుగులుచేసి ప్రత్యర్థికి 218 పరుగుల టారెగట్ ఇచ్చింది. తర్వాత బ్యాటింగ్‌కు వచ్చిన రాజస్థాన్ రాయల్స్ 19.2 ఓవర్లలో 159 పరుగులకే ఆలౌట్ అయింది. గుజరాత్ జట్టుకు వరుసగా ఇది నాలుగో విజయం కావడంతో జట్టు సంబరాల్లో మునిగిపోయింది. దీనితో ముందుగా గుజరాత్ టైటాన్స్ టేబుల్ టాపర్‌గా నిలిచింది. నాలుగు మ్యాచ్‌ల్లో గుజరాత్ ఆరుపాయింట్లతో ఉంటే ఈ మ్యాచ్‌గెలిచి టేబుల్‌టాపర్‌గా నిలిచింది. రాజస్థాన్ రాయల్స్ 4 మ్యాచ్‌ల్లో 4 పాయింట్లుసాధించగా సంజుసామ్‌సన్‌కెప్టెన్సీలోని జట్టు గడచిన రెండుమ్యాచ్‌ల్లో విజయం సాధించి నాలుగుపాయింట్లు సాధించింది. మంచుప్రభావం ఉంటుందన్న కారణంతోకెప్టెన్ సంజూ శాంసన్ బౌలింగ్‌నిర్ణయించాడు. ఇక గుజరాత్ ఇన్నింగ్స్‌లో సాయిసుదర్శన్ 53 బంతుల్లో 8 ఫోర్లు, మూడు సిక్సరలతో 82 పరుగులుచేసి అద్భుతం సృష్టించాడు. మరోవైపు జోస్‌బట్లర్ 36 పరుగులతో ఆకట్టుకున్నాడు.షారుఖ్‌ఖాన్ 20 బంతుల్లో 36 పరుగులుచేయగా రాహుల్ తేవాటియా చివరిలో 12 బంతుల్లో24పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. రషీద్‌ఖాన్ 4 బంతుల్లో 12 పరుగులుచేసాడు. మొత్తంగా గుజరాత్ టాప్ ఆర్డర్, బిడిలార్డర్ బ్యాటర్లు మంచి ప్రదర్శనతో మ్యాచ్‌సులువుగా గెలిచింది. ఇక బౌలింగ్‌ఫరంగా రాజస్థాన్ బౌలర్ తుషార్ దేశ్‌పాండే 4 ఓవర్లలో 53 పరుగులిచ్చి 2 వికెట్లుతసాడు. మహీష్ తీక్షణ కూడా 54పరుగులు ఇచ్చి రెండు వికెట్లుతీసారు. జోఫ్రా ఆర్చర్ ఒక వికెట్‌తీసి కట్టుదట్టింగా బౌలింగ్‌చేసాడు.సంధీప్‌శర్మకు ఒక వికెట్ దక్కింది. రాజస్థాన్ బౌలింగ్ విభాగం ఎక్కువ విసిరిన వౌడ్‌బాల్‌లకు17 వైడ్స్‌సహా మొత్తం 18 ఎక్స్‌ట్రాలవరకూ ఉన్నాయి. ఆరార్‌పరిస్థితినిచూస్తే గుజరాత్‌కు బాగా కలిసివచ్చింది.

# ఆతిథ్య రంగంలో పెట్టుబడులకు ఎపి సరైన వేదిక

### - దక్షిణాసియా 20వ హోటల్ ఇన్వెస్ట్ మెంట్ కాన్ఫరెన్స్ వర్క్ షాప్ లో మంత్రి కందుల దుర్గేష్

### - తొలి రోజు దాదాపు 20కి పైగా ప్రముఖ సంస్థలతో భేటీలు.. ఎపికి రమ్మని ఆహ్వానాలు ఇన్వెస్టర్లకు పూర్తి భరోసా కల్పిస్తామని హామీ



20వ హోటల్ ఇన్వెస్ట్ మెంట్ కాన్ఫరెన్స్‌లో పెట్టుబడిదారులతో మాట్లాడుతున్న మంత్రి కందుల దుర్గేష్

**విజయవాడ,ఏప్రిల్9,ప్రభాతవార్తప్రతినిధి:** ఆతిథ్య రంగంలో పెట్టుబడులే లక్ష్యంగా ముంబయి పర్యటనకు వెళ్లిన మంత్రి కందుల దుర్గేష్ బృందం బుధవారం దాదాపు 20కి పైగా ప్రఖ్యాత హోటల్స్, ట్రావెల్స్ సంస్థల ప్రతినిధులతో సమావేశమయ్యారు. ముంబయిలోని ది వెస్టిన్ ముంబయి పోవై లేక్ లో ఏప్రిల్ 810 వరకు జరుగుతున్న దక్షిణాసియా 20వ హోటల్ ఇన్వెస్ట్ మెంట్ కాన్ఫరెన్స్ వర్క్ షాప్ లో భాగంగా మారియట్, ఐహెచ్ జీ, ఐహెచ్ సీఎల్, అకార్, చాలెట్, ఇమాజికా వరల్డ్ ఎంటర్ టైన్ మెంట్ లిమిటెడ్, హమా, బీఎన్ కే గ్రూప్, వెంటివ్ హాస్పిటాలిటీ, పార్క్ హోటల్స్, లెమన్ ట్రీ, వెస్టిన్, బ్లాక్‌స్టోన్, హిల్టన్,సుబా హోటల్స్, ది బీచ్ ఎహెచ్ఎస్, అంబుజా నోటియా, ఎస్ఆర్ టీ హోటల్స్, రాయల్ ఆర్కిడ్ వంటి జాతీయ, అంతర్జాతీయ ప్రఖ్యాత సంస్థలతో భేటీ అయ్యారు. అదే విధంగా ఆతిథ్య రంగంలోని కీలక వాటాదారులు, పరిశ్రమ నాయకులు, హోటల్ పెట్టుబడిదారులు, డెవలపర్లు, ఆపరేటర్లు మరియు దక్షిణాసియా అంతటా ఉన్న ఇతర నిపుణులను కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో పర్యాటక రంగం అభివృద్ధి చెందుతోందని, కేంద్ర ప్రభుత్వ సహకారం తమకు మెండుగా ఉందని తెలుపుతూ పర్యాటకులకు గమ్యస్థానాలుగా ఉన్న విశాఖపట్నం, తిరుపతి,అమరావతి,రాజమండ్రి వంటి ప్రధాన నగరాల్లో లగ్జరీ రిసార్ట్స్ , హోటల్స్ నెలకొల్పాలని ఆహ్వానించారు. ఈ క్రమంలో పర్యాటక రంగంలో పెట్టుబడులకు ఆంధ్రప్రదేశ్ సరైన వేదిక అని, పెట్టుబడులు పెట్టేందుకు ఇదే సరైన సమయమని ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ వారికి వెల్లడించారు. ప్రభుత్వం తరపున కల్పించే మెరుగైన రాయితీలను వివరించారు. పరిశ్రమలకు ఇచ్చే అన్ని రాయితీలను పర్యాటక రంగంలో పెట్టుబడులు పెట్టేవారికి కల్పిస్తామని స్పష్టంగా వివరించారు. భేటీ అనంతరం పలువురు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు తమ ఆసక్తిని కనబరిచారు. మంత్రి కందుల దుర్గేష్ తో పాటు పర్యాటక శాఖ సెక్రటరీ అజయ్ జైన్, టూరిజం ఎండీ ఆమ్రపాలి కాట, ఏపీ టూరిజం అథారిటీ ఇన్వెస్ట్ మెంట్ ప్రమోషన్ నోడల్ ఆఫీసర్ సత్యప్రభ తదితరులు పాల్గొన్నారు.



విలేకర్లతో మాట్లాడుతున్న మంత్రి పయ్యావుల కేశవ్

## రాష్ట్రంలో చంద్రబాబు పోలీసులకు స్వేచ్ఛను ఇచ్చారు

### - పోలీసులపై జగన్ చేసిన వ్యాఖ్యలు అత్యంత దారుణం - మంత్రి పయ్యావుల కేశవ్

**అనంతపురం, ఏప్రిల్ 9 ప్రభాతవార్త బ్యూరో** రాష్ట్రంలో చంద్రబాబు ప్రభుత్వం పోలీసులకు పూర్తి స్వేచ్ఛన ఇచ్చాంని చట్టపరంగా చర్యలు తీసుకునేందుకు అవకాశాలు కల్పించారని, రాష్ట్ర రెవెన్యూ మంత్రి పయ్యావుల కేశవ్ వ్యాఖ్యానించారు. వైసిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి సత్యసాయి జిల్లా పర్యటనలో పోలీసుల మీద చేసిన వ్యాఖ్యలు అత్యంత దారుణమని, ఆ విధమైన భాషను ఓ మాజీ ముఖ్యమంత్రి మాట్లాడటం ఆయన సంస్కారం ఏమిటన్నది అర్థం చేసుకోవచ్చని ఆయన వెల్లడించారు. అనంతపురం జిల్లా విడపనకల్లులో బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. ప్రశాంతంగా ఉన్న జిల్లాలో కులాల మధ్య, మతాల మధ్య ఫ్యాక్షన్ చిచ్చు రేపుందుకు వైసిపి యత్నిస్తోందని ఆయన విమర్శించారు. ఈ విషయంలో ప్రజలు అప్రమత్తంగా మెలగాల్సి న అవసరం ఎంతైనా ఉందన్నారు. ఒక గ్రామంలో జరిగిన సంఘటనను ఆధారంగా చేసుకుని రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగం నడుస్తోందని వైఎస్.జగన్ ఆరోపించడం శోచనీయమన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాజకీయ కక్ష సాధింపు చర్యలు లేకుండా రాజ్యాంగ పరిపాలన అందిస్తున్నారన్నారు. తప్పు చేసిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటున్నారని, తప్పు చేసిన వారిని జైళ్లకు కూడా పంపుతున్నామని, అలాంటి వారికి బెయిల్ కూడా రావడం లేదని ఆయన వెల్లడించారు.

## 270 కేజీల గంజాయి స్వాధీనం లారీ డ్రైవర్ అరెస్ట్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఏప్రిల్ 9.(ప్రభాతవార్త)** ఏజెన్సీ ప్రాంతం నుండి 270 కేజీలు గంజాయి తరలిస్తుండగా బొమ్మూరు పోలీసులు పట్టుకున్నారు. వీటి విలువ రూ. 13 లక్షల 50 వేలు ఉంటుందన్నారు. దీనిపై జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ డి. నరసింహ కిషోర్ విలేకరులకు తెలిపిన వివరాలు. గంజాయి తరలిస్తున్నారని సమాచారం రావడంతో దివాన్ చెరువు జాతీయ రహదారి జీరో పాయింట్ సమీపంలో తనిఖీలు చేపట్టగా 270 కేజీల గంజాయి ఒక కంటైనర్ లారీలో ఉన్నట్లు గుర్తించారు. గంజాయి, లారీ సీజ్ చేసి డ్రైవర్‌ను అరెస్టు చేసి విచారించారు. నర్సీపట్నం ఏజెన్సీ ప్రాంతం నుండి హర్యానాకు గంజాయి రవాణా చేస్తున్నారని చెప్పారు. అయితే లారీలో మరో వ్యక్తి ఉన్నాడని అతను పరారీలో ఉన్నాడన్నారు. గంజాయి సుమారుగా విలువ రూ. 13 లక్షల 50 వేలు, కంటైనర్ లారీ రూ. 30 లక్షలు ఉంటుందని చెప్పారు. బొమ్మూరు సిఐ పి. కాశీ విశ్వనాథం పోలీసు సిబ్బందిని ఎస్పీ అభినందనలు.

## మున్సిపల్ చైర్ పర్సన్ భానుప్రియపై వీగిన అవిశ్వాస తీర్మానం

### గైర్ హాజరైన ఆరు మంది వ్యతిరేక వర్గ కౌన్సిలర్లు



విజయ దుందుభి మోగించి అనంతరం విజయ సంకేతం చూపిస్తున్న ఎంపీ గురుమూర్తి రాంకుమార్ రెడ్డి, చైర్పర్సన్ భానుప్రియ

**వెంకటగిరి, ఏప్రిల్ 9, ప్రభాతవార్త** మున్సిపల్ చైర్ పర్సన్ నక్క భానుప్రియ పై పెట్టిన అవిశ్వాస తీర్మానం వీగిపోయింది. చైర్పర్సన్‌కు అనుకూలంగా 19 మంది సమావేశానికి హాజరై మద్దతు తెలిపారు. చైర్ పర్సన్ పై అవిశ్వాస తీర్మానం పెట్టేందుకు ప్రత్యర్థివర్గం చేసిన ప్రయత్నాలు విఫలమయ్యాయి. మాజీ మున్సిపల్ చైర్పర్సన్, 15 వ వార్డు కౌన్సిలర్ అయిన దొంతు శారద నేతృత్వంలో చైర్ పర్సన్ పై అవిశ్వాస తీర్మానం పెట్టించాలని జిల్లా కలెక్టర్ కు 16 మందితో వినతి పత్రం అందజేయడం పాఠకులకు తెలిసిందే. అయితే 16 మంది కౌన్సిలర్లను దొంతు శారద చేయి జార్చుకున్నారు. నక్క భానుప్రియ అనుకూలంగా 19 మంది కౌన్సిలర్లు మద్దతు తెలిపారు. వైసీపీ నియోజకవర్గ సమన్వయకర్త నేదురుపల్లి రామ్ కుమార్ ఒడ్డి జోక్యం చేసుకొని 19 మంది కౌన్సిలర్లను కూడగట్టారు. మున్సిపాలిటీలో 25 మంది కౌన్సిలర్లు వైయస్సార్కాంగ్రెస్ పార్టీకి చెందినవారే. అయితే ముగ్గురు తెలుగుదేశం పార్టీలో చేరారు. మరో ముగ్గురు దంతు శారదకు మద్దతు తెలిపారు. అయితే చైర్ పర్సన్‌కు వ్యతిరేకంగా ఉన్న ఆరు మంది కౌన్సిలర్లు సమావేశానికి హాజరు కాలేదు. అవిశ్వాస తీర్మానం వీగిపోవడం ఆనందంగా ఉంది అనిచైర్పర్సన్ నక్క భానుప్రియ అన్నారు. నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి చొరవ వల్లనే నాకు మరల పదవి నిలిచింది అని ఆమె తెలిపారు. అవి శ్వాస తీర్మానం కార్యక్రమంలో ఎంపీ గురుమూర్తి, ఎమ్మెల్సీ మురళీధర్, పాల్గొన్నారు. చైర్పర్సన్ భానుప్రియ కు రాంకుమార్ రెడ్డి అభినందనలు తెలిపారు. మున్సిపల్ కార్యాల వద్ద ఎలాంటి సంగతులు రాకుండా డీఎస్పీ గీత, సీఐ ఏవి రమణ, ఎస్సైలు సుబ్బారావు, గోపి సిబ్బంది బందోబస్తు ఏర్పాటు చేశారు.

## నృసింహుని వసంతోత్సవాలకు వేదమంత్రాలతో అంకురార్పణ



**పెంచలకోన(రాపూరు),ఏప్రిల్9ప్రభాతవార్త** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలో శ్రీ పెనుశిల లక్ష్మీనృసింహ స్వామి వారి వసంతోత్సవాలకు మంగళవారం సాయంత్రంవేదమంత్రోచ్ఛరణలతో అంకురార్పణ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో బాగంగా సాయంత్రం 6 గంటలకు అనుజ్ఞ, విష్వక్సేనారాధన, పుణ్యాహావచనం, ఆగ్నిఆరాధన,రక్షాబంధనం, మృత్సంగ్రహణం నిర్వహించారు. అనంతరం స్వామి వారి ఉద్యానవనం నుండి పుట్టమన్ను తీసుకోని వచ్చి ఆలయ అర్చక స్వాములు,వేదపండితుల వేదమంత్రోచ్ఛరణల మధ్య వసంతోత్సవాలకు అంకురార్పణ కార్యక్రమం నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామివారిని దర్శించుకోని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉప కమీషనర్ పోరెడ్డి శ్రీనివాసుల రెడ్డి, ఎఇ వినోద్, సిబ్బంది వెంకటసుబ్బయ్య,నరసింహ, హర్షా,ఆలయ ప్రధానార్చకులు రామయ్య స్వామి, పెంచలయ్య స్వామి, అర్చక స్వాములు శశి స్వామి, మధు స్వామి, వినోద్ స్వామి, వెంకట బాలజీ స్వామి, వర్ధన్ స్వామి, నాగరాజు స్వామి, సాయి స్వామి తదితరులున్నారు.

AMARAVATI DEVELOPMENT CORPORATION LIMITED (ADCL)
(CIN Number: U93000AP2015SGC105535), Email: ccdmc.amaravati@gmail.com, Website: https://adcl.in
54-15-1, Venkateswara Nagar, Ring Road, Vijayawada, NTR Dist, Andhra Pradesh-520008.
E-PROCUREMENT SHORT TENDER NOTICE No.04/HOD/UG&F/ADCL/2025-26, Dt. 09.04.2025
**Name of the work:** Greenery Refurbishment works of AP Secretariat with one month Maintenance at Velagapudi, Amaravati. **ECV: Rs.97.25 Lakhs.** The above bid can be downloaded on "ap-eprocurement" portal from **10.04.2025 to 16.04.2025, 3.00 PM** and due date for submission of Bid on **16.04.2025 up to 3.30 PM**, bid opening is on **16.04.2025 @ 4.00 PM.** Please refer to **www.apeprocurement.gov.in** for details. For any further clarifications Contact: **Sri. V.S.Dharmaja,** Joint Director (i/c), ADCL Limited, Vijayawada, Mobile Number: **89777 50150.**
Sd/- Chairperson & Managing Director, ADCL, Vijayawada.

ANDHRA PRADESH CAPITAL REGION DEVELOPMENT AUTHORITY (APCRDA)
Lenin Center, Governorpeta, Vijayawada-520002 (AP)
E-PROCUREMENT TENDER NOTICE
Tender invites the following bids which can be downloaded on AP e- Procurement portal as per the scheduled dates stated below.

| Sl.No | NIT NO | NAME OF THE WORK |
|---|---|---|
| 1 | 07/MAU61-ADMN01S(INEU)/5/2025-IS,Dt:08.04.2025 | Supply & Installation of Trimble R980LT GNSS Rover Setup with Controller and Accessories (30 sets) for Lands Survey @ Amaravati" - Estimate Contract Value: Rs.3,41,25,000/-(Excl.of all taxes) |
| 2 | 08/CRDA-14023(34)/1/2025-ESM, Dt:08.04.2025 | Expression of Interest for Rejuvenation of waterbodies in Amaravati Capital City. |
| 3 | 09/CRDA-14023(41)/3/2018-AEO-LSE1-APCRDA, Dt:08.04.2025 | Expression of Interest for Engagement of Consultant for preparation of Detailed Project Report (DPR) for Establishment of Integrated solid Waste Management facility in Amaravati Capital City. |

The bids can be downloaded on AP e-procurement portal from **10.04.2025** to **25.04.2025** up to **14:00 Hrs**. Due date for submission of Bid 25.04.2025up to 15.00 Hrs, Technical bid opening **25-04-2025@16.00Hrs.** For further details Please refer to **www.apeprocurement.gov.in** and **www.crda.ap.gov.in**
Sd/- Commissioner, **APCRDA,** Vijayawada

## వాడి, వేడిగా జిల్లా పరిషత్ సర్వ సభ్య సమావేశం

### మంత్రి కొండపల్లి , చైర్మన్ చిన్న శ్రీను మధ్య మాటల యుద్ధం

**విజయనగరం, ఏప్రిల్ 9 ప్రభాతవార్త ప్రతినిధి :** ఇవాళ జరిగిన జిల్లా పరిషత్ సర్వ సభ్య సమావేశంలో సరి కొత్త సంఘటన ఆవిష్కృతం అయింది... గత నాలుగేళ్ళుగా జరగని సన్నివేశాలు చోటు చేసుకున్నాయి.. మంత్రి కొండపల్లి,చైర్మన్ చిన్న శ్రీను మధ్య మాటలు తూటాల్లా పేలాయి..పెన్షన్ ల విషయంలో ఇరువురి మధ్య వాగ్వి వాదం జరిగింది. ఈ సమావేశంలో పెన్షన్లు, 15 వ ఆర్థిక సంఘం నిధులు విడుదల పై మంత్రి కొండపల్లి మాట్లాడుతూ వైసిపి హయంలోనే 10 లక్షల పెన్షన్లు తొలగించారని , జడ్పీ ఎలాంటి నిధులు కేటాయింపులు ఇవ్వలేదనిఅన్నారు. దీనిపై జెడ్పీ చైర్మన్ చిన్న శ్రీను ఎదురుదాడికి దిగారు. చైర్మన్ తో పాటు మిగిలిన సభ్యులంతా కూటమి ప్రభుత్వం పై దాడికి దిగారు.అసలు ప్రభుత్వం వచ్చి చేసిందేమిటని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలు సూపర్ సిక్స్ ఎక్కడ అమలు చేశారో చెప్పాలంటూ డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ అంబేద్కర్ జోక్యం చేసుకుని ఇరు వర్గాలకు నచ్చచెప్పారు. కాగా సమావేశంలో తాగునీరు, పెన్షన్లు, విద్యుత్, సరఫరాల శాఖ, డి ఆర్ డి ఏ, డ్వామా, విద్యా శాఖ, హౌసింగ్ తదితర అంశాలపై చర్చ జరిగింది.

## 11 నుంచి శుకబ్రహ్మాశ్రమంలో వార్షికోత్సవాలు

**శ్రీకాళహస్తి,ఏప్రిల్ 9 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో స్వర్ణముఖి నదీ ఒడ్డున వెలసిన శుకబ్రహ్మాశ్రమం లో ఈ నెల 11 నుంచి 16 వరకు 27వ ఆరాధనోత్సవాలు నిర్వహించనున్నట్లు ఆశ్రమ నిర్వాహకులు విద్యాస్వరూపానందగిరి స్వామి, పీఠాధిపతి పరిపూర్ణానందగిరి స్వామి వివరించారు. ఏడాది భక్తుల భాగస్వామ్యంతో నిర్వహిస్తున్న ఉత్సవాలకు ఉమ్మడి తెలుగురాష్ట్రల నుంచే కాకుండా కర్నాటకలోని పలు ఆశ్రమాల నుంచి పాతికమంది పీఠాధిపతులు హాజరౌతున్నట్లు స్వామి వివరించారు. ఆశ్రమానికి విశేష స్పందన ఉందన్నారు. దేశ నలుమూలల నుంచి పేరెన్నిక గన్న పీఠాధిపతులు వస్తున్నారన్నారు. గురుదేవులు పూజ్య శ్రీ విద్యాప్రకాశానందగిరి స్వామి 27వ పుణ్యారాధన, స్వామి 112 జన్మదినోత్సవం,75వ ఆశ్రమ వార్షికోత్సవం ఈ నెల 11 నుంచి 26 వరకు జరుగుతుందన్నారు.ఆశ్రమ వృద్ధ పీఠాధిపతి విద్యాస్వరూపానందగిరి సారథ్యంలో కార్యక్రమాలు నిర్వహించబడుతుందన్నారు. శ్రీకాళహస్తీ పుణ్యక్షేత్రంలో ఆశ్రమంను విద్యాప్రకాశానందగిరి స్వామి ఏర్పాటు చేసి 74 వసంతాలు పూర్తి అయిన సందర్భంగా నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో కొన్ని కీలక నిర్ణయాలు తీసుకోనున్నట్లు సంపూర్ణానందగిరిస్వామి వివరించారు. కాగా రాబోవు 75వ సంవత్సర కానుకగా నిర్వహించాల్సిన కార్యక్రమాలకు సంబంధించి ఈ వార్షికోత్సవ సభల్లో చర్చించటం జరుగుతుందన్నారు.ఇక ఆశ్రమం భక్తుల సేవల్లో తరిస్తుందన్నారు. వ్యవస్థాపకుల అభిమతం మేరకు చక్కటి కంటి ఆసుపత్రిని నిర్మించామన్నారు. ప్రతి నెల ఓ కుగ్రామంలోని గిరిజన కాలనీలో కంటి వైద్యశిబిరాలు నిర్వహిస్తున్నామని స్వామి వివరించారు. ఈ ఏడాది వార్షికోత్సవానికి పీఠాధిపతులే కాకుండా ఆశ్రమ భక్తులు విశేష సంఖ్యలో పాల్గొంటారని వారికి అన్ని రకాల సదుపాయాలు కల్పించినట్లు స్వామివివరించారు.5న 25 మంది యతీశ్వరులకు పూజలతో కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రోజు వారి కార్యక్రమాలు: ఆశ్రమంలో రోజు వారి ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు స్వామి వివరించారు. ఉదయం సుప్రభాతం, ధ్యానంతో కార్యక్రమాలు ప్రారంభమౌతాయన్నారు. 6గంటల వరకు మంత్రజపం, 7,30గంటల వరకు గీతాపారాయణం, 9 నుంచి 11 గంటల మధ్యమహాత్ముల ప్రవచనాలు, 11 గంటల నుంచి 12గంటల వరకుపూజ, హారతి, మధ్యాహ్నం 3 నుంచి 4గంటల మధ్య భజన సంకీర్తన తరువాత సత్యసాయి సేవా సమితి చే భజనలు సంకీర్తనలు నిర్వహించబడుతుందని వివరించారు. విద్యాస్వరూపాందగిరి స్వామి పర్యవేక్షణలో కార్యక్రమాలను రూపొందించి అమలు చేస్తున్నామని వివరించారు.

## పెనుబర్తి అంగన్‌వాడీలో పోషణ్ ఫక్వాడా

**పెనుబర్తి(రాపూరు),ఏప్రిల్9ప్రభాతవార్త** రాపూరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధి లోని గోనుపల్లి సెక్టార్ లోని పెనుబర్తి గ్రామ అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం పోషణ్ ఫక్వాడా కార్యక్రమం నిర్వహించారు. ప్రాజెక్ట్ అధికారిణి సునంధ ఆదేశాలతో సెక్టార్ సూపర్‌వైజర్ రాజ్యలక్ష్మి ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ రాజ్యలక్ష్మి మాట్లాడుతూ చిన్నారులలో పోషణా లోపం లేకుండా వుండేందుకు ఈ పోషణ్ ఫక్వాడా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో పలువురు అంగన్ వాడీ కార్యకర్తలు,ఆయాలు, చిన్నారులు,వారి తల్లితండ్రులు తదితరులున్నారు.

## కండలేరులో47.372 టియంసిల నీటిమట్టం

**కండలేరుడ్యాం(రాపూరు),ఏప్రిల్9ప్రభాతవార్త** మండలంలోని కండలేరు జలాశయంలో మంగళవారం ఉదయం 6 గంటలకు 47.372 టీయంసీల నిటిమట్టం నమొదు అయినట్లు కండలేరు ఇంజనీరింగ్ అధికారులు తెలిపారు. జళశయంనుండి అవుట్‌ఫ్లోగా హెడ్ రెగ్యులేటర్ నుండి 1340 క్యూసెక్కులు,లో లెవల్ స్లూయిస్ ద్వారా 50 క్యూసెక్కులు,హైలెవల్ కెనాల్ ద్వారా 30 క్యూసెక్కుల చోప్పున మొత్తం 1420 క్యూసెక్కుల నీరు అవుట్ ఫ్లోగా వెలుతున్నట్లు ఎఇ తిరుమలయ్య తెలిపారు.

## రేషన్ కార్డు ఇకేవైసీ స్టేటస్‌కు ఈ నెల 30వ తేదీ వరకే గడువు

**విజయవాడ,ఏప్రిల్9,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుకు రేషన్ కార్డే ప్రామాణికం, ప్రతి 5 సంవత్సరాలకు ఒకసారి కేంద్ర ప్రభుత్వ సూచనల మేరకు అందులో వివరాలు నవీకరించాల్సి ఉంటుంది. చిన్న పిల్లలను చేర్చడం, చనిపోయిన వారి పేర్లను తొలగించాలి. అప్పుడే పథకాలకు ఎంత మంది అర్హులు వంటి విషయాలు తెలుస్తాయి. ఈకేవైసీ పెండింగ్ ఉన్న వారి జాబితా ఇప్పటికే రేషన్ డీలర్ల వద్ద ఉంది. వారి వద్దకు వెళితే వివరాలు నమోదు చేస్తున్నారు. చిరునామా మారిపోయిన వారి పేర్లు పెండింగ్‌లో ఉంటున్నాయి. ఇలాంటి వారు ఆన్‌లైన్లో ఈకేవైసీ స్టేటస్ సొంతంగా తెలుసుకోవచ్చని అధికారులు సూచిస్తున్నారు.
రేషన్ డీలర్/ ఎండీయూ వాహనంలో ఈ పోస్ యంత్రం ఉంటుంది. దానిలో మీ రేషన్‌కార్డు వివరాలు నమోదు చేస్తే సభ్యుల వివరాలన్నీ వస్తాయి. ఎరుపు రంగు గడియలో పేర్లు ఉంటే ఈకేవైసీ పెండింగ్‌లో ఉన్నట్లు. ఆకుపచ్చ రంగులో ఉంటే వారిది ఈకేవైసీ పూర్తయినట్లే. ఎరుపు రంగు గడిలో పేరు ఉన్న వారు వేలిముద్ర వేస్తే వారి ఈకేవైసీ పూర్తవుతుంది.

## ఘాటుగా రైల్వే వినియోగదారుల సమావేశం



రైల్వే ప్రయాణికుల సమస్యలను యాజమాన్యంతో చర్చిస్తున్న ఎమ్మెల్యే జయరాం

**గుంతకల్లు రైల్వే,ఏప్రిల్ 9,ప్రభాతవార్త** సుదీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న రైల్వే ప్రయాణికుల సమస్యలను స్థానిక ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం రైల్వే యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లారు. దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ 156వ వినియోగదారుల సమావేశం బుధవారం డిఆర్ఎం కార్యాలయంలో జరిగింది. ఓపక్క వేసవి ఉష్ణోగ్రతలు హాట్‌హాట్‌గా ఉంటే మరోపక్క సమావేశంలో పాల్గొన్న సభ్యులు లేవనెత్తిన ప్రజా సమస్యలతో ఘాటుఘాటాట్‌గా సమావేశం సాగింది. వినియోగదారుల కమిటీ చైర్మన్/డిఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా, కార్యదర్శి సీనియర్ డిసిఎం మనోజ్‌లు పాల్గొన్న సమావేశంలో ముందుగా డివిజన్ నైసర్గిక స్వరూపాన్ని, డివిజన్ సాధిస్తున్న ప్రగతిని, అభివృద్ధి పనులను సమావేశానికి వివరించారు. మొత్తం 16మంది సభ్యులు పాల్గొన్న సమావేశంలో ఎంఎల్‌సి భూమిరెడ్డి రామ్‌గోపాల్‌రెడ్డి స్థానిక ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం గుంతకల్లు నియోజకవర్గంలో దీర్ఘకాలంగా రైల్వే ప్రయాణికులు, ప్రజలు ఎదుర్కొంటున్న ప్రజా సమస్యలను సమావేశం దృష్టికి తీసుకొచ్చారు.

## సెల్లటూరులో ఫోషణ్ ఫక్వాడా ర్యాలీ

**సెల్లటూరు(రాపూరు),ఏప్రిల్9ప్రభాత వార్త** మండలలోని సెల్లటూరు అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం ఫోషణ్ ఫక్వాడా ర్యాలీ నిర్వహించారు. రాపూరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారిణి సునంధ ఆదేశాల మేరకు వేపినాపి సెక్టార్ సూపర్‌వైజర్ సౌజన్య కంభాలపల్లి సచివాలయం పరిధిలోని సెల్లటూరులో ఈ ఫోషణ్ ఫక్వాడా ర్యాలీ నిర్వహించారు. ఫోషకాహారం లోపం లేకుండా చూడటమే ఈ ఫోషణ్ ఫక్వాడా కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని ఆమె తెలిపారు. ప్రతి ఒక్కరు మంచి పోషకాహారం తీసుకోవాలి అన్న విషయాలను తెలియచెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది, చిన్నారుల తల్లులు,గర్భవతులు, బాలింతలు వున్నారు.

## ధైర్యంగా ఉండు లిటిల్ వారియర్ - జూనియర్ ఎన్టీఆర్

**విజయవాడ,ఏప్రిల్9,ప్రభాతవార్తప్రతినిధి:** ధైర్యంగా ఉండు లిటిల్ వారియర్ అని జూనియర్ ఎన్టీఆర్ బుధవారం పోస్టు పెట్టారు. అగ్నిప్ర మాదంలో గాయాలైన పవన్ కల్యాణ్ చిన్న కుమారుడు మార్క్ శంకర్‌కు ప్రస్తుతం సింగపూర్‌లో చికిత్స కొనసాగుతోంది. మార్క్ కోలు కోవాలని కోరుకుంటూ సినీనటుడు ఎన్టీఆర్ పోస్ట్ పెట్టారు. " సింగ ాపూర్‌లో జరిగిన అగ్ని ప్రమాదంలో మార్క్ చిక్కుకున్నాడని తెలిసింది.




భారత ప్రభుత్వం
టెక్స్‌టైల్స్ మంత్రిత్వ శాఖ
డెవలప్‌మెంట్ కమిషనర్ కార్యాలయం (హ్యాండీక్రాఫ్ట్స్)
హస్త కళల అవార్డ్ 2024

డెవలప్‌మెంట్ కమిషనర్ కార్యాలయం (హస్త కళలు) అసామాన్య హస్త వృత్తి కళా నిపుణులకు వృత్తి కళా రంగంలో పెంపుదల మరియు అభివృద్ధికి దోహదం చేసే ప్రతిభకు గుర్తింపుగా అత్యున్నత హ్యాండీ క్రాఫ్ట్‌ల అవార్డ్‌ల ప్రదానం ప్రకటిస్తున్నారు. అర్హులైన వృత్తి కళా శిల్ప నిపుణుల నుండి ఈ క్రింద పేర్కొన్న అవార్డ్ కేటగిరీల ప్రకారం 2024 హ్యాండీ క్రాఫ్ట్‌ల అవార్డ్‌లకు ఆన్‌లైన్/ఆఫ్‌లైన్ దరఖాస్తులు కోరబడుతున్నవి.

| అవార్డ్ పేరు | కేటగిరీ | | అవార్డ్‌ల సంఖ్య |
|---|---|---|---|
| శిల్పగురు అవార్డ్ | వృత్తి నిపుణుల కేటగిరీ | | 05 |
| | మహిళలకు ప్రత్యేకంగా | | 01 |
| | మొత్తం | | 06 |
| జాతీయ స్థాయి అవార్డ్ | | | |
| 1 | క్రాఫ్ట్ కేటగిరీ | లోహ తయారీ | 01 |
| | | కలప పని | 01 |
| | | పేము & వెదురు & అటవీ-ఆధారిత ఉత్పత్తి | 01 |
| | | శిలా తయారీ | 01 |
| | | కుమ్మరి, సిరమిక్స్, టెర్రాకోట్టా | 01 |
| | | పెయింటింగ్స్ | 01 |
| | | సర్వాభరణాలు మరియు అత్యంత విలువైన రత్నాలు | 01 |
| | | పేపర్ మెషిన్ క్రాఫ్ట్ మరియు పేపర్ క్రాఫ్ట్ | 01 |
| | | కళారూపాలు వస్త్రాలు | 01 |
| | | చేతితో తయారైన కార్పెట్/రగ్గు/దర్రీలు | 01 |
| | | ఆటవస్తువులు, బొమ్మలు, తోలుబొమ్మలు, క్రీడా సామగ్రి, గాలిపటాలు | 01 |
| | | ముఖ్యమైన కళారూపాలు | 01 |
| | | మహిళా హస్త కళా నిపుణులు | 01 |
| | | 30 ఏళ్ల లోపు యువ హస్త కళాకారులు | 01 |
| | | దివ్యాంగ హస్త కళా నిపుణులు | 01 |
| | | కనుమరుగవుతున్న హస్త కళా రూపాలు | 01 |
| | | గిరిజన హస్త కళాకారులు | 01 |
| 2 | డిజైన్ నవ్య ఆవిష్కరణ | | 01 |
| 3 | స్టార్ట్-అప్ సంస్థలు/ ఉత్పాదన కంపెనీ | | 01 |
| | మొత్తం | | 19 |

2. అర్హతా ప్రమాణాలు, వయస్సు, అనుభవం, దరఖాస్తు ఫారం వగైరాల మరింత సమాచారానికి డెవలప్‌మెంట్ కమిషనర్ కార్యాలయం (హ్యాండీ క్రాఫ్ట్స్) వెబ్‌సైట్ (www.handicrafts.nic.in) 'అడ్వర్‌టైజ్‌మెంట్' క్లిక్‌చే అనుసరించి చూడవచ్చును మరియు డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును. దరఖాస్తుదారుడు ఏ సమాచారం/ సహాయానికి సమీపంలోని హ్యాండీ క్రాఫ్ట్ సర్వీస్ సెంటర్ (HSC)ను సంప్రదించవచ్చును.
3. సక్రమంగా నింపిన దరఖాస్తు, అన్ని విధాలా పూర్తి చేసినది, హ్యాండీ క్రాఫ్ట్‌ల ఎంట్రీలు/అవసరమైన డాక్యుమెంట్లతో సహా 12.05.2025 లేటెస్ట్‌గా మీకు సమీపంలోని హ్యాండీ క్రాఫ్ట్ సర్వీస్ సెంటర్‌కు దాఖలు చేయవలెను.

CBC 41103/11/0001/2526

వార్త

నైతిక విలువలు విడిచిపెట్టి పూజ చేసినా, జపం చేసినా, ధ్యానం చేసినా, అది భక్తి కాదు, రాక్షసభక్తి. కనుకనే రావణాదులు నాశనమయ్యారు.

-బెర్నార్డ్ షా

# న్యాయ చికిత్స

ఏవరికీ ఆట వస్తువు కాకుండా హుందాతనం కాపాడాల్సిన గవర్నర్‌గిరి ఇప్పుడు సుప్రీం ధర్మాసనం ముందు వెలవెలబోయింది. శాసన కర్తలు సభాముఖంగా తీసుకొచ్చే నిర్ణయాలను దాదాపుగా సమర్థించడమే గవర్నర్ పని. అలాకాకుండా శాసన సభా సంస్కరణలను బిల్లులను నెలల తరబడి తొక్కిపట్టి శాసనం అమలు కాకుండా చేయడంలో తమిళ నాడు గవర్నర్ ప్రవర్తించిన తీరును సుప్రీం ధర్మాసనం తప్పుపట్టింది. అంతేకాదు ఇన్నాళ్లూ తొక్కిపట్టి అటకెక్కించిన నిర్ణయాలన్నీ తక్షణమే అమలులోకి తెచ్చి ఆమోద ముద్ర వేయడం విశేషం.గతంలో గవర్నర్ అధికారాలపై చర్చించ డమే జరిగేది. కానీ ఈసారి అలాకాదు ఏకంగా గవర్నర్ ధోరణిని పక్కనపెట్టేశారు. రాష్ట్ర అసెంబ్లీ నుంచి వచ్చిన బిల్లులను పక్కకు బెట్టే వీటో అధికారం గవర్నర్ కు లేదని సుప్రీం స్పష్టంచేయడం విశేషం. బిల్లులో వైరుధ్యమంటే దాన్ని తిరస్కరించవచ్చు. అయితే తమిళనాడు విషయంలో గవర్నర్ విచిత్రంగా ప్రవర్తించారు. తిప్పి పంపనూ లేదు. ఏకంగా పది బిల్లులను గవర్నర్ రిజర్వులో ఉంచు కున్నారంటే పాలనా సంస్కరణల్లో తీసుకొచ్చిన మార్పులు అవసరమా? లేదా?వాటిని అమలు చేయలా? వద్దా అనే అంశంపై గవర్నర్ స్పష్టతనీయలేదని అర్థమవుతోంది. బిల్లులపై నిర్ణయం చెప్పకుండా తన వద్దనే ఉంచుకోవడమంటే అక్రమమైనందున న్యాయవ్యతిరేకమైనందున గవర్నర్ చర్యలను అనుమతించలేదు. సదరు బిల్లులను గవర్నర్‌కు సమర్పించిన నాటి నుంచి వాటికి క్లియిరెన్స్ ఇచ్చినట్లు భావించాలని సుప్రీం హుకుం జారీ చేసింది. పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో గవర్నర్‌ల పాత్ర చురుకుగా ఉండాలి. గవర్నరంటే ప్రభుత్వానికి ఓ స్నేహితుడిగా తత్వవేత్తగా ఉండాలేతప్ప రాజకీయ ప్రేరణతో పనిచేయరాదని హితవు పలికింది. గవర్నర్‌ల పాత్రపై ఆయా ప్రభుత్వాలకు పొసగని లక్షణాలుంటుంటాయి. వైరుధ్యాలు ఏర్పడిన సంగతులు ఈనాటివి కావు. అసలా గవర్నర్ వ్యవస్థే అనవసరమనే అభిప్రాయాలు దాదాపు 50,60 ఏళ్లుగా వ్యక్తమవుతున్నవే. ఇటీవల కాలంలో పశ్చిమ బెంగాల్, తమిళనాడు రాష్ట్రాలలో ప్రభుత్వానికి, పాలకులకు పొత్తు పొసగలేదు. అలా ఉన్నాయని ప్రభుత్వం ఎన్నడూ కావాలని గవర్నర్ వ్యవస్థను చిన్నచూపు చూడలేదు. కొంతకాలం క్రితం తెలంగాణలో గవర్నర్‌కు పాలకులకు మధ్య పంతాలు, పట్టింపులు వ్యవస్థ కొన సాగింది. ప్రస్తుతం సజావుగానే నడుస్తోంది. గవర్నర్‌లను కేంద్ర ప్రభుత్వం నియమిస్తుంది కనుక వారి మడుగులొత్తే వ్యవస్థగా గవర్నర్ వ్యవస్థను తన కన్నుసన్నల్లో కేంద్రం నడిపించుకుంటోందనే ఆరోపణలుండేవి. కొన్ని సందర్భాల్లో తెలంగాణ, పశ్చిమబెంగాల్ రాష్ట్రాల్లో స్థానిక పాలకులకు కేంద్ర పాలకులకూ మధ్య వైరుధ్య భావనలు ఉండడం, గవర్నర్‌లు కూడా వాటిలో మమేకమయ్యారా? అనిపించే విధంగా వారి ప్రవర్తన ఉండేది. ఇలా జరగడం ఇప్పుడేకాదు. గతంలోనూ ఇలాంటి సందర్భాలుండనే ఉన్నాయి. అయితే గత కొద్ది రోజులుగా పలు రాష్ట్రాల్లో పాలకులకు, గవర్నర్లకు మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటోంది. నిజానికి శాసనసభకు ఎగువన ఉండే గవర్నర్‌కు పాలకుల మీద కార్పణ్యం తెచ్చుకునే అవసరమే కానరాదు. ఎందుకో దాదాపు 15యేళ్ల నుంచి గవర్నర్‌లపై పాలకులు సుప్రీం కోర్టు గుమ్మం ఎక్కాల్సి వస్తోంది. ఏది ఏమయినా ఈసారి మాత్రం గవర్నర్ వ్యవస్థ మీద పాలకులు ఎదురు తిరగడం సుప్రీం ధర్మాసనం ఎదుట తమ వాదనను కూలంకషంగా వినిపించడం, అదే స్థాయిలో సుప్రీంకోర్టు న్యాయమూర్తులు ఈ అంశంపై తీర్మానం చేశారు.మంత్రిమండలి సలహామేరకు తనకు చేరే ఏ బిల్లు నైనా రాష్ట్రపతి ఆమోదం కోసం నిలిపి ఉంచాల్సి వస్తే అందుకు గవర్నర్ తీసుకోదగిన అత్యధిక గడువు ఒక నెల రోజులు మాత్రమేని ధర్మాసనం తేల్చేసింది.కానీ గవర్నర్ పదవితో ప్రభుత్వాలను ఇబ్బందిపెట్టే చర్యను ధర్మాసనం సమ్మతించలేదు. ఏకపక్ష చర్యగానే భావించింది. జస్టిస్ జె.బి పర్దీవాలా, జస్టిస్ ఆర్. మహదేవన్‌లతో కూడిన ధర్మాసనం పెండింగ్‌లో ఉన్న పది బిల్లులను గవర్నర్ ఆమోదం పొందినట్లే భావించాలని తీర్పుచెప్పింది. శాసన సభ ఆమోదించిన బిల్లులపై గవర్నర్ ర్యాటిపై చేసేందుకున్న గడవును అత్యున్నత న్యాయస్థానం నిర్దేశించడం దేశ చరిత్రలో ఇదే ప్రథమం. రాజ్యాంగంలోని 200 అధికరణం బిల్లులపై చర్యలు తీసుకోకుండా ఆలస్యం చేయడమంటే రాష్ట్రంలో శాసన నిర్మాణ వ్యవస్థను గవర్నర్‌కు అవరోధించవచ్చుననే భాష్యం చెప్పుకోరాదన్నది వారి ఉద్దేశం. గవర్నర్ తమకు సంక్రమించిన కాలనిర్దేశిత వ్యవధుల్ని పాటించకపోతే తప్పనిసరిగా కోర్టులు 'న్యాయసమీక్ష' చేయాల్సి వస్తుంది. గవర్నర్‌కు ప్రత్యేక విచారణాధికారాలు ఏవీ లేవన్నది అదే అధికరణ స్పష్టంచేస్తోందని వెల్లడించారు. తొలిసారి సమర్పించిన బిల్లును పూర్తి సమాచారం కోసం తిప్పి పంపడం గవర్నర్ విధి కాని మరోసారి అదే బిల్లు ప్రభుత్వంనుంచి వస్తే అనుమతించడం తప్ప గవర్నర్‌కు ప్రత్యేక అధికారాలులేవు. సుప్రీంకోర్టు ఈ వ్యవహారాన్ని తేల్చనట్లయితే ఇప్పటికే మూడేళ్లుగా నాన్చివేతలో ఉన్న బిల్లులన్నీ మరోమూలకి చేరి ఉండేవి. కానీ సుప్రీం కోర్టు ఈ వ్యవహారాన్ని కొలిక్కితెచ్చి తమకున్న విశేషాధికారాలతో నిర్ణయం ప్రకటించేసింది. రాజ్యాంగం ఎంత ప్రయోజనకారియైనా దాని అమలు చేసేవారిని బట్టే అదేంటో తెలుస్తుందని డా.అంబేద్కర్ సూక్తిని సుప్రీం కోర్టు తన తీర్పులో ఉదహరించింది.గవర్నర్ పార్లమెంటరీ ప్రజాస్వామ్యానికి కట్టుబడే ఉండాలన్న ఒకే ఒక సూచనతో సుప్రీం గవర్నర్ పాత్ర గురించి విశ్లేషించగలగడం ఇకపై పాలకులకు గవర్నర్‌కూ మధ్య ఇలాంటి వైరుధ్యాలు తలెత్తవని ఆశిద్దాం.

మనకుగల శక్తిని బట్టి మనలను మనం అంచనా వేసుకుంటాం. మనం చేసిన పనులను బట్టి ఇతరులు మనలను అంచనా వేస్తారు.



జేన్ పోర్టర్

మనిషి జ్ఞానం కోసం అన్వేషించాలి తప్ప, జ్ఞానం అతని కోసం అన్వేషించదు.



పాస్కల్

# ప్రజావాక్కు



## ట్రంప్ దెబ్బకు కంపించిన మార్కెట్

నిన్న ప్రపంచ మార్కెట్ ఏనుగులు కుమ్మేసిన అరటి తోటలా తయారైంది. ఒక్క భారత్ స్టాక్ మార్కెట్‌లోనే పదమూడు లక్షల కోట్ల రూపాయల మేరకు మదుపరులు నష్టపోయారు. మిగతాదేశాల పరిస్థితి కూడా ఇదే. కోవిడ్ తర్వాత మార్కెట్ ఈ రేంజ్‌లో నష్టపోవడం ట్రంప్ నిర్ణయాలప్రభావమే.ఆయన సొంత దేశంకూడా ఇలానే నష్టాన్ని చవిచూసింది. అమెరికాలో పలుచోట్ల ఆయనకు వ్యతిరేకంగా ప్రదర్శనలు జరిగాయి. బ్లాక్ మండేగా చరిత్రలో నిలిచిపోయేలా నిన్నటి మార్కెట్ దివాళాకు కర్త, కర్మ, క్రియగా ట్రంప్ ఒక్కడే నిలవడం విశేషం. అయినా అందుకు ఆయన గర్వపడినట్టే ఉన్నారు. మళ్లీ చైనాను బెదిరిస్తున్నారు. మరిన్ని సుంకాలు ఆ దేశపు ఎగుమతులపై పెంచుతానంటూ. అమెరికా మొదలెట్టిన సుంకాలపెంపు, వాటికి ప్రతిగా పలుదేశాలు తలపెట్టిన ప్రతీకార సుంకాల పెంపుతో వాణిజ్యం ఒడిదుడుకులకు లోనయింది.

-డా.డి.వి.జి. శంకరరావు, పార్వతీపురం

## రుణ యాప్‌లతో పెరుగుతున్న ఆత్మహత్యలు

తెలుగురాష్ట్రాలలో సులభ లోన్‌యాప్‌ల హవా యథేచ్ఛగా సాగుతోంది. తక్కువ్కవడ్డీ,ఎలాంటి షూరిటీఅవసరం లేకుండా సులభతర విధానంలో క్షణాలలో ఋణాల మంజూరు వంటి కారణాల వలన యువత సులభంగా ఈ యాప్‌ల ఉచ్చులోపడిపోతున్నారు. ఋణాలను మంజూరు చేశక, అసలు వడ్డీవిధానాన్ని బయటకు తీసుకువచ్చి ఒక రూపాయికి నాలుగింతలు వసూలుచేస్తున్నారు. ఒకవేళ వడ్డీని సకాలంలో చెల్లించకపోతే, ఫోన్లుచేసి అసభ్యకర, విచక్షణారహిత సంభాషణలతో మనోవేదనకు గురిచేస్తున్నారు. ఇటువంటి వేధింపులకు తట్టుకోలేక కొంతమంది మహిళలు ఆత్మహత్యలకు పాల్పడిన ఘటనలు కుడా ఉన్నాయి.

-సి. హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## పుస్తకాలపై ఆసక్తి పెంచాలి

ఈ రోజుల్లో యువత పుస్తకాలు చదవడం లేదు. విద్యార్థులు వ్యక్తిత్వ వికాసం కొరకు ఇకిగై, ద సీక్రెట్, ది అల్కెమిస్ట్, ఆటమిక్ హాబిట్స్, కాంపౌండ్ ఎఫెక్ట్ వంటి పుస్తకాలు చదవాలి. తెలుగుగీక్స్, తెలుగు బడి వంటివి చానల్స్ చూడాలి.గొప్పవ్యక్తులఆత్మకథలుచదవాలి. పుస్తకాలు చదవడం వలన తెలివితేటలు పెరుగుతాయి.

-పి. నర్సింహా రెడ్డి, నల్లగొండ జిల్లా

## ప్రభుత్వాలు అప్రమత్తంగా ఉండాలి

జాతీయ దర్యాప్తుసంస్థ ఇచ్చిన తీర్పును కొట్టివేయాలని 2013 ఫిబ్రవరిలో దిల్‌సుక్ నగర్ జంట పేలుళ్ల నిందితుల అర్జీలను తెలంగాణా రాష్ట్రహైకోర్టును తిరస్కరించి బాంబుదాడికి పాల్పడి పద్దెనిమిది మంది మరణానికి, అనేక మంది గాయపడడానికి కారణమైన అయిదుగురికి ఉరిశిక్ష వేయడం న్యాయం, ధర్మ సమ్మతమే.దేశాన్ని అస్థిరతచేయడానికి అనేకఉగ్రవాద సంస్థలు పుట్టుకొస్తున్నాయి. ఈపేలుళ్లకు చెందిన సూత్రధారిగా చెప్పబడుతున్న కర్ణాటకకు చెందిన రియాజ్ భత్కల్ పాకిస్థాన్‌కు పారిపోయి తలదాచుకున్నాడని వార్త. హైకోర్టు తీర్పుపై సుప్రీం కోర్టులో సవాల్ చేయడానికి దోషుల తరఫు న్యాయవాదులు తయారుగాఉన్నారు.అక్కడ ఇంకెంతకాలం గడుస్తుందో. కాలాయాపన చేయడం మన కోర్టులకు అలవాటే. ఆలస్యమైనా హైకోర్టు తీర్పుమిక్కిలి హర్షించదగినది. పరాయి దేశాల దాడుల కంటే దేశంలోని ఉగ్రవాద సంస్థల వల్ల ముప్పు ఎక్కువై శాంతి భద్రతలకు విఘాతం కలుగుతోంది. రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు ఎప్పటికి అప్రమత్తతో ఉండాలి.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

## స్థానికులకే ఉద్యోగాలు

అమెరికా తమ స్వీయ పొరపాట్లతో తను కూర్చున్న కొమ్మను తానే నరుక్కుంటున్నది.అమెరికాలో వలసదారులను పంపాలని స్థానికత కలిగిన జనానికి ఉద్యోగాలు ఇవ్వాలి అని ట్రంప్ వేసిన పన్నాగం రివర్స్ కొట్టింది. అక్కడ స్థానికులు ఆందోళన బాట పట్టడం ట్రంప్‌కు మింగుడు పడకపోగా ఆహార పదార్థాల రేట్లు నిత్యావసర వస్తువుల ధరలు మిన్నంటుతున్నాయి. ఇప్పుడు అమెరికా ట్రంప్ చేయాల్సిందేమిటి అక్కడి పౌరులకు స్వేచ్ఛను కల్పించడమే. ఏ దేశమైన అభివృద్ధి సంక్షేమం రెండు కళ్లుగాభావించిముందుకుపోవాలి.అయినాఅమెరికా వలస దారులకష్టాన్నివాడుకొనిఅభివృద్ధిచెందిందిఅని గుర్తుంచుకోవాలి.

-భారత అవినాష్, జనగామ

## స్టడీ మెటీరియల్ సరఫరా చేయాలి

తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రతి ప్రభుత్వ కళాశాలలోని లెక్చరర్‌లకు వివిధ గురుకులల్లోని ఎస్సీ,ఎస్టీ, బీసీ మైనారిటీ గురుకులాలలోని లెక్చరర్లకు వారి సబ్జెక్టులను బట్టి స్టడీ మెటీరియల్ రూపొందించాలి. ఆడియో వీడియోలను కూడా రూపొందించాలి. ఈవేసవి సెలవుల్లో సబ్జెక్టు మెటీరియల్ రూపొందించాలి. దృష్టిలోపం కలిగిన లెక్చరర్లకు రీడర్ అలవెన్స్ పెంచాలి.

-రాపాక రవీందర్, జనగాం

మన వి | ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# ఇల్లు, ఒళ్లు గుల్ల.. తాగుడు మానడం కల్ల!

**ఈ ఏడాది ఎలాగైనా మద్యం ద్వారా రాష్ట్ర ఖజానాకు రూ.60వేల కోట్లు సమకూర్చుకోవాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలుస్తుంది. రాష్ట్ర ఆర్థిక తోడ్పాటుకు మద్యం ఆదాయంపైనే భారం వేసుకున్నారు. బడ్జెట్లో 20శాతం ఆదాయం లిక్కర్ ద్వారానే సమకూర్చుకోవాలని జిల్లాల వారీగా టార్గెట్ విధిస్తూ ధరల పెంపు కొత్త కంపెనీలకు అనుమతితో ముందుకు సాగుతుంది.ఈ పరిణామాలను బట్టి చూస్తే ప్రభుత్వా(పాలకు)లు మారినా వారి విధానాలలో పెద్దగా మార్పు కనిపిం చడం లేదని, ప్రజా ఆరోగ్యానికి గొడ్డలి పెట్టుగా మారిన మద్యం మహమ్మారిని నియంత్రించాల్సింది పోయి అధిక ఆదాయ వనరుగా ఎంచుకోవడం ఎంత మాత్రం సమాజాని కి శ్రేయస్కరం కాదు. ఎన్నికల ముందు అధికారంలోకి రావడానికి ఇచ్చిన మద్య నియంత్రణ హామీకి తిలోదకాలు ఇచ్చినట్లే అవుతుందని మేధావులు, విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. మద్య మహమ్మారి బాధితులు వెలకట్టలేని మనోవేదనకు లోనవుతున్నారు.**



మేకిరి దామోదర్

తెలంగాణ రాష్ట్రంలో మద్యం ఏరులైపారుతోంది. వేసవిలో తాగునీరుకు కొరతుంది కానీ మద్యానికి కొరతనేది లేదు గాకలేదు. 'కవితకేదీ కాదు అనర్హం' అని ఓ కవి అన్నట్లు మద్యం తాగుడు కెవరు కారు అనర్హం అన్నట్లుగా మారింది నేటి పరిస్థితి. తెలంగాణ సబ్బండ జాతి ఆర్థిక పరిస్థితితో సంబంధమే లేదు. (ఏదో కొద్ది మంది తప్ప). అందరి దారి ఆ(మద్యం)వైపే అన్నట్లుగా ఉంది. మద్యం షాపుల ముందు మాత్రం నిబంధనల బోర్డులు పేరుకే వేలాడుతుంటాయి. అంతేకాదు పాలనకు ధనం, రాష్ట్ర ఆర్థికవ్యవస్థకు అధిక ఆదాయాన్ని సమకూర్చే ఇంధనం కూడా ఇదే అనేది ఎవరు కాదనలేని వాస్తవం.పల్లె నుండి పట్నం వరకు వాడ వాడలా గల్లి గల్లీలో మద్యం షాపులు స్వాగతిస్తూనే ఉంటాయి. ఇందులోనూ రాయితీల వల విసిరి అమ్మకాలు పెంచుకోవడం, దేవతల పేరుతో షాపులు పెట్టి ఆకర్షించుకోవడంలో మార్గాలు అనేకం. పొద్దస్తమానం, రాత్రింబవళ్లు మద్యం విక్రయాలకు విరామం ఉండదు. దీనితో బలిసినోడు క్లబ్బుల్లో, బారుల్లో బొర్ల బట్టే, పేదోడు చీప్ లిక్కర్ తాగి ఇల్లు, ఒళ్లు, మరిచి చిందులేయ బట్టే!. అలా ఆరోగ్యాన్ని లెక్కచేయక సమాజంలోని అన్ని వర్గాల (కొందరుమినహా) పరిస్థితి ఎంతగా తయారైందంటే!. పుట్టుక చావు, పెండ్లి పేరంటం, శుభ అశుభ కార్యమేదైనా మద్యం (మందు) తాగాల్సిందే, తాగి ఊగాల్సిందే. అది లేకపోతే ఆ కార్యాలకు విలువే లేదు అన్నట్లుగా సమాజం తయారైంది. దీనికి వ్యక్తుల బాధ్యత, పాలకుల బాధ్యత లేదా! పాలితులు, పాలకులు ప్రజారోగ్యం గురించి పట్టించుకునే నాధుడే లేడు. దీనికి బానిసై ఎన్నో కుటుంబాలు, ఎంతోమంది జీవితాలు అర్థాంతరంగా ముగిసిపోయి, కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. ప్రధానంగా యువత జీవితాలను నిర్వీర్యం చేస్తోంది. అలాగే సమాజంలోని అక్రమాలకు, దుర్మార్గాలకు, హత్యలకు, హత్యాచారాలకు, దోపిడికి, ప్రయాణ ప్రమాదాలకు వెరిసి సమాజాన్ని చీడ పీడలా పట్టిపీడిస్తున్న ఈమద్యాన్ని నియంత్రిం(నిర్మూలిం)చకపోగా ఎవరు పట్టనట్టుగా ప్రవర్తిస్తున్న తీరు అమానుషం కాదా?అయినా నిర్లజ్జగా మద్యం అమ్మకాలు నానాటికి పెరిగిపోతున్నాయి. ఈ పాపంలో గత, నేటి పాలకుల పాత్ర అన్నట్లుగానే ఉంది. అలా అమ్మితేనేకదా రాష్ట్ర ఆర్థిక ప్రగతి పరుగులు తీసేది అని చెప్పకుండానే ఒప్పుకుంటున్నారు. తాడిచెట్టు తల్లి కాదు/ తాగినోడు మొగుడు కాదు/ ఈత చెట్టు ఇల్లు కాదు/ ఇవ్వనోడు దేవుడు కాదు/ ఓ గువ్వల చెన్న అనే.. ఈ యదార్థ మౌఖిక గేయం పట్టించుకోవడం లేదు నేటి ఆధునిక సమాజం. 2015 నుంచి తెలంగాణ లిక్కర్ ఆదాయ వివరాలుచూస్తే 2015-16 సం. ఆదాయం (కోట్లు)రూ.12,706.35, 2016-17సం.రూ.14,184.83 2025-26సం.రూ.60,000.00 కోట్ల(టార్గెట్)గా ప్రస్తుత ప్రభుత్వం ముందుకు వెళ్లుతోంది. దక్షిణ భారతదేశంలో మద్యం విక్రయాల్లో తెలంగాణ మొదటిస్థానంలో ఉంది. ఢిల్లీలోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ ఫైనాన్స్ పాలసీ (ఎన్ఐపీఎఫ్పీ) ప్రకారం రాష్ట్రంలో గతేడాది ఒక్కోవ్యక్తి సగటున మద్యంకోసం రూ.1,623ఖర్చుచేశారు. నేటిప్రభుత్వం అధికారంలోకి వస్తే ఈ పరిస్థితిని మార్చుతామని ఎన్నికల ముందు నేతలు అనేక సభల్లోచెప్పారు. కానీ వీరి పాలనలో కూడా రాష్ట్రంలో లిక్కర్ అమ్మకాలు పెరిగాయే తప్ప తగ్గలేదు. పైగా రాష్ట్రవ్యాప్తంగా బెల్టు షాపుల సంఖ్య కూడా పెరిగిందని చెప్తున్నారు. ప్రభుత్వం ఆదాయాన్ని ఆశిస్తున్నదే



తప్ప ప్రజల ఆరోగ్యాన్ని, వారి ఆర్థిక స్థితిగతులనుచూడడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఒకవైపు మద్యం తీసుకోవద్దని ఆరోగ్యాలు పాడు కాకుండా కాపాడుకోవాలని ప్రకటనల ద్వారా ప్రచారం చేస్తూ,మరోవైపున దాని వినియోగాన్ని పెంచుతుండటం గమనార్హం. రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ఈ ద్వంద్వ విధానంపట్ల సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ ఆర్థిక సంవత్సరం (2025-26) రాష్ట్రప్రభుత్వ ప్రతిపాదిత బడ్జెట్లో20శాతం (60వేలకోట్లు) ఆదాయం మద్యం ద్వారా రాబట్టాలని సర్కారు నిర్ణయించింది. గత ఏడాది ఈ రూపంలో రూ.39,500 కోట్లు ఆదాయం సమకూరగా ఈసారి మరో 20 వేల కోట్ల వరకు అదనంగా లిక్కర్ ద్వారా సమకూర్చుకోవాలని ప్రభుత్వం భావిస్తుంది. ఆ మేరకు ఆబ్కారీ శాఖ ఆదాయ వనరుల పెంపుపై అధికారులకు దిశానిర్దేశం చేసింది. ధరల నిర్ణయ కమిటీ సిఫారసులకు తీసుకున్న ఆశాఖ మూడు ప్రతిపాదనలను సిద్ధంచేసి ప్రభుత్వానికి నివేదించినట్లు తెలుస్తుంది. ధరల పెంపు, కొత్త కంపెనీలకు అనుమతి, సాధారణ బార్ల తోపాటు ఎలైట్ బార్లు వైన్స్‌ల సంఖ్య పెంచాలని ప్రతిపాదించింది. రాష్ట్రంలో ప్రస్తుతం 2,620మద్యం దుకాణాలు, 1000కి పైగా బార్లు, క్లబ్బులు టూరిజం హోటళ్లు ఉన్నాయి. 12,769 గ్రామపంచాయతీలు ఉండగా ఒక్కోగ్రామంలో అధికారికంగా ఐదు నుంచి పది వరకు బెల్ట్ షాపులు ఉన్నాయి. మొత్తంగా చూస్తే తెలంగాణ వ్యాప్తంగా దాదాపు లక్షకు పైగా బెల్టుషాపులు ఉంటాయని గణాంకాలు చెప్తున్నాయి. వీటి ద్వారా ఖజానాకు అన్ని శాఖల కంటే ఎక్కువ మొత్తం ఆదాయం సమకూరుతుంది. గత పదేండ్లలో దాదాపు రూ.2.5 లక్షల కోట్లకు పైగా ఆదాయం ఈ విభాగం నుంచిసర్కారుకు వచ్చింది. ప్రస్తుత ప్రభుత్వం సైతం ఆదాయం పెంపుపై ప్రత్యేక దృష్టిపెట్టింది.అందుకు సంబంధించి తగుచర్యలు తీసుకోవాలని నిర్ణయించింది. పైన నిర్ణయించిన మేరకు ధరలతోపాటు వైన్స్, బార్లసంఖ్య పెంచడం కొత్త కంపెనీలకు అనుమతులు ఇవ్వాలనే మూడు ప్రతిపాదనలు సర్కారు నిర్ణయంమేరకు గతంలో బీర్లపై 15శాతం ధరలను ఆబ్కారీశాఖ పెంచింది. 5శాతం పన్నులతో కలుపుకొని 19 శాతం వరకు బీర్లపై ఆదాయం రానుంది. అలాగే లిక్కర్‌పై 20నుంచి 25శాతం పెంచనుంది. ఇదిలా వుంటే తెలంగాణ బేవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్ (టీజీబీసీఎల్) కొత్త లిక్కర్ బాండ్లకు నోటిఫికేషన్ జారీచేసింది. రాష్ట్రంలోఉన్న 2,620 మద్యం దుకాణాలు,1000పైగా బార్ల సంఖ్యను 25 శాతం వరకు పెంచాలని ప్రతిపాదించారు. అలాగే గుడుంబా, గంజాయి నియంత్రణ పకడ్బందీగా అమలు చేయాలని అధికారులు సర్కార్‌కు నివేదించారు. వీటిని అరికడితే గ్రామీణ ప్రాంతాల్లో చీప్‌లిక్కర్ అమ్మకాలు భారీగా పెరుగుతాయని భావిస్తున్నారు. ఇలా జిల్లాలవారీగా ఆబ్కారీశాఖ అధికారులకు ప్రతినెలా నిర్ణయించిన టార్గెట్లను చేరుకునేలా ఉన్నతాధికారులు పర్యవేక్షించాలని ప్రతిపాదించారు. ఈ ఏడాది ఎలాగైనా మద్యం ద్వారా రాష్ట్ర ఖజానాకు రూ.60వేల కోట్లు సమకూర్చుకోవాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలుస్తుంది. రాష్ట్ర ఆర్థిక తోడ్పాటుకు మద్యం ఆదాయం పైనే భారం వేసుకున్నారు. బడ్జెట్లో 20శాతం ఆదాయం లిక్కర్ ద్వారానే సమకూర్చుకోవాలని జిల్లాల వారీగా టార్గెట్ విధిస్తూ ధరల పెంపు కొత్త కంపెనీలకు అనుమతితో ముందుకు సాగుతుంది.ఈ పరిణామాలను బట్టి చూస్తే ప్రభుత్వా(పాలకు)లు మారినా వారి విధానాలలో పెద్దగా మార్పు కనిపించడం లేదని, ప్రజా ఆరోగ్యానికి గొడ్డలి పెట్టుగా మారిన మద్యం మహమ్మారిని నియంత్రించాల్సింది పోయి అధిక ఆదాయ వనరుగా ఎంచుకోవడం ఎంత మాత్రం సమాజానికి శ్రేయస్కరం కాదు. ఎన్నికల ముందు అధికారంలోకి రావడానికి ఇచ్చిన మద్య నియంత్రణ హామీకి తిలోదకాలు ఇచ్చినట్లే అవుతుందని మేధావులు, విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. మద్య మహమ్మారి బాధితులు వెల కట్టలేని మనోవేదనకు లోనవుతున్నారు. •

# సహజ సురక్షిత వైద్యం హోమియో!

రామ కిష్టయ్య సంగన భట్ల

హోమియోపతి వ్యవస్థాపకుడు డాక్టర్ హనీమాన్ జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం ఆయన జన్మించిన ఏప్రిల్ 10న ప్రపంచ హోమియోపతి దినోత్సవాన్ని జరుపుకుంటారు. నేడు ప్రపంచంలోని వందకు పైగా దేశాలలో హోమియోపతి వైద్యపద్ధతిని అనుసరిస్తున్నారు. హోమియోపతి రంగంలో ప్రపంచంలోనే అగ్రస్థానంలో ఉన్నదేశం భారతదేశం. మలేరియావ్యాధి నివారణకు సింకోన బెరడుతో చేసిన మందువాడుతారని తెలుసుకున్న హనీమన్ ఆ బెరడు మలేరియాను ఏవిధంగా నివారిస్తుందో తెల్సుకోవాలనుకున్నాడు. అందుకోసం సింకోనా బెరడుతో కషాయం తయారు చేసుకొని తనమీద తన స్నేహితులమీద ప్రయోగాలు జరిపి, ఏ ఔషధమైతే ఆరోగ్యవంతునిలో ఒకవ్యాధి లక్షణాలను కలుగజేస్తుందో ఆ లక్షణాలున్న వ్యాధికి ఆ ఔషధం ఇచ్చినప్పుడు వ్యాధి నయమవుతుందని తెలుసుకున్నాడు. తన ప్రయోగ ఫలితాలను గురించి 1976లో లాన్సెట్ జర్నల్‌లో ప్రచురించడంతో పాటు, ఈ నూతన వైద్యవిధానానికి హోమియోపతిగా నామకరణం చేశాడు. హోమియోపతి అనేది గ్రీకు పదాల హోమియో నుండి ఉద్భవించింది. ఒక పదార్థం ఏబాధని కలిగిస్తుందో ఆ బాధని నివారించటానికి అదే పదార్థాన్ని మందుగావాడాలి అన్నది హోమియోపతి మూల సూత్రం. సారూప్య లక్షణ వైద్యం. హోమియోపతి నేడు పాటిస్తున్న అత్యంత ఆధునిక వైద్యవిధానం, ఇది వ్యాధి మూల కారణాన్ని పరిష్కరించడం ద్వారా రోగులకు లోపలి నుండి చికిత్సచేయగలదు. హోమియోపతి మందులు బాహ్య లక్షణాలను అదుపులో పెట్టటానికి ప్రయత్నించవు. బయటకి కనిపించే లక్షణాలకు మూల హేతువు ఏదో వాటిమీద పని చేస్తాయి.ఉదాహరణకు జ్వరం, దగ్గు మొదలైనవి బయటకి కనిపించే లక్షణాలు. ఈ లక్షణాలు పొడ చూపగానే వాటిని వెంటనే అణచిపెట్టటానికి మందు వేసుకుంటే అసలు కారణంపై ప్రభావంచూపి, నయం కాగలదని ఆధునిక వైద్య శాస్త్రం కూడా అంగీకరిస్తుంది. హోమియోపతి మందులు ప్రకృతిలో లభించే మూలాల నుండి తయారు చేయబడతాయి. హోమియోపతి అనేది సురక్షితమైన, సున్నితమైన సహజమైన వైద్యం, హానిమన్ కనిపెట్టిన వైద్య సూత్రాలు నాలుగువి 1.సారూప్య ఔషధ సిద్ధాంతం,2.దీర్ఘ వ్యాధుల చికిత్స (మయాజమ్స్),3.ఔషధాలను పొటెన్సీలుగా మార్చు ట (పొటెంటైజేషన్), వ్యాధితీవ్రతను బట్టి ఎంత పొటెన్సీలో మందును ఇవ్వాలి, 4. డోసులను ఎప్పుడు ఎక్కడఎలాగ ఎన్ని ఇవ్వాలి. ప్రపంచంలోని వైద్యవిధానాలలో అల్లోపతి అనే ఆధునిక వైద్యం (ఇంగ్లీషు వైద్యం) మొదటి స్థానం ఆక్రమించింది. దాని తర్వాత ఆయుర్వేద, హోమియోపతి, యునాని, నేచురోపతి, ఆక్యుపంక్చర్ ఇలా అనేక వైద్య విధానాలున్నాయి. హోమియోపతి వైద్యం 2వ స్థానంలో ఉంది. ప్రపంచ ఆరోగ్యసంస్థ హోమియోపతి వైద్యాన్నిరెండవ అతి పెద్ద వైద్యవిధానంగా గుర్తించింది. ప్రపంచవ్యాప్తంగా,రెండు వందల మిలియన్ల మందికిపైగా హోమియోపతిని రోజూ వైద్యంకోసం ఉపయోగిస్తారు. ఈ చికిత్సా విధానం స్విట్జర్లాండ్, పాకిస్థాన్, మెక్సికో, ఇండియా, చైనా వంటి అనేక దేశాల జాతీయ ఆరోగ్య పద్ధతుల్లో పొందుపరచబడింది. 66దేశాల్లో ఈ హోమియోపతి వైద్యం ప్రాచుర్యంలో వుండగా, భారతదేశ జనాభాలో 38 శాతం ప్రజలు ఈవైద్యాన్ని పొందుతున్నారు. భారత దేశంలో వంద మిలియన్ల మంది వ్యక్తులు వ్యాధులను నయం కాగలవనే విశ్వాసంతో హోమియోపతి వ్యవస్థపై ప్రత్యేకంగా ఆధారపడుతున్నట్లు ఒక నివేదిక చెపుతోంది. ప్రస్తుతం రెండు లక్షల వేలకు పైగా రిజిస్టర్డ్ హోమియో వైద్యులు ఉన్నారు. హోమియోపతి భారత దేశంలోఅత్యంత ప్రాచుర్యం పొందిన వైద్యవ్యవస్థలలో ఒకటి, వాస్తవానికి, ఆయుష్ (ఆయుర్వేదం, యోగా ప్రకృతివైద్యం, యునాని, సిద్ధ,హోమియోపతి) సేవలలో రెండవది.అకాడెమిక్ హోమియోపతి ఇన్స్టిట్యూట్స్ ఆయుష్ కాలేజీలలో 35.8శాతం, హోమియో పతి ప్రాక్టీషనర్లు మొత్తం ఆయుష్‌లో 37 శాతం ఉన్నారు. మన దేశంలో హోమియోపతిలో అతి పెద్ద ఔషధ తయారీవ్యాపార రంగంగా ఉంది.గొంతునొప్పి, మైగ్రేన్లు, చెవి ఇన్ఫెక్షన్లు, జలుబు వంటి తీవ్రమైన రోగాలను ఉబ్బసం వంటి దీర్ఘకాలిక పరిస్థితులతో పరిష్కరించడానికి ఇది ఉపయోగ పడుతుందని చెపుతారు. •

# సుంకాలతో ఆర్థిక మాంద్యం ఏర్పడనుందా?

డాక్టర్ ఎనుగొండ నాగరాజ నాయుడు

స్టాక్ మార్కెట్లన్నీ ప్రపంచ కుబేరుల చేతుల్లో ఉన్నప్పుడు, ప్రజలకు ఆదాయాలు, ఉపాధి అవకాశాలు, కొనుగోలు శక్తి లేనప్పుడు అశేష ప్రజానీకానికి సంబంధం లేని సంపద కొద్ది మంది చేతుల్లో ఉండడం వలన ఆర్థికవ్యవస్థలో సార్థక డిమాండ్ లేక సప్లై డిమాండ్ల మధ్య అసమతల్యం ఉన్నప్పు డు ఆర్థిక మాంద్యం ఏర్పడుతుంది. ప్రపంచ ఆర్థికవ్యవస్థ నేడు బిలియనీర్ల కోటీశ్వరుల మయం. వీరి మధ్య పోటీతో ప్రపంచ ఆర్థికవ్యవస్థ ఆర్థిక మాంద్యంలోకిపోతున్నది. రాజ కీయాల్లో వీరే ఉత్పత్తి కార్యక్రమాల్లోనా వీరే. ప్రపంచ ఆర్థిక శక్తులుగా వీరే. ఇంక ఎవరూ ఏమీ చేయలేని పరిస్థితి. ఈ బిలియనీర్లను ఎలా ఉపయోగించుకోవాలి అనేది ప్రపంచ నాయకుల ఆరాటం. ప్రజలకు ఏమి ఇస్తున్నాము అనే రోజు లులేవు. వీలైతే ఈ ప్రపంచ నాయకులే బిలియనీర్లవుతారు. కొద్ది మంది చేతుల్లోకి సంపద పోతున్న స్థితిని కల్పించింది నేటి పాలకుల ఆర్థికవిధానాలు.డెమోక్రసీ నేడు ప్రపంచంలో ప్లూటోక్రసిగా ఉన్నది. ప్రపంచ జిడిపిరీత్యా అమెరికా 25 శాతం వాటా కలిగి మొదటి స్థానంలోనూ 20శాతం వాటాతో చైనా రెండవ స్థానంలోనూ అత్యధిక బిలియనీర్లు ఉన్న దేశంగా ఉన్నాయి. పది మిలియన్ డాలర్ల అనగా 87 కోట్ల రూపాయలు మించి ఆదాయాలుంటే వారిని అధికసంపన్నులుగా కోటీశ్వరులుగా గుర్తించి 2024లో నైట్ ఫ్రాంక్ అంతర్జాతీయ స్థిరాస్తి కన్సల్టెంట్ సంస్థ నివేదిక ప్రకారం అమెరికాలో 905413 మంది కోటీశ్వరులు మొదటి స్థానంలో ఉండగా చైనాలో 471634మంది రెండవ స్థానంలో, జపాన్లో 122119 మంది మూడో స్థానంలో, నాలుగో స్థానంలో ఇండియా 85698మంది కోటీశ్వరులు ఇలా వరుసగాజర్మనీ కెనడా బ్రిటన్ ఫ్రాన్స్ ఆస్ట్రేలియా హాంకాంగ్ మొదటి పది స్థానాల్లో అధిక సంపన్నులుగా ఉన్న దేశాలుగా ఉన్నాయి. హురున్ బిలియనీర్ల జాబితాలో అమెరికా అధ్యక్షుడు అత్యంత సంపన్నుడిగా నిలిచారు. 78ఏళ్ల అమెరికా అధ్యక్షుడు ట్రంప్ 500 బిలినియర్ల జాబితాలో అగ్రస్థానంలోనిలిచారు. అమెరికాలో 2024నాటికి 770మంది బిలియనీర్లుఉన్నారు. వీరిలో 96మంది కొత్తగా వచ్చిన చేరారు. చైనాలో 823 మంది ఉంటే రెండోస్థానంలో అమెరికా ఉంది.284 మంది బిలియనీర్లతో భారత్ మూడో స్థానంలో నిలిచింది. సంపద కేంద్రీకరణతో ప్రపంచమంతా ఆకలికేకలు మారుమోగుతుంటే ప్రపంచ ధనిక దేశాలలో నెంబర్‌వన్‌గా ఉన్న అమెరికాకు ఇప్పుడు ఆర్థిక స్వాతంత్రం వచ్చిందట. ప్రపంచవ్యాప్తంగా కోటీశ్వరులలో 40శాతం మంది అమెరికాలోనే ఉన్నారు. ప్రపంచ జిడిపిలో25శాతం అమెరికా అగ్రరాజ్యందే. 2024లో అమెరికా వాణిజ్యలోటు 918బిలియన్ డాలర్లు. ఈ వాణిజ్య లోటును తగ్గించుకునేందుకు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వివిధ దేశాలపై అధిక మోతాదులో టారిఫ్స్ విధిస్తున్నారు. వెనుకబడిన దేశాలపై వీటి ప్రభావం ఉద్యోగిత,



ఉత్పత్తులపై,పరిశ్రమలపై తీవ్ర ప్రభావం ఉంటుంది. ట్రంప్ ప్రకటించిన పరస్పర సుంకాలు అంతర్జాతీయంగా వాణిజ్య యుద్ధాలను ఆరంభించినట్లయింది.చైనా,కెనడా పలు యూరప్ దేశాలు సైతంప్రతీకార సుంకాలను ప్రకటించినాయి. ఫలితంగా పలుదేశాలలో ముఖ్యంగా అమెరికాలోఆర్థికమాంద్యం ఏర్పడుతుందా అని అనుమానాలున్నాయి.ముఖ్యంగా భారత దేశంలో కీలకరంగాలపై ఈ ప్రభావం పడింది. మన దేశ ఎగుమతులపై సుంకాలు పెంచడం వలన భారత్ ఎక్కువగా ఎగుమతి చేయలేం. కావున మనదేశంలో ఉత్పత్తులు తగ్గించుకోవాలి. ఫలితంగా ఉన్న ఉద్యోగాలు కోల్పోయి నిరుద్యోగిత పెరుగుతుంది. ప్రజల ఉత్పాదక తగ్గి ఆదాయాలు పడిపోయి ఆదాయ అసమానతలు పెరిగిపోతాయి. మ్యానుఫ్యాక్చరింగ్ రంగం కుదేలవుతుంది. 2023లో చైనా మన దేశం నుండే ఎక్కువగా వస్తువులు దిగమతి చేసుకోగా తర్వాత స్థానంలో అమెరికా ఉండేది.2024 డిసెంబర్ కల్లా భారత్ ఎక్కువగా అమెరికాకు వస్తువులు ఎగుమతిచేసి చైనా నుండి ఎక్కువగా దిగుమతి చేసుకోవడం జరిగింది. 2023-24లో అమెరికాతో మనకువిదేశీ వాణిజ్యం మిగులు 36.8 బిలియన్ డాలర్లుగా ఉండేది. ఇంజినీరింగ్ వస్తువులు ఎలక్ట్రానిక్ వస్తువులు, రత్నాలు ఆభరణాలు,మందులు ఔషధాలు ఎగుమతి జరిగేవి. నేడు అమెరికా అధ్యక్షుడు భారత్ పై కూడా సుంకాల విధించడంవలన భారత్ నుండి రొయ్యలపై సుంకం ఏకంగా మూడు నుంచి 26 శాతానికి పెంచినారు. ఫలితంగా క్రాప్‌హాలిడే ప్రకటించాల్సి దుస్థితి ఏర్పడుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. స్టీల్ ఎగుమతులు దెబ్బతినడం ఖాయం. ముఖ్యంగా సూక్ష్మచిన్న,మధ్య తరహా పరిశ్రమలలో తయారయ్యే గార్మెంట్స్ హ్యాండీక్రాఫ్ట్స్ ఎగుమతులు తగ్గిపోయి భారీస్థాయిలో నిరుద్యోగిత ఏర్పడుతుంది. ఎలక్ట్రికల్ ఎలక్ట్రానిక్ పరికరాలు ఎగుమతులు ఈ సుంకాలవలన గణనీయంగా తగ్గిపోతాయి.ఫార్మా ఉత్పత్తుల ఎగుమతులు ప్రధానంగా దెబ్బతింటాయి. ఇప్పటివరకు ఫార్మా క్యాపిటల్‌గా పేరుగాంచిన భారత్, ఆ పేరు కోల్పోవాల్సి వస్తుంది. పెంచిన సుంకాలు అమలులో కావడంతో ఇప్పటికే ప్రపంచ వ్యాప్తంగా స్టాక్‌మార్కెట్లు అన్ని పడిపోయాయి. 2008 తర్వాత ఇలా జరగడం మొదటిసారి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన పరస్పర సుంకాల ప్రభావం వంద దేశాలపైనే కాకుండావేల కోట్ల ఆదాయం ఉన్న సంపన్నులపైనా పడింది. రెసిప్రోకల్ టారిఫ్ కారణంగా అంతర్జాతీయ అనేక దేశాల మార్కెట్లతో పాటు అమెరికా మార్కెట్లలోనూ కుదుపులు ఏర్పడ్డాయి. దానివల్ల ప్రపంచ సంపన్నులు కూడా తమ సంపదలో భారీ నష్టాలను చూడక తప్పలేదు. బ్లూమ్‌బెర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్ ప్రకారం, ప్రపంచంలోని 500 మంది అత్యంత సంపన్నులకు టారిఫ్ ప్రభావం వల్ల 208బిలియన్ డాలర్ల నష్టం వాటిల్లింది. ఇది గడిచిన 13 ఏళ్లకాలంలోనే అత్యధిక నష్టమని బ్లూమ్‌బర్గ్ అభిప్రాయపడింది. ట్రంప్ రెండోసారి అధికారంలోకి వచ్చేందుకు కృషిచేసిన టెస్లా అధినేత ఎలన్ మస్క్ సైతం ఈనష్టాన్ని ఎదుర్కొనక తప్పలేదు. ఆదాయ అసమానతలు పెరిగి సంపద కొంతమంది చేతుల్లోకిపోవడం వలన మిలియనిర్లో బిలినియర్లు కావచ్చుగాని, ట్రంపులాంటి పాలకుల వాణిజ్య విధానాలతో నేడు ప్రపంచ దేశాలన్నీ ఆర్థిక మాంద్యం లోకిపోతున్నాయి. •

## సమస్యల పరిష్కారం కోసమే ప్రజా వేదిక : ఎమ్మెల్యే

**నరసరావుపేట, ఏప్రిల్ 9 ప్రభాతవార్త :** ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రజా వేదిక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో గ్రీవెన్స్



నిర్వహించారు. పట్టణంలోని వివిధ వార్డుల నుండి, మండలంలోని గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో హాజరైన ప్రజలు అర్జీలు అందించారు. ఎమ్మెల్యేకు అర్జీలు అందించేందుకు వచ్చిన వారికి ప్రత్యేకంగా పార్టీ కార్యాలయంలో ఏర్పాట్లు చేసారు. మంచినీరు, టెంట్లు ఏర్పాటుతో పాటు కార్యాలయం వాలంటీర్లు ప్రజా సమస్యలను తెలుసుకునివారికి అర్జీలను రాసి ఇచ్చారు. ఎమ్మెల్యే డాక్టర్ అరవిందబాబుతో పాటు కూటమి నాయకులు అర్జీలు స్వీకరించి వాటికి సంబంధించి వివరాలు తెలుసుకున్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా వేదిక కార్యక్రమానికి ప్రజలు అత్యధిక సంఖ్యలో హాజరుకావటం జరుగుతుందన్నారు. తమపై నమ్మకంతో వస్తున్న వారికి ఖచ్చితంగా వారి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవటం జరుగుతుందన్నారు. ముఖ్యంగా గ్రామాలలో, వివిధ వార్డుల్లో డ్రైన్లు సమస్యతో పాటు రోడ్లు కావాలని మౌళిక వసతులపై దరఖాస్తులు అందించారని తెలిపారు. వచ్చిన అర్జీలు ఆయాశాఖల అధికారులకు తమ కార్యాలయం నుండి పంపటం జరిగిందన్నారు. గాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం స్థాపించే దుకు ముఖ్యమంత్రినారా చంద్రబాబునాయుడు నాయకత్వంలోని ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబుతో పాటు కూటమినాయకులు వేములపల్లి వెంకట నర్సయ్య, కొల్లి బ్రహ్మయ్య, రంగిశెట్టి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పశ్చిమ తెదేపా కార్యాలయంలో ప్రజాదర్బార్


**గుంటూరు క్రైమ్, ఏప్రిల్ 9, ప్రభాతవార్త :** స్థానిక పశ్చిమ నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో ఎమ్మెల్యే గళ్ళా మాధవి ప్రజాదర్బార్ నిర్వహించారు. ప్రజలు, పార్టీ నేతల నుండి ఎమ్మెల్యే అర్జీలు



స్వీకరించారు. ప్రధానంగా మున్సిపాలిటీలో అవుట్ సోర్స్ ప్రాతిపదికన పనిచేసే పారిశుద్ధ కార్మికులను తమ ప్రాంతానికి దూరంగా విధులు వేయడం వలన తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని, తమను యధాస్థానంలో ఉంచేలా చేయాలని ఎమ్మెల్యేను కోరారు. ఏపి కుమ్మరి శాలివాహన కమిటి సభ్యులు "శాలివాహన చక్రవర్తి" విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ప్రజలు తమ ప్రాంతాల్లో పలుసమస్యల గురించి వినతిపత్రాలు అందజేయగా వీటన్నింటిని పరిశీలించి త్వరగా పరిష్కారిస్తామని ఎమ్మెల్యే గళ్ళా మాధవి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కొమ్మినేని కోటేశ్వరరావు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## రెండు నిండు ప్రాణాలను కాపాడిన గుంటూరు ప్రభుత్వ వైద్యశాల వైద్యులు

**గుంటూరుతూర్పు, ఏప్రిల్9, ప్రభాతవార్త :** గత నెల మార్చి 24వ తేదీ ఉదయం 12 గంటల సమయంలో నేలపు శివశంకరరావు, శిరీష దంపతులు పెద్దపరిమి గ్రామంలో ఆటోలో



ప్రయాణిస్తుండగా తహశీల్దార్ కార్యాలయం సమీపంలో ఆటో బోల్తా పడి అందులో ఉన్న నిండు గర్భిణి అయిన శిరీష తీవ్రంగా గాయాలయ్యాయి. శిరీషను వెంటనే గుంటూరు ప్రభుత్వ సమగ్ర వైద్యశాల లేబర్ వార్డుకు తరలించారు. ఆమెను చూసిన డాక్టర్లు ఆమెకు విపరీతమైన గాయాలయ్యి తలకు బలమైన దెబ్బ తగిలి పొట్టలో పెద్ద గాయం జరిగిందని దానివల్ల లివర్ కి కూడా నష్టం జరగడం జరిగింది. దాదాపు ప్రాణాలు కోల్పోవలసిన శిరీషను గుంటూరు ప్రభుత్వ వైద్యులు ఎంతో సాహసంతో కూడిన వైద్యాన్ని చాకచక్యంగా అదే రోజు మధ్యాహ్నం రెండు గంటలకు ఆపరేషన్ చేసి తల్లికి బిడ్డకి ఎటువంటి ప్రాణహాని జరగకుండా కాపాడటం జరిగింది. ఇంత క్లిష్టమైన ఆపరేషన్ ని ప్రసూతి విభాగం నుండి ప్రొఫెసర్, హెచ్ ఓడి డాక్టర్ అరుణ, డాక్టర్ శిరీష, అసిస్టెంట్ ప్రొఫెసర్ జనం సర్జరీ విభాగం నుండి డాక్టర్ పద్మశ్రీ, హెచ్ఓడి అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ సురేష్ బాబు, డాక్టర్ వినయ్, సర్జికల్ గ్యాస్ట్రో ఎంట్రాలజీ విభాగం నుంచి డాక్టర్ అందే కోటి వెంకటేశ్వరరావు, అనస్తీశయ విభాగం నుండి హెచ్ఓడి డాక్టర్ పోలయ్య, డాక్టర్ నాగభూషణం మొత్తం నాలుగు విభాగాల డాక్టర్లు కలిసి ఉమ్మడి ఆపరేషన్ ద్వారా తల్లి బిడ్డను కాపాడారు. ఈ ఆపరేషన్ కి కావలసిన అన్ని సౌకర్యాలు డాక్టర్ ఎస్.ఎస్.వి రమణ సూపరింటెంట్ సమకూర్చడం జరిగింది. ఈ సందర్భంగా శివశంకర్ రావు, శిరీష దంపతులు మాట్లాడుతూ రూపాయి కూడా ఖర్చు లేకుండా రెండు నిండు ప్రాణాలను కాపాడిన గుంటూరు ప్రభుత్వ వైద్యులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా ఇంతటి హై రిస్క్ తో కూడిన ఆపరేషన్లు మరో ప్రైవేటు హాస్పిటల్లో అయితే సుమారు పది లక్షల పైనే ఖర్చు అవుతుందని కానీ ప్రభుత్వ వైద్యులు రూపాయి కూడా ఖర్చు లేకుండా ప్రాణాలు పోతాయేమో అనుకున్న నాకు నా కడుపులో ఉన్న బిడ్డకు ప్రాణం పోసి జీవితాంతం మా కుటుంబమంతా గుంటూరు ప్రభుత్వ వైద్యులకు రుణపడేలా చేసుకున్నారని శంకర్రావు శిరీష దంపతులు తెలిపారు.

## గంజాయి పట్టివేత

**గుంటూరుతూర్పు, ఏప్రిల్9, ప్రభాతవార్త :** గుంటూరు నగరంలో గంజాయి అమ్మకాలు యదేచ్ఛగా సాగుతున్నాయి. ఈ క్రమంలో బుధవారం మధ్యాహ్నం సుమారు 3:30 గంటలకు గుంటూరు2 ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ యం.యశోదర దేవి వారి సిబ్బంది గుంటూరు నగరంలో గంజాయి అమ్ముచున్న వ్యక్తుల గురించి దాడులు నిర్వహించగా గుంటూరు నగర పరిధిలో చుట్టుగుంట సెంటర్ నుండి విఐపి రోడ్ మార్జిన్ వద్ద గుంటూరు పట్టణం, నంబూరు సుభాని కాలనీ, పీకలవాగు కట్ట ప్రాంతానికి చెందిన షేక్.మాస్తాన్ వలి అను వ్యక్తి దగ్గర గంజాయి ప్యాకెట్లు



కలిగి వుండడంతో అతనిని అదుపులోకి తీసుకుని అతని వద్ద 87.91 గ్రాముల గంజాయిని స్వాధీన పరుచుకొని అతనిని విచారించగా అతనికి నల్లచెరువు ప్రాంతానికి చెందిన గుర్తు తెలియని ఓ వ్యక్తి వద్ద నుండి గంజాయి కొనుగోలు చేశానన్నాడు. ఈ సందర్భంగా యశోదర దేవి మాట్లాడుతూ ఎవరైనా గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాలు కలిగి ఉన్నా లేదా త్రాగుచున్న వారిపై కఠిన చర్యలు తీసుకుని కేసులు నమోదు చేస్తామని గుంటూరు2 ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఇనస్పెక్టర్ యశోదర దేవి హెచ్చరించారు. ఈ దాడులలో ఎస్సై సిహెచ్.మాధవి, సిబ్బంది టి.హనుమంతరావు, యం.శ్రీనివాసరావు, యం.చిన్ని బాబు, బిఎస్ఎన్ఎల్ రాజు, యం.నాగరాజు, యం. సూర్యనారాయణ, వీఆర్వోలు పాల్గొన్నారు.

# అమరావతి వార్త

## లక్ష్మీ నరసింహస్వామి పార్కును ప్రారంభించిన మంత్రి లోకేష్

### -త్వరలో రూ.9కోట్లతో టిడ్కో పార్కు అభివృద్ధి పనులు

**మంగళగిరి, ఏప్రిల్9, ప్రభాతవార్త :** మంగళగిరి ఎస్ఎల్ఎన్ కాలనీలో అభివృద్ధి చేసిన శ్రీలక్ష్మీ నరసింహస్వామి పార్కు(ఎస్ఎల్ఎన్ పార్క్)ను మంత్రి నారా లోకేష్ బుధవారం ప్రారంభించారు.





0.35 ఎకరాల్లో విస్తరించి ఉన్న ఈ పార్క్ ను రూ.1.06 కోట్లతో అభివృద్ధి చేశారు. ఈ సందర్భంగా లోకేష్ స్థానికులతో మాట్లాడుతూ మంగళగిరి నియోజకవర్గంలో దాదాపు 30కి పైగా పార్కులు, చెరువులను దశలవారీగా అభివృద్ధి చేయనున్నట్లు చెప్పారు. మంగళగిరిలోని టిడ్కో పార్క్ ను రూ.9 కోట్లతో అభివృద్ధి చేయాలని నిర్ణయించాం, ఇందుకు సంబంధించిన పనులను కూడా ఈనెలలోనే ప్రారంభిస్తామని చెప్పారు. నులకపేట, చినకాకానిలో లేక్ పార్కులను కూడా అభివృద్ధి చేసి వాకర్స్ కి అందుబాటులోకి తెస్తామని లోకేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం కూటమి ముఖ్య నేతలు పోతినేని శ్రీనివాసరావు, నందం అబద్దయ్య, చిల్లపల్లి శ్రీనివాసరావు, జవ్వాది కిరణ్ చంద్ పాల్గొన్నారు.

## పిన్నెల్లి హత్యా రాజకీయాలు మానుకోవాలి: ఎమ్మెల్యే జూలకంటి

**మాచర్ల, ఏప్రిల్ 9 ప్రభాతవార్త:** మాచర్ల నియోజకవర్గంలో ఇంకెంత కాలం హత్యా రాజకీయాలు చేస్తావు పిన్నెల్లి అంటూ స్థానిక ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి నిప్పులు చెరిగారు. క్యాంపు కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. మాచర్ల మండలం పశువేములలో పిల్లనిచ్చిన మామ, అల్లుడు మధ్య జరిగిన వివాదం నేపథ్యంలో జరిగిన హత్యను మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి రాజకీయం చేయడం సిగ్గుచేటు అని విమర్శించారు.



ఈవీఎం పగులగొట్టిన రౌడీకి వైకాపా పల్నాడు జిల్లా అధ్యక్ష పదవి ఇచ్చారని ఎద్దేవా చేశారు. దోపిడీకి కాదేదీ అనర్హం అన్నట్లు వైకాపా హయాంలో దోచుకున్న పిన్నెల్లి నేడు శవానంద రాజకీయాల్లో ఆత్మానందం పొందుతున్నారని విమర్శించారు. జగన్మోహనరెడ్డి విద్యార్థులకు రూ.4,200 కోట్లు ఫీజు రీయింబర్స్‌మెంటన బకాయిలు పెట్టి ఫీజు పోరు చేయడం, రైతులను దగా చేసి రైతుపోరు చేయడంలో ఆంతర్యం ఏమిటో అర్థం కావడం లేదన్నారు. అందుకే ప్రజలు వైకాపా మోసాలను గుర్తించి ప్రజలు క్రికెట్ టీమ్‌లా 11 మంది ఎమ్మెల్యేలను ఇచ్చారని చెప్పారు. ఈ కార్యక్రమంలో కూటమి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోడ్ల వెంబడి అనధికార చికెన్, మటన్, చేపల విక్రయాలు నిషేధం : కమిషనర్

**గుంటూరు కార్పొరేషన్, ఏప్రిల్9, ప్రభాతవార్త :** నగరంలో రోడ్ల వెంబడి అనధికార చికెన్, మటన్, చేపల విక్రయాలు ప్రజారోగ్యం దృష్ట్యా



నిషేధమని, వీటిపై ప్రజారోగ్య అధికారులు దృష్టి సారించాలని, అనధికార మాంస వ్యర్ధాల తరలింపుదారులపై చర్యలు తీసుకుంటామని, టెండర్ ద్వారా వ్యర్ధాల తరలింపు కాంట్రాక్ట్ పొందిన ఏజన్సీనే సోమవారం నుండి వ్యర్ధాలను నిర్దేశిత విధానంలో సేకరిస్తుందని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఐఏఎస్ స్పష్టం చేశారు. బుధవారం నగరపాలక సంస్థ కార్యాలయంలోని కమిషనర్ చాంబర్ లో చికెన్, మటన్ షాప్ ల అసోసియేషన్ ప్రతినిధులు, నగరపాలక సంస్థ ప్రజారోగ్య అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో రోడ్ల వెంబడి అనధికార చికెన్, మటన్, చేపల విక్రయాలు ప్రజారోగ్యం దృష్ట్యా నిషేధమన్నారు. ప్రజారోగ్య విభాగం నుండి అనధికార విక్రయాలు జరగకుండా ప్రత్యేక పర్యవేక్షణకు బృందాలను ఏర్పాటు చేస్తామన్నారు. విక్రయదారులు నిర్దేశిత షాప్ లో లైసెన్స్ లు తీసుకోవాల్సిందేనని స్పష్టం చేశారు. అలాగే ఆయా మాంస విక్రయ షాప్ ల నుండి వచ్చే వ్యర్ధాలను జిఎంసి నుండి టెండర్ పొందిన ఏజన్సీ సోమవారం నుండి పూర్తి స్థాయిలో సేకరణ చేయాలని, సేకరణలో లోపం ఉంటే టెండర్ నిబంధనల మేరకు తదుపరి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో సిఎంఓహెచ్ డాక్టర్ అమృతం, విఏఎస్ డాక్టర్ వెంకటేస్వర్లు, ఎస్ఎస్ లు, చికెన్ స్టాల్స్ అసోసియేషన్ ప్రతినిధులు కిషోర్ పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ బాలిక మృతి

**యడ్లపాడు, ఏప్రిల్ 9, ప్రభాతవార్త :** అమ్మమ్మ, తాతయ్యలు ఉన్నత చదువులు చదివించ లేము అన్నందుకు మనస్థాపం చెంది బాలిక పురుగు మందు సేవించి అత్మహత్యకు పూను కున్న సంఘటన చోటు చేసుకుంది. సంఘటనకు సంబంధించి స్ధానిక ఎస్సై టి శివరామకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం మండట పరిధిలోని సొలస గ్రామంలో ఈ నెల 2వ తేది సాయంత్రం సమయంలో ఎలుకల మందు సేవించటం జరిగిందని, విషయం తెల్సుకున్న బంధువులు అమెను నర్సరావుపేట ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా అక్కడి నుండి మెరుగైన వైద్యం కోసం గుంటూరు తరలించటం జరిగిందని, అయితే చికిత్స పొందుతూ 9వ తేది బుధవారం సాయంత్రం బాలిక మృతి చెందటం జరిగిందన్నారు. అయితే బాలిక స్వగ్రామం నర్సరావుపేట అని అయితే తల్లికి అరోగ్యం బాగుండక పోవటంతో 7వ తరగతి నుండి అమ్మమ్మ దగ్గరే ఉండి విద్య నభ్యసించుతుందని, గత మూడు సంవత్సరాల క్రితం తల్లి అనారోగ్యంతో మృతి చెందటం జరిగిందన్నారు. అప్పటి నుండి అమ్మమ్మ దగ్గరే ఉండి ఇంటర్ వరకు పూర్తిచేయటం జరిగింది. అయితే ఇక పైచదువులు చదివించ లేము మానుకోవమ్మ అని అమ్మమ్మ తెలపటం జరిగిందన్నారు. దీనికి బాలిక మనస్ధాపం చెంది అత్మహత్యకు పూనుకుందన్నారు. తాతమ్మ ధనలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు అదారంగా కేసు నమోదు చేసుకొని విచారణ నిర్వహించతున్నామని తెలిపారు.

## ప్రజల కోసమే ప్రజాదర్బార్

**గుంటూరు తూర్పు, ఏప్రిల్9, ప్రభాతవార్త :** కార్యాలయాల చుట్టూ కాళ్లరిగేలా తిరగాల్సిన అవసరం లేదు.. ఆఫీసర్ల కోసం పడిగాపులు కాయాల్సిన అవసరం లేదు. పరిష్కారమే... కదిలి గుంటూరు తూర్పు ఎమ్మెల్యే రూపంలో ప్రజలకు వద్దకు



వచ్చింది. బుధవారం గుంటూరు తూర్పు నియోజకవర్గంలో 50, 51 సచివాలయాల పరిధిలో ప్రజాదర్బార్ నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ స్వయంగా అర్జీలు స్వీకరించారు. ప్రజల సమస్యలను సావధానంగా ఆలకించారు. ఇప్పటి వరకు ఎందుకు పరిష్కరించలేకపోయారని.. అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఒక్కరి సమస్యను ఆలకించి ధైర్యం చెప్పారు. రేషన్ కార్డులు లేవని, పింఛన్

**-50,51 సచివాలయాల పరిధిలో అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే నసీర్**

**-రేషన్ కార్డులు, పింఛన్లు, ఇంటి స్థలాలపైనే ఎక్కువగా అర్జీలు**

**-గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్**

రావడం లేదని, ఇళ్ల స్థలాలు కావాలని, మురుగు వంటి సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ప్రజలు విన్నవించారు. గత ప్రభుత్వంలో అధికారుల నిర్లక్ష్యంతో ఇతర ఆస్తులకు తమ ఆధార్ కార్డులు లింక్ అయి వారికి రావాల్సిన సంక్షేమ పథకాలు కూలిపోతున్నామని వాపోయారు. వీటన్నింటిని క్షుణ్ణంగా పరిశీలించిన ఎమ్మెల్యే నసీర్ ప్రాధాన్యతాప్రకారం సమస్యలను పరిష్కరించనున్నట్లు తెలిపారు. వెంటనే పరిష్కారమయ్యే సమస్యలను వెంటనే చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రభుత్వ సేవలను ప్రజలకు చేరువ చేసేందుకు వాట్సాప్ గవర్నెన్స్ తీసుకొచ్చిందని తెలిపారు. దీంతోపాటు పేదలకు సబ్సిడీల రూపంలో అన్ని వర్గాలకు రుణాలు అందించనున్నట్లు వెల్లడించారు.

## ప్రజాసమస్యలపై స్పందించని అధికారులపై సీరియస్ యాక్షన్

### - ప్రజాదర్బార్‌లో ఎమ్మెల్యే జూలకంటి

**వెల్దుర్తి, ఏప్రిల్ 9 ప్రభాతవార్త:** మాచర్ల నియోజకవర్గంలో ప్రజా సమస్యలపై స్థానిక అధికారులు స్పందించకుంటే చర్యలు తీసుకుంటామని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి



హెచ్చరించారు. బుధవారం వెల్దుర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన ప్రజాదర్బార్‌లో ఎమ్మెల్యే జూలకంటి పాల్గొని మాట్లాడారు. ప్రజల నుంచి సమస్యల వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాయపరమైన ప్రజాసమస్యలపై అధికారులు స్పందించి సత్వరమే పరిష్కరించాలని సూచించారు. అధికారులు స్పందించకుంటే ప్రజలు నేరుగా తనను కలవడం జరుగుతుందని, ఆ తరువాత సంబంధిత ప్రజా సమస్యపై సీరియస్ యాక్షన్ ఉంటుందని ఆయన పేర్కొన్నారు. అధికారులు స్పందించి ప్రాథమిక దశలోనే ప్రజా సమస్యను గ్రౌండ్ లెవల్‌లో పరిష్కరించాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ పరమైన చిక్కులను తొలగించి, సమస్యలను పరిష్కరించి ఎన్డీయే ప్రభుత్వ సుపరిపాలనను ప్రజలకు అందించాలని అధికారులను కోరారు.

**భూదందాల ఖరీదు రూ.200 కోట్లు!**

గత ప్రభుత్వంలో పిన్నెల్లి చేసిన రాక్షస పాలన వలన గడచిన ఐదేళ్లలో రెవెన్యూశాఖ, బ్యాంకు అధికారులు కుమ్మక్కై దాదాపు రూ.200 కోట్లు లూటీ చేశారని ఎమ్మెల్యే జూలకంటి ఆరోపించారు. ఎమ్మెల్యే ప్రజాదర్బార్‌లో కండ్లకుంట గ్రామంలో పిన్నెల్లి అనుచరుడు వైకాపా నాయకుడు మంగదొడ్డి రామాంజి తన పొలాన్ని బ్యాంకులో తాకట్టుపెట్టి, రూ.4.50 లక్షలు తనకు తెలియకుండానే లోన్ తీసుకున్నారని, వీధుల శ్రీను అనే వ్యక్తి ఎమ్మెల్యే జూలకంటికి ప్రజాదర్బార్‌లో ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందిస్తూ గడచిన అయిదేళ్లలో వైకాపా నాయకులు నియోజకవర్గాన్ని సర్వనాశనం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. భూదందాలో దాదాపు రూ.200 కోట్లు రైతుల భూములపై వారికి తెలియకుండానే బ్యాంకుల్లో తాకట్టుపెట్టి రుణాలు తీసుకొని, పెద్దఎత్తున అవినీతికి పాల్పడ్డారన్నారు. దీనిపై సమగ్ర దర్యాప్తునకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని, త్వరలో బాధితులందరికీ న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

**ప్రజాదర్బార్‌కు 80 అర్జీలు**

ఎమ్మెల్యే జూలకంటి నిర్వహించిన ప్రజాదర్బార్‌కు మొత్తం 80 అర్జీలు అందగా, అందులో గత అయిదేళ్ల వైకాపా పాలనలో జరిగిన భూకబ్జాలు, దందాలు, దోపిడీలు, దౌర్జన్యాలు, అవినీతికి సంబంధించినవి ఉన్నాయి. వీటిపై నిర్ణీత సమయంలో విచారించి పరిష్కరిస్తామని ఎమ్మెల్యే జూలకంటి బాధితులకు భరోసా ఇచ్చారు.

## ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు

### -గుంటూరు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్

**గుంటూరుతూర్పు, ఏప్రిల్9, ప్రభాతవార్త :** ట్రాఫిక్ నిబంధనలు పటిష్ఠంగా అమలుపరిచి, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని గుంటూరు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ పోలీస్ అధికారులు సూచించారు. బుధవారం గుంటూరు నగరంలో ఉత్పన్నమవుతున్న ట్రాఫిక్ సమస్యలకు గల కారణాలను తెలుసుకోవడానికి క్షేత్ర స్థాయిలో కాలినడకన పర్యటిస్తూ ప్రధాన జంక్షన్లు, రోడ్ల మలుపులు, వ్యాపార సముదాయాల పార్కింగ్ ప్రదేశాలు, ఆటోలు, సిటీ బస్సులు, ఇతర వాహనాల నిలుపు



ప్రదేశాలు మొదలగు పలు కోణాల్లో ఎస్పీ పరిశీలించారు. దీనిలో భాగంగా ఈస్ట్ ట్రాఫిక్, కొత్తపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆర్ కే టి సెంటర్( ఆర్ఎస్ బ్రదర్స్ షాపు) నుండి టౌన్ చర్చ్ సెంటర్, కింగ్ హోటల్ సెంటర్, ఎన్టీఆర్ సర్కిల్, ఆర్టీసీ బస్టాండ్ సెంటర్, పూల మార్కెట్ వరకు సంబంధిత పోలీస్ అధికారులతో క్షేత్ర స్థాయిలో అణువణువునా ట్రాఫిక్ సరళిని పరిశీలించి ఆయా ప్రాంతాల్లో ఎక్కడ ట్రాఫిక్ సమస్యలు వస్తున్నాయి.?, ఎవరి వలన వస్తున్నాయి..?, ఏయే సమయాల్లో వస్తున్నాయి..?, ట్రాఫిక్ సమస్యలకు గల కారణాలను తెలుసుకోవడం జరిగింది. గుంటూరు జిల్లా ఎస్బీ డిఎస్పీ సీతారామయ్య , కొత్త పేట సీఐ వీరయ్య చౌదరి, పాత గుంటూరు సిఐ సోమయ్య లతో కలసి ఆయా ప్రదేశాల్లో వస్తున్న ట్రాఫిక్ సమస్యల గురించి ఎస్పీ కి తెలియపరచగా, ట్రాఫిక్ నిబంధనలు పటిష్ఠంగా అమలుపరుస్తే సాధ్యమైనంతవరకు ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చూడవచ్చని, ఆటోల వారు, ఇతర వాహనదారులు తమ వాహనాలను క్రమపద్ధతిలో నిలుపుకునే విధంగా వారికి తగిన సూచనలు చేయాలని, ట్రాఫిక్ సమస్యల నివారణకు భవిష్యత్తు ప్రణాళిక రూపొందించాలని తెలిపారు.

## 60ఏళ్ళు దాటిన తాత్కాలిక అధ్యాపకులు ఇంటికే

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, ఏప్రిల్ 9, ప్రభాతవార్త :** 60సంవత్సరాలు పూర్తిచేసుకున్న పర్మినెంట్ కానీ అధ్యాపకులకు ఉద్వాసన పలికింది. ఈ మేరకు ఏఏ విభాగాల్లో రెగ్యులర్ కానీ అధ్యాపకులు ఉన్నారో 60సంవత్సరాలు దాటిన వారిని తొలగిస్తున్నట్లు ఉత్తర్వులు జారీచేశారు. ఈ క్రమంలో వర్సిటీలో 21 మంది కాంట్రాక్ట్, గెస్ట్ ఫ్యాకల్టీలుగా విధులు నిర్వహిస్తున్నట్లు తెలిసింది. వీరందర్ని విభాగాల వారీగా విధుల నుండి తొలగించనున్నారు. ఆర్ట్స్ కళాశాల్లో సైకాలజీ, పొలిటికల్ సైన్స్, ఇంటర్నేషనల్ బిజినెస్ స్టడీస్, లా, బుద్ధిజం, టూరిజం, ఎకనామిక్స్, వ్యాయామ విద్య కళాశాల, సైన్స్ కళాశాలలో జువాలజీ, బోటనీ, ఫార్మసీ, కళాశాలలో మరోకరు ఉన్నట్లు తెలిసింది. అయితే ప్రొఫెషనల్ కళాశాల్లో ఇంజనీరింగ్ ఫార్మసీ లో ఉన్నవారిని కొనసాగిస్తారా లేదా అనేది తెలియాల్సి ఉంది. అలాగే కొద్ది నెలల క్రితం కొందరు విశ్రాంతి అధ్యాపకులు హానరరీ ప్రొఫెసర్, గెస్ట్ ఫ్యాకల్టీలుగా విధుల్లో చేరారు, వారి కొనసాగింపు కూడా కష్టమే అని సమాచారం. గత నెలలో 5గురు నాన్ టీచింగ్ ఉద్యోగులను తొలగించిన వర్సిటీ ఇప్పుడు అధ్యాపకులను తొలగించడం గమనార్హం. గత నెలలో జరిగిన



పాలకమండలి సమావేశంలో పర్మినెంట్ కానీ ఉద్యోగులు, అధ్యాపకుల ఉద్యోగ విరమణ వయస్సు ఎంత అనే అంశంపై సుదీర్ఘ చర్చ జరిగింది. చర్చలో భాగంగా అధ్యాపకులు వివరాలపై ప్రభుత్వానికి లేఖ పంపారు. ప్రభుత్వం కూడా గతంలో ఇచ్చిన ఉత్తర్వులను అనుసరించాలి అన్నట్లు ఆదేశాలు ఇవ్వటంతో 60సంవత్సరాలకే అధ్యాపకులను విధుల నుంచి తొలగిస్తున్నట్లు ఉత్తర్వులు విడుదలయ్యాయి.

## పురమిత్ర యాప్‌పై దృష్టి సారించండి

### -ఇంఛార్జి కమిషనర్ చంద్రశేఖర్

**విజయవాడ కార్పొరేషన్, ఏప్రిల్ 9, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు మెరుగైన సేవల కోసం అందుబాటులోకి తీసుకొచ్చిన పురమిత్ర యాప్‌తో సిబ్బంది స్పందిచి ప్రజలకు సేవలను అందచేసి తక్షణమే చర్యలు తీసుకోవాలని ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కల్గకుండా చూసుకోవాలని ఇన్‌ఛార్జి కమీషనర్ డి.చంద్రశేఖర్ పేర్కొన్నారు. బుధవారం సిబ్బందితో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్ లో ఆయన మాట్లాడుతూ ప్రజలకు పురమిత్ర యాప్ గురించి అవగాహన కల్పించి వారికి పురమిత్ర యాప్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను తెలియపర్చాలని ఆదేశించారు. సచివాలయ సిబ్బంది ప్రతి రోజు తమ పరిధిలో ఉన్న సమస్యలను తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కల్గకుండా చూసుకోవాలని ఆయన పేర్కొన్నారు.

## జగన్ ప్రదర్శించినవన్నీ ఫ్యాక్షనిస్టు పోకడలే : ఎమ్మెల్యే ప్రత్తిపాటి



**చిలకలూరిపేట,ఏప్రిల్9,ప్రభాతవార్త:** పోలీసుల బట్టలు ఊడదీస్తానన్న జగన్ వ్యాఖ్యలు ఎపి పోలీస్ వ్యవస్థకే మాయని మచ్చని మాజీమంత్రి, స్థానిక శాసనసభ్యుడు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. అనంతపురం జిల్లా రాప్తాడు నియోజకవర్గంలోని రామగిరి మండలం పాపిరెడ్డి పల్లెలో జగన్ చేసిన వీరంగం యాక్షన్‌సినిమా క్లైమాక్స్‌ను తలదన్నేలా ఉందని ప్రత్తిపాటి విమర్శించారు. పేరుకే పరామర్శ తప్ప జగన్ ప్రదర్శించినవన్నీ ఫ్యాక్షనిస్ట్ పోకడలే అని ప్రత్తిపాటి దుయ్యబట్టారు. చనిపోయిన కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించే పేరుతో జగన్ ఆడిన నాటకం, పోలీస్ వ్యవస్థపై చేసిన వ్యాఖ్యలు ఆయన ఆదిపత్యభావజాలానికి, ఆహంకారానికి నిదర్శనలే అని చెప్పాలని అన్నారు. కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించడానికి వెళ్లిన వ్యక్తి, కుటుంబసభ్యులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పి, స్థానిక నాయకుల సమస్యలు విని వారికి భరోసా నింపాలి. పోలీసుల బట్టలు ఊడదీస్తానని జగన్ వ్యాఖ్యలు, ప్రజాస్వామ్యంలో ప్రజల రక్షణ భాధ్యతల్లో తలమునకలైన పోలీస్ వ్యవస్థకే మాయని మచ్చగా నిలిచాయని అన్నారు. మహిళా పోలీస్ అధికారులు ఆ జిల్లాలో విధి నిర్వహణలో ఉన్నారని తెలిసినా జగన్ అలా వ్యాఖ్యానించడం సిగ్గుచేటని ప్రత్తిపాటి అన్నారు. పోలీసులు సరిగా పనిచేయకపోతే జగన్ రాప్తాడులో స్వేచ్ఛగా పర్యటించి, యధేచ్ఛగా నోరుపారేసుకోగలిగేవాడా అని ప్రశ్నించారు. తన పర్యటనలో బాగంగా హెలిప్యాడ్ వద్ద, పాపిరెడ్డి పల్లె చుట్టూ రక్షణగా నిలిచిన వందలమంది పోలీసులు జగన్‌కు కనిపించలేదా అని ప్రత్తిపాటి అన్నారు. పోలీస్ వ్యవస్థ జగన్‌తీరుని ఏ మాత్రం ఉపేక్షించకూడదని అన్నారు. తమపై చేసిన వ్యాఖ్యలకు భేషరతుగా జగన్ క్షమాపణ చెప్పేవరకు రాష్ట్ర పోలీస్ వ్యవస్థ పోరాడాలని అన్నారు. జగన్ తన తప్పు తెలుసుకునేలా చేసి, పోలీసుల పవర్ ఏంటో ఆయనకు తెలియచేయాలన్నారు. అప్పుడే మరోసారి వైసిపి అధినేత ఒళ్లు తెలియకుండా వ్యవహరించడని ప్రత్తిపాటి తెలిపారు. వైసిపి ప్రభుత్వంలో చంద్రబాబు పోలీసులను డ్యూటీ సక్రమంగా చేయమంటే, తమను ఏదో అన్నారని గొంతు చించుకున్న పోలీస్ అధికారుల సంఘం తక్షణమే జగన్ వ్యాఖ్యలపై న్యాయస్థానాన్ని ఆశ్రయించాలన్నారు. కాకీలను తూలనాడితే తలెత్తే పర్యవసానాలు, పరిణామాలు తెలిసోచ్చేలా కఠిన శిక్ష పడేలా చూడాలని అన్నారు. సాటి మహిళా పోలీస్ సిబ్బందిని దూషించిన వ్యక్తికి ఇప్పుడు బుద్ధి చెప్పకపోతే అతనిని ఆదర్శంగా తీసుకొని ముందుముందు వైసిపి శ్రేణులు రెట్టింపు మదంతో రెచ్చిపోతారనే వాస్తవాన్ని పోలీస్ ఉన్నతాధికారులు గ్రహించాలని ప్రత్తిపాటి తెలిపారు.

## భక్తిశ్రద్ధలతో లక్ష తులసీ దళార్చన



**పొన్నూరు, ఏప్రిల్ 9,ప్రభాతవార్త:** మండల పరిధిలోని కసుకర్రు గ్రామంలో వేంచేసియున్న శ్రీ రుక్మిణీ సత్యభామా సమేత శ్రీ వేణుగోపాలస్వామివారి దేవాలయంలో బుధవారం లక్ష తులసీ దళార్చన నిర్వహించారు. దేవాలయం అర్చకస్వామి గంజాం విజితేంద్ర పర్యవేక్షణలో సుమారు 25మంది అర్చకస్వాములు పాల్గొని ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామానికి చెందిన నాగిశెట్టి నరసింహ ఖర్చుతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున స్వామివారికి అభిషేకాలు, విశేషార్చనలు జరిగాయి. ఈ సందర్భంగా నాగిశెట్టి నరసింహ మాట్లాడుతూ గ్రామాభివృద్ధిని కాంక్షిస్తూ ఈ కార్యక్రమాన్ని తమ పూర్వీకుల నుంచి ప్రతి ఏటా నిర్వహిస్తున్నామన్నారు. గ్రామం, రాష్ట్రం, దేశం, లోకం సుభిక్షంగా ఉండాలని, పాడిపంటలు పండాలని, ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో తులతూగాలని కాంక్షిస్తూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నాగిశెట్టి వంశీయులు పాల్గొన్నారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వినియోగం, అన్న ప్రసాద వినియోగం జరిగింది.

## నేటి నుండి బ్రహ్మోత్సవాలు

**పొన్నూరు, ఏప్రిల్ 9,ప్రభాతవార్త:** మండల పరిధిలోని కసుకర్రు గ్రామంలో వేంచేసియున్న శ్రీ రుక్మిణి, సత్యభామా సమేత శ్రీ వేణుగోపాలస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు ఈ నెల 10వ తేదీ నుంచి 14వ తేదీ వరకు జరుగుతాయని దేవాలయం మేనేజర్ మల్లెల రమేష్‌బాబు, అర్చకస్వామి గంజాం విజితే ంద్ర బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 10వ తేదీ విష్వక్సేనారాధన, పుణ్యాహం, ఋుత్విగ్వరణం, రక్షాబంధనం, అఖండస్థాపన, అంకురారోపణము ధ్వజారోహణ కార్యక్రమాలు జరుగుతాయన్నారు. 11వ తేదీన నిత్యవిధితోపాటు రాత్రికి శ్రీ స్వామివారి కళ్యాణోత్సవం జరుగుతుందన్నారు. 12వ తేదీన నిత్యవిధితోపాటు ఉదయం గరుడోత్సవం, సాయంత్రం రథోత్సవం జరుగుతాయన్నారు. 13వ తేదీన వసంతోత్సవం, చక్రస్థానం, పూర్ణాహుతి, ధ్వజఅవరోహణము జరుగుతాయన్నారు. 14వ తేదీన శ్రీస్వామివారి ద్వాదశ ప్రదక్షిణలు, ఊంజల్‌సేవ జరుగుతాయన్నారు. ఈ ఉత్సవాలలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారి ఆశీస్సులు అందుకోవాలని వారు కోరారు.

## ప్రకృతి వ్యవసాయ పొలాలను పరిశీలించిన డిపిఎం

**యడ్లపాడు, ఏప్రిల్ 9, ప్రభాతవార్త :** మండల పరిధిలోని కొత్తపాలెం గ్రామంలోని ప్రకృతి వ్యవసాయ పొలాలను డిపిఎం అమలకుమారి బుధవారం పరిశీలించారు. గ్రామానికి చెందిన వెళ్ళల సాంబయ్య పొలంను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతు సాంబయ్య వివరిస్తూ గతంలో రసాయనాల వినియోగం వల్ల పంట నష్టపోయానని, ఇప్పుడు ప్రకృతి వ్యసాయం చేయడం వలన వ్యవసాయం లాభదాయకంగా



మారిందని, ఘన జీవా మృతం, ద్రవ జీవామృతం వాడటం వలన తన పొలంలో భూసారం పెరిగి వేసిన సొర, పొట్ల, గుమ్మడి మరియు గోరుచిక్కుడు పంటలు మంచి దిగిబడి వచ్చిందని తెలిపారు. ఈ పలుపంటల విధానంలో తెగుళ్ల మరియు పురుగు ఉధృతి చాలా తుక్కువగా ఉందని రైతు తెలిపాడు. కాబట్టి రైతులందరూ ప్రకృతి వ్యవసాయ విధానంలో పంటలు పండించుకోవడం ద్వారా అధిక దిగుబడి సాధించడమే గాక పురుగు మందుల అవశేషాలు లేని అరోగ్య వంతమైన పంటలు పండించ వచ్చునని డిపిఎం అమలకుమారి రైతులకు పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో ఎన్‌ఎఫ్‌ఎ మార్కెటింగ్ మేరి, సౌజన్య మరియు ప్రకృతి వ్యవసాయఅధికారులు, రైతులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు దుస్తులు పంపిణీ

**యడ్లపాడు, ఏప్రిల్ 9, ప్రభాతవార్త :** మండల పరిధిలోని కొండవీడు గ్రామంలోని పీఎంశ్రీ మండల పరిషత్ ప్రాధమికోన్నత పాఠశాలలో పేద విద్యార్థులకు దుస్తుల పంపిణీ కార్యక్రమం బుధవారం




నిర్వహించారు. చిలకలూరిపేట రోటరీక్లబ్ అఫ్ పండరీపురం సేవాకార్యక్రమాల్లో భాగంగా పాఠశాలకు చెందిన నిరుపేద పేదవిద్యార్దులకు స్దానిక శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు చేతుల మీదగా హెచ్ఎమ్ పి శ్రీనివాసరావుకు అందజేయటం జరిగిందని, ఇందులో బాగంగా పాఠశాలలో నిర్వహించిన సమావేశంలో హెచ్ఎమ్ పి శ్రీనివాసరావు, పాఠశాల ఎస్ఎమ్‌సీ చైర్మన్, వైస్ చైర్మన్ షేక్ రసూల్, వై కృష్ణమేణి, కమిటీ సభ్యులు, ఉపాధ్యాయుల చేత వీటిని విద్యార్దులకు పంపిణీచేయటం జరిగిందని హెచ్ఎమ్ తెలిపారు.

## విధుల్లో నిరక్ష్యం వహిస్తే చర్యలు : కమిషనర్ పులి శ్రీనివాసులు

**గుంటూరు కార్పొరేషన్,ఏప్రిల్9,ప్రభాతవార్త :** గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో పారిశుధ్య పనుల నిర్వహణలో కఠినంగా ఉంటామని, విధుల్లో నిరక్ష్యంగా ఉంటే తగు చర్యలు తీసుకుంటామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఐఏఎస్ స్పష్టం చేశారు. బుధవారం కమిషనర్ శారదా కాలనీ, దుర్గా నగర్, బస్టాండ్, ఓల్డ్ క్లబ్ రోడ్, గోరంట్ల, అమరావతి రోడ్ తదితర ప్రాంతాల్లో పర్యటించి అభివృద్ధి, పారిశుధ్య పనులను పరిశీలించి సంబందిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలోని నూరు శాతం ఇంటింటి చెత్త సేకరణ చేయడం ద్వారా ప్రధాన ప్రాంతాల్లో బ్లాక్ స్పాట్స్ లేకుండా చేయవచ్చని, అందుకు పిన్ పాయింట్ గా పారిశుధ్య పనులు జరిగేందుకు తగిన కార్మికులు, పుష్ కాట్స్,



వాహనాలు అందించామని తెలిపారు. అయినప్పటికీ కొందరు కార్యదర్శులు, ఇన్స్పెక్టర్ల పనితీరులో మార్పు లేదని, శారదా కాలనీ, దుర్గా నగర్ ప్రాంతాల్లో రోజు ఇంటింటికి చెత్త సేకరణకు కార్మికులు రాని కారణంగా రోడ్ల మీద వ్యర్థాలు వేస్తున్నామని తెల్పడంతో సంబందిత ఇన్స్పెక్టర్ పాలపర్తి వెంకటేశ్వర్లుని తక్షణం అక్కడి నుండి బదిలీ చేయాలని సిఎంఓహెచ్ డాక్టర్ అమృతం ని ఆదేశించారు. సదరు డివిజన్లో సమగ్ర పారిశుధ్య పనులు జరిగేలా చర్యలు తీసుకోవాలని ఎస్ఎస్ కి తెలిపారు. బస్టాండ్, ఓల్డ్ క్లబ్ రోడ్ ల్లో ప్రతి కమర్షియల్ షాప్ డస్ట్ బిన్లు ఏర్పాటు చేసుకోవాలని, లేని వాటికి అపరాధ రుసుం విధించాలని ప్రజారోగ్య అధికారులను ఆదేశించారు. మధ్యాహ్నం సమయంలో కార్మికులు తప్పనిసరిగా డ్రైన్లు శుభ్రం చేయాలని, సిల్ట్ కార్మికులను ప్రాధాన్యత క్రమంలో డివిజన్లకు కేటాయిస్తామని తెలిపారు. నోడల్ అధికారులు కూడా ప్రతి రోజు పారిశుధ్య పనులను పర్యవేక్షణ చేసి, లోపాలు ఉన్న ప్రాంతాల్లో నివేదిక ఇవ్వాలన్నారు. పర్యటనలో ఎస్ఎస్ జి.ఐజాక్, టిపిఎస్ లు, ఏఈలు, శానిటరీ ఇన్స్పెక్టర్లు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఉన్నత విద్యామండలి చైర్మన్‌కు సన్మానం

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,ఏప్రిల్ 9, ప్రభాతవార్త :** వర్సిటీలో ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ కె.మధుమూర్తి కి సన్మానం జరిగింది. వర్సిటీలో ఓ కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన ఆయన మర్యాద పూర్వకంగా ఇన్‌చార్జ్ విసి కంచర్ల గంగాధరరావుతో భేటీ అయ్యారు. అనంతరం విసి తన ఛాంబర్‌లో మధుమూర్తిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంలో ఇన్‌చార్జ్ రెక్టార ఆచార్య రత్న షీలా మణి, ఇన్‌చార్జ్ రిజిస్ట్రార్ ఆచార్య సింహాచలం, ఇన్‌చార్జ్ ఓఎస్‌డి ఆచార్య రవికుమార్, ఇన్‌చార్జ్ డిస్టెన్స్ డైరెక్టర్ ఆచార్య వేంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు అండగా నిలుస్తున్న ఎంఎం యూత్

### -వైకాపా కార్యనిర్వాహక కార్యదర్శి ఆకుల వెంకటేశ్వరరావు

**పొన్నూరు, ఏప్రిల్ 9,ప్రభాతవార్త:** పేద ముస్లింలను ఆదుకొంటూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్న ఎంఎం యూత్ సభ్యులను వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి ఆకుల వెంకటేశ్వరరావు అభినందించారు. బాపట్ల జిల్లా, పిట్టలవానిపాలెం మండలం, చందోలు గ్రామానికి షేక్ జాకీర్ హుస్సేన్ చిరువ్యాపారం చేసుకొంటూ జీవనం సాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో హుస్సేన్ కూతురు వివాహానికి పట్టణానికి చెందిన ఎంఎం యూత్ సభ్యులు స్పందించి బీరువాను బహుమతిగా



బహూకరించారు. ఈ సందర్భంగా ఆకుల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఎంఎం యూత్ ఇప్పటికే అనేక సేవా కార్యక్రమాలతో ప్రజల అభిమానాన్ని చూరగొందన్నారు. కరోనా సమయంలో కూడా ఎంఎం యూత్ సభ్యులు చేసిన సేవలను ఆకుల ఈ సందర్భంగా గుర్తు చేశారు. అంజుమన్ కమిటి గౌరవాధ్యక్షుడు షేక్ మహమ్మద్ (మాము) మాట్లాడుతూ నిరుపేదలను ఆదుకోవడమే ధ్యేయంగా ఎంఎం యూత్ సేవలను అందిస్తుందన్నారు. అవసరార్థులను ఆదుకోవడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో వైకాపా పట్టణాధ్యక్షుడు ఎంఎ మొహమ్మద్, అంజుమన్ కమిటి ఉపాధ్యక్షుడు మొల్లా నసీరుద్దీన్‌బాష, మైనార్టీ నాయకులు షేక్ పీర్ సాహెబ్, పోస్టల్ నాగూర్, రియాజ్, నయీం, అంజుమన్ కమిటి డైరెక్టర్ సయ్యద్ జానీ తదితరులు పాల్గొన్నారు.

## కెఎల్‌యును సందర్శించిన యూనివర్సిటీ మలేషియా కెలాంటన్ ప్రతినిధి

**తాడేపల్లి,ఏప్రిల్ 9,ప్రభాతవార్త :** యూనివర్సిటీ మలేషియా కెలాంటన్‌లోని బయోటెక్నాలజీ విభాగానికి చెందిన డాక్టర్ మహ్మద్ బిన్ మన్సూర్ బుధవారం స్థానిక వడ్డేశ్వరంలోని కెఎల్ డీమ్డ్ యూనివర్సిటీని



సందర్శించారు. కెఎల్ యూనివర్సిటీ లోని పరిశోధన బృందంతో చర్చలు జరిపారు. అనంతరం కెఎల్‌యులోని బయోటెక్నాలజీ చదువుతున్న విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు. అంతర్జాతీయస్థాయి సౌకర్యాలు గల పరిశోధనాశాలలు, పరిశోధిస్తున్న వైజ్ఞానికులను కలిగిఉన్న కెఎల్‌యు తోపరిశోధన, పరస్పర సహాకారం కోరుతూ తమ యాజమాన్యం ఇక్కడకు తమను పంపడం జరిగిందని డాక్టర్ మహ్మద్ అన్నారు. పరస్పర సహాకారం కోరుతూ ఒక సుహృద్భావ వాతావరణంలో జరిగిన చర్చల ద్వారా ఉమ్మడి పరిశోధనలు చేయాలని ఉభయులు సంకల్పించుకున్నామని, త్వరలో ఒప్పందం చేసుకోవాలని ఉమ్మడి కార్యకలాపాలను విస్తృతం చేయాలని నిర్ణయించుకున్నామని బయో టెక్నాలజీ విభాగాధిపతి డాక్టర్ ప్రవీణ్ కుమార్ అన్నారు. కెఎల్‌యు అంతర్జాతీయ సంబంధాల డీన్ డాక్టర్ ఎం.కిషోర్‌బాబు మాట్లాడుతూ రెండు యూనివర్సిటీల బృందాలు కలసి వివిధ అంశాలపైన జరుపుతున్న పరిశోధనల సహాకారాన్ని మరింత ముందుకు తీసుకెళ్ళడంపై చర్యలు జరిపినట్లు తెలిపారు. కార్యక్రమంలో కెఎల్‌యు అంతర్జాతీయ సంబంధాల డీన్ డాక్టర్ ఎం.కిషోర్ బాబు, డైరెక్టర్ విజయ్ మారుతి, బయో టెక్నాలజీ విభాగాధిపతి డాక్టర్ వి.ప్రవీణ్‌కుమార్, ప్రొఫెసర్ ఆరిఫుల్లా బయోటెక్నాలజీ విభాగపు ఆచార్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎంపిడిఓ కార్యాలయం వద్ద చలివేంద్రం ఏర్పాటు

నాదెండ్ల,ఏప్రిల్9,ప్రభాతవార్త: మండల పరిషత్ కార్యాలయం వద్ద బుధవారం మంచినీటి చలివేంద్రాన్ని యంపిడిఓ స్వరూపరాణి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మొగిలి నాగలక్ష్మి, పంచాయితీ కార్యదర్శి మక్కెన సుబ్బారావు, సిబ్బంది శివారెడ్డి, ఇజ్రాయెల్, టిడిపి నాయకులు నెల్లూరి పూర్ణచంద్రరావు, నల్లమోతు నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.



## సమస్యలతో సతమతమవుతున్న కసుకర్రు

పొన్నూరు, ఏప్రిల్ 9,ప్రభాతవార్త: మండల పరిధిలోని కసుకర్రు గ్రామం కనీస మౌళిక వసతులకు కూడా నోచుకోలేక సతమతమవుతోంది. గ్రామంలో రోడ్లు, కాలువలు సరిగ్గాలేక మురుగునీరు రోడ్లపై ప్రవహిస్తూ దుర్గంధాన్ని వెదలజల్లుతోందంటున్నారు ప్రజలు. కాలువల్లో మురుగునీరు తెట్టెలుకట్టి దోమలకు ఆవాస కేంద్రాలుగా మారాయి. పగలు కూడా దోమలు విజృంభిస్తున్నాయంటే పరిస్థితి ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చంటున్నారు ప్రజలు, గ్రామంలోని ప్రధాన రహదారి గుంతలమయంగా మారి వాహనదారులకు, పాదచారులకు తీవ్ర ఇబ్బందులను కలుగచేస్తుంది. ఇక వృద్ధులు ఈ రోడ్డుపై నడవాలంటే ఎంతో ప్రయాసపడాల్సి వస్తుంది. కనీసం కాలువలను శుభ్రపరచి బ్లీచింగ్, సున్నం వేసే నాధుడు కూడా కరువయ్యారంటున్నారు ప్రజలు. కసుకర్రు గ్రామాన్ని మునిసిపాలిటీలో విలీనం చేసే నెపంతో గ్రామ పంచాయితీకి ఎన్నికలు నిర్వహించలేదు. దీంతో పంచాయితీలకు రావాల్సిన వివిధ ఆర్థిక సంఘం నిధులు కూడా రాకపోవడంతో అభివృద్ధి





కుంటుపడింది. ప్రభుత్వాలు మారినా....పాలకులు మారినా...తమ తలరాతలు మాత్రం మారలేదంటున్నారు ప్రజానీకం. ఇప్పటికైనా ప్రభుత్వాధికారులు, ప్రజాప్రతినిధులు తమ గ్రామ పంచాయితీకి ప్రత్యేకంగా నిధులు కేటాయించి కాలువలు, రోడ్లు తదితర సమస్యలను పరిష్కరించాలని ప్రజానీకం కోరుతున్నారు. గ్రామానికి సంబంధించిన ప్రత్యేకాధికారి అసలు తమ గ్రామం వైపు కన్నెత్తి కూడా చూడలేదంటున్నారు. ప్రత్యేకాధికారి తమ గ్రామంలో పర్యటించి తమ సమస్యలను తెలుసుకొని పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## అసిస్ట్ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులకు నిత్యావసర సరుకులు పంపిణీ

**చిలకలూరిపేట,ఏప్రిల్9,ప్రభాతవార్త:** ప్రముఖ స్వచ్ఛంద సేవాసంస్థ అసిస్ట్ ఆధ్వర్యంలో పట్టణంలోని 30మంది పారిశుధ్యకార్మికులకు లక్షరూపాయిలు విలువ కలిగిన నిత్యావసర సరుకులు, వ్యక్తిగత రక్షణ వస్తువులనుబుధవారం అసిస్ట్ ఆవరణలో డైరక్టర్ జాష్టి రంగారావు, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని,



మున్సిపల్ కమీషనర్ పి శ్రీహరిబాబు చేతులమీదుగా అందచేశారు. పారిశుధ్య కార్మికులకు ప్రతినెలా సరుకులు అందచేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్ట్ సంస్థ అసోసియేట్ డైరక్టర్లు జాష్టి కృష్ణ హరీష్, జాష్టి విష్ణుప్రియ, అసిస్ట్ సిబ్బంది డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతాంగ సమస్యల పరిష్కారానికి ఐక్య పోరాటాలే మార్గం

### - రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కెవివి ప్రసాద్

**చిలకలూరిపేటటౌన్,ఏప్రిల్9,ప్రభాతవార్త:** రైతాంగ సమస్యల పరిష్కారానికి ఐక్యపోరాటాలే మార్గమని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కెవివి ప్రసాద్ అన్నారు. పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన



సిపిఐ ఏపి రైతు సంఘం అనుబంధ సంఘాల రౌండ్‌టేబుల్ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఆయన తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ నాగార్జున సాగర్ కాలువకు రూ 5వేల కోట్లు నిధులు కేటాయించి ఆధునీకరించాలని కోరారు. వ్యవసాయానికి సాగునీటిని కల్పించడంలో పాలకులు తీవ్ర నిర్లక్ష్యంగా ఉన్నారని ఆరోపించారు. రైతులు పండించిన మిర్చిని క్వింటాల్ రూ20వేలకు తగ్గకుండా ప్రభుత్వం కొనుగోలు చేయాలన్నారు. వ్యవసాయ పథకాలకు 90శాతం సబ్సిడి ఇచ్చి రైతులను ఆదుకోవాల్సిన భాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందన్నారు. నల్లమడ రైతు సంఘం కన్వీనర్ డాక్టర్ కొల్లా రాజమోహన్ రావు మాట్లాడుతూ నల్లబర్లీ పొగాకు కూడా బోర్డు పరిధిలో చేర్చి గిట్టుబాటు ధరలు కల్పించాలని, ప్రస్తుతం రైతాంగం వద్దనున్న బర్లీపొగాకును ప్రభుత్వ సంస్థల ద్వారా గత ఏడాది ధరకు తగ్గకుండా కొనుగోలు చేయించాలని డిమాండ్ చేశారు. స్వామినాధన్ కమీషన్ ప్రధానంగా భూ సంస్కరణలు జరగాలని రైతాంగానికి కనీస మద్దతు ధరలు దక్కాలని గుర్తుచేశారు. కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి యం రాధాకృష్ణ మాట్లాడుతూ నాగార్జున సాగర్ కాల్వలైన మేజర్లను పొడిగించి నాదెండ్ల, యడ్లపాడు, చిలకలూరిపేట, బల్లికొరవ, యద్దనపూడి, పర్చూరు, పెదనందిపాడు మండలాలలోని గ్రామాల ప్రజానీకానికి త్రాగునీరు, సాగునీరు అందించవచ్చునని అన్నారు. ఈ సమావేశంలో సిపిఐ ఏరియా ఇన్‌చార్జి తాళూరిబాబూరావు, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ సుభాని, సిపియం నాయకులు పేరుబోయిన వెంకటేశ్వర్లు, ఏఐటియుసి ఏరియా కార్యదర్శి దాసరి వరహాలు, ఎపి మహిళా సమాఖ్య ఏరియా కార్యదర్శి చెరుకుపల్లి నిర్మల, పలు సంఘాల నాయకులు వంజా ముత్తయ్య, కందిమళ్ల వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు, మల్లిఖార్జున్, సృజన్, కొండలరావు, తూబాటి సుభాని తదితరులు పాల్గొని ప్రసంగించారు.

## ప్రజలకు అందుబాటులోకి "పుర మిత్ర" మొబైల్ అప్లికేషన్

**తాడేపల్లి,ఏప్రిల్ 9,ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం పురపరిపాలన శాఖ పరిధిలో ప్రజలకు అత్యుత్తమ స్థాయిలో సేవలు/సర్వీసులు కల్పించేందుకు ప్రజలకు చేరువ కావడానికి పురపాలక సంఘాలు/నగర సంస్థలు అన్ని విభాగాల్లో నిర్వహించే సేవలు/సర్వీసుల ఏవైనా సమస్యలు ఉన్న యెడల ప్రజల నుండి ఫిర్యాదుల స్వీకరించి పరిష్కారం చూపుటకు గాను తయారుచేసిన పుర మిత్ర మొబైల్ అప్లికేషన్ ప్రస్తుతం అన్ని మొబైల్ ఫోన్లలో అందుబాటులోఉంచింది. యాండ్రాయిడ్ ఫోన్ లోని ప్లేస్టోర్ నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చని తెలిపారు. పురమిత్ర అప్లియేషన్ ద్వారా తమ సమస్యల పరిష్కారానికి నగరపాలక సంస్థ కార్యాలయం/సచివాలయాలకు వ్యక్తిగతంగా సందర్శించకనే మొబైల్‌నుండి పరిష్కారం పొందగలరని తెలియజేస్తూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవలసిందిగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## ఉద్యోగుల ఆరోగ్య కేంద్రాల్లో సౌకర్యాల కల్పనకు కృషి

### -కస్టమ్స్ సెంట్రల్ ట్యాక్స్‌కమిషనర్ సాధు నరసింహారెడ్డి

గుంటూరు విద్య,ఏప్రిల్ 9,ప్రభాతవార్త : కేంద్ర ప్రభుత్వ ఆరోగ్య పథకం ఆస్పత్రి అభివృద్ధికి సెంట్రల్ జిఎస్టీ శాఖ అండగా నిలుస్తుందని



కస్టమ్స్, సెంట్రల్ ట్యాక్స్ కమీషనర్ సాధు నరసింహారెడ్డి పేర్కొన్నారు. స్థానిక కలెక్టరేట్ ఎదురుగా గల సెంట్రల్ గవర్నమెంట్ హెల్త్ స్కీమ్ (సిజిహెచ్‌ఎస్) ఆరోగ్య కేంద్రాన్ని ఆయన సందర్శించారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు ఆరోగ్య సంరక్షణకు సిజిహెచ్‌ఎస్ ఆస్పత్రి అందిస్తున్న సేవలు అభినందనీయమని కమీషనర్ తెలిపారు. ఇక్కడి డాక్టర్లు, సిబ్బంది రోగులపట్ల చూపిస్తున్న శ్రద్ధ, ఆదరణ, మర్యాద మరువలేనివన్నారు. ఆరోగ్య కేంద్రంలో పేషంట్లు కూర్చునేందుకు 18కుర్చీలను చీఫ్ మెడికల్ ఆఫీసర్ టి.సిహెచ్ కోటేశ్వరరావు కు కమీషనర్ అందజేశారు. ఈ సందర్భంగా ప్రధాన వైద్యులు టి.సిహెచ్ కోటేశ్వరరావు మాట్లాడుతూ సేవా కార్యక్రమాల నిర్వాహణను కమీషనర్ నరసింహారెడ్డి సామాజిక బాధ్యతగా స్వీకరించడం ప్రశంసనీయమన్నారు. తోడ్పాటు అందిస్తున్న కమీషనర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆస్పత్రిలోని విభాగాలను కమీషనర్ పరిశీలించి ఉద్యోగులకు, పెన్షనర్లకు వైద్యం అందుతున్న తీరునుతెలుసుకున్నారు. ఆస్పత్రిలో అపరిష్కృతంగా ఉన్న కొన్ని సమస్యలను రోగులు కమీషనర్ దృష్టికి తీసుకెళ్ళారు. వీటి పరిష్కారానికి తమ శాఖ కృషి చేస్తుందని కమీషనర్ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జిఎస్టీ అడిషనల్ కమీషనర్ బి.లక్ష్మీనారాయణ, అసిస్టెంట్ కమీషనర్లు బి.రవికుమార్, ఎం.నాగరాజు, సూపరింటెండెంట్లు చీదెళ్ళ ఈశ్వరరావు, గాదె శ్రీనివాసరెడ్డి, పూర్ణసాయి, సుబ్బారావు పాల్గొన్నారు.

## పట్టణంలోని క్రైస్తవ స్మశాన వాటికలను పరిశీలించిన మునిసిపల్ చైర్మన్

చిలకలూరిపేట,ఏప్రిల్9,ప్రభాతవార్త: పట్టణంలోని క్రైస్తవ స్మశాన వాటికలను బుధవారం మున్సిపల్ చైర్మన్ మున్సిపల్ సిబ్బందితో కలసి పరిశీలించారు. ఈనెల 20వ తేదిన ఈస్టర్ పండుగను పురస్కరించుకొని శాసనసభ్యుడు ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశాల మేరకు పట్టణంలోని ఏయంజి స్మశాన వాటిక,



ఆదిఆంధ్రా కాలనీ, రాగన్నపాలెం, చీరాలరోడ్‌లలోని స్మశాన వాటికలను పరిశీలించారు. స్మశాన వాటికలలో బోరుపంపుల రిపేరు, జంగిల్ క్లియరెన్స్ చేయించాలని పారిశుధ్య అధికారులు రమణారావు, సునీత, ఏఈ అన్సర్‌లను చైర్మన్ ఆదేశించారు. చైర్మన్‌తో పాటు పట్టణ టిడిపి ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, టిడిపి నాయకులు కొండా వీరయ్య, గట్టుపల్లి మాణిక్యారావు, యం వెంకటేశ్వర్లు, యం వీరాంజనేయులు, కె రమేష్‌లు పాల్గొన్నారు.

## డాక్టర్ విద్యాసాగర్‌కు ఆయుర్వేద వైద్యరత్న అవార్డు

**చిలకలూరిపేట,ఏప్రిల్9,ప్రభాతవార్త:** పట్టణానికి చెందిన ఇందిరా ఆయుర్వేద నిలయం వైద్యులు డాక్టర్ విద్యాసాగర్‌కు తిరుపతి ఎస్‌వి యూనివర్సిటి, అఖిలభారత పారంపర్య వైద్య మహసంఘం సంయుక్తంగా నిర్వహించిన సమ్మేళన కార్యక్రమంలో డాక్టర్ విద్యాసాగర్‌కు ఆయుర్వేద రత్న అవార్డు అందించారు. డాక్టర్ విద్యాసాగర్ ఆర్థరైటీస్ మరియు గైనిక్ విభాగాలలో ఉత్తమ సేవలందించినందుకు గాను ఈ అవార్డు లభించింది. ఈ అవార్డు అందుకున్న విద్యాసాగర్‌కు పట్టణానికి చెందిన పలువురు ప్రముఖులు అభినందనలు తెలియచేశారు.



## హిందూ ఫార్మసీ కళాశాల్లో ఘనంగా ప్రపంచ ఆరోగ్య దినోత్సవ వేడుకలు

**గుంటూరు విద్య,ఏప్రిల్ 9,ప్రభాతవార్త :** స్థానిక అమరావతిరోడ్డులోని హిందూ ఫార్మసీ కళాశాల్లో ఎన్ఎస్ఎస్ యూనిట్, ఫార్మసీ ప్రాక్టీసు డిపార్టుమెంట్ వారు ప్రపంచ ఆరోగ్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిపినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వి.నాగభూషణం తెలిపారు. సమావేశానికి కళాశాల చైర్మన్ జూపూడి రంగరాజు అధ్యక్షత వహించిగా ముఖ్యఅతిధిగా విచ్చేసిన డాక్టర్ ఎస్.ఎస్.వి.రమణ ను సాదరంగా ఆహ్వానించారు. ముఖ్యఅతిధి డాక్టర్ రమణ మాట్లాడుతూ స్త్రీలు గర్భం దాల్చినప్పటినుంచి ప్రసవం వరకు చేయించుకోవలసిన ఆరోగ్యపరీక్షలు, తీసుకోవాల్సిన పాలిక్ యాసిడ్, ఐరన్, విటమిన్స్, టిటి వ్యాక్సిన్ వాటి ఉపయోగాల గురించి విద్యార్థులకు వివరించారు. అనంతరం ముఖ్యఅతిధిని కళాశాల యాజమాన్యం దుశ్శాలువా, జ్ఞాపికతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.ప్రత్యూష, ఫార్మాడి డాక్టర్ పి.సీతారామయ్య అధ్యాపకులు డాక్టర్ కృష్ణ ప్రియాంక, డాక్టర్ షేక్ షకీల, విద్యార్థులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## ఏసి విభాగంలో వృద్ధి సాధించిన శాంసంగ్

**విజయవాడ, ఏప్రిల్ 9, ప్రభాతవార్త :** ఈ ఏడాది జనవరి, మార్చి నెలల మధ్య ఎయిర్ తమ కండీషనర్ల అమ్మకాలు రెండు రెట్లు పెరిగి 20-25శాతం కంటే పరిశ్రమ వృద్ధిని సాధించామని, పదిశాతం మార్కెట్ వాటా సాధించామని శాంసంగ్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ ముప్రాస్ ఆలం తెలిపారు.

## రాష్ట్ర ప్రభుత్వం ఐటి రంగానికి అధిక ప్రాధాన్యత : కమిషనర్

**గుంటూరుకార్పొరేషన్, ఏప్రిల్9, ప్రభాతవార్త :** కష్టపడేతత్వం, ప్రణాళికాబద్దంగా పనులు చేస్తే ఏ పనిలోనైనా విజయం సాధించవచ్చని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఐ.ఎ.యస్ తెలిపారు. బుధవారం విజ్ఞాన మందిరం నందు స్మార్ట్ టెక్స్ వారు నగర పాలక సంస్థ ఆధ్వరంలో.. చేపట్టిన మెగా జాబ్



మేళాకు సంబంధించి రిజిస్ట్రేషన్ చేసుకున్నవారికి ఏర్పాటు చేసిన ఓరియంటేషన్ కార్యమంలో కమిషనర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఐ.టి రంగానికి అధిక ప్రాధాన్యతను ఇస్తుందని, ప్రభుత్వం అందిస్తున్న వివిధ సేవలలో,సంక్షేమ కార్యక్రమాల అమలులో కూడా ఐ.టి రంగం యెక్క సేవలను వినియోగించుకుంటుందన్నారు. వైజాగ్ లో విద్యాశాఖామంత్రి నారా లోకేష్ ఆధ్వరంలో మెగా జాబు మేళాను ఏర్పాటు చేసి ఎంతోమంది ఉద్యోగ అవకాశాలు కల్పించారని, వారిని స్పూర్తిగా తీసుకొని గుంటూరు నగర పాలక సంస్థ పరిధిలో కూడా మెగా జాబ్ మేళా ఏర్పాటు చేస్తున్నామన్నారు.బాగా చువుకొని ఎటువంటి ఉద్యోగాలు లేకుండా యువత చాలా మంది ఉన్నారని, అటువంటి వారికోసం ఈ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతున్నారు. ప్రస్తుతం ప్రభుత్వ సంస్థలలో కంటే ప్రైవేట్ సంస్థలలో ఉద్యోగాలు ఎక్కువగా ఉంటున్నాయని, ప్రైవేట్ ఉద్యోగాలు చేయాలంటే ప్రతి పనిలో నిష్ణాతులుగా ఉండాలన్నారు. ప్రైవేట్ సంస్థలలో ఉద్యోగాలు రావాలంటే కమ్యునికేషన్ స్కిల్స్ ఉండాలని, దానితో పాటు కష్టపడే తత్వం, ప్రణాళికాబద్దంగా పనులు చేయగలిగి ఉండాలని, అప్పుడు మాత్రమె ఎటువంటి పనిలోనైనా విజయం సాధించవచ్చన్నారు. ప్రస్తుతం ఏర్పాటు చేసిన ఓరియంటేషన్ కార్యక్రమం వలన ఉద్యోగార్దులలో ఉన్నటువంటి స్కిల్స్ ను బయటకు తీయుటయే కాక ఏవిధంగా ఇంటర్వ్యూ పేస్ చేయాలో స్మార్ట్ టెక్స్ వారు వివరిస్తారన్నారు. ఈ స్మార్ట్ టెక్స్ వారు ఎటువంటి లాభాపేక్ష లేకుండా నగర పరిధిలో చదువు పూర్తి చేసుకొని ఉన్న యువత కోసం ఓరియంటేషన్ కార్యక్రమాలు నిర్వహించి, సుమారు 50 కంపెనీలతో మెగా జాబు మేళా ఏర్పాటు చేసి, 10 వేలకు పైగా జాబ్స్ వచ్చేలా కృషి చేయుట ఎంతో అభినందనీయమన్నారు.ఈ జాబ్ మేళాలో జాబ్ కోరకు ఇప్పటికే 2 వేలకు పైగా క్యుఆర్ కోడ్ ను స్కాన్ చేకొని రిజిస్టర్ చేసుకున్నారని, ఇంకా రిజిస్టర్ చేసుకోదలచిన వారు సచివాలయాలలో ఏర్పాటు చేసిన క్యుఆర్ కోడ్ ను స్కాన్ చేసుకొని రిజిస్టర్ చేసుకొని, తమ వివరాలను నమోదు చేసుకోవాలన్నారు. కావున స్మార్ట్ టెక్స్ మరియు నగర పాలక సంస్థ అందిస్తున్న ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకొని మెగా జాబ్ మేళాకు హాజరయ్యి, విద్యార్హతకు తగిన ఉద్యోగాన్ని పొందాలని తెలియచేశారు. అంతేకాక త్వరలోనే జాబ్ మేళా నిర్వహించు ప్రాంతం,తేదీ వంటి వివరాలను అభ్యర్ధులకు తెలియచేస్తామన్నారు. కార్యక్రమంలో డిప్యూటి కమిషనర్లు డి. శ్రీనివాసరావు, టి. వెంకట కృష్ణయ్య, సెక్రటరీ పి. శ్రీనివాసరావు, మేనేజర్ బాలాజీ బాషా, స్మార్ట్ టెక్స్ సంస్థ ప్రతినిధులు దివ్య వారి బృందం, అభ్యర్ధులు పాల్గొన్నారు.

## రెవెన్యూ అధికారులతో ఎమ్మెల్యే జూలకంటి సమీక్ష

**మాచర్ల, ఏప్రిల్ 9 ప్రభాతవార్త:** మాచర్ల నియోజకవర్గం సర్వతోముఖాభివృద్ధిపై రెవెన్యూ అధికారులతో ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి బుధవారం సమీక్ష నిర్వహించారు.



స్థానిక కేసీపీ అతిథిగృహంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యేతో గురజాల ఆర్డీవో మురళీకృష్ణ, మాచర్ల తహశీల్దారు బి.కిరణ్‌కుమార్, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ కాశిరెడ్డి, ఆర్ఐ, మండల సర్వేయర్లు, వీఆర్వోలు భేటీ అయ్యారు. మాచర్ల నియోజకవర్గ ప్రజల చిరకాల ఆరోగ్య ఆకాంక్షగా ఉన్న 100 పడకల ప్రభుత్వాసుపత్రి, వాకింగ్ ట్రాక్‌తో కూడిన పార్క్, క్రీడా స్టేడియం, కేంద్రీయ విశ్వవిద్యాలయం, ఒకే ప్రాంగణంలో అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ఉండేలా చేపట్టబోయే నూతన నిర్మాణాలకు అవసరమైన ప్రభుత్వ భూమిని సమీకరించాల్సిందిగా అధికారులకు సూచించారు. మాచర్ల మండల రెవెన్యూ అధికారుల ల్యాండ్ మ్యాప్‌ను పరిశీలించి, ప్రభుత్వ సర్వే నంబర్లను సమీక్షించారు. నూతన నిర్మాణాలకు అవసరమైన భూకేటాయింపుల్లో ఎలాంటి జాప్యం జరగకుండా అనుమతులు ఇవ్వాలని ఆర్డీవో మురళీకృష్ణను ఎమ్మెల్యే కోరారు. మాచర్ల పట్టణంలో నాలుగు దిక్కుల ఉన్న రెవెన్యూ భూములను సర్వేచేసి, ప్రభుత్వ నూతన భవన నిర్మాణాలకు సహకరించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

## తెదేపా కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ

**నరసరావుపేట, ఏప్రిల్ 9 ప్రభాతవార్త :** నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ కుటుంబాలను శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవిందబాబు బుధవారం పరామర్శించారు. మండలంలోని రావిపాడు గ్రామంలో పార్టీ కార్యకర్త మొలతోటి తమస్ అకాల మరణ వార్త తెలుసుకుని అక్కడకు చేరుకున్నారు. వారి పార్ధీవ దేహానికి పూలమాలలు వేసి నివాలర్పించారు. సంతాపం తెలిపి వారి కుటుంబానికి ఆర్థిక సహాయం చేసారు.పార్టీ వారి కుటుంబానికి అండగా నిలుస్తుందన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు వెంట పార్టీ నాయకులు ఉన్నారు. అదే విధంగా మండలంలోని గోనెపూడి గ్రామంలో మల్లవరపు బుల్లబ్బాయి కనుమూసారు. సమాచారం తెలుసుకుని ఎమ్మెల్యే వారి భౌతిక కాయాన్ని సందర్శించి నివాలర్పించారు. వారి కుటుంబానికి అండగా ఉంటామన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ అరవిందబాబు వెంట మండల పార్టీ నాయకులు ఉన్నారు.



## మాజీ సియం జగన్ పర్యటన్ డ్రామా : కొమ్మాలపాటి

నరసరావుపేట టౌన్, ఏప్రిల్ 9 ప్రభాతవార్త : మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సత్యసాయి జిల్లాలో చేసిన పర్యటన మొత్తం డ్రామా అని బుధవారం తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ అన్నారు. స్దానిక పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. తనపర్యటనలో హెలిక్యాప్టర్ మొరాయింపు అని డ్రామా చేసారన్నారు. జనాన్ని తరలించి రోడ్డు షో చేయటం విచిత్రంగా ఉందన్నారు. బాధలో ఉన్న వారిని పరామర్శించేందుకు ఇంత హంగామా ఎందుకు అని ప్రశ్నించారు. ప్యాక్షన్ లేని జిల్లాలో తిరిగి రెండు కులాల మధ్య చిచ్చు పెట్టేకుట్ర చేస్తున్నారని విమర్శించారు. ఆయన పర్యటనలో స్దానిక ఎమ్మెల్యే పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్ టార్గెట్ గా ఉందన్నారు. రక్షణగావచ్చిన పోలీస్‌లను బట్టలూడదీసి నిలబెడతాం అని మాట్లాడటం శోచనీమన్నారు. ముఖ్యమంత్రిగా పనిచేసిన జగన్ మోహన్‌రెడ్డి పోలీస్‌ల ఆత్మస్త్యైరం దెబ్బతీసే విధంగా మాట్లాడటం దారుణంగా ఉందన్నారు. వైకాపా నాయకులు ప్రజల విశ్వాసాన్ని కోల్పోవటం జరిగిందన్నారు. ఇప్పటికైన జగన్‌మోహన్‌రెడ్డితో పాటు వారి పార్టీ నాయకులు తమ తీరు మార్చుకోవాలని జిల్లా టిడిపి అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ హితువు పలికారు.



## జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి జిలాని ఆదేశాల మేరకు ప్రత్యేక పూజలు

**నరసరావుపేట, ఏప్రిల్ 9 ప్రభాతవార్త :** జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి సయ్యద్ జిలాని ఆదేశాల మేరకు బుధవారం పట్టణంలోని పాతూరుశివాలయంలో ప్రత్యేక పూజలను పార్టీ నాయకులు నిర్వహించారు. రాష్ట్ర డిప్యూటి సియం పవన్‌కళ్యాణ్ చిన కుమారుడు మార్క్ శంకర్ త్వరగా కోలుకోవాలని వారు అకాంక్షించారు. సింగపూర్‌లోని టొమోటో స్కూల్‌లో అగ్ని ప్రమాదం జరగాటం, అక్కడ మార్క్ శంకర్ ఉండటం తమకు ఆందోళన కల్గించే విషయన్నారు. ఆ ప్రమాదంలో చిన్నారి కాళ్లు, చేతులకు గాయాలు అయ్యి, ఊపిరితిత్తులలోకి పొగ వెళ్లటం జరిగిందన్నారు. హాస్పిటల్ లో త్వరగా కోలుకోవాలని వారు కోరుకున్నారు.

## దాతల సహకారంతో ప్రభుత్వ ఆసుపత్రిలో భోజనాలు


**కారంపూడి, ఏప్రిల్ 9 ప్రభాతవార్త:** కారంపూడి పట్టణ ప్రభుత్వ వైద్యశాలలో ప్రతినెలా 9వ తేదీన గర్భిణులు, ఆశ వర్కర్లు, పేషెంట్లు, ఏఎన్ఎంలు, ఎంఎల్‌హెచ్‌పీఎస్‌లు, సిబ్బందికి సుమారు 200 మందికి దాతల సహకారంతో అన్నదానం చేసినట్లు అన్న ప్రసాద కమిటీ ఫౌండర్ భవిరిశెట్టి రామారావు తెలిపారు. దాతలు వెలుగూరు శేషారావు, భారతి, సముద్రాల ప్రకాష్, రేణుక, గంధం మోహన్‌కుమార్,



మేనక, వెలుగూరి అశోక్‌కుమార్, శ్వేతల సహకారంతో ఆసుపత్రిలో భోజనాలు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఈ నారాయణ సేవా కార్యక్రమంలో మహిళా కమిటీ సభ్యులు చిన్ని లక్ష్మి, మాడిశెట్టి పుష్పలత, భవిరిశెట్టి సీతామహాలక్ష్మి, ఊటుకూరి వాణి, గుండా మహేశ్వరి, బొగ్గవరపు పార్వతి, చింతల శారద, కందుకూరి దేవి, చిన్ని అనంతలక్ష్మి, పల్లా పద్మ, కాకుమాను సునీత, కాకుమాను అరుణ, సన్నిధి ఉష, గుండా ఈశ్వరి, ఆతుకూరి భాగ్యలక్ష్మి, కాళంగి పద్మ, ప్రభుత్వ వైద్యశాల డాక్టర్ ఎం.రమ్య, డాక్టర్ కె.లక్ష్మీమౌనిక, సీహెచ్ఓ కె.మల్లయ్య, హెచ్‌వీ వెంకటమణి, హెల్త్ అసిస్టెంట్ ఎం.లాలునాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మహంకాళి అమ్మవారి ఆలయ నిర్మాణానికి భక్తుల విరాళం

నరసరావుపేట, ఏప్రిల్ 9 ప్రభాతవార్త : మండలంలోని ఇస్సపాలెం గ్రామంలో వేంచేసియున్న మహంకాళి అమ్మవారి ఆలయ నిర్మాణానికిబుధవారం భక్తులు విరాళం అందించారు. వివరాలను ఆలయ కార్యనిర్వాహణ అధికారి నలబోతు మాధవి దేవి తెలిపారు. వినుకొండ పట్టణానికి చెందిన కె వెంకట మాధవ-లక్ష్మి ప్రియా వారి కుమారుడు మణి దీపక్ లు అమ్మవారి ఆలయ నిర్మాణానికి రూ.1,00.116లు అందించారని తెలిపారు. ఆలయ నిర్మాణానికి సంబంధించి భక్తులు అందించే కానుకలు, ఆర్ధిక సహాయం పై ఆదాయ పన్ను రాయితీ ఉందన్నారు.దాతలు తమ వంతు సహకారం అందించాలని ఇవో మాధవిదేవి కోరారు. కార్యక్రమంలో ఆలయ అధికారి వెంకటేశ్వరరెడ్డి , అర్చకులు పాల్గొన్నారు.



## చలువ చొప్పర వాహనంపై దర్శనమిచ్చిన చెన్నకేశవస్వామి

**పొన్నూరు, ఏప్రిల్ 9,ప్రభాతవార్త:** మండల పరిధిలోని ములుకుదురు గ్రామంలో వేంచేసియున్న శ్రీ భూనీలా రాజ్యలక్ష్మీ సమేత శ్రీ చెన్నకేశవస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా రెండవ రోజు శ్రీ స్వామి,అమ్మవార్లు చలువ చొప్పర వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. ఉత్సవాల సందర్భంగా స్వామివారికి నిత్యహోమము, బలిహరణము,



తీర్థప్రసాద వినియోగం జరిగింది. రాత్రికి శ్రీస్వామి, అమ్మవార్లు ప్రత్యేక వాహనంపై గ్రామ పురవీధుల్లో భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులకు దర్శనమిస్తున్న స్వామివారికి భక్తులు నీటిని వారగా పోసి, నారికేళములు, కథలీఫలాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. తిరునాళ్ళ సందర్భంగా దేవాలయాన్ని రంగు రంగుల విద్యుద్దీపాలతో అలంకరించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా దేవాలయం కార్యనిర్వహణాధి కారి నిడమానూరి శ్రీనివాసరావు పర్యవేక్షణలో సీనియర్ అసిస్టెంట్ నందూరి జయదేవ్ ఏర్పాట్లు చేశారు.

## కారుమూరి నాగేశ్వరరావు పై కేసులు నమోదు చేయాలి

### -పశ్చిమ ఎమ్మెల్యే గళ్ళా మాధవి

**గుంటూరు క్రైమ్,ఏప్రిల్ 9,ప్రభాతవార్త :** వైసీపీ నేతల నోటి దురుసు తగ్గించుకోకపోతే తగిన రీతిలో బుద్ది చెబుతామని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా



మాధవి హెచ్చరించారు.బుధవారం టిఎన్‌టియుసి నేతలతో ఎమ్మెల్యే సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యేల దృష్టికి టిఎన్‌టియుసి నేతలు తీసె ళ్ళారు.విద్యుత్ కార్మికుల సమస్యలను సంబంధిత శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో జగన్‌రెడ్డి అధికారంలో ఉన్నప్పుడు కార్మికుల సమస్యలను గాలికి వదిలేసి నేడు జగన్‌రెడ్డి నుంచి మాజీ మంత్రులు,మాజీ ఎమ్మెల్యేల వరకు బరితెగించి మాటా్లడుతున్నారని,నిన్నటి వరకు కులాలు,మతాల మధ్య చిచ్చుపెట్టాలని చూశారని,ఇప్పుడు పార్టీ నేతలను రెచ్చగొట్టి శాంతి భద్రతలకు విఘాతం కల్గించి,అలజడి రేపే ప్రయత్నం చేస్తున్నారని ఎమ్మెల్యే మండిపడ్డారు.ఉదయం ఆపార్టీ అధినేత జగన్‌రెడ్డి పోలీసుల బట్టలు ఊడదీస్తానంటే సాయంత్రానికి మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు గుంటూరు ఇవతల వాళ్ళను లాగికొడతాము,గుంటూరు అవతల వాళ్ళని నరికేసామని ఒక బహిరంగ వేదికగా చేసుకొని మాటా్లడటం వెనుక కుట్రకోణం దాగి ఉందని పోలీసు ఉన్నతాధికారులు సుమోటోగా స్వీకరించి క్రిమినల్ కేసు నమోదు చేయాలని ఎమ్మెల్యే కోరారు.ఈ సమావేశంలో గుంటుపల్లి శేషగిరిరావు,మదమంచి శ్రీనివాసరావు,సానికొమ్ము శ్రీనివాస్‌రెడ్డి,పెనుమర్తి శ్రీనివాసరావు,పుల్లా సుందరం, సాధినేని శ్రీనివాసరావు,సాధు కేశవ నాయుడు,గుంజి శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక పూజలు నిర్వహించిన జనసేన రాష్ట్ర నాయకుడు పెంటేల బాలాజీ

**చిలకలూరిపేటరూరల్,ఏప్రిల్9,ప్రభాతవార్త:** మండలంలోని మురికికూడి గ్రామంలో వేంచేసియున్న బోటు వీరాంజనేయస్వామి దేవాలయ వార్షికోత్సవం, తిరునాళ్ల మంగళవారం రాత్రి వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన సెంట్రల్ ఆంధ్రా కో కన్వీనర్ పెంటేల బాలాజీ పాల్గొని బోటు వీరంజనేయస్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు బాలాజీకి ఘనస్వాగతం పలికారు. బాలాజీ మాట్లాడుతూ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ కుమారుడు మార్క్‌శంకర్ సింగపూర్ పాఠశాలలో గాయపడ్డ విషయం తెలిసిన వెంటనే తాను, జనసైనికులు, అభిమానులు ఆందోళనగు గురయ్యామని వెల్లడించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మార్క్ శంకర్ త్వరగా కోలుకోవాలని స్వామివారిని వేడుకున్నట్లు తెలిపారు. ఒకవైపు కుమారుడు గాయపడ్డాడని తెలిసినా కూడా పవన్ అల్లూరి సీతారామారాజు జిల్లాలో గిరిజన ప్రాంతాలలోని రోడ్ల నిర్మాణానికి సంబంధించిన అడవితల్లిబాట కార్యక్రమంలో ఉన్నారని, పర్యటన చేసుకొని సింగపూర్ వెళ్లాలని పార్టీ నేతలు ఆయనకు సూచించినా ఇచ్చిన మాట ప్రకారం గిరిజనులను కలిసి వెళతానని పవన్ చెప్పారని తెలిపారు. ప్రజల పట్ల పవన్‌కళ్యాణ్‌కు ఉన్న



నిబద్ధత ఈ సంఘటన ద్వారా సుస్పష్టమైనదని తెలిపారు. అందరి సంక్షేమాన్ని ఆశించే పవన్‌కళ్యాణ్‌కు అంతా మంచే జరుగుతుందని, పూర్తి ఆరోగ్యంతో పవన్‌కుమారుడు మార్క్ శంకర్ కోలుకుంటారని బాలాజీ ఆకాంక్షించారు.

## పంచాయితీ కార్యదర్శులకు శిక్షణ

**నాదెండ్ల,ఏప్రిల్9,ప్రభాతవార్త:** ఘనవ్యర్థాల నిర్వహణపై నాదెండ్ల యంపిడిఓ కార్యాలయంలో యడ్లపాడు మండలానికి చెందిన పంచాయితీ కార్యదర్శులకు, యంఆర్‌సిలు, క్లాప్‌మిత్రలకు శిక్షణా శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో యడ్లపాడు మండల ఈఓపిఆర్‌డి షేక్ జాకీర్‌హుస్సేన్ పాల్గొని



ఘనవ్యర్ధాల నిర్వహణ ఏలా చేయాలి అనే అంశంపై వివరించారు. ఈ కార్యక్రమంలో నాదెండ్ల యంపిడిఓ స్వరూపరాణి, నాదెండ్ల ఈఓపిఆర్‌డి నిర్మల కుమారి, నాదెండ్ల గ్రామ సర్పంచ్ మొగిలి నాగలక్ష్మీ, నాదెండ్ల పంచాయితీ కార్యదర్శి మక్కెన సుబ్బారావు, గణపవరం పంచాయితీ కార్యదర్శి మారుతీబాబు, జూనియర్ అసిస్టెంట్ శివారెడ్డి, యడ్లపాడు మండల పరిధిలోని పంచాయితీ కార్యదర్శులు, క్లాప్‌మిత్రాలు పాల్గొన్నారు.

## చిలకలూరిపేట బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా జివిహెచ్‌ఎస్ ప్రసాద్ ఏకగ్రీవ ఎన్నిక

చిలకలూరిపేట,ఏప్రిల్9,ప్రభాతవార్త: చిలకలూరిపేట బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా సీనియర్ న్యాయవాది జివిహెచ్‌ఎస్ ప్రసాద్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 2025-26 సంవత్సరానికి బుధవారం ఎలక్షన్ కమిటీన్యాయవాదులు దాసరి చిట్టిబాబు, పుల్లగూర జాన్, మాదాసు భానుప్రసాద్ ఆధ్వర్యంలో స్దానిక ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టునందు ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికలలో జివిహెచ్‌ఎస్ ప్రసాద్ అధ్యక్షుడిగావై శ్రీనివాసరావు ఉపాధ్యక్షుడుగా, పమిడి రాజ్‌కుమార్ కార్యదర్శిగా. షేక్ సైదా సహాయ కార్యదర్శిగా జి శివరామకృష్ణ కోశాధికారిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కాగా నూతన కార్యవర్గానికి న్యాయవాదులంతా అభినందనలు తెలియచేశారు.



## ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులకు వీడ్కోల వేడుకలు

**నరసరావుపేట, ఏప్రిల్ 9 ప్రభాతవార్త :** ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం బిటెక్ నాల్గువ సంవత్సరం చదువుతున్న విద్యార్ధులకువీడ్కోలు వేడుకల కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో విద్యార్దులనుద్దేశించి కళాశాల ఛైర్మన్ షేక్ మీరావలి, డైరెక్టర్ మస్తాన్ షరీఫ్,




కార్యదర్శి కరీం మోహిద్దీన్‌లు మాట్లాడారు. కళాశాలలో నేర్చుకున్న క్రమ శిక్షణతో పాటు నిబద్దత, నిజీయితీ వంటివి జీవితంలో ఎదిగేందుకు ఎంతో దోహద పడతాయని తెలిపారు. చదువు నేర్పిన గురువులు, పెద్దల పట్ల గౌరవం ఎప్పటికీ ఉండాలని సూచించారు. వస్తున్న సాంకేతికపరిజ్ఞానం సద్వినియోగం చేసుకోవాలన్నారు. సమాజంలో అత్యున్నత స్దానలు చేరేందుకు ఎల్లపుడూ క్రమశిక్షణతో ఉండలన్నారు. సమాజంలోబాధ్యత ఉన్న పౌరులుగా ఉండాలని కళాశాలకు మంచి పేరు తీసుకుని రావాలన్నారు.విద్యార్దులు ఈ సందర్భంగా ప్రదర్శించిన సాంస్కృతికకార్యక్రమాలు అందరిని అకట్టుకున్నాయి. కళాశాల ప్రిన్సిపాల్ నాగమల్లేశ్వరరావు, కళాశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ షేక్ నజీమ, అధ్యాపకులు,విద్యార్దులు పాల్గొన్నారు.

## సబ్‌జైల్‌ను తనిఖీ చేసిన న్యాయమూర్తి జియావుద్దీన్

**గురజాల, ఏప్రిల్ 9 ప్రభాతవార్త:** పట్టణంలోని సబ్‌జైల్‌ను బుధవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, న్యాయమూర్తి జియావుద్దీన్ బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన జైలులోని ఖైదీలను భోజన, వైద్య సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. ఏవైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తామన్నారు. న్యాయవాది లేకుంటే న్యాయమూర్తికి అర్జీ పెట్టుకుంటే ఉచితంగా న్యాయవాదిని ఏర్పాటు చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది కలివెల ప్రభుదాసు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎం శ్రీనివాసరెడ్డి, జైలు సూపరింటెండెంట్ అచ్చినాయుడు, అదాలత్ సిబ్బంది పాల్గొన్నారు.



## డాక్టర్ మాగంటి మురళీమోహన్ నాటకోత్సవాలు

గుంటూరు కల్చరల్,ఏప్రిల్ 9,ప్రభాతవార్త : స్థానిక ఎల్‌విఆర్ అండ్ సన్స్ క్లబ్,రీడింగ్‌రూమ్,కొరిటెపాడు వేదికగా డాక్టర్ మురళీమోహన్ 52సంవత్సరాల కళారంగ ప్రస్థానం,గుమ్మడి శ్రీమన్నారాయణ కళాసమితి (13వ) వైకె నాగేశ్వరరావు(8వ) నాటకోత్సవాల సందర్భంగా ఏప్రిల్ 13నుంచి 16వరకు అనేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు నాటకోత్సవ కమిటీ ఛైర్మన్ ఘంటా పున్నారావు,కాట్రగడ్డ రామకృష్ణ,బొప్పన నరసింహారావు క్లబ్ ప్రాంగణంలో జరిగిన సమావేశంలో తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొదటి రోజు కార్య క్రమాలు ఉదయం 10నుంచి ఎల్‌విఆర్‌క్లబ్ అధ్యక్షులు మైనేని బ్రహ్మేశ్వరరావు జ్యోతి ప్రకాశనంతో ప్రారంభమవుతాయన్నారు.ఛైర్మన్ ఆంధ్రప్రదేశ్ నాటక అకాడమీ గుమ్మడి రామకృష్ణ,సలహాదారులు,మైనార్టీ అఫైర్స్,ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మహ్మద్ అహ్మద్ ఫరీఫ్‌లకు డాక్టర్ మాగంటి మురళీమోహన్ ఆత్మీయ పురస్కారంతో సత్కరిస్తారన్నారు.కళాసాధ బిళ్ళా అశోక్ సారధ్యంలో మురళీగానం ఉంటుందన్నారు.రెండోరోజు కనకపుష్పరాగం నాటకం,మూడవరోజు మంత్రం నగరి నాటకం,చివరిరోజు ప్రముఖ రంగస్థల నటులు,జర్నలిస్టు పాలతోటి జోసెఫ్ కి తెలుగునాటక రంగ దినోత్సవం అభినందన సత్కారం ఉంటుందనా న్నరు.కార్యక్రమాల్లో పలువురు ప్రముఖులు పాల్గొంటారని తెలిపారు. సమావేశంలో మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

## పదవ వార్షికోత్సవంలో ఫిలిప్ మోరిస్

**విజయవాడ, ఏప్రిల్ 9, ప్రభాతవార్త :** మా 2024 ఇంటిగ్రేటెడ్ ఐక్యూఓఎస్, వీవ్, జద్వైఎస్ వాణిజ్యీకరణ 10వ వార్షికోత్సవాన్ని ఆధునిక చరిత్రలో అత్యంత ప్రతిష్టాత్మక వ్యాపార పరివర్తనల్లో ఒకదాన్ని సాదించేదిశగా మా ప్రయాణం గుర్తించే మైలురాయి ఏడాదిని జరుపుకుంటున్నట్లు ఫిలిప్ మోరిస్ ఇంటర్నేషనల్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జాసెక్ ఓల్టాక్ తెలిపారు. వాటాదారులకు, భాగస్వాములకు పురోగతిని అందిస్తామన్నారు. సిగరెట్ల వాడకం లేకుండా చేసే లక్ష్యంతో పనిచేస్తున ఆనమన్నారు.

## అభయ ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

నరసరావుపేట, ఏప్రిల్ 9 ప్రభాతవార్త : జనసేన పార్టీ నాయకుల ఆధ్వర్యంలో బుధవారం వినుకొండ రోడ్డులోని అభయ ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలను నిర్వహించారు. కార్యక్రమాన్ని నాయకులు ఆద్దెపల్లి ఆనంద్, గుప్తా శ్రీకాంత్, ఎం.వెంకట సుబ్బమ్మ, కృష్ణంశెట్టిసిద్దయ్య, యలమల కొండ, ఏమలయ్య, నాని, నిర్మల, మాధవి, శ్రావణి నిర్వహించారు. స్వామి వారి దర్శనం, ప్రత్యేక పూజల అనంతరం నాయకులు మాట్లాడారు. జనసేన పార్టీ అధినేత, డిప్యూటి సియం పవన్ కళ్యాణ్ రెండవ కుమారుడు మార్క్ శంకర్ పవనోవిచ్ త్వరగా కోలుకోవాలని ప్రార్ధనలు చేయటం జరిగిందన్నారు. సింగపూర్ టమోటో స్కూల్లో జరిగిన అగ్ని ప్రమాదం దురదృష్టకరమన్నారు. శంకర్‌పవనోవిచ్ పూర్తి ఆరోగ్యంగా తిరిగి రావలన్నారు. డిప్యూటి సియం పవన్‌కళ్యాణ్ కుటుంబ సభ్యులకు భగవంతుడు అన్ని విధాల అండగాఉంటారని, వారి వెంట జనసేన పార్టీ శ్రేణులు ఉంటాయని నాయకులు తెలిపారు.



## పాల్క్‌స్ట్రైయిట్ స్విమ్మింగ్ పోటీల పరిశీలకునిగా సురేష్ నియమాకం

నరసరావుపేట, ఏప్రిల్ 9 ప్రభాతవార్త : పాల్క్ స్ట్రైయిట్ పోటీలకు పల్నాడు జిల్లాకు చెందిన జి సురేష్ పరిశీలకుడిగా నియమితులయ్యారు. బుధవారం వివరాలను పల్నాడు జిల్లా స్విమ్మింగ్ అసోసియేషన్ కార్యదర్శి వైవి సుబ్బారెడ్డి తెలిపారు. భారతదేశంలోని ధనుష్కోడిని, శ్రీలంకలోని తలైమన్నార్‌ను కలిపే పాక్ స్ట్రైయిట్ 29 కిలోమీటర్లు ఉంటుందన్నారు. దీనిని ఈదేందుకు దేశం నుండి 10మంది ఈతగాళ్లు పాల్గొంటారని తెలిపారు. భారత స్విమ్మింగ్ ఫెడరేషన్ నుండి సురేష్ పరిశీలుకుడిగా నియమితులు కావటం విశేషమన్నారు. ఈ సందర్భంగా ఆయననుస్దానిక శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవిందబాబు, ఏపి స్విమ్మింగ్ అసోసియేషన్ కార్యదర్శి ఎ.మోహన్ వెంకట్రామ్ అభినందించారు.



## మాచర్ల తిరునాళ్ల సందర్భంగా రాష్ట్రస్థాయి సినీ పాటల పోటీలు

**మాచర్ల, ఏప్రిల్ 9 ప్రభాతవార్త:** శ్రీలక్ష్మీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఈ నెల 12న లయన్స్‌క్లబ్ ఆఫ్ పలనాడు ఆధ్వర్యంలో తెలుగు రాష్ట్రాల స్థాయిలో సినీ పాటల పోటీలు నిర్వహిస్తున్నట్లు లయన్స్‌క్లబ్ క్యాబినెట్ గెస్ట్ చుండూరు వెంకటేశ్వర్లు తెలిపారు. బుధవారం స్థానిక లయన్స్‌క్లబ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతిగా రూ.5 వేలు, రెండవ బహుమతిగా రూ.4 వేలు, మూడో బహుమతిగా రూ.3 వేలు, ఇద్దరికి కన్సోలేషన్ బహుమతులు రూ.వెయ్యి చొప్పున ఇవ్వనున్నట్లు తెలిపారు. 12వ తేదీ ఉదయం 10 గంటలకు జరిగే ఎంపిక కార్యక్రమంలో ఆర్కెస్ట్రా సహకారంతో ఒక సాంగ్ పాడాలన్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ పోలూరి నరసింహారావు పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమ వ్యాఖ్యాతలుగా కుర్రి సాయిమార్కొండారెడ్డి, పీవీ నరసరాజు వ్యవహరిస్తారన్నారు. మరిన్ని వివరాలకు 9440835472, 9849065882 నంబర్లలో సంప్రదించాలని తెలిపారు.

## డిఎస్‌సి-2025 రిక్రూట్‌మెంట్ పరీక్షలకు ఆన్‌లైన్ ఉచిత శిక్షణ

**నరసరావుపేట, ఏప్రిల్ 9 ప్రభాతవార్త :** డియస్‌సి -2025 రిక్రూట్‌మెంట్ పరీక్షలకు అర్హులైన ఎస్‌సి,ఎస్టీ,బీసీ, ఈబిసి కులాలకు చెందిన అభ్యర్ధుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు జిల్లా అధికారి బి. శివ నాగేశ్వరరావు బుధవారం తెలిపారు. స్దానిక కార్యాలయంలో వారు మాట్లాడారు.అన్‌లైన్ ఉచిత శిక్షణకు టెట్ పరీక్ష క్వాలిపై అయిన అభ్యర్దులు మాత్రమే అర్హులన్నారు. అభ్యర్దుల ఎంపిక విధానం టీటిసి మార్కుల ఆధారంగాఉంటుందన్నారు. అభ్యర్దులు తమ బయోడేటా తో పాటు 10వ తరగతి టిటిసి మార్కుల లిస్ట్, టెట్ మార్కుల లిస్ట్, కుల ధృవీకరణ, ఆదాయధృవీకరణ పత్రాలు అందించాలన్నారు. తమ ఆధార్, బ్యాంకు పాస్‌బుక్‌లు, పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు జిల్లా కార్యాలయంలో అందించాలని సూచించారు. ఇతర వివరాలకు 9441630075 నెంబర్‌ను సంప్రదించాలన్నారు. తిలక్‌స్కూల్ రోడ్డులోని కార్యాలయంలో పూర్తి వివరాలుపొందవచ్చని జిల్లా అధికారి బి.శివ నాగేశ్వరరావు తెలిపారు.

# పల్నాడు వాటర్ గ్రిడ్ డీపీఆర్ పై సమీక్ష

మాచర్ల, ఏప్రిల్ 9 ప్రభాతవార్త: మాచర్ల, గురజాల నియోజకవర్గాల ప్రజల జీవన స్థితిగతులు ఇకపై మారనున్నాయి. అనాదిగా తాగు, సాగునీటికి పల్నాడు ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారు. పల్నాడు వాటర్ గ్రిడ్ ద్వారా శుద్ధ జలాలను నియోజకవర్గంలోని మారుమూల గ్రామీణ ప్రాంతాలకు, తండాలకు పారించి, స్వచ్ఛమైన శుద్ధ జలాలను కుళాయిల ద్వారా ఇంటింటికి అందజేయాలని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి కృతనిశ్చయంతో ఉన్నారు. ఈ క్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ జిల్లా స్థాయి అధికారులతో ఎమ్మెల్యే భేటీ అయ్యారు. ఈ నేపథ్యంలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా ఎన్డీఏ ప్రభుత్వ నేతృత్వంలో నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవ రాయలు కృషితో జల్ జీవన్ మిషన్ పథకం ద్వారా రూ.1200 కోట్లతో పల్నాడు వాటర్ గ్రిడ్ నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయి. ఈ ప్రాజెక్టు అమలుపై మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి బుధవారం స్థానిక కేడీపీ అతిథిగృహంలో ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

**పల్నాడు వాటర్ గ్రిడ్ నిర్మాణం ఎక్కడంటే...**

మాచర్ల నియోజకవర్గంలోని విజయపురిసౌత్ వద్ద ఉన్న మేకలగొంది వద్ద పల్నాడు వాటర్ గ్రిడ్ నిర్మాణ పనులు నాగార్జున కన్‌స్ట్రక్షన్ కంపెనీ చేపట్టనుంది. దీనికి సంబంధించిన టెండర్‌ను నాగార్జున కన్‌స్ట్రక్షన్ కంపెనీ దక్కించుకుంది. సాగర్ బ్యాక్ వాటర్‌ను లిఫ్ట్ ద్వారా తీసుకుని, ఫిల్టర్ చేసిన శుద్ధ జలాలను మాచర్ల నిఓజకవర్గంలోని శివారు గ్రామాలతో కలుపుకొని దాదాపు 165 గ్రామాలకు శుద్ధ జలాలను అందించే దిశగా పల్నాడు వాటర్ గ్రిడ్ డిటైల్ ప్రాజెక్టు (డీపీఆర్)ను నాగార్జున కన్‌స్ట్రక్షన్ కంపెనీ సిద్ధం

**-రూ.1200 కోట్లతో తాగునీటికి పెద్దపీట!**
**-మేకలగొంది వద్ద వాటర్ గ్రిడ్ నిర్మాణం**
**-ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో ఎమ్మెల్యే జూలకంటి భేటీ**

చేసింది. 45 రోజుల సర్వే అనంతరం పనులు ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో మొదటి దశలో రూ.1200 కోట్లు ఖర్చు చేసి, తాగునీటిని మాచర్ల, గురజాల నియోజకవర్గాలకు అందించనున్నారు. తదుపరి ఫేజ్ -2లో దాదాపు రూ.2,200 కోట్ల ఖర్చుతో పల్నాడు జిల్లా మొత్తం పల్నాడు వాటర్ గ్రిడ్ ద్వారా అందించనున్నారు.

**ఫేజ్-1లో 10 మండలాలకు సాగర్ జలాలు!**

మాచర్ల నియోజకవర్గం పరిధిలోని విజయపురిసౌత్ వద్ద ఉన్న మేకలగొంది నుంచి సాగర్ జలాలను ఓవర్ హెడ్ ట్యాంకులకు ఎత్తిపోసి, క్లోరినేషన్ ప్రక్రియ పూర్తి చేసిన శుద్ధ జలాలను పైపులైన్ల ద్వారా మాచర్ల, గురజాల నియోజకవర్గాల్లోని తొమ్మిది మండలాలకు పెదకూరపాడులోని బెల్లంకొండతో కలుపుకొని ఫేజ్-1 కింద 10 మండలాలకు రూ.1200 కోట్లతో పల్నాడు వాటర్ గ్రిడ్ నిర్మించనున్నారు. నాగార్జున కన్‌స్ట్రక్షన్ కంపెనీ తయారు చేసిన సమగ్ర రిపోర్టు (డీపీఆర్) ద్వారా పైపులైన్స్ అమర్చి మాచర్ల నియోజకవర్గంలోని శివారు గ్రామాలతో కలుపుకుని దాదాపు 165 గ్రామాలకు 150 ఓవర్‌హెడ్ ట్యాంకులను ఈ గ్రిడ్ కింద నిర్మించనున్నారు.

**ఏడాదిలో ఫేజ్-1 పనులు పూర్తి!**

నియోజకవర్గ పరిధిలో ఇప్పటికే 33 ఓవర్‌హెడ్ వాటర్ ట్యాంకుల ద్వారా ప్రస్తుతం తాగునీరు అందుతోంది. ఈ క్రమంలో



పైపులైన్లు పూర్తి చేసి అదనంగా 150 ఓవర్‌హెడ్ వాటర్ ట్యాంకులను ఒప్పందం ప్రకారం ఏడాదిలోపు పూర్తి చేయాల్సి ఉంది. గుత్తేదారు తయారు చేసిన డీపీఆర్‌ను ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి సమీక్షించారు. డీపీఆర్‌లో ఉన్న సందేహాలు అధికారులు నివృత్తి చేశారు. మరో 45 రోజుల సర్వే అనంతరం పనులు ప్రారంభమవుతాయని, అందుకు అనుగుణంగా పేపర్‌వర్క్ జరుగుతోందని అధికారులు ఎమ్మెల్యేకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ కల్యాణ చక్రవర్తి, పల్నాడు జిల్లా ఆర్‌డబ్ల్యూఎస్ ఇంజినీరు విజయకుమార్, మాచర్ల డీఈ కాశిరెడ్డి, పిడుగురాళ్ల డీఈ ఎస్.వెంకటేశ్వర్లు, మాచర్ల మండల ఏఈ నరేంద్రరెడ్డి, రెంటచింతల ఏఈ వెంకటేష్, దుర్గి గోపాల్ సింగ్ నాయక్, వెల్దుర్తి ఏఈ బాబునాయక్, మాచవరం ఏఈ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీసులపై మాజీ సిఎం జగన్ మోహన్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలు సరికాదు

**-రాష్ట్ర తెదేపా కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ కత్తెర సురేష్ కుమార్**

**గుంటూరు కార్పొరేషన్,ఏప్రిల్9,ప్రభాతవార్త :** మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పోలీసులపై అనుచిత వ్యాఖ్యలు చేయటం సరికాదని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ కత్తెర సురేష్ కుమార్ పేర్కొన్నారు. పోలీసుల బట్టలు ఊడదీస్తానని, వారి యూనిఫామ్ తీయించి ఉద్యోగం లేకుండా చేస్తానని, రాబోయేది తమ ప్రభుత్వం అని జగన్ మోహన్ రెడ్డి పేర్కొనటం హాస్యాస్పదంగా ఉందన్నారు. పదవి పోయిన గందరగోళంలో ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారని విమర్శించారు. జగన్ మోహన్ రెడ్డికి సెక్యూరిటీ ఇస్తున్నది పోలీసులు అన్న విషయాన్ని మర్చిపోయారా అని ప్రశ్నించారు. ఒక్క నిమిషం వారు తప్పుకుంటే ప్రజల్లో మీరు తిరగ గలుగుతారా అని ప్రశ్నించారు. ప్రజాస్వామ్యంలో ఎవరి పైన విమర్శలు చేస్తే అవి గౌరవప్రదంగా ఉండాలని వ్యక్తిగతంగా విమర్శించకూడదని హితవు పలికారు. నోరు అదుపులో పెట్టుకో లేని వైసిపి



నాయకులు జైలు పాలై అష్ట కష్టాలు పడుతున్న విషయాన్ని గుర్తు చేశారు. ఇతర రాజకీయ నాయకులను వ్యక్తిగతంగా విమర్శించిన కారణంగానే వైసిపి ఓడిపోయిన విషయాన్ని సురేష్ కుమార్ గుర్తు చేశారు. రాజకీయాల్లో విమర్శలు సుహృద్భావ వాతావరణంలో ఉండాలి గాని వ్యక్తిగతంగా ఉండకూడదని చెప్పారు. ఇప్పటి కూడా జగన్ మోహన్ రెడ్డిలో మార్పు రాకపోవడం విస్మయాన్ని కలిగిస్తుంది అన్నారు. ఇదే విధానాన్ని జగన్ కొనసాగిస్తే అతని పార్టీ కనుమరుగవుతుందని జోస్యం చెప్పారు.

## జంతు ప్రేమికులు, పశుసంవర్ధకశాఖ, జిఎంసి ప్రజారోగ్యశాఖ అధికారులతో కమిషనర్ ప్రత్యేక సమావేశం

**గుంటూరు కార్పొరేషన్,ఏప్రిల్9,ప్రభాతవార్త :** గుంటూరు నగరంలో వీధికుక్కల కుటుంబ నియంత్రణ, యాంటీ ర్యాబీస్ వ్యాక్సినేషన్ అత్యావశ్యకమని, అందుకు జంతు ప్రేమికులు కూడా సహకరించాలని నగర కమిషనర్ పులి



శ్రీనివాసులు ఐఏఎస్ తెలిపారు. బుధవారం నగరపాలక సంస్థ కార్యాలయంలోని కమిషనర్ చాంబర్ లో జంతు ప్రేమికులు, పశుసంవర్ధక శాఖ, జిఎంసి ప్రజారోగ్య శాఖ అధికారులతో ఏబిసి నిర్వహణపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వీధి కుక్కల కుటుంబ నియంత్రణ, సంక్షేమానికి సుప్రీం కోర్ట్ జారీ చేసిన మార్గదర్శకాలను పాటిస్తామన్నారు. నగరంలో వీధి కుక్కల సమస్యలపై ప్రజల నుండి పెద్ద సంఖ్యలో ఫిర్యాదులు అందుతున్నాయని, ఇటీవల స్వర్ణ భారత్ నగర్ సమీపంలోని ఇద్యా నగర్ లో కుక్క దాడిలో ఐజాక్ అనే బాలుడు మృతి చెందడం భాదకరమన్నారు. ప్రస్తుతం నగరంలో పశుసంవర్ధక శాఖ లెక్కల మేరకు 35 వేలకు పైగా వీధి కుక్కలు ఉన్నాయని, వీటికి నగరపాలక సంస్థ ఏటుకూరు రోడ్ లోని ఏబిసి చేస్తుండగా కొందరు జంతు ప్రేమికుల పేరుతో లేవనెత్తిన ఫిర్యాదుల మేరకు తాత్కాలికంగా నిలిపివేయడం జరిగిందన్నారు. కేంద్ర బృందం పరిశీలన అనంతరం వారు సూచనల ప్రకారం తగు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఏబిసి ఆపరేషన్లు వెంటనే పునఃప్రారంభం చేయడానికి పశుసంవర్ధక శాఖ నుండి 5 మంది వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్లను నియమించిందన్నారు. స్టేరిలైజేషన్ చేసిన కుక్కలను అదే ప్రాంతంలో వదిలేలా, చేసిన వాటికీ ప్రత్యేక ట్యాగ్ లు ఏర్పాటు చేస్తామన్నారు. సదరు కార్యకలాపాలను జంతు ప్రేమికులు కూడా నేరుగా పరిశీలించవచ్చని, వారికి కొంత పారితోషికం కూడా ఇస్తామని తెలిపారు. అలాగే ఏబిసి నిర్వహణపై తగిన ప్రతిపాదనలు కూడా అందించవచ్చన్నారు. అనంతరం జంతు ప్రేమికులు చెప్పిన అంశాలను, ఫిర్యాదులపై కమిషనర్ మాట్లాడుతూ ప్రతి సమస్య పరిష్కారం చేసుకుంటూ, ఏబిసి నిర్వహణ చేయడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. సమావేశంలో సిఎంఓహెచ్ డాక్టర్ అమృతం, పశుసంవర్ధక శాఖ నుండి డాక్టర్ చక్రవర్తి, ఈశ్వరరెడ్డి, జిఎంసి విఏఎస్ డాక్టర్ వెంకటేస్వర్లు, జంతు ప్రేమికులు ప్రదీప్ జైన్, తేజోవంత్, రాజ్యలక్ష్మి, సంపూర్ణ, ఎస్ఎస్ లు తదితరులు పాల్గొన్నారు.

## రెడ్‌క్రాస్ సేవలు పల్నాడు జిల్లాలో అభినందనీయం : కలెక్టర్

నరసరావుపేట, ఏప్రిల్ 9 ప్రభాతవార్త : రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో పల్నాడు జిల్లాలో జరుగుతున్న వివిధ సేవ కార్యక్రమాలు అభినందనీయమనిజిల్లా కలెక్టర్ పి అరుణ్ బాబు అన్నారు. బుధవారం స్థానిక కలెక్టర్ ఛాంబర్‌లో జరిగిన కార్యక్రమలో రెడ్‌క్రాస్ ఛైర్మన్ డాక్టర్ కంజుల జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రతినిధులు తమ కార్యక్రమాల వివరాలు తెలిపారు. జిల్లాకు తలసేమియా ట్రాన్స్ ప్యూజన్ సెంటర్ రెడ్‌క్రాస్ ద్వారా మంజూరు కావటం జరిగిందన్నారు. ఈ సెంటర్ ఏర్పాటు కోసం స్థానిక జిల్లా ప్రభుత్వాసుపత్రిలో 10పడకల



స్థలాన్ని మంజూరు చేయాలని వారు కలెక్టర్‌ని కోరారు. పుట్టకతో వచ్చే జబ్బులు తలసేమియా, హిమోఫలియా వంటి వాటికి ప్రత్యేకంగా ప్రతి నెల ఉచితంగా రక్తాన్ని ట్రాన్స్ఫ్యూషన్ చేస్తామని డా.జగన్ మోహన్‌రెడ్డి వివరించారు. మీ డాక్టర్ మీ ఇంటికి అనే ప్రాజెక్టును దేశం మొత్తంలో 33 జిల్లాలకు మంజూరు కావటం జరిగిందన్నారు. త్వరలో ఈ ప్రాజెక్టును పల్నాడులో గిరిజన తండాలలో ప్రారంభిస్తామన్నారు. స్థానిక ఆర్డీవో కార్యాలయ ఆవరణలో రెడ్‌క్రాస్ నూతన భవనం నిర్మాణానికి సహకారం అందించాని కలెక్టర్ అరుణ్‌బాబును వారు కోరారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ ప్రతినిధులు బత్తుల మురళి,శరత్‌బాబు, మురళీకృష్ణ,రెహంతుల్లా,ఎన్వి శ్రీనివాస గుప్తా. డాక్టర్ సృజనా పాల్గొన్నారు.

## గుంటూరు తూర్పులో 1.20 కోట్ల రూపాయలతో సీసీ రోడ్లు, డ్రైయిన్ల నిర్మాణానికి ఎమ్మెల్యే నసీర్ శంకుస్థాపన

**గుంటూరు తూర్పు,ఏప్రిల్9, ప్రభాతవార్త :** గుంటూరు తూర్పు నియోజకవర్గంలో గత ఐదేళ్ల కాలంలో అధ్వానంగా మారిన రోడ్ల, సీసీ



డ్రెయిన్లను కేవలం 9 నెలల కాలంలోనే అభివృద్ధి చేస్తున్నామని ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ అహ్మద్ అన్నారు. బుధవారం గుంటూరు తూర్పు నియోజకవర్గంలోని లాలాపేట, గంటలమ్మ చెట్టు వద్ద, సంగడిగుంట చెక్కల బజార్ మసీద్ సెంటర్ వద్ద, రెడ్ల బజార్ 4వ లైన్ లో కోటి 20 లక్షల రూపాయల వ్యయంతో నూతన సీసీ రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ గత ఐదేళ్ల కాలంలో వైసీపీ పాలనలో కనీసం మురుగు కాలవలు కూడా నిర్మించలేదని, దీంతో ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. మురుగు అధ్వానంగా ఉన్న కారణంగా దోమలు విజృంభించి ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారని వివరించారు. దీనిపై ప్రత్యేక దృష్టి సారించి ప్రతి వీధిలోనూ రోడ్ల నిర్మాణానికి, కాలువల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇంచార్జ్ మేయర్ షేక్ సజీలా, కార్పొరేటర్ చిష్తి, మొహమ్మద్ హఫీజ్, డివిజన్ అధ్యక్షులు అబ్దుల్ సలీం, దుర్గ, బద్రి పాల్గొన్నారు.

## నూతన రైల్వే డిఆర్‌ఎంకు అభినందనలు తెలిపిన "ది రైల్వే పెన్షనర్ వెల్ఫేర్ అసోసియేషన్" నాయకులు

**గుంటూరు విద్య,ఏప్రిల్ 9,ప్రభాతవార్త :** గుంటూరు డివిజనల్ రైల్వే మేనేజర్‌గా బాధ్యతలు స్వీకరించిన సుధేష్ణసెన్ ను "ది రైల్వే పెన్షనర్ వెల్ఫేర్ అసోసియేషన్" గుంటూరు నాయకులు ఆమెను మర్యాదపూర్వకంగా తన చాంబర్లో కలసి అభినందనలు తెలిపారు. బదిలీపై వెళుతున్న పూర్వ డిఆర్‌ఎం



రామకృష్ణకు వీడ్కోలు పలుకుతూ సన్మానం చేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు డివిజనల్ సెక్రటరీ రాఘవబాబు,అధ్యక్షులు నారాయణరెడ్డి,కోశాధికారి ఆదినారాయణ,ఇతర సభ్యులు సుధాకర్,కోటేశ్వరరావు,ఎస్ఎన్ సింగ్,పద్మావతి,అంజనాదేవి తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణీలకు సామూహిక శ్రీమంతం

**బాపట్ల,ఏప్రిల్9,ప్రభాతవార్త:** మహిళా శిశు సంక్షేమం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనేక కార్యక్రమాలు చేపడు తున్నాయని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి అన్నారు. బుధవారం స్థానిక కళ్యాణ మండపం లో జిల్లా స్థాయి పోషన్ పక్వాడ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిదిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ జి.వెంకట మురళీ.శాసన సభ్యులు వేగేశన ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన చెప్పారు. జిల్లాలో సఖి వన్ స్టాప్ సెంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన అన్నారు. బాపట్ల శాసనసభ్యులు శ్రీ వేగేశన నరేంద్ర వర్మ మాట్లాడుతూ మహిళా శిశు సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం పోషన్ పక్వాడ కార్యక్రమాన్ని అమలు చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. మహిళాశిశు సంక్షేమం కోసం కేంద్ర రాష్ట్ర



నరేంద్రవర్మలు జ్యోతి ప్రజ్వన చేసి కార్యక్రమాన్ని ప్రారంబించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వెంకటమురళీ మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు మహిళా శిశు సంక్షేమం కోసం పోషణ్ పక్వాడ కార్యక్రమాన్ని ఈనెల 8వ తేదీ నుండి 22వ తేదీ వరకు నిర్వహించ డానికి చర్యలు తీసుకోవడం జరిగిందని ఆయన అన్నారు. గర్భిణీ స్త్రీలు ప్రసవాలు అయిన నాటినుండి పుట్టిన బిడ్డకు రెండు సంవత్సరాలు వచ్చే వరకు ఎలాంటి పౌష్టికాహారం తీసుకోవాలి, ఎలాంటి ఆరోగ్య జాగ్రత్తలు తీసుకోవాలి అనే అంశాలపై మహిళలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని ఆయన చెప్పారు. మహిళలు గర్భం దాల్చిన తర్వాత వారి ఆరోగ్య పరిస్థితులు బీపీ షుగర్లు మరియు రక్తహీనతకు సంబంధించిన వ్యాధులను గుర్తించి వారికి అవసరమైన మందులు ఇవ్వాలని ఆయన అధికారులకు చెప్పారు. శిశువు పుట్టిన మొదటి 360 రోజులు వారి శారీరక దృఢత్వం కోసం అవసరమైన పౌష్టికాహారం అందించాలని ఆయన చెప్పారు. అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలకు ఆరోగ్యకరమైన, బలవంతమైన ఆహారాన్ని అందించ డానికి చర్యలు తీసుకోవాలని ఆయన చెప్పారు. అనాధ శిశువుల కోసం రైల్వే స్టేషన్లో బస్టాండ్ లో ఊయలలు ప్రభుత్వాలు చేపడుతున్న కార్యక్రమాలను ప్రజల వద్దకు తీసుకెళ్లాలని ఆయన సూచించారు. మహిళ సంక్షేమ శాఖ సంరక్షణలో ఉన్న పిల్లలను తమ సొంత పిల్లలు వలే ప్రేమాను రాగాలతో చూడాలని ఆయన చెప్పారు. మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన సీమంత చేసుకున్న 20మంది మహిళలకు వేగేశన ఫౌండేషన్ ద్వారా5వేల రూపాయల వంతున లక్ష రూపాయలు నిధులను ఇస్తున్నట్లు ఆయన ప్రకటించారు. ఈ సందర్భంగా మహిళా శిశు సంక్షేమ శాఖ ద్వారా ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాల్స్ ను జిల్లా కలెక్టర్ మరియుశాసనసభ్యులు పరిశీలించారు. ఈ సందర్భంగా 20 మంది గర్భిణీ స్త్రీలకు సీమంతాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి రాధా మాధవి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ విజయమ్మ, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి రాజ్ దిబోరా, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాసరావు, జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్, జిల్లా గ్రామీణ నీటి సరఫరా శాఖఎస్.ఇ అనంతరాజు, బాపట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి పి.గ్లోరియా, మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ నిర్మూలన పై ఫ్లాష్ మాబ్

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,ఏప్రిల్ 9,ప్రభాతవార్త :** వర్సిటీలోని ఇంజనీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో ఎన్యూ మహోత్సవం 2025 కార్యక్రమంలో భాగంగా యూనివర్సిటీ ప్రధాన ద్వారం వద్ద ఎరాడికేషన్ ఆన్ డ్రగ్స్ అనే అంశంపై ఇంజనీరింగ్ విద్యార్థులు ఫ్లాష్ మాబ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ఈగల్ టీమ్ ఎస్పీ కె.నగేష్‌బాబు విచ్చేసి



ప్రారంభించారు అనంతరం ఆయన మాటాల్డుతూ ఏపి గవర్నమెంట్ డ్రగ్స్ నిర్మూలించడానికి ఈగల్ టీమ్ ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా ఏపి ఎడ్యూకేషన్ మినిస్టర్ నారా లోకేష్ అన్ని వర్సిటీల్లో డ్రగ్స్ నిర్మూలించడానికి ఈగల్ క్లబ్స్ ఏర్పాటు చేశారన్నారు. ఇన్‌చార్జ్ విసి ఆచార్య గంగాధరరావు మాట్లాడుతూ విద్యార్థులు డ్రగ్స్ జోలికి వెళ్ళి జీవితాలు కేరీర్ నాశనం చేసుకోవద్దని కోరారు. ఈగల్ ఎస్పీతో కలసి వర్సిటీ అధికారులు,విద్యార్థులు,అధ్యాపకులు,సిబ్బందిచే డ్రగ్స్ ఎరాడికేషన్‌పై ప్రతిజ్ఞ చేయించారు. ప్రతిజ్ఞ అనంతరం ఎరాడికేషన్ అండ్ డ్రగ్స్‌పై స్కిట్ నిర్వహించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ రెక్టార్ రత్న షీలామణి. ఇన్‌చార్జ్ రిజిస్ట్రార్ సింహాచలం,కళాశాల సహాయ ప్రిన్సిపాల్స్ డాక్టర్ యమ్.గోపికృష్ణ,డి.చంద్రమౌళి,కన్వీనర్ డాక్టర్ సిహెచ్ రవికుమార్,కో కన్వీనర్ డాక్టర్ యు.సతీష్,డాక్టర్ కె.చైతన్య,డాక్టర్ శ్రీనివాసరెడ్డి,డాక్టర్ బి.పూర్ణచంద్రశేఖర్,డాక్టర్ యుగంధర్,డాక్టర్ సునీత,ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్ ఎండి తౌసిఫ్ అహ్మద్,అధ్యాపకులు,అధ్యాపకేతర సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నేడు అవగాహనలో ఆరోగ్యసభ

**గుంటూరు కల్చరల్,ఏప్రిల్ 9,ప్రభాతఎగార్త :** అవగాహన సంస్థ గత 15సంవత్సరాలుగా క్రమం తప్పకుండా నిర్వహిస్తున్న మనము పాడుదాం రండి కార్యక్రమం ఏప్రిల్ 10వ తేదీ గురువారం సాయంత్రం 6గంటలకు సంస్థ కార్యాలయంలో నిర్వహించబడుతుందని సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి తెలిపారు. ఔత్సాహిక గాయనీ,గాయకులు ఈ మనమూ పాడుదాం రండి కార్యక్రమంలో పాల్గొని సినిమాపాటలు,పద్యాలు,దేశభక్తి గీతాలు,ప్రైవేటు పాటలు ఆలాపించవచ్చని కొత్తవారికి ముందుగా అవకాశం ఇవ్వబడుతుందని సంస్థ తెలియజేస్తుంది. సంస్థ సీనియర్ సభ్యులు,ప్రముఖ రంగస్థల నటులు కావూరి సత్యనారాయణకు రాష్ట్ర ప్రభుత్వం ఉగాది పండగ సందర్భంగా కళారత్న పురస్కారాన్ని ప్రకటించిన సందర్భంగా సత్కార కార్యక్రమాన్ని సంస్థ ఏర్పాటుచేసింది. అవగాహన సాంస్కృతిక కార్యక్రమాల కోఆర్డినేటర్ బిళ్ళా అశోక్‌కుమార్ కార్యక్రమాన్ని సమన్వయం చేస్తారన్నారు. సంగీతాభిమానులందరూ హాజరు కావలసిందిగా అవగాహన సంస్థ విజ్ఞప్తి చేస్తుంది.

## ప్రశాంతంగా ముగిసిన 10వ తరగతి జవాబు పత్రాల మూల్యాంకన ప్రక్రియ


**గుంటూరు విద్య,ఏప్రిల్ 9,ప్రభాతవార్త :** పదో తరగతి మూల్యాంకన ప్రక్రియ స్టాల్ బాలికోన్నత పాఠశాల్లో ప్రభుత్వం ఆదేశించిన షెడ్యూల్ ప్రకారం ప్రశాంతంగా ముగించినట్లు జిల్లా విద్యాశాఖాధికారిణి సి.వి.రేణుక తెలియజేశారు. కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ ఆదేశాల మేరకు వివిధ శాఖాధిపతుల సహాకారంతో మండల విద్యాశాఖాధికారులు,ప్రధానోపాధ్యాయులు,అసిస్టెంట్ కమీషనర్,ప్రభుత్వ పరీక్షల విభాగం,కార్యాలయ ఐటి సెల్ సిబ్బంది,బార్ కోడింగ్ అధికారులు,అసిస్టెంట్ క్యాంపు ఆఫీసర్లు,అసిస్టెంట్ ఎగ్జామినర్లు,స్పెషల్ అసిస్టెంట్లు,తదితరులందరి సమిష్ట కృషితో మూల్యాంకన ప్రక్రియ సాఫీగా సజావుగా పూర్తిచేసినట్లు డిఈవో సి.వి.రేణుక ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## 13న అంబేద్కర్ గురుకులంలో ఎంట్రన్స్ పరీక్షలు : ప్రిన్సిపాల్

**ఎ కొండూరు, ఏప్రిల్ 9, ప్రభాతవార్త :** ఎపి స్టేట్ సాంఘీక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ (గురుకులం బాలురు) ఎన్టీఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం ఎ కొండూరు మండలం కృష్ణారావుపాలెం పాఠశాల/ కళాశాలలో 2025-26 విద్యా సంవత్సరం ప్రవేశాల కొరకు నిర్వహించే ప్రవేశ పరీక్ష (ఎపిబిఆర్ఎజి సేట్) ఏప్రిల్ 13ఆదివారం ఉదయం 10గంటల నుండి మధ్యాహ్నాం 12 గంటల వరకు 5వ తరగతి విద్యార్థులకు మధ్యాహ్నాం 2గంటల నుండి 4.30 గంటల వరకు ఇంటర్ విద్యార్థులకు ప్రవేశపరీక్ష నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ కె.సిద్దయ్య బుధవారం మీడియాకు తెలిపారు. ఈ ప్రవేశ పరీక్షకు ధరఖాస్తు చేసుకున్న అభ్యర్థులందరూ హాల్‌టికెట్ లేక ఏదైనా గుర్తింపు (ఆధార్) కార్డుతో పరీక్షకు హాజరు కావాలని ప్రిన్సిపాల్ కె.సిద్దయ్య కోరారు. అభ్యర్థులు హాల్ టికెట్స్ ఈ కింద వెబ్‌సైట్ నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చని ప్రిన్సిపాల్ సిద్దయ్య తెలిపారు. హెచ్‌టిటిపిఎస్ 11 ఎపిబిఆర్ఎజి సెట్, ఎపిసిపిఎన్.ఎస్.ఇన్/ఏవైనా సందేహాలు ఉన్న ఎడల 9704550060 చరవాణికి సంప్రదించాలని ప్రిన్సిపాల్ కె.సిద్దయ్య తెలిపారు.

## శ్రీమద్భగవద్గీత 14వ అధ్యాయం గుణత్రయ విభాగయోగ

గుంటూరు కల్చరల్,ఏప్రిల్ 9,ప్రభాతవార్త : స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయం అన్నమయ్య కళావేదికపై శ్రీమద్భగవద్గీత 14వ అధ్యాయం గుణత్రయ విభాగయోగ: ప్రవచనాలు కొనసాగుతున్న సందర్భంగా బుధవారం సువీరానందస్వామి ప్రవచనాన్ని ప్రారంభిస్తూ శ్రీకృష్ణుడు అర్జునుడికి భగవద్గీతలోని అనేక అంశాలను వివరిస్తూ ప్రతి విషయానికి కర్త,కర్మ, క్రియ అనేవాటికి మూలం నేనేనని స్థిత ప్రజ్ఞతతో యుద్ధం చేయాలన్నారు. మనస్సు కారులోని డ్యాష్‌బోర్డు లాంటిదని అందులో అనేక అంశాలకు సంబంధించి సూచనలు




అందిస్తుందని, అలాగే మనలోని తమో,రజస్సు గుణాలను భగవత్ ధ్యానంతో సత్త్వ గుణాల వైపు మరలించాలన్నారు. ఈ గుణాలను అదుపు చేయలేకపోతే మనమే వాటి ఆధీనంలోనికి వెళ్తారని అటువంటి ప్రమాదం లేకుండా మనసును సత్త్వ గుణం వైపు మరలించాలన్నారు. తొలుత ఆలయ కమిటీ అధ్యక్షులు సిహెచ్ మస్తానయ్య,కార్యదర్శి బొర్రా ఉమామహేశ్వరరావు, జ్యోతిప్రజ్వలన తో కార్యక్రమాన్ని ప్రారంభించారు.

## కిచెన్ గార్డెన్స్ పెంపకంపై అంగన్‌వాడీలు దృష్టి సారించాలి

**కొల్లూరు, ఏఫ్రియల్ 9 (ప్రభాతవార్త) :** సొంత భవనాలు కలిగిన అంగన్‌వాడీ కార్యకర్తలు కిచెన్ గార్డెన్స్ పెంపకంపై దృష్టి సారించాలని బ్లాక్ డెవలప్మెంట్ అధికారిణి జి.యోగాలక్ష్మి అన్నారు. బుధవారం స్థానిక గౌడపాలెం అంగన్‌వాడీ కేంద్రంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో యోగాలక్ష్మి మాట్లాడుతూ పోషణ వాటి పథకం క్రింద కొల్లూరు మండలంలో 14అంగన్‌వాడీ కేంద్రాలు నమోదై ఉన్నాయన్నారు. అనంతవరం సెక్టార్ పరిధిలో 8, దోనేపూడి సెక్టార్ పరిధిలో 3, కొల్లూరు సెక్టార్ పరిధిలో 3, అంగన్‌వాడీ కేంద్రాలకు పోషణ వాటి



క్రింద కిచెన్ గార్డెన్స్‌లను ఏర్పాటు చేశామన్నారు. ఒక్కొక్క అంగన్‌వాడీ కేంద్రానికి కిచెన్ గార్డెన్‌కు రూ.10,000లు నిధులను ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. కిచెన్ గార్డెన్స్‌లో ఆకుకూరలను ముఖ్యంగా పాలకూర, తోటకూర, గోంగూర, కొత్తిమీర, పుదీనాలను పెంచాలన్నారు. మునగ చెట్టు, జామ చెట్టు, మామిడి చెట్టు, బొప్పాయి చెట్లను పెంచాలన్నారు. సొంత భవనాలు కలిగిన కేంద్రాలలో ప్రభుత్వం నీటి సదుపాయాన్ని ఏర్పాటు చేసిందన్నారు. అదే విధంగా ఇంకుడు గుంటలను కూడా ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. పంటకు రక్షణగా కిచెన్ గార్డెన్ చుట్టూ పెన్సింగ్ ఏర్పాటు చేయాలన్నారు. కిచెన్ గార్డెన్స్‌లో పెంచిన ఆకుకూరలను గర్భవతులకు, బాలింతలకు పంపిణీ చేయాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలను పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. సమావేశంలో అంగన్‌వాడీ కార్యకర్తలు పద్మ, తిరుపతమ్మ, ఆదిలక్ష్మి, కిరణ్మయి, చిన్ని కుమారి, సౌభాగ్యలక్ష్మి, శారద, లక్ష్మీరాజ్యం, కాశీ విశాలాక్షి, శారద తదితరులు పాల్గొన్నారు.

## నగరంలో పోస్టర్లు అతికించడం నిషేధం

**- సిటీ ప్లానర్ సంజయ్ రత్నకుమార్**

**విజయవాడ కార్పొరేషన్,ఏప్రిల్ 9,ప్రభాతవార్త:** విజయవాడ నగరం పోస్టర్ రహిత నగరం అయినందున బహిరంగంగా బ్యానర్లు,పోస్టర్లు ప్లెక్సీలు అతికించడం నిషేధమని నగరపాలక సంస్థ చీఫ్ సిటీ ప్లానర్ సంజయ్ రత్నకుమార్ తెలిపారు. చట్ట ప్రకారం కొన్ని నియమ నిబంధనలను పాటించాల్సి ఉంటుందని,ఇందులో భాగంగా విజయవాడ నగరంలో ప్రజారోగ్యం,పర్యావరణ పరిస్థితులు దృష్టిలో ఉంచుకొని,నగర సుందరీకరణను కాపాడుకోడానికి నగరంలో ప్రభుత్వ,ప్రైవేటు భవనాలు,ప్రహరీ గోడలు,ట్రాఫిక్ డివైడర్లు,కరెంట్ పోల్స్,ట్రాఫిక్ ఐలెండ్స్,ఫ్లై ఓవర్లు,బ్రిడ్జిలు తదితర ప్రాంతాలలో పోస్టర్లను అతికించడం నిషేధం అని అన్నారు. వివిధ సంస్థల వారు తమ ప్రకటనల నిమిత్తం వాల్ పోస్టర్‌లను నగరంలో పైన ఉదహరించిన విధంగా ఎక్కడైనా అతికిస్తే,వారిపై చట్టరీత్యా తగు చర్యలు తీసుకుంటామని,వారి వద్ద నుండి అనగా ప్రకటన దారులు,ప్రింటింగ్ ప్రెస్ వారి నుండి లక్ష వరకు గరిష్ట పెనాల్టి వసూలు చేయబడుతుందని, నగరంలో ఇప్పటికే పైన ఉదహరించిన ప్రాంతాల్లో పోస్టర్లను అతికించిన,ప్రింటింగ్ చేసిన వారిని గుర్తించామని, వారందరిపై తగు చర్యలు తీసుకోవడంతో పాటు క్రిమినల్ కేసులు కూడ నమోదు చేస్తామని ఆయన తెలిపారు.

## రైతు పంట నష్టంపై అధికారులతో సమీక్ష

**తిరువూరు, ఏప్రిల్ 9, ప్రభాతవార్త :** తిరువూరు నియోజకవర్గ ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు తన కార్యాలయంలో నాలుగు మండలాల వ్యవసాయ అధికారులతో రివ్యూ సమీక్ష నిర్వహించారు. గత రెండు రోజుల నుండి వీస్తున్న ఈదురు గాలులు వర్షాలు వల్ల నియోజకవర్గంలో రైతులు ఎదురుకున్న పంట నష్టం రైతు సమస్యలపై అధికారులతో చర్చించారు.



## కొల్లూరు తహశీల్దార్ కార్యాలయం వద్ద చలివేంద్రం ఏర్పాటు

**కొల్లూరు, ఏఫ్రియల్ 9 (ప్రభాతవార్త) :** మండల కేంద్రమైన కొల్లూరు తహశీల్దార్ కార్యాలయం వద్ద కార్యాలయం వారు బుధవారం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని కొల్లూరు తహశీల్దార్ బి.వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ శ్రీనివాసరావు, జేఏ తేజ, వీఆర్వోలు, విఆర్ఎలు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



10-4Pg5.qxd:10-4Pg5.qxd 10/04/25 10:09 PM Page 1



# వక్ఫ్ సవరణ చట్టం ఎన్డీయే చారిత్రక విజయం!

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 9:** దేశవ్యాప్తంగా ఎంత నిరసనలు వెల్లువెత్తినా, విపక్షాలు గగ్గోలుపెట్టిన ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం 2025 వక్ఫ్ సవరణ చట్టాన్ని విజయవంతంగా ప్రారంభించింది. ఈ బిల్లును జాయింట్ పార్లమెంటరీ కమిటీకి పంపడం దానిని పక్కన పెట్టడానికి ఒక సూక్ష్మమైన మార్గం అని కొందరు ఊహించినప్పటికీ, భారతీయ జనతా పార్టీ (బిజెపి) నేతృత్వంలోని నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ (ఎన్‌డిఎ) పార్లమెంటులో చారిత్రాత్మక విజయాన్ని సాధించింది.అయితే, ఈ విజయాన్ని ఎలా అంచనా వేయాలి? ఈ చట్టం ఆర్టికల్ 370 మరియు 35 రద్దు, పౌరసత్వ సవరణ చట్టం మరియు గత దశాబ్దంలో ప్రవేశపెట్టబడిన అనేక ఇతర సంస్కరణల కంటే చాలా ఎక్కువ మందిని మరియు సంస్థలను ప్రభావితం చేస్తుందని చెప్పడం అతిశయోక్తి కాదు. దురదృష్టవశాత్తు, 2013లో కాంగ్రెస్ ప్రభుత్వం చివరి నెలల్లో సవరించబడిన వక్ఫ్ పర్యావరణ వ్యవస్థ, రాష్ట్రం యొక్క అధికారం మరియు ఆధిపత్యాన్ని సవాలు చేసి అంతర్లీనంగా చట్టపరమైన సమస్యను సృష్టించింది. ఈ కుతంత్రమైన చట్టపరమైన చట్టం వక్ఫ్ కోసం భూసేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించింది, ఇది 2013 నుండి దాని భూస్వాములు 21 లక్షల ఎకరాలు పెరగడానికి దారి




తీసింది. ఇది అంతర్లీన సమస్య కాబట్టి, ఇది ఎప్పుడూ ప్రధాన చర్చగా మారలేదు చాలా మంది ప్రజలు 2025 చట్టంలో ప్రవేశపెట్టిన సవరణల ప్రభావాన్ని విస్మరించారు. మొదట, కొత్త సవరణలు ముస్లిమేతరులపై వక్ఫ్ ప్రభావం ఎంతమాత్రం ఉండదు. 2013లో, వక్ఫ్‌కు నిర్వచనం ఉద్దేశపూర్వకంగా 'ఏ వ్యక్తి అయినా'గా మార్చబడింది, తద్వారా 140 కోట్లకు పైగా జనాభా మొత్తం దీని పరిధిలోకి వచ్చింది. 2025 సవరణ దీనిని సరిదిద్దింది. ఇప్పుడు, ఆస్తికి నిజమైన యజమానిగా కాకుండా ఎవరైనా కనీసం ఐదు సంవత్సరాలుగా ఇస్లాంను ప్రకటిస్తూ ఉండాలి. వక్ఫ్ బోర్డు ఇకపై ముస్లిమేతరులకు పీడకల కాదు.అయితే, మిలియన్ డాలర్ల ప్రశ్న మరోటి వస్తోంది. వివాదాస్పద సెక్షన్ 40 ఇక్కడే అమలులోకి వస్తుంది. 1995 వక్ఫ్ చట్టంలోని సెక్షన్ 40 వక్ఫ్‌కు తమకు చెందినదని వారు విశ్వసించే ఏదైనా ఆస్తిని దర్యాప్తు చేయడానికి అధికారం ఇచ్చింది. గ్రామాలు, ప్రభుత్వ భవనాలు మరియు మెట్రోపాలిటన్ ప్రాంతాలలోని ప్రధాన ఆస్తులను కూడా క్లెయిమ్ చేసుకునేలా చేసింది.

2025 కొత్తచట్టం సవరణలు సెక్షన్ 40ని పూర్తిగా తొలగించాయి. కొత్త సవరణలద్వారా గణనీయంగా నిస్తేజం చేసిన మరోఅంశం 'వినియోగదారుడి ద్వారా వక్ఫ్' అనేభావన. 'వినియోగదారుడి ద్వారా వక్ఫ్' నిబంధనకు 1954 చట్టంలో చట్టపరమైన ఆమోదం లభించింది. సరళంగా చెప్పాలంటే, "వినియోగదారుడి ద్వారా వక్ఫ్' అనేది చరిత్రలో ఏదో ఒక సమయంలో మతపరమైన లేదా దాతృత్వ ప్రయోజనాల కోసం అంకితం చేయబడిందని వారు విశ్వసించే ఏదైనా భూమి లేదా ఆస్తిని ఎటువంటి దస్తావేజు లేదా డాక్యుమెంటేషన్ అవసరం లేకుండా క్లెయిమ్ చేయడానికి వక్ఫ్‌కు అనుమతి ఇచ్చింది. అందువల్ల, కాగితపుపత్రాలు లేకుండా మరియు కేవలం మౌఖిక అంకితభావం ద్వారా, వక్ఫ్‌బోర్డు 'వినియోగదారుడి ద్వారా వక్ఫ్' అనే ముసుగులో ఒక ఆస్తిని తనదిగా క్లెయిమ్ చేయవచ్చు.2025 సవరణ ఈ అంశాన్ని తొలగించింది. వక్ఫ్ ఏ ప్రభుత్వ ఆస్తులను, గతాన్ని దృష్టిలో ఉంచుకుని కూడా క్లెయిమ్ చేయలేరు. కాగితపు పత్రాలు లేకుండా ఇప్పటికే క్లెయిమ్ చేయబడిన ఆస్తులకు, జవాబుదారీతనం కోసం సమయం ఆసన్నమైంది. 2025 సవరణలలోని ఒక నిబంధన ప్రకారం, చట్టం ప్రారంభానికి ముందు లేదా తేదీన 'రిజిస్టర్ చేయబడిన' ఆస్తులు మాత్రమే 'వినియోగదారుడి వక్ఫ్' ఆస్తులుగా అంగీకరించబడతాయి. 37 లక్షల ఎకరాల వక్ఫ్ భూమిలో, 22 లక్షల ఎకరాలు 'వినియోగదారుడి వక్ఫ్' కిందకు వస్తాయి దాదాపు 45 శాతం వక్ఫ్ ఆస్తులు సరైన కాగితపు పత్రాలతో ఈ రిజిస్ట్రేషన్ అవసరం చాలా మందికి అసంపూర్ణంగా ఉన్నాయి. 2013 సవరణలలో, 'ఆక్రమణదారు' అనే పదానికి నిర్వచనం ప్రభుత్వం చేర్చింది. అందువల్ల పాతకాలంలో వక్ఫ్ బోర్డు చెప్పిందే వేదంగా రాష్ట్రాల్లో నడిచింది. కొత్త చట్టంతో ఈపరిస్థితులకు బ్రేక్‌పడింది.

# రాచరిక వ్యవస్థవైపు కదులుతున్న నేపాల్!

**ఖాట్మండు, ఏప్రిల్ 9:** భారత్ పొరుగున్న ఉన్న హిమాలయ రాజ్యం నేపాల్ పురాతన దేవాలయాలు, పోరాట యోధులు, ఆకాశాన్ని తాకే శిఖరాలకు నిలయం. రాచరికాన్ని రద్దు చేసి ప్రజాస్వామ్యన్ని స్థాపించాక దేశం గాడిన పడుతుందని ఆ దేశ ప్రజలు భావించారు. అయితే ఏళ్ల తరబడి కొనసాగుతున్న రాజకీయ అస్థిరత, అవినీతి, అమలుకాని హామీల కారణంగా హిమాలయ రాజ్యంలో ప్రజలు తిరిగి వీధుల్లోకి వచ్చారు. రాచరికాన్ని తిరిగి పునరుద్ధ రించడంతో పాటు హిందూరాజ్యంగా ప్రకటించాలంటూ డిమాండ్ చేస్తున్నారు. ప్రజాస్వామ్యాన్ని కాదని రాచరికాన్ని నేపాల్ ప్రజలు పదేపదే కోరుకుంటున్నారు. మళ్లీ హిందూ రాజ్యంగా నేపాల్ రాజకీయ ప్రయాణం నాటకీయంగా సాగింది. 1769 నుంచి 2008 వరకు దాదాపు 240 ఏళ్ల పాటు షా రాజవంశీయులు నేపాల్‌ను పాలించారు. రాజు సర్వోన్నత అధికారిగా ఉంటూనే పార్లమెంటరీ ప్రజాస్వామ్యం నెలకొనాలని 1990లో ప్రజాందోళన ఉద్యమం నడిచింది. అందుకు అప్పటిరాజు బీరేంద్ర అంగీకరించారు. అయితే 2001లో జరిగిన సంఘటన నేపాల్‌లో రాచరికం పోవడానికి కారణమైంది. బీరేంద్ర కుమారుడు దీపేంద్ర తన తండ్రి, తల్లితో పాటు సోదరులు, సోదరిమణులను హతమార్చారు. అనంతరం తాను ఆత్మహత్య చేసుకున్నారు. ఈ సంఘటన తర్వాత బీరేంద్ర సోదరుడు జ్ఞానేంద్ర షా సింహాసనాన్ని





అధిష్టించారు. 2005లో జ్ఞానేంద్ర నిరంకుశంగా పార్లమెంటును రద్దుచేసి అధికారం చేజిక్కించుకోవడాన్ని నేపాలీలు నిరసించారు. దీంతో 2006లో ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించారు. అనంతరం 2008లో రాచరికం రద్దయి లౌకిక, గణతంత్ర రాజ్యంగా నేపాల్ అవతరించింది.

**నిలకడలేని ప్రజా ప్రభుత్వాలు**

నేపాల్‌లో ప్రజాస్వామ్య స్థాపన జరిగినా అధికార మార్పిడి నిత్యకృత్యమయింది. దీంతో ప్రజల్లో ప్రస్తుతమున్న పార్టీలపై అసహనం మెదలైంది. రాజకీయ అస్థిరత, అవినీతి, ఆర్థిక వెతలను నిరసిస్తూ రోడ్డెక్కారు. రాచరికాన్ని పునరుద్ధరించాలంటూ నినదించారు. ప్రజల ఆందోళనలకు రాష్ట్రీయ ప్రజాతంత్ర పార్టీ సారథ్యం వహించింది. ప్రపంచంలో రాచరికం మనుగడలో ఉంది. యునైటెడ్ కింగ్‌డంలో రాచరికాన్ని మనంచూసాం. అధికారాలులేని రాచరికం మాకు కావాలి. బహుళ రాజకీయపార్టీల ప్రజాస్వామ్యంఉండాలి. అదిదేశాన్ని అభివృద్ధి, స్వేచ్ఛ వైపుగా తీసుకెళుతుంది. పశుపతి షమ్‌షేర్, ఆర్‌పీపీ నాయకుడు 2008 మే 28న నేపాల్‌లో రాచరికం రద్దయ్యాక 17ఏళ్లలో 13ప్రభుత్వాలు మారాయి.ఇటీవల ఖాట్మండూలోజరిగిన హింసాత్మక ఘటనల వెనక మాజీ రాజు జ్ఞానేంద్ర షా హస్తం ఉందని నేపాల్ ప్రధాని కేపీ శర్మ ఓలీ ఆరోపించారు. ఆ ఘటనను తీవ్రవాద చర్యగా ఆయన అభివర్ణించారు. స్వార్థ ప్రయో జనాల కోసం జ్ఞానేంద్ర షా ప్రజల మధ్య విభ ్జన తీసుకొస్తున్నారని ఆరోపించారు. ఆ ఘట నలో ఇద్దరు పౌరులు మృతిచెందగా, 77 మంది భద్రతా సిబ్బంది సహా 110మంది గాయపడ్డారు.

**మాజీ రాజుకు భద్రత కుదింపు**

కాఠ్‌మాండూలో హింసాత్మక ఘటన తర్వాత మాజీ రాజు జ్ఞానేంద్ర షా భద్రతను నేపాల్ ప్రభుత్వం కుదించింది. భద్రతా సిబ్బందిని 25 మంది నుంచి 16కు తగ్గించింది. కాఠ్‌మాండ్‌లో ప్రజా ఆస్తులను ధ్వంసం చేసిందుకు జ్ఞానేంద్ర షాకు ఆ నగర మున్సిపల్ అధికారులు 5వేల 900 డాలర్ల జరిమానా విధించారు.రాజరికమే బెస్ట్ రాజుల కాలంలో సుస్థిరతతో పాటు దేశం స్వయం సమృద్ధిగా ఉండేదని నిరసనకారులు అంటున్నారు. ప్రస్తుతం రాజకీయ అస్థిరతతో పాటు ఆర్థిక కష్టాలతో ఇబ్బంది పడుతున్నామని చెబుతున్నారు. మతం కూడా ప్రస్తుత ఆందోళనలకు మరో ముఖ్యకారణం. హిందూ రాజ్యంగా ఉన్న నేపాల్ 2008లో లౌకికదేశంగా అవతరించింది. ఫలితంగా తమ సాంస్కృతిక అస్థిత్వాన్ని కోల్పోయామని ఒకవర్గం ప్రజలుఆరోపిస్తున్నారు. నిరసనల్లో భాగంగా పురాతన రాచరిక జెండాలను ప్రదర్శిస్తూ రాజునుతిరిగి సింహాసనంపై కూర్చోబెట్టాలని నినాదాలు చేస్తున్నారు. రాజకీయ నాయకుల అవినీతితో విసుగెత్తిపోయినఅక్కడి ప్రజలు షారాజవంశీ యుల పాలనలో మెరుగైన పాలనఉంటుందని ఆశిస్తున్నారు.



## చైనాపై అమెరికా 104% ప్రతీకార సుంకాలు!

**బీజింగ్, ఏప్రిల్ 9:** అమెరికా, చైనామధ్య వాణిజ్య యుద్ధం తారాస్థాయికి చేరింది. డ్రాగన్‌పై భారీ స్థాయిలో సుంకాలతో అగ్రరాజ్యం విరుచుకుపడింది. చైనా వస్తువులపై టారిఫ్‌లను ట్రంప్ సర్కార్ 104 శాతానికి పెంచింది. ఏప్రిల్ 9 నుంచే ఇవి అమల్లోకి వస్తాయని శ్వేతసౌథం ఓ ప్రకటనలో వెల్లడించింది. తొలుత ట్రంప్ విధించిన 34 శాతం టారిఫ్‌లకు ప్రతీకారంగా చైనా 34 శాతం సుంకాలను ప్రకటించింది. అందుకు స్పందించిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అదనపు సుంకాల నిర్ణయాన్ని చైనా వెనక్కి తీసుకోవాలని లేదంటే ప్రతీకార సుంకాలను మరింత పెంచుతానని బెదిరించారు. ఇందుకు ధీటుగా స్పందించిన చైనా సొంత ప్రయోజనాలను కాపాడుకోవడానికి అమెరికాను వ్యతిరేకంగా చివరి వరకు పోరాడతామని స్పష్టం చేసింది. ఈ ప్రకటన వెలువడిన గంటల వ్యవధిలోనే చైనాపై భారీగా ప్రతీకార సుంకాలను 50 శాతం పెంచింది. దీంతో చైనా వస్తువులపై విధించిన సుంకాలు 104 శాతానికిచేరాయి. వారంవ్యవధిలోనే చైనాపై సుంకాలు 10శాతం నుంచి 104 శాతానికి చేరుకున్నాయి. గతనెల వరకు చైనా వస్తువులపై అమెరికా 10 శాతం సుంకం విధించేది. ఏప్రిల్ 2న చైనాపై 34శాతంప్రతీకార సుంకాన్ని ప్రకటించడం వల్ల 44 శాతానికి చేరింది. కొద్దిసేపటి తర్వాత అదనంగా మరో 10 శాతం ప్రతీకార సుంకాలను వసూలు చేస్తున్నట్లు శ్వేత సౌథం ప్రకటనతో చైనా సుంకాలు 54 శాతానికి చేరుకున్నాయి. తాజాగా ప్రతీకార సుంకాలను అదనంగా మరో 50 శాతం విధించడం వల్ల చైనా వస్తువులపై టారిఫ్‌లు 104 శాతానికి ఎగబాకాయి. మరోవైపు, అమెరికా విధిస్తున్న సుంకాలపై చైనా ప్రీమియర్ లీ కియాంగ్ తీవ్రంగా స్పందించారు. ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొని, తగిన విధంగా బదులిచ్చేందుకు తమ వద్ద విధానపరంగా అన్ని ఆయుధాలు ఉన్నాయని వెల్లడించారు.

ఐరోపా కమిషన్ ప్రెసిడెంట్ ఉర్సులా వాన్ దర్‌లేయన్ ఫోన్ కాల్ సందర్భంగా లీ కియాంగ్ ఈ వ్యాఖ్యలు చేశారు. "సుంకాల పేరుతో అమెరికా బ్లాక్‌మెయిల్‌కు పాల్పడుతోంది. దీనిపై మేం చివరి వరకు పోరా డుతాం. ఎలాంటి అనిశ్చితులనైనా తట్టుకునేలా మా ఆర్థిక విధానాలను రూపొందించాం. వాణిజ్య భాగస్వాములందరిపై ట్రంప్ తీసుకుంటున్న ఇలాంటి నిర్ణయాలు అమెరికా ఏకపక్షవాదం, రక్షణవాదం, ఆర్థికపరంగా బలవంతపు చర్యలను అద్దం పడుతున్నాయి. దీనికి మేం తప్పకుండా ప్రతిస్పందిస్తాం. సొంత ప్రయోజనాల కోసమే గాక అంతర్జాతీయ వాణిజ్య నిబంధనలను కాపాడేందుకు పోరాడుతాం" అని చైనా ప్రీమియర్ వెల్లడించారు.



## తోకలేని విమానం తెచ్చిన చైనా!

**బీజింగ్, ఏప్రిల్ 9:** చైనా రూపొందించిన ఒక యుద్ధవిమానం విడియో నెట్‌లో హల్‌చల్ చేస్తోంది. ఈ విమానానికి మూడు ఇంజిన్లతో పాటు తోకలేకపోవడం విశేషం. పశ్చిమదేశాలకు చెందిననిపుణులు దానిని ఆరోతరానికి చెందిన జె-36గా పేర్కొంటున్నారు. గతేడాది చివరిలో తొలిసారి జె36 ఫోటోలు ఇంటర్నెట్‌లో వచ్చాయి. తర్వాత ఈ ఏడాది మార్చిలో మరో సారి బయటకు వచ్చాయి.

ఈ విమానంలోచైనా ఇంజనీర్లు అత్యాధునిక స్టెల్త్ టెక్నాలజీని ఏవియానిక్స్, పవర్‌ప్లాంట్; ఎయిర్‌ఫ్రేమ్‌ను అమర్చినట్లు నిపుణులు చెపుతున్నారు. అంతే కాకుండా రెండు ఎయిర్ ఇన్‌టేక్స్‌తో ట్రైజెట్ ఇంజిన్‌ను అమర్చారని చెపుతున్నారు. దీనిలో ఆయుధాలను అంతర్గతంగా భద్రపరుచుకు నేందుకు ఏర్పాట్లుచేసారు. దీర్ఘ శ్రేణి క్షిపణులను కూడా అమర్చే అవకాశాలున్నట్లు అమెరికా సైనిక నిపుణులు చెపుతున్నారు. ప్రస్తుతం అమెరికా వద్ద ఐదో తరానికి చెందిన రెండు ఇంజిన్ల ఎఫ్ 22, ఒక ఇంజిన్‌తో ఉన్న జె 35లు ఉన్నాయి. అయినా ఇంతవరకూ యుద్ధరంగంలోకి రాలేదు.

## డికె మార్పు అనివార్యం అయితే

# ఈశ్వర్ ఖండ్రేకు పిసిసి!

**బెంగళూరు, ఏప్రిల్ 9:** డీకే మార్పు అనివార్యమైతే.. కొత్త సారధి ఈయనేనట కర్ణాటక ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (కెపిసిసి) కొత్త సారధి నియామకం త్వరలోనే జరగనుందనే వార్తలు వస్తున్నాయి. కాంగ్రెస్ డికె శివకుమార్ మార్పు అనివార్యమైతే ఆయన స్థానంలో మంత్రి ఈశ్వర్ ఖండ్రెకు అవకాశం దక్కనుందని అభిప్రాయాలు జోరందుకున్నాయి. డికె మార్పు అనివార్యమైతే.. కొత్త సారధి ఈయనేనట. రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు డికె శివకుమార్ మార్పు అనివార్యమైతే సీనియర్ నేత, అటవీశాఖ మంత్రి ఈశ్వర్ ఖండ్రేకు అవకాశం దక్కనుందని అభిప్రాయాలు జోరందుకున్నాయి. పార్టీ అధిష్ఠానం కూడా ఆచితూచి వ్యవహరిస్తోంది. డికె శివకుమార్ కెపిసిసి అధ్యక్షుడిగా నాలుగేళ్లు కొనసాగారు. రెండో విడత కొనసాగించే అవకాశం లేదని తెలుస్తోంది. అయితే కొంతకాలం జాప్యం జరిగే అవకాశాలు ఉండ వచ్చు నని పార్టీ వర్గాలలో చర్చ జరుగుతోంది. ప్రస్తుతం డీకే శివకుమార్ కెపిసిసి అధ్యక్ష పదవితోపాటు ఉపముఖ్యమంత్రి, బెంగళూరు నగరాభివృద్ధిశాఖ మంత్రి, జలవనరులశాఖ మంత్రిగా వ్యవహరిస్తున్నారు. ఒకరికి ఇన్ని పదవులు సమంజసం కాదని పార్టీ



వర్గాలలో తీవ్ర వ్యతిరేకత ఉంది. అయితే అధ్యక్ష పదవి చేపట్టాక పార్టీ ప్రగతికి ఆయన చేసిన సేవలను అధిష్ఠానం గుర్తించింది. ఒక పర్యాయం పూర్తి కాకుండా తొలగించడం సాధ్యం కాదని పలు సందర్భాలలో అగ్రనేతలు ప్రస్తావించినట్టు తెలుస్తోంది. ప్రస్తుతం పార్టీలో అంతా సమైక్యమని అనుకుంటున్నా సిఎం, డిసిఎం డీకే శివకుమార్‌ల గ్రూపులు తారస్థాయిలో కొనసాగుతున్నాయి. ఇటీవలే ఢిల్లీ వెళ్లిన సమయంలో ఈ ప్రస్తావన వచ్చినట్టు తెలుస్తోంది. అధిష్ఠానం వద్ద పలువురి పేర్లు ఉన్నా ఈశ్వర్ ఖండ్రెవైపు మొగ్గు చూపుతున్నట్టు తెలుస్తోంది. అందుకు పలు కారణాలు ఉన్నాయి. పార్టీలో సీనియర్‌గా ఉన్నా మంత్రిగా కొనసాగుతున్నా ఎక్కడా వివాదాలకు గురి కాలేదు. పైగా రెండు గ్రూపులకు తటస్థంగా ఉన్నారు. రెండు గ్రూపుల వారితోనూ సత్సంబంధాలు కొనసాగిస్తుండడంపై అధిష్ఠానం సానుకూలత చూపుతున్నట్టు తెలుస్తోంది. ఇటీవలే ఈశ్వర్‌ఖండ్రె ఢిల్లీలో కుమారుడు, బీదర్ లోక్‌సభ సభ్యుడు సాగర్‌ఖండ్రెతో కలసి పార్టీ అగ్రనేత కెసి వేణుగోపాల్‌ను భేటీ అయ్యారు. ఇద్దరూ సుదీర్ఘ సమయంపాటు వారు చర్చించుకోవడం అనుమానాలకు తావి స్తోంది. ఈశ్వర్‌ఖండ్రెను కెపిసిసి అధ్యక్ష పదవికి ఎంపిక చేసేందుకు అధిష్ఠానం పలు అంచనాలు వేసినట్టు తెలుస్తోంది. రాష్ట్రంలో జనాభా కల్గిన వీరశైవలింగాయత్ సమాజానికి చెందినవారు కావడం, సామా జికవర్గంలో పట్టు ఉండడం, అఖిలభారత వీరశైవమహాసభ కార్యాధ్యక్షులుగా ఉండడం పార్టీకి క్రమశిక్షణ కల్గినవారు కావడం, వివాదాలు లేని వారుకావడం, పార్టీలో అనుభవం ఉండడం, ఇప్పటికే కెపిసిసి ఎగ్జిక్యూటివ్ అధ్యక్షుడుగా కొనసాగడం, కార్యకర్తలు నాయకులతో మంచి సంబంధాలు కలిగి ఉండడం కారణలుగా ఉన్నాయి. ఆయన తండ్రి భీమణ్ణ ఖండ్రెకు మంచి పేరుఉండడం వంటివి సానుకూలతలకు ప్రాధాన్యత ఇస్తున్నట్టు తెలుస్తోంది.

## విక్టరీ పెరేడ్‌కు రావాలని మోడీకి పుతిన్ ఆహ్వానం

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 9:** ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నుంచి మరోసారి ఆహ్వానం అందింది. మే 9న నిర్వహించే విక్టరీ డే పరేడ్ వేడుకల్లో పాల్గొనాలని మోడీకి క్రెమ్లిన్ ఆహ్వానం పంపింది. ఈ విషయాన్ని ఆ దేశ ఉప విదేశాంగ శాఖ మంత్రి ఆండ్రీ రుడెంకో వెల్లడించారు. రెండో ప్రపంచ యుద్ధంలో నాజీ జర్మనీపై విజయానికి గుర్తుగా ఏటా మే 9న రష్యా విక్టరీ డే పరేడ్ నిర్వహిస్తుంది. జర్మనీపై విజయం సాధించి 80 ఏళ్లు పూర్తైన సందర్భంగా ఈ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు రష్యా ఏర్పాట్లు చేస్తోంది. ఇక ఈ వేడుకల్లో పాల్గొనాలని రష్యా తన మిత్రదేశాలకు ఆహ్వానం పంపుతోంది. ఇందులో భాగంగానే ప్రధాని మోడీకి కూడా ఆహ్వానం పంపింది. విక్టరీ డే వేడుకలకు ప్రధాని మోడీ హాజరవుతారని తాము ఆశిస్తున్నట్లు ఆండ్రీ రుడెంకో తెలిపారు.

కాగా, గతేడాది జూలైలో ప్రధాని మోడీ రష్యా పర్యటనకు వెళ్లిన విషయం తెలిసిందే. దాదాపు ఐదేళ్ల తర్వాత ఆ దేశంలో పర్యటించారు. గత పర్యటన సందర్భంగా రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌ను భారత్ సందర్శించాలని ఆహ్వానించారు. మోదీ ఆహ్వానాన్ని పుతిన్ కూడా అంగీకరించారు. అయితే, తేదీలు మాత్రం ఇంకా ఖరారు కాలేదు. 'పుతిన్ భారత పర్యటనకు సన్నాహాలు జరుగుతున్నాయి. మోడీఆహ్వానాన్ని ఆయన అంగీకరించారు. గతేడాది మోడీ మాస్కోలో పర్యటించారు.. ఇప్పుడు మా వంతు' అని రష్యా రాయబార కార్యాలయం గత నెల వెల్లడించిన విషయం తెలిసిందే. ఇక పుతిన్, మోడీలు తరచూ ఫోన్‌లో టచ్‌లోనే ఉన్నారు. వివిధ అంశాలపై సంభాషించుకుంటున్నారు. అంతేకాదు పలు అంతర్జాతీయ వేదికలపై కూడా ఇరువురు నేతలు సమావేశమవుతున్నారు.



# 64 యేళ్లతర్వాత అహ్మదాబాద్‌లో ఎఐసిసి భేటీ!

**అహ్మదాబాద్, ఏప్రిల్ 9:** ప్రధాని మోడీ పాలనతో దేశంలో ఏ వర్గం సంతోషంగా లేదని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి జై రాం రమేశ్ విమర్శించారు. గుజరాత్‌లోని అహ్మదాబాద్ వేదికగా రెండు రోజుల పాటు జరుగుతోన్న ఎఐసిసి సమావేశాలు బుధవారంతో ముగిశాయి. ఈ సమావేశంలో పార్టీ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ఈ సందర్భంగా కేంద్ర మాజీ మంత్రి జై రాం రమేశ్ మాట్లాడుతూ.. సమర్పణ్, సందర్ష్ నినాదంతో న్యాయ్ పథ్ పేరుతో ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించినట్లు ఆయన వివరించారు. న్యాయ పథం (న్యాయ్ పథ్) గా పోరాటం, గుజరాత్‌లో కాంగ్రెస్ ఎందుకు అనే రెండు అంశాలపై చర్చించి.. తీర్మానం చేశామన్నారు. ఇండియా కూటమి భవిష్యత్తులో ఎలా పోరాడాలనే అంశంపై నిర్ణయం తీసుకుంటామని ఆయన వివరించారు. అలాగే దేశంలో రైతాంగం పలు తీవ్ర సమస్యలు ఎదుర్కొంటుందని తెలిపారు. ఇక విద్య, వైద్య రంగాల్లో ఎన్నో సమస్యలున్నాయని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు.

ప్రధాని మోడీ సొంత రాష్ట్రమైన గుజరాత్‌లో అభివృద్ధి శూన్యమని ఆయన పేర్కొన్నారు. ఆ రాష్ట్రంలో పోలిస్తే.. కేరళ, తమిళనాడు, కర్ణాటకలు మెరుగైన ఫలితాలు ఇస్తున్నాయని కేంద్ర మాజీ మంత్రి జై రాం రమేశ్ సోదాహరణగా వివరించారు.గుజరాత్‌లోని అహ్మదాబాద్ వేదికగా రెండు రోజులు పాటు ఎఐసిసి విస్తృత స్థాయి సమావేశాలను కాంగ్రెస్ పార్టీ నిర్వహించింది. ఈ సందర్భంగా ఆ పార్టీ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. దాదాపు 64 ఏళ్ల అనంతరం ఆ పార్టీ అహ్మదాబాద్ వేదికగా ఈ సభ నిర్వహించిందని ఈ సందర్భంగా ఆ పార్టీ అగ్రనేతలు స్పష్టం చేశారు. ఏప్రిల్ 8,9 తేదీల్లో ఈ సమావేశాలు జరిగాయి. ఈ సమావేశాలకు ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే, ఆ పార్టీ సీనియర్ అగ్రనేతలు సోనియా, రాహుల్ గాంధీతోపాటు పలువురు కీలక నేతలు హాజరయ్యారు. ఈ సమావేశాలకు దాదాపు 1200 మందికి పైగా ఎఐసిసి సభ్యులు హాజరయ్యారు. ఇక కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇకపై కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులకు ఫుల్ పవర్స్ ఇవ్వాలని నిర్ణయించింది. అలాగే ఎన్నికల బరిలో నిలిచే అభ్యర్థుల ఎంపికలో సైతం వారిదే కీలక భాద్యత తీసుకోనున్నారు. ఎఐసిసి నిర్ణయమని ఈ సందర్భంగా మల్లిఖార్జున్ ఖర్గే స్పష్టం చేశారు. ఇక గతేడాది జరిగిన మహారాష్ట్ర, జార్ఖండ్, ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘోర ఓటమిని చవిచూసింది. అయితే భవిష్యత్తులో జరగనున్న వివిధ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ.. ప్రజల్లోకి ఎలా చొచ్చుకెళ్లాలనే అంశంపై చర్చించారు. ఈ ఏడాది 2025 చివర్లో బిహార్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. వచ్చే ఏడాది అంటే 2026లో అసోం, తమిళనాడు, కేరళతోపాటు పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించనున్నారు. ఆ తర్వాత ఏడాది అంటే 2027లో పంజాబ్, గుజరాత్, ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. 2028లో మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఇక 2029లో లోక్‌సభ ఎన్నికలతో పాటు ఒడిశా, ఏపీ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో గుజరాత్‌లో బీజేపీని ఓటమి పాలు చేయడం



ద్వారా కాంగ్రెస్ పార్టీని ఆ రాష్ట్రంలో అధికారంలోకి తీసుకు రావడం కోసం ప్రయత్నాలు చేపట్టాలని ఈ సమావేశాల సాక్షిగా నిర్ణయం తీసుకున్నట్లు సుస్పష్టమవుతోంది. గుజరాత్ పీఠాన్ని కైవసం చేసుకోవడం ద్వారా.. ఢిల్లీ పీఠాన్ని హస్తగతం చేసుకునేందుకు ఆ పార్టీ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోందని.. ఈ సమావేశంలో పార్టీ నేతల వ్యవహార శైలిని బట్టి అర్థం చేసుకోవచ్చని రాజకీయ విశ్లేషకులు స్పష్టం చేస్తున్నారు.

## బెంగాల్‌లో వక్ఫ్‌చట్టం అమలు చేయబోం: సిఎం మమతా బెనర్జీ

**కోల్‌కత్తా, ఏప్రిల్ 9:** బెంగాల్‌లో వక్ఫ్ సవరణ చట్టం అమలు చేయబోమని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీ స్పష్టం చేశారు. అన్ని వర్గాల మైనారిటీలతోపాటు వారి ఆస్తులను రక్షిస్తానని హామీ ఇచ్చారు. రాజకీయం కోసం కొందరు రెచ్చగొట్టేలా వ్యాఖ్యలు చేస్తారని, వాటిని వినవద్దని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు కోల్‌కతాలో జైన సమాజం నిర్వహించిన ఒక కార్యక్రమంలో పాల్గొన్న ఆమె, కీలక వ్యాఖ్యలు చేశారు."వక్ఫ్ చట్టం అమలు కారణంగా మీరు బాధపడుతున్నారని నాకు తెలుసు. నమ్మకంగా ఉండండి. అందరూ కలిసి ఉంటామని సందేశం ఇవ్వండి. విభజించు పాలించు అనేది జరగదు. వక్ఫ్ అమలు చేయడం కన్నా ముందు బంగ్లాదేశ్‌లో ఏం జరుగుతుందో చూడండి. అందుకే వక్ఫ్ చట్టం అమలు చేయబోం "అని మమత అన్నారు.

మనవారికి రక్షణ కల్పించడం మా పని "బెంగాల్, బంగ్లాదేశ్, పాకిస్థాన్, భారతదేశం అన్నీ కలిసి ఉన్నాయని చరిత్ర చెబుతోంది. విభజన తరువాత వారు ఇక్కడ నివసిస్తున్నారు. వారిని రక్షణ కల్పించడం మా పని. మనం జీవించు, జీవించనివ్వు అనే సందేశాన్ని ఇవ్వాలి. ఎవరైనా మిమ్మల్ని రాజకీయంగా సమావేశమవ్వమని రెచ్చగొడితే, దయచేసి అలా చేయవద్దని అందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను. దీదీ మిమ్మల్ని, మీ ఆస్తిని రక్షిస్తుందని దయచేసి గుర్తుంచుకోండి. మనం కలిసిఉంటే, ప్రపంచాన్ని జయించగలం" అని దీదీ తెలిపారు."అందరూ ఐక్యంగా ఉందాం. ఐక్యత నుంచి నన్ను ఎవరూ వేరు చేయలేరు. ప్రతి మతం, కులం మానవత్వం కోసమే ప్రార్థిస్తాయి. దుర్గా పూజ, కాళీ పూజ, జైన, బౌద్ధ దేవాలయాలు, గురుద్వారా, చర్చి, గురు రవిదాస్ ఆలయానికి నేను వెళ్తాను. రాజస్థాన్‌లో అజ్మీర్ షరీఫ్‌తో పాటు పుష్కర్‌లోని బ్రహ్మ ఆలయాన్ని కూడా సందర్శించాను" అని ఆమె గుర్తు చేశారు.

ఇటీవల పార్లమెంట్ ఉభయ సభల ఆమోదం పొందిన వక్ఫ్‌సవరణ చట్టం, 2025 మంగళవారం నుంచి అమల్లోకి వచ్చింది. ఈ మేరకు మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ చట్టం అమల్లోకి తీసుకొస్తున్నట్లు గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. ఇటీవల పార్లమెంట్‌లో ఆమోదం పొందిన వక్ఫ్ బిల్లుకు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆమోద ముద్ర వేశారు. అనంతరం వక్ఫ్ (సవరణ) బిల్లు చట్టంగా మారింది.

10- 4pg6exHMNWJQE.qxd:10- 4pg6exHMNWJQE.qxd 10/04/25 12:30 AM Page 1



# కొబ్బరి రైతులకు ప్రభుత్వం తీపి కబురు - వారి ఖాతాల్లోకి డబ్బులు

**విజయవాడ ఏప్రిల్ 09 ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కొబ్బరి రైతులకు శుభవార్త చెప్పింది. వారి ఖాతాల్లోకి డబ్బులు జమ చేసినట్లు తెలిపింది. కొబ్బరి రైతుల కోసం ఏర్పాటు చేసిన పథకం కింద వారికి సాయం అందించింది. ప్రస్తుతం ఏపీలోని కోనసీమ ప్రాంతంలో కొబ్బరి తోలట పునరుద్దరణ స్కీమ్ అమలులో ఉంది. ఈ పథకం కేవలం కొబ్బరి రైతుల కోసం మాత్రమే ఏర్పాటు చేయబడింది. నష్టపోయిన కొబ్బరి రైతులకు ప్రభుత్వం ఈ పథకం కింద సాయం అందిస్తుంది. చనిపోయిన కొబ్బరి రేట్లు , కాయలు కాయని చెట్లకు ప్రభుత్వం డబ్బుల ఇస్తుంది. గతేడాది, మే, జూన్ నెలలో రాష్ట్ర వ్యాప్తంగా చనిపోయిన కాయలు కాయని చెట్లను ఉద్యానవన శాఖ గుర్తించింది. రైతుల పేర్లు నమోదు చేసుకుంది. నష్టపోయిన ఆ రైతులకు ఆర్థిక సాయం కింద కొంత డబ్బు వారి అకౌంట్లలో పడింది. ప్రభుత్వం ఒక్కో చెట్టుకు 1000 రూపాయలు సాయం చేసింది. కోనసీమలో 850 హెక్టార్లలో 23 వేలకు పైగా కొబ్బరి చెట్లకు ప్రభుత్వం డబ్బులు విడుదల చేసింది. 1330 రైతులకు ఏకంగా 2.3 కోట్ల రూపాయలు వారి అకౌంట్లో జమ అయ్యాయి. కోనసీమ రైతులు తప్పని సరిగా కొబ్బరి చెట్ల పునరుద్దరణ స్కీమును వినియోగించుకోవాలని ఉద్యానవన శాఖ అధికారులు చెబుతున్నారు. హెక్టారుకు 32 చెట్లకు పరిహారం అందిస్తామని అన్నారు. ఇక, ఈ పథకం ప్రతి ఐదేళ్లకు ఒకసారి మాత్రమే అమలు చేస్తారు. ఒకసారి ఈ పథకం కింద లబ్ది పొందితే తర్వాత సంవత్సరం ఈ పథకం వారికి వర్తించదు. సాధారణంగా కొబ్బరి చెట్లు ప్రదేశం అనుకూలతను బట్టి 60 నుంచి 100 సంవత్సరాల వరకు బతుకుతాయి. చెట్ల రకం బట్టి 3 నుంచి 5 సంవత్సరాల్లో కాయలు కాయటం మొదలవుతుంది. ఒక చెట్టు సంవత్సరానికి 75 కాయల్ని కాస్తుంది. కొన్ని చెట్లు వంద అడుగులు పైనే పెరుగుతాయి.

# ఐపిఎస్ కాంతిరాణా టాటా విచారణకు రావాలని వేధించలేదు: ఎజి దమ్మాలపాటి శ్రీనివాస్

**విజయవాడ ఏప్రిల్ 9 ప్రభాతవార్తప్రతినిధి:** ముంబాయి సినీనటి కాదంబరి జత్వానీ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా ఇబ్రహీంపట్నం పోలీసులు నమోదు చేసిన కేసులో నోటీసులిచ్చి విచారణకు రావాలని వేధిస్తున్నారని ఐపీఎస్ అధికారి కాంతిరాణా తాతా చేస్తున్న ఆరోపణల్లో వాస్తవం లేదని సీఐడీ తరపున ఏజీ దమ్మాలపాటి శ్రీనివాస్ హైకోర్టుకు నివేదించారు. విచారణకు హాజరవ్వాలంటూ ఇటీవల ఎలాంటి నోటీసులు ఇవ్వలేదన్నారు. పూర్తి వివరాలతో కౌంటర్ వేయడానికి విచారణను ఈ నెలాఖరుకు వాయిదా వేయాలని కోరారు. ఈ లోపు అభియోగపత్రాన్ని దాఖలు చేస్తామనే ఆందోళన అవసరం లేదన్నారు. ఈవివరాలను పరిగణనలోని తీసుకున్న హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎన్.హరినాథ్ తాతా వేసిన పిటిషన్‌పై విచారణను ఈ నెల 28 కి వాయిదా వేశారు. వైకాపా నేత కుక్కల విద్యాసాగర్ ఇచ్చిన తప్పుడు ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసి తనను కుటుంబ సభ్యులను ఇబ్బందులకు గురిచేశారంటూ కాదంబరి జత్వానీ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా ఇబ్రహీపంట్నం పోలీసులు కేసు నమోదు చేశారు. ఇందులో ఇతరులతోపాటు ఇద్దరు ఐపీఎస్ అధికారులు కూడా నిందితులుగా ఉన్నారు. ఈ కేసు ప్రస్తుతం సీఐడీ పరిధిలో ఉంది. నిందితుడిగా ఉన్న ఐపీఎస్ అధికారి కాంతిరాణా తాతా తనపై కేసును కొట్టేయాలంటూ హైకోర్టును ఆశ్రయించారు.

# ్డవ్యాఖ్యల్ని వెనక్కి తీసుకుని జగన్ క్షమాపణలు చెప్పాలి : పోలీసు అధికారుల సంఘం

**విజయవాడ ఏప్రిల్ 9 ప్రభాతవార్తప్రతినిధి:** జగన్ వ్యాఖ్యలను పోలీసు అధికారుల సంఘం ఖండిచింది. పోలీసులను బట్టలూడదీసి నిలబెడతామనడం గర్హనీయమని పోలీసు అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాసరవావు విమర్శించారు. జగన్ వ్యాఖ్యలపై సభ్యసమాజం ఆలోచించాలన్నారు. బట్టలూడదీసి నిలబెట్టడానికి ఇదేమైనా ఫ్యాషన్ షోనా? తీవ్ర ఒత్తిడి ఉన్న మాపై ఇలాంటి వ్యాఖ్యలు సరికాదు. వ్యాఖ్యల్ని జగన్ వెనక్కి తీసుకుని క్షమాపణలు చెప్పాలి. లేదంటే న్యాయపోరాటం చేస్తాం అని శ్రీనివాసరావు హెచ్చరించారు. పోలీసు ఉద్యోగులుగా మహిళలు ఉన్నారని జగన్ మరిచారా అని సంఘం సభ్యురాలు భవాని ప్రశ్నించారు. ఆయన వ్యాఖ్యలు పోలీసుల మనోభావాలు దెబ్బతీశాయన్నారు. జగన్ వ్యాఖ్యల్ని వెనక్కి తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు.

# ప్రజాదర్బార్‌కు వెల్లువెత్తిన వినతులు



**జగ్గయ్యపేట, ఏప్రిల్ 9, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని విశాఖ ఉక్కు కళావేదిక ప్రాంగణంలో బుధవారం నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమానికి ప్రజలు, పలుపార్టీలు, సామాజికవేత్తల నుండి వినతులు వెల్లువెత్తాయి. దీర్ఘకాలంగా పెండింగ్‌లోవున్న సమస్యలతోపాటు, మౌళిక సదుపాయాలు, ఈతి బాధల గురించి ప్రజలు ఫిర్యాదులు సమర్పించారు. స్థానిక ఎంఎల్‌ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), మాజీమంత్రి, ఎన్‌టిఆర్ జిల్లా టిడిపిఅధ్యక్షులు నెట్టెం రఘురామ్, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, మున్సిపల్ కౌన్సిలర్లు, అధికారులు ఈకార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి అందవచ్చిన ఫిర్యాదులను స్వీకరించారు. ఎన్‌డిఏ ప్రభుత్వం ప్రజలకు అండగా నిలుస్తుందని, ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరింపజేస్తామని నేతలు హామీఇచ్చారు. కార్యక్రమంలో రెవెన్యూ విభాగానికి సంబంధించి 70, మున్సిపాల్టీకి సంబంధించి 10, విద్యుత్-హౌసింగ్-పోలీస్-ఆర్ అండ్ బి, ఇరిగేషన్ శాఖలకు సంబంధించి మొత్తం 174 అర్జీలను అధికారులు స్వీకరించారు. మున్సిపల్ టిడిపి కౌన్సిలర్లు, వైఎస్‌ఆర్‌సిపి పట్టణ అధ్యక్షులు కౌన్సిలర్ వట్టెం మనోహర్, పార్టీ వైస్‌చైర్మన్ పఠాన్ హాఫీజున్నీసా ఫిరోజ్‌ఖాన్, పార్టీ కౌన్సిలర్లు, సిపిఎం, సిపిఐ, నేతలు, సామాజికవేత్త మెటికల శ్రీనివాసులు తదితరులు ఫిర్యాదులు సమర్పించారు. శ్రీనివాస్ కుటుంబానికి లక్ష

ఆర్థిక సాయం అందించి ఉదయభాను ఎన్‌టిఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు, మాజీవిప్ సామినేని ఉదయభాను తన కార్యాలయ వ్యక్తిగత గుమస్తాగా పనిచేసిన పెగళ్ళపాటి శ్రీనివాస్ ఇటీవల ఆకస్మికంగామృతి చెందటంపట్ల విచారం వ్యక్తంచేస్తూ శ్రీనివాస్ కుటుంబ సభ్యులకు బుధవారం రూ.1 లక్ష ఆర్థికసాయం అందించారు. శ్రీనివాస్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# నవజాత శిశువులపై ప్రత్యేక దృష్టి సారించండి

## ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్

**విజయవాడ,ఏప్రిల్9,ప్రభాతవార్తప్రతినిధి:** నవజాత శిశువుల అనారోగ్య పరిస్థితులపై వైద్యులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సూచించింది,బుధవారం విజయవాడ నగరంలోని ప్రభుత్వ ఆసుపత్రిని కమిషన్ చైర్ పర్సన్ కేసలి అప్పారావు,సభ్యులు గొండు సీతారాం,ఆదిలక్ష్మి త్రిపర్ణ, జంగం రాజేంద్ర ప్రసాద్ లు సందర్శించారు,ఆసుపత్రిలో గత 3 ఏళ్ళు నుండి నేటి వరకు నమోదైన నవజాత శిశువులు వివరాలు,వారు పొందిన వైద్య విధానాల గురించి అడిగి తెలుసుకున్నారు,నవ జాత శిశువుల తల్లిదండ్రులతో మాట్లాడారు,అనంతరం కమిషన్ చైర్ పర్సన్ కేసలి అప్పారావు మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రధాన ఆసుపత్రుల్లోని నవ జాత శిశువుల విభాగాలను సందర్శించి వాటిల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి వివిధ సిఫారసులు చేయనున్నట్టు చెప్పారు,బాలల హక్కుల పరిరక్షణ ధ్యేయంగా పనిచేస్తున్న తమ కమిషన్ ఆసుపత్రుల్లో వివిధ చర్యలకు ప్రణాళికతో కమిషన్ అడుగులు వేస్తున్నట్టు చెప్పారు. ఈ పర్యటనలో ఆసుపత్రి డిప్యూటీ సివిల్ సర్జన్ ఆర్ఎంఓ.డాక్టర్ యు.శోభ,వైద్యులు సునీత,అశ్విని,ఖ్యాతి,సౌజన్య, శేషు బాబు,ఇంచార్జ్ నర్సింగ్ సూపరింటెండెంట్ రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# మత సామరస్య శంఖారావాన్ని పూరిద్దాం

## - సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు పిలుపు

## - పట్టణాల్లో పెంచిన ఆస్తి పన్ను తగ్గించాలి

**విజయవాడ,ఏప్రిల్9,ప్రభాతవార్తప్రతినిధి:** సమైక్యతా శంఖారావం” మత సామరస్యంపై జాతీయ సదస్సును జయప్రదం చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా వేదికగా వీడియో విడుదల చేశారు. దేశంలో, రాష్ట్రంలో మతోన్మాద శక్తులు విజృంభిస్తున్న తరుణంలో మత సామరస్యాన్ని పరిరక్షించుకోవాలని తెలిపారు. ఏప్రిల్ 13న ఆదివారం విజయవాడలోని పిబి సిద్ధార్థ కాలేజీ ఆడిటోరియంలో ఉదయం 10గంటలకు జరిగే “సమైక్యతా శంఖారావం” జాతీయ సదస్సులో పాల్గొని మత సామరస్య శంఖారావాన్ని పూరిద్దామని పిలుపునిచ్చారు. చాప క్రింద నీరులా దేశంలో పాకుతున్న మత ఛాందస భూతాన్ని నిలువరిద్దామని తెలిపారు. లౌకిక వాదులు, మత సామరస్యాన్ని కాంక్షించే శాంతి కాముకులు, ప్రజా సంఘాలు, ప్రజా స్వామ్య ప్రేమికులు, ఇంకా అన్ని వర్గాల ప్రజా సమూహాలు అత్యధిక సంఖ్యలో ఈ సమావేశంలో పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఇక పట్టణాలలో పెంచిన ఆస్తి (ఇంటి) పన్ను తగ్గించాలని, ఆస్తి విలువ ఆధారిత ఇంటి పన్ను విధానాన్ని రద్దు చేయాలని సిపిఐ(యం) డిమాండ్ చేసింది. దీనికి సంబంధించి బుధవారం సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ఓ ప్రకటనను విడుదల చేశారు. 202526 సంవత్సరాలకు సంబంధించి పట్టణాలలో ఆస్తి పన్ను గత సంవత్సరంతో పోలిస్తే 15 శాతం, 202021 సంవత్సరాలతో పోల్చితే 30 శాతం పన్ను పెంచుతూ, గుట్టుచప్పుడు కాకుండా ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చిందని అన్నారు. దీనివలన 320 కోట్ల రూపాయల భారం పట్టణ ప్రజలపై పడుతుందని తెలిపారు. ఎన్నికలలో కూటమి పార్టీలు ఆస్తి విలువ ఆధారిత పన్ను విధానాన్ని సమీక్షిస్తామని.. పన్నులు పెంచబోమని హామీ ఇచ్చాయని, మేనిఫెస్టోలో పెట్టారని గుర్తు చేశారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం మాట తప్పిందని అన్నారు. గత వైసిపి ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ ఆదేశాలకు లొంగి ఆస్తి విలువ ఆధారిత పన్ను విధానాన్ని ప్రవేశపెట్టి చట్ట సవరణ చేసిందని, జీవో 198 విడుదల చేసిందని గుర్తు చేశారు. గత వైసిపి ప్రభుత్వ బాటలోనే కూటమి ప్రభుత్వం నడుస్తూ ఇంటి పన్నులు పెంచిందన్నారు. గత ఐదు సంవత్సరాల్లో సుమారు 100 శాతం పన్ను పెరిగిందన్నారు. ఇది ఇంటి యజమానుల మీదే కాకుండా అద్దెదారులపైన పరోక్ష ప్రభావం పడుతుందని చెప్పారు. పట్టణాలలో పౌర సౌకర్యాల కల్పనపై దృష్టి పెట్టకుండా ప్రభుత్వాలు, స్థానిక సంస్థలు పన్నుల పెంపుపై దృష్టి పెట్టడం తగదు అని అన్నారు. హామీ ఇచ్చిన విధంగా ఆస్తి విలువ ఆధారిత పన్ను విధానాన్ని రద్దు చేయాలని కోరారు. పెంచిన ఇంటి పన్నును ఉపసంహరించాలని డిమాండ్ చేశారు. పెంచిన పన్నుకు వ్యతిరేకంగా పట్టణ ప్రజలు సంఘటితంగా ప్రతిఘటించాలని వి.శ్రీనివాసరావు పిలుపునిచ్చారు.

# దుర్గామల్లేశ్వర స్వామివార్ల రథోత్సవం

## - ఆగమోక్తంగా కొనసాగుతున్న చైత్రమాస బ్రహ్మోత్సవాలు



**ఇంద్రకీలాద్రి, ఏప్రిల్ 9, ప్రభాతవార్త** దుర్గమ్మవారి ఆలయంలో ఇంద్రకీలాద్రిపై చైత్రమాస బ్రహ్మోత్సవాలు బుధవారం ఆగమోక్తంగా నిర్వహించారు శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్లకు మంగళస్నానాలు గావించి, నూతన వధూవరులుగా ముస్తాబు చేశారు. విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవచనము, అంకురార్పణ, అఖండ దీపస్థాపన, కలశారాధన, బలిహరణ, అగ్ని ప్రతిష్టాపన, ధ్వజారోహణం నిర్వహించారు. సాయం సంధ్యాకాలంలో శ్రీ మల్లేశ్వర స్వామివార్ల మండపం నుండి శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి అమ్మవార్లను వెండి రథంపై వేంచేపు చేయగా, నగర వీధుల్లో విహరిస్తూ భక్తులను కటాక్షించారు. శ్రీ స్వామి అమ్మవార్ల రథంకు ముందుగా పలు రకాల తప్పెట్లు, కోలాటాలు, భజనలు, వివిధ రకాల వేషధారణలు సాగుతుండగా, మంగళవాయిద్యాల నడుమ, వేదమంత్ర ఘోషలతో శ్రీ స్వామి అమ్మవార్ల విహారం ఘాట్‌రోడ్డు వద్ద వేంచేసియున్న శ్రీ కామధేను అమ్మవారి ఆలయం వద్ద ప్రారంభమై, కుమ్మరిపాలెం, కామకోఠి నగర్, శంకరమఠం, విద్యాధరపురం, సొరంగమార్గం, కొత్తపేట, బ్రాహ్మణ వీధి, మెయిన్‌బజార్ ప్రాంతాల మీదుగా భక్తులను కఠాక్షిస్తూ విహరించారు. అడుగడుగునా భక్తులు టెంకాయలు, పసుపు, కుంకుమ, పూలమాలలు, హారతులతో శ్రీ స్వామి అమ్మవార్లకు మొక్కులు సమర్పించుకున్నారు. అనంతరం శ్రీ స్వామి అమ్మవార్లను తిరిగి శ్రీ మల్లేశ్వర మండపానికి తీసుకొచ్చి అక్కడ ప్రత్యేక పూజాదికాలు జరిపారు.

- నేడు రావణ వాహన సేవ :

నేడు గురువారం శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్లు రావణవాహనంపై విహరిస్తూ భక్తులను కటాక్షిస్తారని ఇఓ కె రామచంద్ర మోహన్ తెలిపారు. , 10వ తేదీ రావణ వాహన సేవ, 11వ తేదీ నంది వాహన సేవ, 12వ తేదీ సింహవాహన సేవ, 13వ తేదీ నదీ విహారము జరుగుతాయి. ఆర్జిత సేవగా నిర్వహించే శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దివ్య లీలా కళ్యాణోత్సవంలో పాల్గొనదలచిన ఉభయ దాతలు రు.1116 (దంపతులకు) చెల్లించి పాల్గొంటే శేషవస్త్రం, రవిక, శ్రీ అమ్మవారి చక్రపీఠం, 1పెద్దలడ్డు, ఇరువురికి ముఖమండప దర్శనము కల్పిస్తామన్నారు. కళ్యాణం 11వ తేదీ రాత్రి 10.30 లకు ప్రారభమవుతుందని ఇఓ కె రామచంద్ర మోహన్ తెలిపారు.

- శాశ్వత అన్నదానంకు విరాళం:

దుర్గమ్మవారి ఆలయంలో జరిగే శాశ్వత నిత్యాన్నదాన పథకానికి హైదరాబాద్‌కు చెందిన ఎం యతిరాజు రు.1లక్ష 1వెయ్యి, 116లను ను విరాళంగా బుధవారం ఆలయాధికారులకు అందించారు. దాతకు వారి కుటుంబసభ్యులకు దుర్గమ్మవారి దర్శనం ఏర్పాటు చేసిన అనంతరం దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

# ధర్మవరం మైదానంలో రాష్ట్ర హాకీ పోటీలు

## హాకీ పోటీ విజేతలకు ట్రోఫీలు, పథకాలు అందజేసిన ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్



**ధర్మవరం టౌన్, ఏప్రిల్ 09 (ప్రభాతవార్త)** పట్టణంలోని ప్రభుత్వ బాలుర పాఠశాల క్రీడా మైదానంలో ఈనెల ఆరవ తేదీ నుంచి 9వ తేదీ వరకు రాష్ట్ర హాకీ పోటీలు నిర్వహించారు. నాలుగు రోజులపాటు నిర్వహించిన ఈ హాకీ పోటీలకు రాష్ట్రవ్యాప్తంగా హాకీ క్రీడాకారులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చూపడం జరిగింది. బుధవారం చివరి రోజున సెమీఫైనల్, ఫైనల్ నిర్వహించారు. సెమీ ఫైనల్ లో తిరుపతికాకినాడ (01), అన్నమయ్యకడప (45), కాకినాడ కడప (20), అన్నమయ్య తిరుపతి (31),(సూట్ అవుట్) సెమీఫైనల్ పోటీలు జరిగాయి. తదుపరి ఫైనల్ పోటీల్లో కాకినాడ కడప (20), విన్నర్స్ గా కాకినాడ, సెకండ్ లో కడప జిల్లా, థర్డ్ లో అన్నమయ్య జిల్లా కైవాసం చేసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ధర్మవరం ఎమ్మెల్యే, ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ పాల్గొని, హాకీ క్రీడలో పాల్గొన్న వారందరికీ కూడా అభినందన శుభాకాంక్షలు తెలుపుతూ, గెలుపొందిన వారికి ప్రత్యేక కృతజ్ఞతలను తెలియజేసి పథకాలు మరియు ట్రోఫీలు అందించారు. ఈ హాకీ పోటీలను విజయవంతం చేసిన వారందరికీ కూడా వారు కృతజ్ఞతలను తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ హాకీ టర్ఫ్ కోర్టును వీలైనంత త్వరలో ధర్మవరంలో ఏర్పాటు చేస్తారని వారు హామీ ఇచ్చారు. ధర్మారంలో ఏ క్రీడలైనా సరే రాష్ట్ర జాతీయ స్థాయికి వెళుతుండడం నిజంగా నిర్వాహకులు యొక్క కృషి శ్రమ అని తెలుపుతూ అభినందించారు.

# తిరుమల సమాచారం

## ఒంటిమిట్ట సీతారాముల కల్యాణానికి తిరుమల లడ్డూలు -70వేలు ప్రత్యేక ప్యాకింగ్



**తిరుమల,ఏప్రిల్ 9ప్రభాతవార్తప్రతినిధి:** ఏకశిలానగరం కడపజిల్లా ఒంటిమిట్టలోని కోదండరామస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో శుక్రవారం సాయంత్రం జరిగే కల్యాణోత్సవానికి తిరుమల వెంకన్న లడ్డూలు అందజేయనున్నారు. 70వేల లడ్డూలను ప్రత్యేకంగా తయారుచేసిన తిరుమల ఆలయ పోటు కార్మికులు వీటిని ప్రత్యేక అట్టబాక్సుల్లో ఉంచి ప్యాకింగ్ చేశారు. తిరుమలలోని శ్రీవారిసేవాసదన్-2లో బుధవారంఉదయం నుండి 300మంది శ్రీవారి సేవకుల సహకారంతో లడ్డూలు ప్యాకింగ్ చేపట్టారు. ఈ లడ్డూలను మూడు విడతలుగా ఒంటిమిట్టకు వాహనాల్లో పంపారు. 11వతేదీ రేపు సాయంత్రం సీతారాముల కల్యాణానికి విచ్చేసే భక్తులకు అందించేందుకు ఈ తిరుమలలడ్డూలు సిద్దమయ్యాయి. డిప్యూటీ ఇఒ జనరల్ శివప్రసాద్, ఎఇఒ బాలరాజు ఆధ్వర్యంలో రాష్ట్రపండుగగా జరిగే సీతారాముల కల్యాణంలో లడ్డూప్రసాదాలను పంపిణీ చేస్తారు. భక్తులు ఎంతో ప్రీతికరంగా, భక్తితో లడ్డూప్రసాదాలు స్వీకరిస్తారు.

# లోకకల్యాణం కోసమే మహాపాదయాత్ర

## - పెనుగొండక్షేత్ర పీఠాధిపతి ప్రజ్ఞానందసరస్వతి



**తిరుమల,ఏప్రిల్ 9ప్రభాతవార్తప్రతినిధి:** లోకకల్యాణం,హిందూ ధర్మపరిరక్షణకోసం గోవిందుని పదసేవలో తెనాలి నుండి తిరుమలకు మహాపాదయాత్ర చేపట్టామని పెనుగొండ క్షేత్ర పీఠాధిపతి ప్రజ్ఞానందసరస్వతి స్వావి ు(బాలస్వామి) తెలిపారు. ఇందులో భాగంగానే తిరుమలకుచేరుకుని కలియుగప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకోవడం జరిగిందన్నారు. తెలుగురాష్ట్రాలు పాడిపంటలతో, రైతులు సంతోషంగా ఉండాలనే ఈ మహాపాదయాత్ర చేపట్టామన్నారు. శ్రీవారి కల్యాణాలు కూడా నిర్వహిస్తున్నామన్నారు. బుధవారం ఉదయం పీఠం ప్రతినిధులతో కలసి స్వామి శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు తీర్థప్రసాదాలు అందజేశారు.

# రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి దిశగా అడుగులు

## - ఆర్థికంగా ఎదుగుదలకే పి4 విధానం : రాష్ట్రమంత్రి కొల్లు



**తిరుమల,ఏప్రిల్ 9ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అన్ని విధాలా సర్వతోముఖాభివృద్ధి చెందేలానే పట్టుదలతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రణాళికలతో పనిచేస్తున్నారని, ఇందులో భాగంగానే పి4 విధానం అమలుచేయడం జరుగుతుందని రాష్ట్రమంత్రి కొల్లురవీంద్ర తెలిపారు. రాష్ట్రంలో ప్రతి ఒక్కరూ సంతోషంగా ఉండాలనేది ముఖ్యమంత్రి ఆశయమన్నారు. ఇదే లక్ష్యంతో పి4 విధానాన్ని అమలుచేసి ,పేద,మధ్యతరగతి ,ఆర్థికంగా వెనుకబడిన వారిని అభివృద్ధిచేయడమే ఉద్దేశ్యమన్నారు. అనుచరులతో కలసి మంత్రి కొల్లురవీంద్ర బుధవారం ఉదయం విఐపి బ్రేక్‌లో ఆలయంలోనికి చేరుకున్నారు. ఆలయ అధికారులు స్వాగతం పలికి స్వామివారి దర్శనం చేయించారు. వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# అందరికీ మంచి జరగాలి:నేపాల్ జడ్జి



**తిరుమల,ఏప్రిల్ 9ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవవ్ు శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో తెలుగుప్రజలకు శుభాలు కలగాలని వేడుకున్నట్లు ప్రముఖులు తెలిపారు. బుధవారం ఉదయం తిరుమలేశుని తెలంగాణ ఎస్సీఎస్టీకమిషన్ ఛైర్మన్ బక్కివెంకటయ్య, ఎంపి కృష్ణప్రసాద్, ఎంఎల్‌సి దువ్వాడ శ్రీనివాస్, నేపాల్ దేశం న్యాయమూర్తులు జస్టిస్ ప్రకాశ్‌మామ్‌సింగ్‌రౌత్, జస్టిస్ హరిప్రసాద్‌ఫయుల్, మరో ముగ్గురు బృందం ఆలయంలోనికి చేరుకుని శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.

# అద్వితీయంగా సంపూర్ణ రజిత శ్రీమహాలక్ష్మి అమ్మవారి విగ్రహ పునఃప్రతిష్ఠ వేడుక



**జగ్గయ్యపేట, ఏప్రిల్ 9, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని పాతపేట గట్టు సమీపంలో గల ప్రాచీన సంపూర్ణ రజిత శ్రీమహాలక్ష్మి అమ్మవారి విగ్రహ పునఃప్రతిష్ఠ వేడుక బుధవారం అద్వితీయంగా శోభాయమానమై తేజరిల్లింది. జంతు, పక్షు బలులతో దాదాపు రెండున్నర దశాబ్ధాల క్రితం వరకు బడుగుల ఆరాధనలు అందుకున్న కోటమైసమ్మ అమ్మవారు అహింసా మూర్తిగా శ్రీమహాలక్ష్మిగా అవతరించగా భక్తుల కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా, శాంతిమూర్తిగా భక్తుల నీరాజనాలందుకుంటున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో తొలి సంపూర్ణ వెండి దేవాలయంగా రూపుదిద్దుకున్న ఈ ఆలయ ప్రాభవం రాష్ట్రంలోని నలుమూలలా విస్తరించింది. డాక్టర్ ఏపిజె అబ్దుల్‌కలాం అంతర్జాతీయ పురస్కార గ్రహీత, ప్రముఖ తాత్వికులు, బలుసుపాడు శ్రీగురుధామ్ వ్యవస్థాపకులు గెంటేల వెంకటరమణ-వసంతలక్ష్మి గురు దంపతులు అమ్మవారి విగ్రహ, యంత్ర పునఃప్రతిష్ఠను శాస్త్రోక్తంగా, వేద మంత్రాలు, మంగళవాయిద్యాల నడుమ కన్నుల పండువగా నిర్వహించారు. ఈసందర్భంగా తాత్వికులు వెంకటరమణ భక్తులకు అనుగ్రహభాషణచేస్తూ సమాజంలోని అందరూ సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరటం ద్వారా అమ్మవారి అనుగ్రహం లభిస్తుందన్నారు. త్రిమూర్తి స్వరూపమైన అమ్మవారు ‘ఓం శ్రీమాత్రేనమహః’ అనే మంత్రం చేత శుభాలు కలిగిస్తారన్నారు. శ్రీగాయత్రి ఆశ్రమ వ్యవస్థాపకులు, ఆధ్యాత్మికవేత్త చిట్టా లక్ష్మీనరసింహశాస్త్రి అమ్మవారిని అర్చించి భక్తులకు అమ్మవారి వైభవం గురించి అనుగ్రహభాషణచేశారు. అమ్మవారు కష్టాలను కూడా అందించి వాటి నుండి తేలిగ్గా బయటపడే విధంగా అనుగ్రహిస్తుందన్నారు. కాగా ఆలయ అభివృద్ధి కమిటి అధ్యక్షులు అత్తులూరి వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి కొండూరి నాగేశ్వరరావు, కమిటి సభ్యుల ఆధ్వర్యంలో పునఃప్రతిష్ఠ వేడుక అంగరంగ వైభవంగా కొనసాగింది. కార్యక్రమాల్లో స్థానిక ఎంఎల్‌ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), ఎన్‌టిఆర్‌జిల్లా టిడిపి అధ్యక్షులు, మాజీమంత్రి నెట్టెం రఘురామ్, మాజీ ప్రభుత్వవిప్, ఎన్‌టిఆర్‌జిల్లా జనసేన అధ్యక్షులు సామినేని ఉదయభాను, మున్సిపల్ ఛైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, సిఐ పి వెంకటేశ్వర్లు, పట్టణ ఎస్‌ఐలు జిరాజు, వెంకటేశ్వరరావు, వైఎస్‌ఆర్‌సిపి నేత వట్టెం మనోహర్ తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

# 3,800 గ్రామాలలో విన్సెంట్ ఫెర్రర్ 105వ జయంతి వేడుకలు - బత్తలపల్లిలో విన్సెంట్ ఫెర్రర్ సమాధిని సందర్శించిన అన్నే ఫెర్రర్

**అనంతపురం, ఏప్రిల్ 9, (ప్రభాతవార్త బ్యూరో)** ఆర్డిటి వ్యవస్థాపకుడు, ఉమ్మడి అనంతపురం జిల్లా అభ్యున్నతి కోసం అహర్నిశలు పనిచేసిన దివంగత విన్సెంట్ ఫెర్రర్ 105 వ జయంతి వేడుకలు బుధవారం భారీ ఎత్తున జరిగాయి.. ఆర్డిటి కార్యక్రమాలు ఉన్న ఆంధ్ర, తెలంగాణ జిల్లాల్లో దాదాపు 3,800 గ్రామాల్లో విన్సెంట్ ఫెర్రర్ జయంతి వేడుకలను అభిమానులు జరుపుకోవడం విశేషం. ఈ సందర్భంగా విన్సెంట్ ఫెర్రర్ చేసిన అభివృద్ధి ,సేవ కార్యక్రమాలను నెమరు వేసుకున్నారు. ప్రజలచే అట్టడుగు స్థాయి చొరవ అయిన ఖీఇండియా ఫర్ ఇండియాఖీ చొరవలో భాగంగా ప్రజలు తమ సేవా హుండీలను నిర్వహించడం, హుండీలో డబ్బులు వేయడం, మళ్లీ తీయడం, ఆర్‌డిటికి విరాళాలు ఇవ్వడానికి ప్రజలు ఈ సందర్భంగా పెద్ద ఎత్తున కలిసి వచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా బుధవారం రోజు అని ప్రాంతాల్లో 1,60,000 హుండీలను తెరిచినట్లు ఆర్డిటి వర్గాలు తెలిపారు. అనంతపురంలోని ఆర్‌డిటి ప్రధాన క్యాంపస్‌లో జరిగిన వేడుకల్లో, ఆర్‌డిటి ప్రోగ్రామ్ డైరెక్టర్ మోంచో ఫెర్రర్ మాట్లాడుతూ, “మా తండ్రి విసెంట్ ఫెర్రర్ జయంతి సందర్భంగా ఆయనను మేము గుర్తుంచుకుంటాము అన్నారు. ఆయన జీవితం, పని మరియు విలువలు మన దైనందిన జీవితాల్లో, ప్రజల కోసం మేము చేసే పనిలో మాకు మార్గనిర్దేశం చేస్తారన్నారు.

10-4P g7exHMNWJQEff.qxd:10-4P g7exHMNWJQE.qxd 10/04/25 12:32 AM Page 1




గేటు తెరవకపోవడంతో జల్‌పల్లిలోని మంచు మోహన్‌బాబు ఫాంహౌస్ నివాసం ముందు బుధవారం బైఠాయించిన మంచు మనోజ్

# మంచు కుటుంబంలో మళ్లీ ప్రకంపనలు

## ఈ సారి కారు దొంతనంపై రచ్చకెక్కిన వివాదాలు

## ఇంట్లోకి రానివ్వకపోవడంతో గేటు ముందు మనోజ్ బైఠాయింపు

## సోదరుడు విష్ణుపై పహాడీషరీఫ్ పిఎస్‌లో ఫిర్యాదు

**హైదరాబాద్ (సరూర్‌నగర్), ఏప్రిల్ 9 ప్రభాతవార్త:** సినీ నటుడు మోహన్‌బాబు కుటుంబంలో చెలరేగిన వివాదాల ప్రకంపనలు ఇప్పట్లో ఆగే సూచనలు కనబడడం లేదు. తాజాగా కారు విషయమై మంచు ఫ్యామిలీలో రగడ మొదలైంది. నార్సింగ్ పోలీస్ స్టేషన్‌లో కారు చోరీకి సంబంధించి మనోజ్ డ్రైవర్ ఫిర్యాదు చేయగా ఏకంగా మనోజ్ పహాడీషరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధి కిందకు వచ్చే మంచు టౌన్‌షిప్‌లోని మోహన్‌బాబు నివాసం ముందు బైఠాయించి ఆందోళన చేయడం కలకలం రేపింది. ఊహించినట్లే మనోజ్ తన తండ్రి మోహన్‌బాబుకు సంబంధించిన జల్‌పల్లి ఫాంహౌస్ నివాసానికి రాగా అక్కడ గేటు తెరవకపోవడంతో ఆగ్రహించిన ఆయన అక్కడే బైఠాయించారు. భారీ సంఖ్యలో మోహరించిన పహాడీషరీఫ్ పోలీసులు అక్కడి పరిస్థితిని సమీ క్షించారు. తన సోదరుడు మంచు విష్ణు జల్‌పల్లిలోని నివాసంలోకి పెద్ద సంఖ్యలో అనుచరులతో వచ్చి తమకు సంబంధించిన కార్లను టోయింగ్ వాహనంతో ఎత్తుకెళ్ళి రోడ్డుపై వదిలేశారనీ అంతే కాకుండా తమ వస్తువులను, సామగ్రిని ధ్వంసం చేశాడని ఆరోపించారు.

తన కారును సైతం దొంగిలించి విష్ణు తన ఇంటికి తీసుకెళ్లాడని మనోజ్ ఆరో పించారు. ఆస్తుల కోసం గొడవ కాదనీ ఆత్మగౌ రవ సమస్య అవుతున్నదని మనోజ్ ఆవేదన వ్యక్తం చేశాడు. గత కొన్ని నెలలుగా గొడవలు జరిగి తాను అన్యాయానికి గురవుతున్నా పోలీ సులు పట్టించుకోవడం లేదని మనోజ్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తన వద్ద ఎన్నో సాక్ష్యాలు ఉన్నాయని ఆయన పేర్కొంటున్నారు. అయితే తాజాగా జరిగిన పరిణామాలపై పహాడీషరీఫ్ పోలీస్ స్టేషన్‌లో మనోజ్ ఫిర్యాదు చేశారు.


బుధవారం ప్రెస్‌క్లబ్‌లో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న ఆర్.కృష్ణయ్య

# ఫీజు బకాయిలను వెంటనే చెల్లించాలి

## లేదంటే ప్రభుత్వాన్ని స్తంభింపచేస్తాం: ఆర్.కృష్ణయ్య హెచ్చరిక

**హైదరాబాద్ (సైఫాబాద్), ఏప్రిల్ 9 ప్రభాతవార్త:** ఆర్థిక సంవత్సరం ముగుస్తున్నప్పటికి ప్రభు త్వం ఇంత వరకు 14 లక్షల ఎస్సీ,ఎస్టీ,బిసి విద్యార్థుల ఫీజుల బకాయిలను చెల్లించకపోవడం దారుణమని రాజ్యసభ సభ్యుడు, జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య అగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే ఫీజుల బకాయిలు చెల్లిం చకపోతే రాష్ట్రం అగ్నిగుండంగా మారుతుందని, అసెంబ్లీని ముట్టడిస్తామని, ప్రభుత్వాన్ని స్తంభిం పజేస్తామని హెచ్చరించారు. బుధవారం బషీర్ బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమా వేశంలో రాష్ట్ర బిసిసంక్షేమ సంఘం కార్యనిర్వా హక అధ్యక్షుడు నీల వెంకటేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఒక వైపు వార్షిక పరీక్షలు దగ్గర పడుతున్నాయని, మరోక వైపుకళాశాల యాజమాన్యాలు విద్యార్థులకు హాల్ టిక్కెట్లు ఇవ్వడంలేదని, విద్యార్థులు పరీక్షలు రాస్తామా? లేదా? అనే సందిగ్ధంలో పడి తీవ్ర మనస్తాపానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో బిసిసంఘం నాయకులుసి.రాజేందర్‌ముదిరాజ్, రాందేవ్, మణికంఠ, కట్టె లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఉదయం 7 నుండి రాత్రి 8 గంటల వరకు జిఎంసి ట్యాక్స్ కలెక్షన్ కౌంటర్లు : కమిషనర్



**గుంటూరు కార్పొరేషన్,ఏప్రిల్9,ప్రభాతవార్త :** 202526 ఆర్థిక సంవత్సరానికి సంబందించి మొత్తం ఆస్తి పన్నును ఏప్రిల్ నెలాఖరులోపు ఏక మొత్తంగా చెల్లించే వారికి మొత్తం పన్నుపై 5 శాతం రాయితీ లభిస్తుందాని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఐఏఎస్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఆస్తి పన్నుదారులకు 202526 ఆర్థిక సంవత్సరం మొత్తానికి ఆస్తి పన్నును ఏప్రిల్ 30 నాటికి ఏక మొత్తంగా చెల్లించిన వారికి ఆస్తి పన్నులో 5 రాయితీ ఇచ్చిందన్నారు. పన్ను చెల్లింపుదారులకు వీలుగా జిఎంసి ప్రధాన కార్యాలయంలో 8, సర్కిల్ కార్యాలయంలో 6 ట్యాక్స్ కలెక్షన్ కౌంటర్లు ఏర్పాటు చేశామన్నారు. అలాగే సీనియర్ సిటిజన్స్, మహిళలకు మెయిన్ ఆఫీస్ లో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. పన్నుపై రాయితీ నెలాఖరు వరకే ఉన్నందున సెలవు రోజుల్లోనూ కౌంటర్లు యధావిధిగా పని చేస్తాయని తెలిపారు. పన్ను చెల్లింపుదారులకు కౌంటర్ల వద్ద షామియాన, కుర్చీలు, ఫ్యాన్ లు, త్రాగునీరు ఏర్పాటు చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించామన్నారు.

# ఇన్‌చార్జి విసితో తాడికొండ ఎమ్మెల్యే భేటి



**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, ఏప్రిల్ 9,ప్రభాతవార్త :** ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఇన్‌చార్జీ విసి ఆచార్య కె.గంగాధరరావు తో తాడికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్ బుధవారం మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు.ఈ సందర్భంగా వర్సిటీ అభివృద్ధిపై కొంతసేపు చర్చించుకున్నారు.ఈ సందర్భంగా యూనివర్సిటీ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్ల స్టాక్ పాయింట్లను తనిఖీ చేసిన విద్యాశాఖ అధికారులు



**తెనాలి, ఏప్రిల్ 8 (ప్రభాతవార్త) :** ప్రభుత్వ పాఠశాలల్లో చదివే ప్రతి విద్యార్థినీ, విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలు మూడు జతల ఏకరూప దుస్తులు, బూట్లు, బ్యాగ్ తగిర వస్తువులు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థిమిత్ర కార్యక్రమంలో భాగంగా స్థానిక తెనాలి మండల స్టాక్ పాయింట్ కోగంటి శివయ్య మున్సిపల్ ఉన్నత పాఠశాలను విద్యాశాఖ అధికారులు సందర్శించి విద్యార్థులకు అందించాల్సిన వస్తువుల భద్రత మరియు పంపిణీ విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో గుంటూరు జిల్లా సమగ్ర శిక్షా కమ్యూనిటీ మొబలైజేషణ్ ఆఫీసర్ దార్ల అనీల్, మండల విద్యాశాఖా అధికారులు ఎం.లక్ష్మీనారాయణ, వి.జయంతిబాబు, తదితర మండల విద్యాశాఖ సిబ్బంది, ప్రధమ్ టీం గుంటూరు జిల్లా కో ఆర్డినేటర్ బెల్లంకొండ చక్రవర్తి, మనబడి మన భవిష్యత్తు అసిస్టెంట్ ఇంజనీర్ సిహెచ్ నాగేంద్ర పాల్గొన్నారు.

# భూ కుంభకోణాల వెనుక ఉన్నది బిఆర్ఎస్, కాంగ్రెస్ పెద్దలే

## ఆదిలాబాద్ శాసనసభ్యులు పాయల్ శంకర్



**హైదరాబాద్, ఏప్రిల్ 9 ప్రభాతవార్త:** భూకుంభకోణాల వెనుక ఉన్నవి బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీల పెద్దలేనని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. బుధవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ చిట్‌చాట్‌లో మాట్లాడుతూ, బిజెపి కాంగ్రెస్ కలిసి హైదరాబాద్‌లో భూకుంభకోణాలపై నిజాలు బయటపెడతానని చెప్పారు.కానీ వాస్తవానికి ఆ కుంభకోణాల వెనుక ఉన్నది వాళ్లే అన్నారు. తమపై ఉన్న అవినీతి ఆరోపణల నుంచి దృష్టి మళ్లించేందుకే కెటిఆర్ బిజెపిని బద్నాం చేసేలా మాట్లాడుతున్నారని అన్నారు. ఎక్కడ వాళ్ల మధ్య ఉన్న అవినీతి, కుంభకోణాల వ్యవహారాల్లో సంబంధాలన్నీ బయటపడతాయేమోననే భయంతో ఆ ఆరోపణల నుంచి పక్కదారి పట్టించేందుకే కెటిఆర్ మాట్లాడారని అన్నారు. గతంలో పిసిసి చీఫ్‌గా ఉన్నప్పుడు రేవంత్ రెడ్డి, బిఆర్ఎస్ పాలనలో జరిగిన అవినీతిపై ఆగ్రహంగా మాట్లాడారు. కానీ ఇప్పుడు మాత్రం ఏ మాట్లాడటం లేదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో రూ. లక్ష కోట్ల అవినీతి జరిగిందని, అధికారంలోకి వచ్చాక ఆ డబ్బు రికవరీ చేస్తామన్నారు. రాష్ట్రంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం జరిగిన అవినీతి, స్కాంల విషయంలో ఏ కేసు రిజిస్టర్ కాలేదు. ఏ నాయకుడు అరెస్ట్ కాలేదన్నారు. బిఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్ ప్రభుత్వంతో మిలాఖత్ అయి గతంలో జరిగిన అవినీతి బయటపడకుండా రాజకీయాలు చేస్తుందన్నారు. ధరణి పోర్టల్ ద్వారా బిఆర్ఎస్ నేతలు లక్షల ఎకరాల ప్రభుత్వ భూములు, రైతుల భూములను తమ పేర్లకు మార్చుకున్నారని రేవంత్‌రెడ్డితో పాటు ఇతర కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక అవినీతి బయటపెడతామని చెప్పినా ఒక్క ఎకరం కూడా తిరిగి ఇవ్వలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ, బిఆర్ఎస్ పార్టీలు కలిసి రాజకీయాలు చేస్తూ బిజెపిపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నాయన్నారు. హెచ్‌సియు భూముల విషయంలోనూ ఇదే కుతంత్రం జరిగిందన్నారు. గతంలో బిఆర్ఎస్, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వాలు విలువైన భూములను అమ్ముతున్నాయి. భారతీయ జనతా పార్టీ బిఆర్ఎస్ పాలనలో జరిగిన అవినీతిపై గళమెత్తిందన్నారు. రాష్ట్ర ప్రజల ఆస్తులను తాకట్టుపెట్టి రాష్ట్రాన్ని అంధకారంలో నెడుతున్న బిఆర్ఎస్ ప్రభుత్వ తప్పుడు విధానాలను ఎండగట్టిందన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ పాలనలో భూముల అమ్మకాలపై కూడా పోరాటం చేస్తుందన్నారు. హెచ్‌సియు భూములను ఈరోజు కాపాడగలిగామంటే అది విద్యార్థులు, మేధావులు, తెలంగాణ ప్రజల అండతోనే. కాంగ్రెస్ ప్రభుత్వ దోపిడీకి వ్యతిరేకంగా బిజెపి నిక్కచ్చిగా పోరాటం చేస్తున్నదని అన్నారు. రాహుల్ గాంధీ, సోనియా గాంధీవంటి వారు అవినీతి ఆరోపణలు ఎదుర్కొన్నవారే. ఇప్పుడు వారిని రక్షించేందుకు రేవంత్ రెడ్డి ప్రయత్నిస్తున్నారని అన్నారు. ఎంఐఎంను గెలిపించేందుకు కాంగ్రెస్ మజ్లిస్ చేతులు కలిపాయని అన్నారు. తెలంగాణ ప్రజలు బిజెపిని అధికారంలోకి తీసుకొచ్చేందుకు ఆలో చిస్తున్నారని, కాంగ్రెస్‌కు ఇచ్చిన 60 నెలల సమ యంలో 15 నెలల పాలన పూర్తయింది. ప్రజలకు మేలు చేయాలని భావించాలి. కాని బిజెపిని అడ్డుకోవాలని ప్రయత్నిస్తే అది మీమూర్ఖత్వమే. తెలంగాణలో రానున్న రోజుల్లో బిజెపి అధికా రంలోకి వస్తుందని సర్వేలు చెబుతు న్నాయన్నారు.

# అఖిల భారత పోలీస్ షూటింగ్ ఛాంపియన్‌షిప్‌లో ఏడు పతకాలు సాధించిన పోలీసులు

**హైదరాబాద్, ఏప్రిల్ 9, ప్రభాతవార్త:** మధ్యప్రదేశ్ లోని ఇండోర్‌లో ఇటీవల జరిగిన అఖిల భారత పోలీసు స్పోర్ట్స్ షూటింగ్ ఛాంపియన్ షిప్‌లో రాష్ట్ర పోలీసు విభాగ ం ఏడు పతకాలు సాధించింది. ఇందులో వ్యక్తిగత విభాగంలో ఒక రజత పతకం, టీం ఈవెంట్ మహిళల విభాగంలో మూడు రజత పతకాలు, టీం ఈవెంట్ పురు షుల విభాగంలో మూడు కాంస్య పతకాలు రాష్ట్ర పోలీసు క్రీడాకారులు సాధించారు. కాగా అఖిల భారత పోలీసు స్పోర్ట్స్ షూటింగ్ ఛాంపియన్ షిప్‌లో పతకాలు సాధించిన పోలీసు క్రీడాకారులను డిజిపి జితేందర్ బుధవారం నాడు తన ఛాంబర్‌లో ప్రత్యేకంగా అభినందించారు. వారిని ప్రత్యేకంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో క్రీడల విభాగం ఐజి రమేష్‌తో పాటు డిఎస్‌పి రామారావు తదితరులు పాల్గొన్నారు.

# బెట్టింగ్ యాప్‌ల కేసుల విచారణపై సమావేశమైన సిట్ బృందం

## దర్యాప్తు వేగవంతం చేసేందుకు ఎస్‌ఓపి ఏర్పాటు

**హైదరాబాద్, ఏప్రిల్ 9, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన బెట్టింగ్ యాప్‌ల కేసుల విచారణకు సర్కారు ఏర్పాటు చేసిన ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) బుధవారం భేటీ అయ్యింది. ఐజి రమేష్ రెడ్డి నేతృత్వంలోని అధికారుల బృందం డిజిపి కార్యాలయంలో భేటీ అవగా ఈ సందర్భంగా బెట్టింగ్‌యాప్‌ల కేసుల వి చారణకు సంబంధించి అనేక నిర్ణయాలు తీసుకుంది. బెట్టింగ్ యాప్‌ల కేసుల విచారణ వేగంగా సాగేం దుకు స్టాండర్డ్ ఆపరేషన్ ప్రొసిజర్ (ఎస్‌ఓపి)ని ఏర్పాటు చేయాల ని సిట్ నిర్ణయించింది. త్వరలో ఇది ఏర్పాటు కానుంది. బెట్టింగ్ యాప్‌లకు సంబంధించిన కేసులు ప్రస్తుతం హైదరాబాద్‌తో పాటు సైబరాబాద్‌లో నమోదవడం తెలి సిందే. ఈ కేసుల్లో సినీ ప్రముఖులతో పాటు టివి నటులు, సెల్రబ్రిటీలు, యూట్యూబర్లు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయంజర్లు వుండడంవిదితమే. ఇందులో కొందరిని పోలీసులు ఇప్పటికే విచారణ చేయగా మలి దఫా విచారణకు సిద్ధమవుతున్న తరుణంలో సర్కారు సిట్‌ను ఏర్పాటు చేసింది. కాగా ఈ కేసుల విచారణకు కావాలసిన నా ్యయ సహాయం అందించేందుకు న్యాయ నిపు ణులను సిట్ ప్రత్యేకంగా నియమించుకోవాలని భావిస్తోంది. చట్టపరంగాఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, బల హీనపడకుండా వుండేందుకు సిట్ ఈ నిర్ణయం తీసుకుందని తెలిసింది.

# ఇప్పటికే తెలంగాణలో అడుగుపెట్టాం,నిన్ను సాగనంపడమే మిగిలింది

## సిఎం రేవంత్ వ్యాఖ్యలకు బిజెపి ఎంపీ రఘునందన్‌రావు కౌంటర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్.ఏపిల్9:** తెలంగాణలో బిజెపిని అడుగుపెట్టనిచ్చేది లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై బిజెపి ఎంపి రఘునందన్‌రావు స్పందించారు. ఇప్పటికే తాముతెలంగాణలో అడుగుపెటామని,ఇక మిగిలింది తమరిని సాగనంపడమేనని అన్నారు. హైదరాబాద్‌లో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, ఇప్పటికే ఎనిమిది ఎంపి స్థానాలలో,ఎనిమిది అసెంబ్లీ స్థానాలలో పాగా వేశామన్నారు. ఎంపి ఎన్నికలలో రేవంత్ స్వంత జిల్లా మహబూబ్‌నగర్ సీటును, రేవంత్ ఇన్ ఛార్జీగా వ్యవహరించిన చేవేళ్ల స్థానాన్ని, గతంలో రేవంత్ ప్రాతినిధ్యం వహించిన మల్కాజ్‌గిరి లోక్ సభ సీటు కూడా బిజెపి కైవసం చేసుకుందని గుర్తు చేశారు. సాక్షాత్తు బిఆర్ఎస్‌అధినేత, అప్పటి ముఖ్య మంత్రి కెసిఆర్‌ను కామారెడ్డిలో సాగనంపింది తామేనన్నారు. ఇక తెలంగాణకు కాంగ్రెస్‌పార్టీ తరుపున రేవంత్‌ఆఖరి ముఖ్యమంత్రిగా మిగిలిపోనున్నారనిఅన్నారు.వచ్చేఎన్నికలలో అధికారంలోకి వచ్చేది తామేనని జోస్యం చెప్పారు.

# 12వ తేదీ వరకు బిజెపి వ్యవస్థాపక దినోత్సవాలు: కాసం వెంకటేశ్వర్లు



**హైదరాబాద్, ఏప్రిల్ 9 ప్రభాతవార్త:** భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈనెల 12 వరకు పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా వివిధ కార్యక్రమాలు నిర్వహి స్తున్నామని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు తెలిపారు. ఏప్రిల్ 10, 11, 12 తేదీల్లో గావ్‌ఛలో - బస్తీఛలో కార్యక్రమాన్ని ప్రతిష్టా త్మకంగా చేపడుతున్నామన్నారు. ఈ మూడు రోజుల్లో రాష్ట్రంలోని అన్ని గ్రామాలు, బస్తీల్లో మండల స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు నాయకులు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి, బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, రాజ్యసభ సభ్యులు డాక్టర్ కె. లక్ష్మణ్, పార్లమెంట్ సభ్యులు, శాసన సభ్యులు, ఎమ్మెల్సీలు, రాష్ట్ర స్థాయి పదాధికారులు, మాజీ ఎంపిలు, మాజీ ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు భాగస్వాములవుతారని తెలిపారు. ప్రతి గ్రామంలో పార్టీ పరంగా ఐదు ముఖ్యమైన కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. గ్రామాలు, బస్తీల సందర్శన, హాస్పిటల్, దేవాలయం/పాఠశాల వంటి ప్రదేశాల్లో స్వచ్ఛ భారత్ కార్యక్రమం, బూత్ కమిటీ సభ్యులతో సమావేశం, కేంద్ర ప్రభుత్వ పథకాల లబ్ధిదారులలో కనీసం 10 మందిని కలవడం, పార్టీ జెండాలతో ఊరేగింపు కార్యక్రమాలు చేపడతామన్నారు. అదేవిధంగా గ్రామంలో చిన్న స్థాయి సభ నిర్వహించి ఈ కార్యక్రమాల ద్వారా గ్రామాల్లో ప్రజా సమస్యలను తెలుసుకుంటామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై భవిష్యత్తులో పెద్ద స్థాయిలో ఉద్యమాలను చేపట్టేలా సన్నాహాలు జరుగుతాయని, ఈ కార్యక్ర మాలను విజయవంతం చేసేలా ప్రజలందరూ సహకరించాలన్నారు. అదేవిధంగా రాష్ట్ర నాయకులందరూ తప్పనిసరిగా హాజరు కావాలని జాతీయస్థాయి నుంచి ఆదేశాలు వచ్చాయన్నారు.

# సిఎం వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరకరం: కేంద్రమంత్రి బండి సంజయ్

**హైదరాబాద్, ఏప్రిల్ 9 ప్రభాతవార్త:** బ్రిటీషర్ల కంటే బిజెపి ప్రమాదకరమంటూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరకరంగా ఉన్నాయంటూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ అన్నారు. జాతీయవాద సిద్ధాంతాలు, నిలువెల్లా దేశభక్తిని పుణికిపుచ్చుకున్న పార్టీ భారతీయ జనతా పార్టీని దేశాన్ని దోచుకున్న బ్రిటీషర్లతో పోల్చడం సిగ్గు చేటు అంటూ మండిపడ్డారు. అవకాశవాద రాజకీయాలకు, అవినీతి పాలనకు నిలువెత్తు రూపం కాంగ్రెస్ పార్టీ. కరోనా కంటే ప్రమాదకరమైన పార్టీ కాంగ్రెస్ అన్నారు. తెలంగాణలో బిజెపిని అధికారంలోకి రానివ్వకుండా అడ్డుకుంటామంటూ రేవంత్ రెడ్డి పగటి కలలు కంటున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ అంతరించిపోతున్న జాతిలాంటిదన్నారు. బిఆర్ఎస్ 10 ఏళ్ల పాలనలో ఎంతటి ప్రజా వ్యతిరేకతను మూటగట్టుకుందో 15 నెలల కాంగ్రెస్ పాలనలో అంతకు రెట్టింపు వ్యతిరేకతను మూటగట్టుకున్న విషయాన్ని రేవంత్ రెడ్డి మర్చిపోయారా? అంటూ ప్రశ్నించారు. తన సొంతజిల్లా మహబూబ్‌నగర్‌లో కాంగ్రెస్‌ను గెలిపించలేకపోయారని, సిట్టింగ్ సీటైన మల్కాజ్‌గిరి స్థానాన్ని కూడా నిలబెట్టుకోలేకపోయారన్నారు. అక్కడ సైతం బిజెపి గెలిచింది. స్వయంగా పోటీ చేసిన కామారెడ్డిలో బిజెపి చేతిలో ఓడిపోయి మూడో స్థానానికి పడిపోయారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ ఓడిపోయారన్నారు. ఎంపి ఎన్నికల ఫలితాలు, ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలను పరిశీలిస్తే 50 శాతానికిపైగా ప్రాతినిధ్యం బిజెపి కలిగి ఉందనే విషయాన్ని విస్మరించవద్దన్నారు. హైదరాబాద్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు పోటీ చేసే అభ్యర్థులే కరవయ్యారు. దిక్కులేక హైదరాబాద్‌ను మజ్లిస్ చేతిలో పెట్టేందుకు సిద్ధమైన మీరు బిజెపికంచుకోటైన గుజరాత్‌కు వెళ్లి తెలంగాణలో బిజెపి అడ్డుకునే శక్తిఉందనడం ఈ శతాబ్దపు పెద్దజోక్ అన్నారు. కాంగ్రెస్‌కు అంటిన బురదను తుడుచుకోలేని వారు దేశం మొత్తాన్ని క్లీన్ చేస్తాననడం హాస్యాస్పదంగా ఉందన్నారు. రిజర్వేషన్ల ముసుగులో మతవిద్వేషాలు రెచ్చగొట్టేది, మత రాజకీయాలు చేసేది కాంగ్రెస్, మజ్లిస్ పార్టీలేనన్న సంగతి తెలంగాణ ప్రజలకు బాగా తెలుసునని అన్నారు. మీరెన్ని డ్రామా లాడినా తెలంగాణలో అధికారం రావడం పక్కా. మిగిలిన కర్నాటక,హిమాచల్‌ప్రదేశ్ అధికారం కోల్పోకుండా చూసుకుంటే బెటర్ అన్నారు.

# వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి అధికారంలోకి రావడం ఖాయం

## వక్ఫ్‌బోర్డు పేరిట బడా నేతలు, ముతావల్లీలు ఆస్తులను కబ్జాచేస్తే చట్ట పరంగా చర్యలు: మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్



**హైదరాబాద్, ఏప్రిల్ 9 ప్రభాతవార్త:** వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి అధికారంలోకి రావడం ఖాయం మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ అన్నారు. బుధవారం పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. వక్ఫ్ బోర్డు పేరిట బడా నేతలు, మతావల్లీలు ఆస్తులను కబ్జా చేశారో వారిపైన చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. తెలంగాణ టైగర్ ఆలే నరేంద్ర వర్థంతి సందర్భంగా ఆయన స్మృతికి నివాళులర్పిస్తున్నాం అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ దేశం, ధర్మం, డెవలప్‌మెంట్ అంశాలతో పరిపాలన అందిస్తున్నామన్నారు. దేశంలో అత్యధిక కుటుంబాలు జీవిస్తున్నది ఎంఎస్‌ఎంఈ సెక్టార్‌పై ఆధారపడే ఈ రంగమే జిడిపిలో ప్రధానపాత్ర పోషిస్తుంది. దేశ ఆర్థిక వ్యవస్థకు మెన్నుముక లాంటిది ఎంఎస్‌ఎంఈ సెక్టార్ అన్నారు. ఎంఎస్ ఎంఈ రంగంలో భాగంగా ఎలాంటి పూచీకత్తు లేకుండా ముద్ర లోన్లను ప్రవేశపెట్టారన్నారు. దేశంలో మోడీ ప్రభుత్వంలో 52 కోట్ల మంది చిన్న పారిశ్రామికవేత్తలకు రూ. 32 లక్షల కోట్లు సెబీ బ్యాంకు ద్వారా రుణాలు మంజూరు చేయడంతో కోట్లాది మంది ఉపాధి పొందడంతో పాటు మరికొంత మందికి ఉద్యోగాలు కల్పించే స్థాయికి ఎదిగారన్నారు. ఈ రుణాల్లో 55 మేర ఓబిసి, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాలకు లబ్ధి చేకూరిందన్నారు. కాంగ్రెస్ పార్టీ 71 సంవత్సరాల పాలనలో ముస్లింలను ఓటు బ్యాంకుగానే చూసిందని, మోడీ మాత్రం శక్తీకరణ చేస్తున్నారన్నారు. ముద్రలోన్ల ద్వారా 2231 మైనారిటీ వర్గాలు లబ్ధి పొందాయి. వక్ఫ్ సవరణ బిల్లుతో ముస్లిం వర్గాల్లో విశ్వాసాన్ని పెంపొందించారు. ప్రతిపక్షాలు పార్లమెంటులో విఘాతం కలిగించేందుకు యత్నించినా, పస్మందా వర్గాలు, ముస్లిం మహిళలు మోదీకి మద్దతు పలికి నీరాజనం పలికారన్నారు.

# దేశవ్యాప్తంగా కులగణ చేపట్టాలి

## ప్రధాని, ఆర్ఎస్ఎస్ కులగణకు వ్యతిరేకం: కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ

**హైదరాబాద్,ఏప్రిల్ 9,ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలని , దీనిపై పార్లమెంటులో బిల్లు తేవాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో జరిగిన సిడబ్ల్యుసి సమావేశంలో మాట్లాడుతూ ఇందుకు సంబంధించిన బిల్లు పార్లమెంటులో ప్రవేశపెడితే వెంటనే తమ ఆమోదం తెలిపుతామని చెప్పారు. తెలంగాణలో కులగణనతో విప్లవాత్మక అడుగు వేశామని మేం దేశంలోకి అధికారంలోకి వచ్చాక కులగణన చేసి అణగారిన వర్గాలకు సమాన అవకాశాలు లభించేలా నిర్ణయాలు తీసుకొంటామని చెప్పారు. దేశ జనాబాలో 90శాతం మంది జనాభాకు సరైన ప్రాతినిధ్యంలేదని ఆవేదన చెందారు. సామాజికంగా ఆర్థికంగా బలవంతులు కొంత మంది మాత్రమే అణగారిణకులాల అవకాశాలను ఇతరులు లాగేసుకుంటున్నారని రాహుల్ అన్నారు. కులగణనతో దేశంలో దళితులు, గిరిజనులు, ఒబిసి సంఖ్య తేలుతుందని అప్పుడే సహజవనరులు వారికి దక్కుతాయని అన్నారు. తెలంగాణలో కులగణ చేసిన కొద్ది నెలల ముందు దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలని ప్రధానిమంత్రి నరేంద్ర మోదీని పార్లమెంటులో అడిగాను. గిరిజనులు, దళితులు, వెనుకబడిన తరగతుల వారికి దక్కాల్సిన నిజమైన వాటా దక్కుతోందా అనేది తెలుసుకోవాలని అనుకుంటున్నట్టు చెప్పారు. ప్రధాని, ఆర్ఎస్ఎస్ చాలా స్పష్టంగా కులగణనను వ్యతిరేకిస్తున్నాయని అన్నారు.

మైనారిటీలకు దక్కుతున్న వాటా ఎంతో వెల్లడించేందుకు వారికి ఎంతమాత్రం ఇష్టం లేకపోవడమే ఇందుకు కారణం అని తెలిపారు. పార్లమెంటులో వారికి చాలా స్పష్టంగా కూడా చెప్పాను. కులగణన బిల్లు పార్లమెంటులో ప్రవేశపెడితే ఇప్పటికిప్పుడు తామంతా ఆమోదించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలియజేశాను అని రాహుల్ అన్నారు.

# రూ.6.50లక్షల విలువైన గంజాయి పట్టివేత

**హైదరాబాద్, ఏప్రిల్ 9,ప్రభాతవార్త :** ఎక్సైజ్ ఎస్‌టిఎఫ్ టీమ్‌లు నగరంలో నాలుగు ప్రాంతాల్లో దాడులు నిర్వహించి రూ.6.50లక్షల విలువ చేసే 12.78 కేజీల గంజాయిని పట్టుకున్నారు. ముసారాంబాగ్ ప్రాంతంలోని పీవీఆర్ సినిమా కాంప్లెక్స్, మెట్రోపేట్ స్టేషన్ సమీపంలో ఏపీ నుంచి గంజాయిని తీసుక వస్తున్నారనే సమాచారం మేరకు హైదరాబాద్ ఎన్ ఫోర్స్ మెంట్ టీమ్ సీఐ చంద్రశేఖర్‌గౌడ్ సిబ్బంది కలిసి దాడులు నిర్వహించారు. విశాఖ గాజువాక ప్రాంతం నుంచి షేక్ సాహెబ్‌ఖాన్ అనే వ్యక్తి 9.012 కేజీల గంజాయిని తీసుకు వచ్చాడు.నగరంలో నివాసం ఉంటూ పలు ప్రాంతాల్లో గంజాయి అమ్మకాలను జరుపుతున్న మహ్మమద్ అలీకి గంజాయి అందిస్తున్న సమయంలో ఇద్దరిని ఎన్‌ఫోర్స్‌మెంట్ టీం సభ్యులు అరెస్టు చేసి నిందితుల వద్ద ఉన్న 9.012 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. అంతే కాకుండా వారి వద్ద ఉన్న రెండు సెల్ ఫోన్లను కూడ స్వాధీనం చేసుకున్నారు.గాజువాకకు చెందిన ఈ ఇద్దరు వ్యక్తులు ఒకరి గంజాయిని తీసుక వస్తే.. మరోక అమ్మకాలు జరుపుతుంటారు. గంజాయిని అరకులో తక్కువ ధరలకు తీసుకవచ్చి హైదరాబాద్ ఎక్కువ ధరల కు అమ్మకాలు జరిపి సొమ్ము చేసుకుంటున్నారు.పట్టుబడిన ఇద్దరు నిందితులను, గంజాయిని మల్క్‌కపేట్ ఎక్సైజ్ స్టేషన్‌లో అప్పగించారు.అమీర్‌పేట్‌లో గుంటూరు జి ల్లా బాపట్ల ప్రాంతానికి చెందిన చుక్కా అనంద్‌బాబు గంజాయి అమ్మకాలు జరుపుతుం డగా ఎస్ జి ఎఫ్ సి టీమ్ సీఐ వెంకట్, ఎస్సై శివ సిబ్బంది కలిసి పట్టుకున్నారు. నిందితుడిని, గంజాయిని అమీర్‌పేట్ ఎక్సైజ్‌స్టేషన్‌లో అప్పగించారు. సికింద్రాబాద్‌రూరల్ జీఆర్‌పీ షేర్‌లింగంపల్లి ప్రాంతంలో గంజాయి అమ్మకాలు జరుగు తున్నాయనే సమాచారం మేరకు ఏసీ రంగారెడ్డి ఎన్ ఫోర్స్ టీమ్ 1.06 గంజాయిని కనిమర్ల సాయి ప్రవీణ్ వ్యక్తి వద స్వాధీనం చేసుకొని అరెస్ట్ చేశారు. ఇదే టీమ్ మరో 1.113 కేజీల గంజాయిని అదిల్ పాషా స్వాధీనం చేసుకు న్నారు.వీరిద్దరు మహారాష్ట్ర నుంచి గంజాయిని దిగుమతి చేసుకొని హైదరాబాద్‌లో అమ్మకాలు జరుపుతారని అసిస్టెంట్ కమిషనర్ ఆర్.కిషన్ తెలిపారు.

# 12నుండి18వరకు నాటిక పోటీలు

**తెనాలి, ఏప్రిల్ 9 (ప్రభాతవార్త) :** డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి నాటక కళాపరిషత్ జాతీయ స్థాయి చతుర్ధ ఆహ్వాన సాంఘీక నాటికల పోటీలను నిర్వహించనున్నట్లు సంస్థ నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ఈనెల 12వ తేది నుండి 18వ తేది వరకు స్థానిక రామలింగేశ్వరపేటలోని ఓపెన్ ఆడిటోరియంలో చతుర్ధ ఆహ్వాన సాంఘీక నాటిక పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ నాటికల పోటీల్లో ప్రారంభ సందర్భంగా ఎమ్మెల్సీ కళ్యాణి, విజయవాడ తూర్పు నియోజకవర్గ ఇన్‌చార్జి దేవినేని అవినాష్‌లు పాల్గొని వారి చేతుల మీదుగా పట్టణ ప్రముఖ రజక సంఘం అధ్యక్షుడు పెసర్లంక రమణకు డాక్టర్ వైఎస్ఆర్ రాజశేఖర్‌రెడ్డి స్మారక పురస్కారాన్ని అందివ్వనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. 16వ తేదిన తెలుగు నాటక రంగస్థల దినోత్సవం సందర్భంగా జరుగు సభలో ముఖ్య అతిధిగా ఎమ్మెల్సీలు బొత్స సత్యనారాయణ, లేళ్ళ అప్పిరెడ్డి, వైసిపి నాయకులు లాల్‌పురం రాము, ప్రముఖ సినీ నటులు గౌతమ్ రాజు, హరిబాబు పాల్గొంటారని వారి చేతుల మీదుగా కందుకూరి విరేశలింగం నాటక రంగం పురస్కారాన్ని భీమవరానికి చెందిన ప్రముఖ చార్టెడ అకౌంటెంట్ మరియు చైతన్య కళాభారతి సంగీత నృత్య నాటక కళాపరిషత్ నిర్వాహకులు రాయప్రోలు భగవాన్‌కు అందివ్వనున్నట్లు తెలిపారు. స్థానిక వైసిపి కార్యాలయంలో మాజీ శాసన సభ్యులు అన్నాబత్తుని శివకుమార్ సారధ్యంలో బ్రోచర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అక్కిదాసు కిరణ్‌కుమార్, కఠారి హరీష్, దుబాయ్‌బాబు, అత్తోట సర్పంచ్, నాగ పుణ్యశ్వరరావులు, తెనాలి కళాకారుల సంఘం గౌరవాధ్యక్షులు ఆరాధ్యుల కన్నా, అధ్యక్షులు అద్దేపల్లి లక్ష్మణశాస్త్రి, వెంకట కోటేశ్వరరావు, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిష్ఠాత్మక అవార్డు రేసులో శ్రేయస్



**న్యూఢిల్లీ:** ప్లేయర్ ఆఫ్ ద మంత్ (మార్చి, 2025) నామినీస్ పేర్లను ఐసీసీ ప్రకటించింది. పురుషుల విభాగానికి సంబంధించి ఈ అవార్డు రేసులో జేకబ్ డఫీ (న్యూజిలాండ్), రచిన్ రవీంద్ర (న్యూజిలాండ్) శ్రేయస్ అయ్యర్ (భారత్) ఉన్నారు. అలాగే మహిళల విభాగంలో ఈ అవార్డు కోసం చేతన ప్రసాద్ (యూఎస్ఏ), జార్జియా వాల్ (ఆస్ట్రేలియా), అన్నాబెల్ సదర్ ల్యాండ్ (ఆస్ట్రేలియా) పోటీ పడుతున్నారు. న్యూజిలాండ్ పేసర్ జేకబ్ డఫీ మార్చిలో పాకిస్తాన్‌తో జరిగిన 5 మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో విశేషంగా రణించాడు. రెండు 4 వికెట్ల ప్రదర్శనలు సహా 13 వికెట్లు తీసి లీడింగ్ వికెట్ టేకర్‌గా నిలిచాడు. కివీస్ స్పిన్ బౌలింగ్ ఆల్ రౌండర్ రచిన్ రవీంద్ర ఛాంపియన్స్ ట్రోఫీలో 3 వన్డేలు ఆడి 50.33 సగటున 151 పరుగులు చేశాడు.

అలాగే 4.66 ఎకానమీ రేట్‌తో 3 వికెట్లు తీశాడు. ఈ టోర్నీ సెమీఫైనల్లో దక్షిణాఫ్రికాపై 108 పరుగులు చేశాడు. ఇక శ్రేయస్ ఆ నెలలో ఆడిన 3 మ్యాచ్‌ల్లో 57.33 సగటుతో 172 పరుగులు చేశాడు. న్యూజిలాండ్‌తో జరిగిన గ్రూప్ మ్యాచ్‌లో 79 పరుగులు చేసిన అతడు, సెమీస్‌లో ఆసిస్‌పై 45, ఫైనల్లో న్యూజిలాండ్‌పై 48 పరుగులు చేశాడు.



ఐసిసి మహిళ వన్డే వరల్డ్ కప్ క్వాలిఫయర్‌లో..

## ఐర్లాండ్‌పై పాక్ విజయం

**న్యూఢిల్లీ:** ఐసీసీ మహిళల వన్డే వరల్డ్ కప్ క్వాలిఫయర్-2025 టోర్నమెంట్‌కు పాకిస్థాన్ ఆతిథ్యం ఇస్తోంది. ఇందులో భాగంగా ఈ మ్యాచ్‌లు బుధవారం ప్రారంభమయ్యాయి. ఈ రోజు రెండు మ్యాచ్‌లు జరగ్గా, తొలి మ్యాచ్‌లో ఐర్లాండ్‌పై పాకిస్థాన్, వెస్టిండీస్‌పై స్కాట్లాండ్ విజయాలు సాధించాయి. ఐర్లాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్ 49 ఓవర్లలో 217 పరుగులకు ఆలౌట్ అయింది. అనంతరం ఛేదనలో చేతులెత్తేసిన ఐర్లాండ్ 44 ఓవర్లలో 179 పరుగులకే కుప్పకూలింది. ఫలితంగా పాకిస్థాన్ 38 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఇక రెండో మ్యాచ్‌లో పటిష్టమైన వెస్టిండీస్‌పై స్కాట్లాండ్ సంచలన విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన స్కాట్లాండ్ 45 ఓవర్లలో 244 పరుగులకు ఆలౌట్ కాగా, వెస్టిండీస్ 46.2 ఓవర్లలో 233 పరుగులకు ఆలౌట్ అయి లక్ష్యానికి 12 పరుగుల దూరంలో నిలిచిపోయింది. కెప్టెన్ హేలీ మాథ్యూస్ అజేయ శతకంతో (114 పరుగులు) వీరోచితంగా పోరాడినప్పటికీ విండీస్ గెలుపు సాధించలేకపోయింది. గత వరల్డ్ కప్‌లో (2022) సెమీస్ వరకూ చేరిన వెస్టిండీస్ ఈసారి వరల్డ్ కప్‌కు (2025) నేరుగా అర్హత సాధించలేకపోగా, క్వాలిఫయర్స్‌లోనూ పరాభవాన్ని ఎదుర్కొంది.

# 'ఐపిఎల్'లో ఫాస్టెస్ట్ సెంచరీ



## టాప్ 5లో అగ్రస్థానంలో క్రిస్ గేల్

**ఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) అంటే బ్యాటర్ల ఆధిపత్యం చెలాయించే టీ20 క్రికెట్ అనేది తెలిసిందే. ప్రతి సంవత్సరం అనేక రికార్డులు నమోదవుతుంటాయి. కొన్ని బద్దలవుతుంటాయి. ఈ క్రమంలో అత్యంత వేగవంతమైన సెంచరీల గురించి మాట్లాడితే, ఐపీఎల్ చరిత్రలో చాలానే ఫాస్టెస్ట్ సెంచరీలు నమోదయ్యాయి. ఇందులో అగ్రస్థానంలో నిలిచిన పేరు యూనివర్సల్ బాస్ క్రిస్ గేల్ దే కావడం విశేషం. గేల్ కేవలం 30 బంతుల్లో ఫాస్టెస్ట్ సెంచరీ నమోదు చేశాడు. గేల్ తర్వాత ట్రావిస్ హెడ్, విల్ జాక్స్ వంటి ప్లేయర్లు కూడా ఈ లిస్ట్‌లో చోటు దక్కించుకున్నారు. 2013లో పూణే వారియర్స్ పై రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తరపున ఆడిన సమయంలో క్రిస్ గేల్ 30 బంతుల్లో సెంచరీ చేసిన సెంచరీ ఇప్పటికీ ఐపీఎల్ చరిత్రలో అత్యంత వేగవంతమైన సెంచరీగా నిలిచింది. ఈ ఇన్నింగ్స్ అత్యంత వేగవంతమైనది మాత్రమే కాదు, టీ20 క్రికెట్ చరిత్రలో అత్యంత చిరస్మరణీయమైన ఇన్నింగ్స్‌లలో ఒకటిగా నిలిచింది. ఆ మ్యాచ్‌లో గేల్ 175 పరుగులతో అజేయంగా నిలిచాడు. ఇది కూడా ఓ రికార్డు. ఇక గేల్ తర్వాత, యూసుఫ్ పఠాన్ పేరు నిలిచింది. పఠాన్ 2010లో రాజస్థాన్ రాయల్స్ తరపున ఆడుతున్నప్పుడు ముంబై ఇండియన్స్‌పై 37 బంతుల్లో సెంచరీ చేశాడు. పఠాన్ చేసిన ఈ సెంచరీ భారత బ్యాట్స్‌మన్ చేసిన వేగవంతమైన సెంచరీలో మొదటి కావడం విశేషం. అలాగే 2013లో కింగ్స్ 11 పంజాబ్ తరపున ఆడిన డేవిడ్ మిల్లర్ 38 బంతుల్లో సెంచరీ చేయగా, 2024ల సన్ రైజర్స్ హైదరాబాద్ ప్లేయర్ ట్రావిస్ హెడ్, రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరుపై 39 బంతుల్లో ఫాస్ట్ సెంచరీలు చేశారు, ఈ జాబితాలో తాజాగా (2025) జరిగిన మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్ ప్లేయర్ ప్రియాంష్ ఆర్యచెన్నై సూపర్ కింగ్స్‌పై కేవలం 39 బంతుల్లో తన సెంచరీని పూర్తి చేశాడు. దీంతో ఐపీఎల్‌లో అత్యంత వేగవంతమైన సెంచరీ చేసిన రెండవ భారతీయుడిగా ప్రియాంష్ రికార్డులకెక్కాడు.





# వరల్డ్ కప్ టోర్నీలో భారత్ షూటర్లు సురుచి, విజయ్‌లకు స్వర్ణం

### నిరాశపరచిన మనూ భాకర్

**న్యూఢిల్లీ:** అంతర్జాతీయ షూటింగ్ క్రీడా సమాఖ్య (ఐఎస్ఎస్ఎఫ్) ప్రపంచ కప్ టోర్నమెంట్‌లో భారత్ షూటర్లు అదరగొట్టారు. రెండు స్వర్ణ పతకాలతో సత్తా చూపించారు. దీంతో ఈ టోర్నీలో భారత్ ఖాతాలో 4 స్వర్ణాలు, 1 రజతం, 1 కాంస్యంతో కలిపి మొత్తం 6 పతకాలతో అగ్రస్థానంలో ఉంది. అర్జెంటీనాలో జరిగిన మహిళల 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ విభాగంలో 18 ఏళ్ల అమ్మాయి సురుచి ఇందర్‌సింగ్, పురుషుల 25 మీటర్ల ర్యాపిడ్ ఫైర్ పిస్టల్ ఈవెంట్‌లో విజయ్‌వీర్ సిద్ధూ పసిడి పతకాలను సొంతం చేసుకున్నారు. ఎనిమిది మంది షూటర్ల మధ్య ఎలిమినేషన్ పద్ధతిలో జరిగిన ఫైనల్లో సురుచి 244.6 పాయింట్లు స్కోరు చేసి అగ్ర స్థానాన్ని దక్కించుకుంది. సురుచి ధాటికి చైనా ద్వయం కియన్ వె 241.9 పాయింట్లతో రజత పతకానికి పరిమితం కాగా, డబుల్ ఒలింపిక్ మెడలిస్ట్ జియాంగ్ రాన్‌జిన్ 221 పాయింట్లతో కాంస్య పతకంతో సరిపెట్టుకుంది. 41 మంది షూటర్లు పోటీపడ్డ క్వాలిఫయింగ్‌లోనూ సురుచి తన ఆధిపత్యం చాటుకుంది. సురుచి 583 పాయింట్లు స్కోర్ చేసి టాప్ ర్యాంక్‌లో నిలిచింది. ఇక భారత్ స్టార్ షూటర్, పారిస్ ఒలింపిక్స్‌లో డబుల్ మెడలిస్ట్ మనూ భాకర్ నిరాశపరచింది.

మనూ 574 పాయింట్లు స్కోరు చేసి 13వ స్థానంతో సంతృప్తి పడి ఫైనల్‌కు అర్హత సాధించడంలో విఫలమైంది. భారత్‌కే చెందిన మరో షూటర్ సయం 572 పాయింట్లతో 17వ స్థానంలో నిలిచింది. ఆరుగురు షూటర్ల మధ్య ఎలిమినేషన్ పద్ధతిలో జరిగిన పురుషుల 25 మీటర్ల ర్యాపిడ్ ఫైర్ పిస్టల్ ఈవెంట్ ఫైనల్లో విజయ్‌వీర్ సిద్ధూ 29 పాయింట్లు స్కోరు చేసి విజేతగా నిలిచాడు. ప్రపంచ కప్ చరిత్రలో 22 ఏళ్ల విజయ్‌వీర్ వ్యక్తిగత విభాగంలో పసిడి పతకం గెలవడం ఇదే తొలిసారి. కాగా ఇటలీకి చెందిన రికియార్డో మజెట్టి 28 పాయింట్లతో రజత పతకాన్ని నెగ్గగా, చైనాకు చెందిన యాంగ్ యుహావో 23 పాయింట్లతో కాంస్య పతకం కైవసం చేసుకున్నాడు. 24 మంది షూటర్లు పోటీపడ్డ క్వాలిఫయింగ్ ఈవెంట్‌లో విజయ్‌వీర్ 579 పాయింట్లు సాధించి మూడో స్థానంలో నిలిచ ఫైనల్‌కు అర్హత సాధించాడు. కాగా భారత్‌కే చెందిన గుర్‌ప్రీత్ సింగ్ 575 పాయింట్లతో 10వ స్థానంలో, అనీశ్ 570 పాయింట్లతో 13వ స్థానంలో నిలిచారు.

# బిల్లీ జీన్ కింగ్ కప్ టోర్నీలో భారత్‌కు నిరాశ

### గెలిచి ఓడిన రష్మిక.. సహజ, అంకిత-ప్రార్థన జోడీ ఓటమి



**న్యూఢిల్లీ:** ప్రతిష్ఠాత్మక బిల్లీ జీన్ కింగ్ కప్2025 ఆసియా ఓసియానియా గ్రూప్-1 మహిళల టీమ్ టెన్నిస్ టోర్నమెంట్‌లో భాగంగా సొంతగడ్డపై భారత్‌కు శుభారంభం లభించ లేదు. పుణేలో ప్రారంభమైన ఈ టోర్నీలో భారత్ తమ తొలి లీగ్ మ్యాచ్‌లో పరాజయం పాలైంది. న్యూజిలాండ్ జట్టుతోజరిగిన తొలి మ్యాచ్‌లో భారత్ 1-2తో ఓటమిని చవిచూసింది. న్యూజిలాండ్ జట్టులో ప్రపంచ 245వ ర్యాంకర్ లులు సన్ సింగిల్స్ మ్యాచ్‌తో పాటు, డబుల్స్‌లోనూ బరిలోకి దిగి తమ జట్టును విజయతీరాలకు చేర్చింది. ఇక తొలి మ్యాచ్‌లో హైదరాబాద్ అమ్మాయి, ప్రపంచ 345వ ర్యాంకర్ భమిడిపాటి శ్రీవల్లి రష్మిక 6-1, 6-1తో న్యూజిలాండ్‌కు చెందిన ఐశిదాస్‌పై అలవోకగా గెలిచింది. దాంతో భారత్ 1-0 ఆధిక్యంలోకి వెళ్లింది. కేవలం 57 నిముషాల్లో ముగిసిన ఈ మ్యాచ్‌లో రష్మిక కేవలం రెండు గేమ్‌లు కోల్పోయింది. ఆరు ఏస్‌లు సంధించిన రష్మిక నాలుగు డబుల్ ఫాల్ట్‌లు కూడా చేసింది. తొలి సర్వ్‌లో 20 పాయింట్లు నెగ్గిన రష్మిక రెండో సర్వ్‌లో తొమ్మిది పాయింట్లు సాధించింది. తన సర్వీస్‌ను ఒక్కసారి కూడా చేజార్చుకోని రష్మిక ప్రత్యర్థి సర్వీస్‌ను ఐదుసార్లు బ్రేక్ చేసింది. రెండో మ్యాచ్‌లో గెలిస్తే భారత్ 2-0తో విజయాన్ని ఖాయం చేసుకునేది కానీ న్యూజిలాండ్ స్టార్ ప్లేయర్ లులు సన్ 6-3, 6-3తో భారత్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న హైదరాబాద్ అమ్మాయి యామలపల్లి సహజను ఓడించింది. దాంతో స్కోరు 1-1తో సమమైంది. 73 నిముషాలు పాటు జరిగిన ఈ మ్యాచ్‌లో సహజ తన సర్వీస్‌ను మూడుసార్లు చేజార్చుకుంది. ఆరు ఏస్‌లు సంధించిన లులు సన్ రెండు డబుల్ ఫాల్ట్‌లు చేసింది. స్కోరు 1-1తో సమం కావడంతో చివరిదైన డబుల్స్ మ్యాచ్ కీలకంగా మారింది. సింగిల్స్‌లో భారతన నవంబర్ వన్ అంకిత రైనా, డబుల్స్‌లో భారత్ నవంబర్ వన్ ప్రార్థన తొంబారే జత కట్టి ఈ మ్యాచ్‌లో బరిలోకి దిగారు. అయినప్పటికీ భారత్‌కు ఓటమి తప్పలేదు. 83 నిముషాల పాటు జరిగిన ఈ మ్యాచ్‌లో అంకిత-ప్రార్థన ద్వయం 3-6, 4-6తో లులు సన్-మోనిక్యా బ్యారీ జోడీ చేతిలో ఓడిపోవడంతో న్యూజిలాండ్ 2-1తో విజయాన్ని అందుకుంది.

# రెపోరేటు 0.25% తగ్గించిన ఆర్‌బిఐ

వాణిజ్యం

**ముంబై, ఏప్రిల్ 9:** దేశ బ్యాంకింగ్ నియంత్రణ సంస్థ, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆర్బీఐ ఎంపిసి వరుసగా రెండవసారి రెపో రేటును 0.25 శాతం తగ్గించింది. ఆ తర్వాత రెపోరేటు 6.25 శాతం నుంచి 6 శాతానికి తగ్గింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాలతో ఇబ్బంది పడుతున్న సమ యంలో ఆర్‌బిఐ నుండి ఈ నిర్ణయం వచ్చింది. దీని తర్వాత ప్రపంచంలో




ద్రవ్యోల్బణం, మాంద్యం పెరిగే అవకాశం పెరిగింది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ మాంద్యంలోకి వెళ్లే అవకాశాన్ని పరిగణనలోకి తీసుకుంటే, ఆర్‌బిఐ తీసుకున్న ఈ నిర్ణయం చాలా మెరుగైనదిగా ఉంది. ఆర్బీఐ ఎంపీసీలోని మెజారిటీ సభ్యులు 0.25 శాతం కోతను సిఫార్సు చేశారు. ఆ తర్వాత రెపో రేటును ఇంత తగ్గించాలని నిర్ణయం తీసుకున్నారు. ప్రత్యేకత ఏమిటంటే ఆర్‌బిఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా వరుసగా రెండోసారి ఆర్‌బిఐ పాలసీ రేటును తగ్గించారు. ఫిబ్రవరి నెలలో జరిగిన పాలసీ సమావేశంలో కూడా వడ్డీ రేట్లను 0.25 శాతం తగ్గించారు. ఈ తగ్గింపు దాదాపు 5 సంవత్సరాల తర్వాత అంటే 56 నెలల తర్వాత కనిపించింది. ఈ తగ్గింపు తర్వాత సామాన్య ప్రజలకు పెద్ద ఉపశమనం లభిస్తుందని భావిస్తు న్నారు. బ్యాంకింగ్ రంగంలో గృహ రుణాలు, కారు రుణాలు, రిటైల్ రుణాల ఖర్చు తగ్గుతుంది. దీని నుండి రియల్ రంగం ఎంతో ప్రయోజనం పొందుతారు. గత కొన్ని నెలలుగా మాంద్యం ఎదుర్కొంటున్న ఈ రంగంలో ఇళ్లకు డిమాండ్ పెరగవచ్చు. మార్చి నెల ద్రవ్యో ల్బణ గణాంకాలు వెల్లడికానప్పటికీ, ఫిబ్రవరి నెలలో దేశ ద్రవ్యోల్బ ణం 4 శాతం కంటే తక్కువగా ఉంది. గణాంకాలను పరిశీలిస్తే, దేశ రిటైల్ ద్రవ్యోల్బ ణం 3.6 శాతంగా ఉంది. ఇది 7 నెలల్లో కనిష్ట స్థాయికి చేరుకుంది. దీనికి ప్రధాన కారణం ఆహార ద్రవ్యోల్బణం తగ్గడమేనని చెబుతున్నారు. నిపుణుల అభిప్రాయం ప్రకారం, ఏప్రిల్ నెలలో కూడా రిటైల్ ద్రవ్యోల్బణం 4 శాతం కంటే తక్కువగా ఉండవచ్చు. రాబోయే రోజుల్లో ఈ సమస్య తప్పదు. దానికి ఒక కారణం ఉంది. ఈసారి వేడి తీవ్రంగా ఉంటుందని వాతావరణ శాఖ అంచనా.

## తగ్గనున్న గృహ ఇఎంఐ భారం..

**ముంబై, ఏప్రిల్ 9:** గృహ రుణ వినియోగదారులకు రిజర్వ్‌బ్యాంకుఆఫ్ ఇండియా మరోమారు గుడ్‌న్యూస్‌చెప్పింది. రెపోరేటును 25 బేసిస్ పాయింట్లు తగ్గించింది. అంతేకాకుండా ఆర్‌బిఐ తన వైఖరిని సైతం 'తటస్థం' నుంచి 'సర్దుబాటు' ధోరణికి మార్చింది. దీంతో భవిష్యత్‌లో మరిన్ని కోతలు ఉండే అవకాశం ఉందని సంకేతాలు ఇచ్చింది. ఆర్‌బిఐ తాజా నిర్ణయంతో ఎన్నాళ్లగానో ఇఎంఐ భారం మోస్తున్న గృహరుణ వినియోగ దారులకు మరోమారు ఊరట కలిగిందనే చెప్పాలి. ఎవరైతే ఫ్లోటింగ్ రేట్‌పై గృహ రుణాన్ని తీసుకొని ఉంటారో వారికి ఇఎంఐ తగ్గనుంది.

ముఖ్యంగా 2019 అక్టోబరు 1 తర్వాత జారీ చేసిన గృహ రుణాలన్నీ ఫ్లోటింగ్ రేటుతో జారీ అయినవే. కాబట్టి ఆ మేర బ్యాంకులు వడ్డీరేట్లను సవరిస్తాయి. పాత వినియోగదారులకే కాదు, కొత్తగా రుణాలు తీసుకునేవారు తక్కువ వడ్డీకే రుణాలు పొందొచ్చు. పైగా ఎక్కువ మొత్తం రుణం పొందేందుకు అవకాశం ఉంటుందని బ్యాంకింగ్ నిపుణులు చెబుతున్నారు. ఆర్‌బిఐ రెండు దఫాల్లో ఇప్పటి వరకు 50 బేసిస్ పాయింట్లు తగ్గించింది. దీంతో ఆ మేర ఇఎంఐ తగ్గుతుంది. ఉదాహరణకు 20యేళ్ల కాలవ్యవధికి రూ.50లక్షల రుణం తీసుకుంటే, ఇంతకుముందు 9శాతం వడ్డీ అనుకుంటే, నెలకు రూ.44,986 చెల్లించాల్సి వచ్చేది. ఆర్‌బిఐ రెండు దఫాల్లో



తీసుకున్న నిర్ణయంవల్ల ఆ మొత్తం రూ.43,391 కు తగ్గనుంది. అంటే దాదాపు నెలకు రూ.1600 వరకు ఆదా అవుతుంది. దీర్ఘకాలంలో మొత్తంగా రూ.4.70 లక్షల మేర ఆదా అవుతుంది. ఆర్‌బిఐ తాజా నిర్ణయంతో వడ్డీ రేట్లు తగ్గి గృహ విక్రయాలు పుంజుకుంటాయని రియల్ ఎస్టేట్ సమాఖ్యలు క్రెడాయ్, నరెడ్కో ఆశాభావం వ్యక్తం చేశాయి. ఆర్‌బిఐ తాజా నిర్ణయంపై హర్షాతిరేకం వ్యక్తం చేశాయి. వృద్ధికి ఊతమిచ్చేందుకు తీసుకున్న ఈ నిర్ణయం రియల్ ఎస్టేట్ రంగానికి కూడా దన్నుగా నిలుస్తుందని పేర్కొంటున్నాయి.

## ట్రంప్ నిర్ణయాలతో అమెరికా సెల్ఫ్‌గోల్: రఘురామ్ రాజన్

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 9:** ట్రంప్ నిర్ణయాల తో అమెరికా సెల్ఫ్‌గోల్ చేసుకొందని ప్రముఖ ఆర్థిక వేత్త, ఆర్బీఐ మాజీ గవర్నర్ రఘురామ్ రాజన్ అభిప్రాయ పడ్డారు. ప్రస్తుతం అమెరికాచైనా మధ్య తీవ్రస్థాయిలో జరుగుతున్న వాణిజ్యయుద్ధం భారత్‌కు మంచి అవకాశాలు సృష్టిస్తుందని పేర్కొన్నారు. అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలు తలపడి నప్పుడు వాణిజ్యంలో కొంత అస్థిరత ఉంటుందని చెప్పారు. ఈ సమయంలో భారత్ సరైన నిర్ణయాలు తీసుకొంటే లబ్ధిపొందుతుందన్నారు. ఆయన మాట్లాడుతూ, ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సమయంలో భారత్ చురుగ్గా వ్యవహరించి పెట్టుబడులు పెరిగేలా.. ఎగుమతులకు ప్రోత్సాహం లభించేలా అమెరికాతో వాణిజ్య చర్చలు జరపాలన్నారు. ట్రంప్ నిర్ణయాలు స్వల్పకాలానికి అమెరికాకు సెల్ఫ్‌గోల్‌లా పనిచేస్తాయని రాజన్ హెచ్చరించారు. ఆ దేశంలో నిరుద్యోగిత, ద్రవ్యోల్బణం తగ్గుముఖం పట్టి ఫెడ్ వడ్డీరేట్లు తగ్గించేందుకు సౌకర్యవంతంగా ఉన్న సమయంలో సొంత ఆర్థికవ్యవస్థనే ఆయన పట్టాలు తప్పిస్తున్నారన్నారు. అమెరికాకు ఎగుమతులు చేయడంపై ఆధారపడిన వియత్నాం వంటి దేశాలు ఈ నిర్ణయాలతో తీవ్రంగా ఇబ్బంది పడుతున్నాయని చెప్పారు. వీటితో పోలిస్తే భారత్‌పై టారిఫ్‌ల ప్రభావం పరిమితిగా ఉంటుందని చెప్పారు. మన జీడీపీతో పోలిస్తే ఎగుమతులు తక్కువగా ఉండటమే ఇందుకు కారణమని రాజన్ అభిప్రాయపడ్డారు. మన వృద్ధిరేటు పైనా పెద్దగా ప్రతికూల ప్రభావం ఉండదన్నారు. భారత్ ఇప్పుడు ఒక్క అమెరికాపైనే కాకుండా, టారిఫ్‌ల విధానాన్నే పూర్తిగా సరళీకరించాల్సిన సమయం ఆసన్నమైందని చెప్పారు. భారత్ ఇప్పుడు ఆర్థిక రక్షణాత్మక వైఖరి నుంచి దూరంగా జరిగి వాణిజ్య, పెట్టుబడుల వాతావరణాన్ని సంస్కరించాల్సిన అవసరం ఉందని రాజన్ అభిప్రాయపడ్డారు. తూర్పు, ఉత్తర దేశాలతోపాటు ఆర్సీఈపీ, ఆసియాన్ వంటి గ్రూపులు, చైనా, జపాన్ వంటి దేశాలతో వాణిజ్య సంబంధాలు బలోపేతం చేసుకోవాలన్నారు.



బీజింగ్‌తో న్యూఢిల్లీ వాణిజ్య లోటు ఉన్నా బ్యాలెన్స్‌గా వ్యవహరించి నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. ట్రంప్ టారిఫ్‌ల దెబ్బను తప్పించుకోవడానికి చైనా నుంచి వెళ్లిపోవాలని నిర్ణయించుకొన్న కంపెనీలకు భారత్ ఓ ఆకర్షణీయమైన ప్రదేశమని రాజన్ వెల్లడించారు. మనం సరైన నిర్ణయాలు తీసుకొంటే అమెరికా తక్కువ టారిఫ్‌లు విధించిన దేశాల్లో భారత్ ఉండటం, దేశీయంగా ఉన్న బలమైన మార్కెట్ వంటి భారీగా పెట్టుబడులను తీసుకొచ్చే అవకాశం ఉంది. ఈ క్రమంలో ప్రభుత్వం పెట్టుబడులను ఆకర్షించే నిర్ణయాలు తీసుకోవడంతో పాటు పన్ను చట్టాలను మరింత సరళీకరించాలి.

## గోల్డ్ లోన్స్‌పై త్వరలో ఆర్‌బిఐ మార్గదర్శకాలు..

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 9:** బంగారం తాకట్టు పెట్టి తీసుకునే రుణాలకు సంబంధించి నిబంధనలు కఠినతరం కానున్నాయి. దీనికి సంబంధించి మార్గదర్శకాలు జారీ చేస్తామని రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా ప్రకటించింది. దీంతో ముత్తూట్ ఫైనాన్స్, ఐఐఎఫ్ఎల్ ఫైనాన్స్ వంటి రుణ జారీ సంస్థల షేర్లు భారీగా క్షీణించాయి. బంగారు ఆభరణాలు తాకట్టు పెట్టి రుణాలు తీసుకోవడం ఇటీవల విపరీతంగా పెరుగుతున్న నేపథ్యంలో వీటిని అడ్డుకొనేందుకు ఆర్‌భిఐ చర్యలకు సిద్ధమవుతోందని కొన్ని రోజుల క్రితమే వార్తలు వచ్చాయి. దీనిపై ఆర్‌బిఐ తాజాగా స్పందించింది. వివిధ రకాల నియంత్రణ సంస్థలు అనుసరి స్తున్న మార్గదర్శకాలను సమన్వయం చేయడంతో పాటు, సాధ్యమైనంత వరకు రిస్క్ తగ్గించేందుకు త్వరలో సమగ్ర నిబంధనలతో మార్గ దర్శకాలు జారీ చేస్తామని పేర్కొంది. ఎంపిసి సమావేశ వివరాల వెల్లడి సం దర్భంగా ఆర్‌బిఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా ఈ వ్యాఖ్యలు చేశారు. ఆర్‌బిఐ ప్రకటనతో ముత్తూట్ ఫైనాన్స్ షేర్లు 10శాతం మేర పతనమయ్యాయి. బిఎస్ఇలో ఆ కంపెనీ షేర్లు రూ.2063కు చేరాయి. ఐఐఎఫ్ఎల్ షేర్లు కూడా 8శాతం మేర క్షీణించాయి. మణప్పురం షేర్లు 3శాతం, చోళమండలం షేర్లు 4.7శాతం మేర పడ్డాయి.






Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14